ఆదివారం గత వారంలో ముఖ్యమైన వార్తలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

31-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 270, పేజీలు : 10+6 వెల : 6.50

**15 దేశాల్లో కీలకపదవులు భారత సంతతివారే** 13లో

**హాలోవిన్ వేడుకల్లో విషాదం: 151 మంది మృతి**

## ప్రభుత్వ కాలేజీల్లో మహిళలకు

# పూర్తిస్థాయి భద్రత

### పాఠశాలలు, కళాశాలలపై మహిళాధికారులు, సిబ్బంది నిఘా

### మహిళా పోలీసులు నిరంతరం స్కూళ్లను పర్యవేక్షించాలి

### దిశ యాప్, ఫోక్సో చట్టంపై అవగాహన పెంచాలి: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులు,విద్యార్థినీల పూర్తి స్థాయిలో రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యాచరణను చేపట్టింది.ఇందులో భాగంగా బాలికల, సంరక్షణ చట్టాలు, దిశ యాప్‌పై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ఈ దశలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది.దిశ యాప్‌పై అవగాహనకు నిర్దేశించిన మహిళా పోలీసు అధికారులు,సిబ్బంది ఈ అంశంపై నిర్దేశిత సమయాల్లో విద్యాసంస్థలకు వెళ్లే వెసులుబాటు కల్పించింది.వార్డు/గ్రామ సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులకు పాఠశాలలపై ప్రత్యేక పర్యవేక్షణ పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది.ఇందుకు సంబంధించి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని పోలీసు,విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలల విద్యార్థినిలతో తరచు ఇంట్రాక్ట్ కావాలని స్త్రీ,శిశు సంక్షేమ శాఖకు ఆదేశాలు జారీచేసారు. ఎపి సమాచార, పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ అధికారులకు ఈ విషయంలో కీలకాదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంలో ఆయన ప్రతి మహిళా పోలీసుకు విద్యావ్యవస్థలలో నిర్వర్తించాల్సిన విధులుపై ప్రత్యేకం మార్గదర్శకాలు జారీ చేస్తున్నామన్నారు.ప్రతి పాఠశాలల్లోను విద్యార్థులకు మత్తుమందులవలన కలిగే అనర్థాలు, ఇతర ప్రమాదాలపైన, ఫోక్సో చట్టంపైన అవగాహన కల్పిస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి నూతన పాఠశాల విద్యావిధానం అమలులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ఆరు కేటగిరిల్లో ఈ విద్యావిధానం ఉంటుందని, క్రమంగా అమలులోకి తీసుకుని వస్తామన్నారు.నూతన విద్యా విధానానికి అనుగుణంగా అధికారులు స్కూళ్ల మ్యాపింగ్ పూర్తి చేస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా ఈ ఏడాది జూలైతో మొదలై, 2023 జూలై,.2024జూలై ఇలా దశలవారిగా ఆరు కేటగిరీల స్కూళ్లు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రతి హైస్కూల్,హైస్కూల్ ప్లస్ స్కూళ్లన్ని కూడా సిబిఎస్ఈ అఫిలియేషన్‌లో ఉండాలన్నారు.

ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగించవద్దని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. విద్యావ్యవస్థలో మంచి సంస్కరణలను తీసుకునివచ్చామన్నారు. ఇవి సత్ఫలితాలు సాధించే దిశలో ఉపాధ్యాయులను సేవలను అందిపూచుకోవాలన్నారు.మన ప్రభుత్వ పాఠశాలల్లో గమనిస్తే ఉపాధ్యాయుల్లో ఉన్నత విద్యావంతులున్నారన్నారు. వారి సేవలను సరిగ్గా వినియోగించుకుంటే నాణ్యమై విద్యను సాధించగలమన్నారు. పాఠశాలల నిర్వాహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా ≫2



## కుప్ప కూలిన

# కేబుల్ వంతెన

## 90 మంది పైగా మృతి

### మృతుల సంఖ్య పెరిగే అవకాశం

### గుజరాత్‌లోని మాచ్చునదిలో దుర్ఘటన

**మోర్బీ(గుజరాత్), అక్టోబరు 30:** గుజరాత్‌లోనిమోర్బీజిల్లాలోని మాచ్చునదిలో ఆదివారం సాయంత్రం ఒక కేబుల్ వంతెన కూలిపోవడంతో సందర్శకులుగా వచ్చిన వారిలో సుమారు 100 మందికిపైగా గల్లంతయ్యారు. ఆదివారం శెలవు దినంకావడంతో వంతెనను సందర్శించేందుకు సందర్శకులు పోటెత్తారు. 500 మందికిపైగా వంతెనపైకి రావడంతో బరువుకు వంతెన ఒరిగిపోయి కూలిపోయిందని చెపుతున్నారు. ఇప్పటివరకూ 91 మంది చనిపోయినట్లు అధికారులు ప్రకటించారు. మరికొంతమంది ఆచూకీ ఇప్పటికీ తెలియడంలేదు. మృతులసంఖ్య మరింతపెరుగుతుందని సిబ్బంది వెల్లడించారు. గతవారంలోనే ఈవంతెనకు మరమ్మతులు చేసి నాలుగు రోజుల క్రితమే ప్రారంభించారు. బ్రిటిష్ కాలంనాటి ≫2

## ఆత్మనిర్భర్ భారత్‌కు

# రక్షణ, ఏరోస్పేస్ రంగాలు

**మరో రూ. 2 పెరిగిన విజయ పాలు**
రేపటినుంచి అమలు 2లో



### 21వేల కోట్లతో ఎయిర్‌బస్ రవాణా విమానం తయారీ ప్రాజెక్టు

### వడోదరలో శంకుస్థాపన చేసిన మోడీ

**వడోదర,అక్టోబరు 30:** భారత్‌ను ఆత్మనిర్భర్‌భారత్‌గా తీర్చిదిద్దడంలో రక్షణ రంగం, ఏరోస్పేస్ రంగాలు ముఖ్యమైన రంగాలుగా నిలిచాయని, 2025 నాటికి దేశ రక్షణరంగ తయారీ 25 బిలియన్ డాలర్లకు చేరుతుందని ప్రధానిమోడీ అన్నారు. గుజరాత్‌లో మూడురోజుల పర్యటనకు వచ్చిన మోడీ వడోదరలో సి295 రవాణా విమానాల తయారీ కేంద్రానికి శంకుస్థాపనచేసారు. 22 వేల కోట్ల వ్యయంతో టాటాల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ సంస్థ ఈప్రాజెక్టును చేపడుతోంది. విమానయానరంగంలో ఆత్మనిర్భరత సాధించేందుకు దేశంలోనే ఇది అతిపెద్ద ప్రాజెక్టు అని మోడీ అన్నారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడులో ఏర్పాటుచేసిన రక్షణరంగ కారిడార్లు కూడా ఇందుకు దోహదంచేస్తాయని, భారత రక్షణ ఏరోస్పేస్‌రంగంలో భారీ మొత్తంలో పెట్టుబడులు రావడం ఇదే తొలిసారి అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక కీలక ఆర్థిక సంస్కరణలుచేపట్టామని దానివల్లే తయారీ రంగంలోపెద్దమొత్తంలో పెట్టుబడులు వస్తున్నట్లు మోడీ అన్నారు. విమానయానరంగంలో అత్యంతవేగంగా అభివృద్ధిచెందతున్న దేశంగా భారత్ గుర్తింపు పొందింది.

ప్రపంచ వ్యాప్తంగా ఎయిర్‌ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న మూడు దేశాల్లో త్వరలోనే భారత్ చోటుసంపాదిస్తుందని మోడీ తెలిపారు. ఐరోపాకు చెందిన ఎయిర్‌బస్ సంస్థ ఇతర దేశాల్లో సి295 విమానాలను తయారుచేయడం ఇదే తొలిసారి. భారత వాయుసేనలో సేవలందిస్తున్న ఆవ్రో 748 రవాణా విమానాలస్థానంలో ఎయిర్‌బస్‌కు చెందిన సి295 రవాణా విమానాలనుప్రవేశపెట్టాలని గత ఏడాది సెప్టెంబరులోనే కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం 56 విమానాలు అందించేందుకు ఎయిర్బస్‌తో 21,935కోట్లతో ఒప్పందంకుదిరింది. 2023 సెప్టెంబరు నుంచి 2025 ఆగస్టుమధ్య 16 విమానాలను అప్పటికప్పుడు ఎగిరే నిబంధనతో ఎయిర్‌బస్ భారత్‌కు అందచేస్తుంది. మిగిలిన 40 విమానాల తయారీ, అసెంబ్లింగ్ టాటాగ్రూప్‌కు చెందిన అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ≫2

## టిడిపి, వైఎస్సార్సీ ప్రభుత్వాల

# సిట్ నివేదికలు బహిర్గతం చేయండి

### బిజెపి, జనసేన కలిస్తేనే నిజమైన ప్రత్యామ్నాయం

### రైల్వేజోన్ సాధనలో వైఎస్సార్సీ చేసిందేమీలేదు

### కేంద్ర పథకాలకు స్టిక్కర్లు మార్చేస్తున్నారు: సోమువీర్రాజు



**విశాఖపట్నం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** విశాఖ భూ కుంభకోణాల్లో తెలుగుదేశం, వైయస్సార్సీ పార్టీల నేతల ప్రమేయం ఉందని, ఈ కారణంగానే ఈరెండు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సిట్ నివేదికలను ఆయా ప్రభుత్వాలు బహిర్గతం చేయడం లేదని భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు సోము వీర్రాజు ఆరోపించారు. ఆదివారం మధ్యాహ్నం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావుతో కలిసి సంయుక్తంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రస్తుతం విశాఖలో భూకుంభకోణాలు తారాస్థాయికి చేరిందన్నారు. కబ్జాదారులతో ప్రభుత్వంపెద్దలు చేతులు కలిపి విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారని ఆరోపించారు. అందుకు ఉదాహరణ దసపల్లా,రుషికొండ, హయగ్రీవ భూముల బాగోతమే అన్నారు. విశాఖ భూ కుంభకోణాలకు సంబంధించిన సిట్ నివేదికలు తక్షణమే బహిర్గతం చేయాలంటూ తాను ఈనెల 11న రాష్ట్ర గవర్నర్‌కు లేఖరాశామన్నారు. వైఎస్సార్సీ పెద్దల భూకుంభకోణం సిట్ నివేదికలు ఉందని ఈ కారణంగానే వైఎస్సార్సీ ప్రభుత్వం రెండు ప్రభుత్వాల సిట్ నివేదికలు బహిర్గతం చేయకుండా నాన్చుతోందని ఆరోపించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య పరస్పర ఆరోపణలు తప్పితే ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సెక్షన్ 22ఏ పేరుతో సామాన్యులను నానా ఇబ్బందులు పెడుతున్నారని, ఫలితంగా సుమారు 30వేలకుటుంబాలు అధికారుల వేధింపులకు గురవుతున్నాయన్నారు. ఈ ఏడాది అక్టోబరు 11న గవర్నర్‌కు లేఖ రాశానని, అక్టోబర్ 19న రాజపత్రాన్ని జారీ చేశారని వివరించారు. 22ఏ అంశాన్ని సమగ్రంగా చర్చించి పరిష్కారం చూపమని తాను రాసిన లేఖలో పేర్కొన్నానని వివరించారు. దీంతో ప్రత్యేక కమిటీకి సిఫార్సు చేశారని, రిటైర్డ్ జిల్లా జడ్జి ఆధ్వర్యంలో ఏడుగురితో ఒక సలహా బృందాన్ని ఏర్పాటుచేస్తారన్నారు. కమిటీని అడ్డం పెట్టుకుని అధికారపక్షం అక్రమ వసూళ్లకు పాల్పడితే వారిపని పడతామని వారు హెచ్చరించారు. విశాఖను పరిపాలనా రాజధాని చేస్తామని డబ్బాలు కొడుతున్న వైఎస్సార్సీ ఇప్పటి వరకూ విశాఖకు ఏం చేశారని నిలదీశారు. కేంద్రం ఇచ్చే పథకాలకు వైఎస్సార్సీ స్టిక్కర్లు వేసుకుంటున్నారని మండిపడ్డారు. విశాఖ రైల్వే జోన్ సాధనకు సంబంధించి వైఎస్సార్సీ చేసిందేమీ లేదని తేల్చిచెప్పారు. విశాఖ రైల్వేజోన్ సాధనకు తమ పార్టీ పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని వివరించారు. సామాజిక న్యాయం అంటూ గొప్పలు చెప్తున్న వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క బిసి నేతకైనా నిజమైన హోదా, స్వాతంత్రం ఉందా అని ప్రశ్నించారు. సామాజిక న్యాయం పేరిట వైసీపీ దగా చేస్తోందని విమర్శించారు.

రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బిజెపి, జనసేన పార్టీలేనని సోమువీర్రాజు, జీవీఎల్ స్పష్టంచేశారు. దీనిపై ప్రధాని కార్యాలయం నుంచి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉందన్నారు. విశాఖలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పట్ల ప్రభుత్వ, పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తున్నామన్నారు. విజయవాడలో పవన్‌ను కలిసి సంఘీభావం ప్రకటించామనిపేర్కొన్నారు. జరిగినఘటనపై కేంద్రం సీరియస్‌గా ఉందన్నారు. సరైన సమయంలో చర్యలు ఉంటాయనిస్పష్టంచేశారు. రాష్ట్రంలోఎవరి బొమ్మా శాశ్వతం కాదన్నారు. ఋషికొండను చూస్తే తప్పేంటనిప్రశ్నించారు. నిబంధనలు సక్రమంగా ఉంటే అనుమతించడానికి అడ్డంకి ఏంటన్నారు. మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్‌రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అమ్రావతిలో కూలిన భవనం

### ఐదుగురు మృతి

**అమ్రావతి, అక్టోబరు 30:** మహారాష్ట్రలోని అమ్రావతి నగరంలో ఆదివారం శిథిలావస్థలో ఉన్న రెండంతస్తులభవనం కుప్పకూలడంతో ఐదుగురు మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలప్రాంతంలో ఈసంఘటన జరిగింది. నగరంలోని ప్రభాత్‌చౌక్‌ప్రాంతంలో ఉన్న భవనం కుప్పకూలింది. ఐదుగురు మరణించగా మరో ఇద్దరు గాయపడినట్లు అమ్రావతి పోలీస్ కమిషనర్ డాక్టర్ ఆర్తిసింగ్ తెలిపారు.

భవనం కూలిపోవడంతో శిథిలాకిందచిక్కుకున్నవారి మృతదేహాలను రెస్క్యూటీమ్ బయటకు తీసుకొచ్చింది. అయితే సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని ఘటనపై విచారణజరిపిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పవనీత్‌కౌర్ తెలిపారు. ఈభవనం పాతబడి శిథిలావస్థకు చేరుకోవడంతో అమరావతి మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఏడాదిజులైలో కూల్చివేతకు నోటీసులిచ్చినట్లు పౌరసరఫరాల అధికారి తెలిపారు.

మహారాష్ట్ర డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్ విచారం వ్యక్తంచేస్తూ సిఎం సహాయ నిధినుంచి మృతుల కుటుంబాలకు ఐదులక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఏక్‌నాథ్‌షిండే నిర్ణయించారని అన్నారు. గాయపడినవారి వైద్యఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ ఘటనపై విచారణ జరపాలని డివిజనల్ కమిషనర్‌ను ఆదేశించినట్లు ఫడ్నవిస్ ట్వీట్‌చేసారు.

## ప్రభుత్వ అప్రజాస్వామిక విధానంపై

# పోరాడుతూనే ఉంటాం

### పిఎసి సమావేశంలో పవన్

### పవన్‌పై రాజకీయ కుట్ర జరుగుతోందన్న నాదెండ్ల మనోహార్

### జనసేన రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు



**విజయవాడ, అక్టోబరు30, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై పోరాడుతునే ఉంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.సామాన్యుల హక్కులకు రక్షణ లభిస్తేనే ప్రజాస్వామ్యం మనుగడ సాధిస్తోందన్నారు.రాజ్యాంగంలో హక్కులు, బాధ్యతలు అందరికి సమానమన్నారు.వీటికి భంగం కలిగిస్తే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు.ప్రజలను ఇళ్ల స్థలాలు,కాలనీల పేరుతో వంచించి కనీస వాగ్దానాలను అమలు చేయని జగన్మోహనరెడ్డిని స్థిరంగా ఎదుర్కోంటామన్నారు. ప్రశ్నిస్తే తమ కార్యకర్తలను తప్పుడు కేసులతో పెట్టి భయపెట్టాలని ప్రయత్నిస్తే ప్రభుత్వానికి భంగపాటు తప్పదన్నారు. జనసేన రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ఆపార్టీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) సమావేశం అధివారం జరిగింది. పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలకు ఆమోదం తెలిపారు.పవన్ విశాఖ పర్యటన సందర్భంగా ఇటీవల చోటు చేసుకున్న పరిస్థితులు,పర్యటనను అడ్డుకునేందుకు అధికార వైకాంగ్రెస్‌పార్టీ చేసిన దాడులు.భయానక పరిస్థితిని ఈ సమావేశం ఖండించింది.

ఆ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది. దుశ్చర్యను ఖండిస్తూ పార్టీలకు అతీతంగా సంఘీభావం తెలిపిన కేంద్రమంత్రి మురళీధరన్, టిడిపి అధినేత చంద్ర బాబు, సిపిఐ నేత డాక్టర్ నారాయణ,బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి దేవి, బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు సోము వీర్రాజు, లోక్‌సత్తా నాయకులు డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ, బాబ్జీ, తెలంగాణకు చెందిన పలువురు నేతలు,పౌరసమాజం నుంచి వివిధ సంస్థల ప్రతినిధులు, మేధావులు ఈ చర్యలు తప్పు పట్టారని సమావేశంలో వెల్లడించారు. ≫2

# 25వేల ఎకరాల్లో రాష్ట్రంలో పారిశ్రామికవాడలు

### జిల్లాలో 7 లక్షల మందికి ఉద్యోగావకాశాలు

### కోడూరు ఇండస్ట్రియల్ పార్కుకు భూమిపూజ

### పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్

**అనకాపల్లి, అక్టోబరు 30, ప్రభాతవార్త:** కోడూరులో ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రీయల్ పార్క్ ఈటోనగర్‌లతో అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి పరుగులుపెట్టబోతోందని పరిశ్రమలమంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఆదివారం ఆయన అనకాపల్లి మండల కోడూరు గ్రామంలో ఇండస్ట్రీయల్ పార్కుకు భూమి పూజ చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ త్వరలోనే అనకాపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్ర ంలోనే నెంబర్‌వన్ స్థానాన్ని ఆక్రమించనున్నదని చెప్పారు. 60 ఎకరాల్లో ఆటోనగర్ ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఆటోనగర్‌నుంచి అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారిని కలుపుతూ 60 అడుగుల రోడ్డును ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే అచ్చుతాపురం, లంకెలపాలెం, ప్రాంతంలో ఉన్న భూమితో పాటు విశాఖ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్‌లో ఎక్కువ భాగం జిల్లాలోనే ఉంటుందన్నారు. చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు కోడూరు లేఅవుట్‌లో ఏ59-47 సెం.భూమిని 300 చ.మీ. నుండి 1500చ.మీ విస్తీరణం గల 250 స్థలాలుగా అభివృద్ధి చేసేందుకు రూ. 40.57లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. వీటిలో 40 ప్లాట్లు ఎస్సీ, 16 పాట్లు ఎస్టిలకు కేటాయించామన్నారు. జిల్లాలో మొత్తం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 7లక్షలమందికి ఉద్యోగాలుకల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రామిక అభివృద్ధికి మరో 40 ఎకరాలేను ఇచ్చేందుకు రైతుల ముందుకు వచ్చినట్లు తెలిపారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ చొరవతో జిల్లాలోని యువత కలలు నిజమవుతున్నాయన్నారు. అనకాపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి మోడల్‌గా ఆయన తర్చిదిద్దుతున్నారన్నారు. 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇస్తారనిచెప్పారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధితో పాటుగా ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలల్లో నైపుణ్య అభివృద్ధి చేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. వీటిని పరిశ్రమలతో అనుసంధానం చేయడం జరిగింది అన్నారు. ఈ సమావేశానికి అనకాపల్లి ఎంపీపీ గొర్లె అప్పలనాయుడు అధ్యక్షత వహించగా వైస్ జెడ్‌పిపి బి వరాహాసత్యవతి, ఎమ్మెస్‌ఎంఇ డైరెక్టర్ నదియా, ఆర్డిఓ ఏ చిన్నకృష్ణ, ఐఐసీ జోనల్ మేనేజర్ త్రినాధ్, డి దిలీప్‌కుమార్, ఎం జానకిరామరాజు, సర్పంచ్ సేనాపతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

31-10Pg2exHMNWJQE:Layout 1 10/31/22 12:17 AM Page 1





ఆదివారం షాద్‌నగర్‌లో భారత్ జోడో యాత్రలో రన్‌చేస్తున్న రాహుల్ గాంధీ

# కేబుల్ వంతెన

≫ వంతెనకావడంతో మాచ్చునదిపై ఈ వంతెనను కొంతకాలం మూసివేసారు. మరమ్మతులనంతరం నాలుగురోజులక్రితమే ప్రారంభించారని అగ్నిమాపక అధికారులు తెలిపారు. ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వంతెన కూలిపోవడంతో నదిలో పడిన వారిని స్థానికులసహకారంతో అధికారులు కాపాడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు గుజరాత్‌లోమూడురోజుల పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్రమోడీ ప్రమాదం గురించి తెలుసుకోగానే ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఇతర అధికారులతో మాట్లాడారు. క్షతగాత్రులకు అన్నివిధాలా సాయంఅందాలనిఆదేశించారు.సిఎం భూపేంద్రపటేల్ మాట్లాడుతూ తక్షణమే వైద్య సాయం అందించాలనిఆదేశించామని, బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటించారు. ఇదిలా ఆదివారం కావడంతో సందర్శకులు వంతెనపైకి విహారయాత్రగా ఎక్కువసంఖ్యలో వచ్చారు. సుమారు 500 మందివరకూ ఈ వంతెనపైకి సందర్శకులు రావడంతో బరువుకు వంతెన కూలిపోయిందని అధికారులు భావిస్తున్నారు. ఈ హటాత్పరిమాణంతో వందమందికిపైగా గల్లంతయ్యారు. ఇప్పటికీ ఎస్‌డిఆర్ఎఫ్,పోలీస్ సిబ్బంది సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటూ గల్లంతయిన వారి ఆచూకీకోసం ప్రయత్నిస్తున్నారు. చనిపోయిన వారిలో ఎక్కువమంది మహిళలు చిన్నారులే ఉనానరు. 70మందికిపైగా రక్షించామని వారందరినీ ఆసుపత్రులకు తరలించినట్లు అధికారులు తెలిపారు. 150ఏళ్ల కాలంనాటి వంతెన కావడం, అందులోనూ పర్యాటకులను ఎక్కువ ఆకర్షించేదిగా ఉండటంతో ఈ వంతెనపైకి ఎక్కువమంది వస్తుంటారు. వంతెన ఆధునీకరణ, మరమ్మతులకోసం ఏడునెలలపాటు మూసివేసారు. ఈనెల 26వ తేదీనే వంతెనను ప్రారంభించారు.

వంతెన కూలిపోయిన ఘటనపై ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, గతవారంలోనే మరమ్మతులుచేసి ప్రారంభించారని, ఈ దుర్ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందని కార్మికశాఖ సహాయ మంత్రి బ్రిజేస్ మేర్జా అన్నారు. ఈ ఘోరప్రమాదంలో మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలచొప్పున ప్రధానిమోడీ పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలపాలయిన బాధితులకు 50 వేల రూపాయల వంతున సాయం అందిస్తున్నట్లుప్రధాని ప్రకటించారు. అలాగే రాష్ట్రప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు రూ.4లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారం అందించారు. అధికార బిజెపి ప్రభుత్వానిదే ఈ ఘటనకు బాధ్యతఅని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీలు ఆరోపించాయి. కాంగ్రెస్ పార్టీ ఈ ఘోరప్రమాదంపై పూర్తిస్థాయి విచారణజరిపించాలని, వంతెనను తిరిగిప్రారంభించేందుకు అనుమతులు రాకుండానే ప్రారంభించారని నగర పాలకసంస్థ అనుమతులు లేకుండా ఎలా ప్రారంభించారని ప్రశ్నించింది.

**ఐదుగురు సభ్యులతో విచారణకమిటీ**

వంతెన కూలిన సంఘటనపై ఐదుగురుసభ్యులతో విచారణకమిటీనిఏర్పాటుచేస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. పూర్తి వివరాలతో నివేదిక అందచేయాలని ఆదేశించింది. వంతెనను పూర్వపు రాచరిక రాష్ట్రం మోర్బి నిర్మించింది. బ్రిటన్ ఇంజనీరింగ్‌లో అద్భుతంగా పరిగణించారు. స్థానికంగా ఈ వంతెనను జుల్టోపూల్ అని పిలుస్తారు. ఇది సిరామిక్‌టైల్స్, బాత్రూమ్ ఉత్పత్తులు, గోడ గడియారాలను తయారుచేసే వేలాదికర్మాగారాలతో కూడిన ప్రధాన పారిశ్రామిక పట్టణం మోర్బియొక్క పర్యాటకప్రాంతాల్లో ఒకటిగా నిలిచింది.

# పూర్తిస్థాయి భద్రత

≫కమిటీలు శ్రద్ద చూపించాలన్నారు. పాఠశాలల నిర్వాహణ కీలక బాధ్యత కావాలన్నారు. పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు.దీనిపై ఎస్‌ఓపీలను తయారు చేసుకోవాలన్నారు. నూతన విద్యావిధానం అమలుపై అన్ని రకాలుగా సిద్దంకావాలని, ఆ దిశగా అడుగులు ముందుకేయాలన్నారు, పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..వైఎస్సార్ ప్రీప్రైమరీ (పూర్వప్రాథమిక).ప్రైమరీ(ప్రాథమిక) స్కూల్స్ ద్వారా చిన్నతనం నుంచే విద్యార్దుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్లపరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సీఎం జగన్ అన్నారు. జీపీ-1,పీపీ-2, ప్రిపరేటరీ, 1వ తరగతి,2వ తరగతి ఫౌండేషన్ స్కూళ్లు, స్దానిక ప్రాథమిక పాఠశాలల్లో,దీనికి అనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని విలీనం చేస్తున్నారు.ఆ విధంగా ఫౌండేషన్ స్కూళ్లను ప్రారంభిస్తున్నామన్నారు. నూతన విద్యావిధానం వల్ల ఉపాధ్యాయులకు, పిల్లలకు మేలు కలుగుతుందనే విషయాన్ని గుర్తించాలని ఆయా సందర్భాల్లో సిఎం జగన్ అధికారులతో ప్రస్తావించడంతో పాటుగా ఎప్పటికప్పుడు అధికారులనుంచి ఫీడ్ బ్యాక్‌ను నివేదికల రూపంలో తీసుకుంటున్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచిస్తున్నారు. అలా చేయడం వలన ఆయా పాఠ్యంశాలపై మీద గట్టిపట్టున్న ఉపాధ్యాయుల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నారు. ఉపాధ్యాయుల్లో అపార ప్రతిభ ఉంటుందని.ఆ ప్రతిభను వ్యక్తీకరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయులను మంచి చదువుల కోసం వాడుకోవాలని, అందుకనే నూతన విద్యావిధానమని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేస్తున్నారు.విద్యార్ధులకు నాణ్యమైన విద్య అందించేందుకు నైపుణ్యం ఉన్న టీచర్లతో బోధనకే నూతన విద్యా విధానమని ముఖ్యమంత్రి తెలిపారు. నూతన విద్య విధానంలో ఒక స్కూలు మూసేయకూడదన్నారు. ఒక్క టీచర్‌ను కూడా తొలగించకూడదని అధికారులకు స్పష్టం చేశారు. విద్యా రంగంలో సమూల మార్పులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ వారంలో ప్రతిపాదనలను ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. నూతన విద్యావిధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపి) ప్రకారం.. నాణ్యమైన విద్య, నాణ్యమైన బోధన, నాణ్యతతో కూడిన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నూతన విద్యావిధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థుల నిష్పత్తికి తగినట్టుగా ఉపాధ్యాయులు ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు.నాడు-నేడు పనులు నిధుల విడుదల దగ్గర నుంచి పనుల వరకు షెడ్యూల్ ప్రకారం నిర్ణీత సమయంలోగా అన్నీ జరగాలని సిఎంచెప్పారు. దీనివల్ల ఫలితాలు త్వరగా పిల్లలకు అందుతాయన్నారు. నూతన విద్యావిధానం ప్రతిపాదనల ప్రకారం అంగన్‌వాడీ సెంటర్లను మ్యాపింగ్ చేసిన అధికారులు వాటి వివరాలను సిఎంకు తెలిపారు. నూతన విద్యావిధానం కోసం కొత్త తరగతి గదుల నిర్మాణం వల్ల రెండో దశ నాడు-నేడుకు ఎలాంటి భంగం రాకూడదని సిఎం స్పష్టం చేశారు. వచ్చే జూన్ నాటికి నూతన విద్యా విధానానికి అనుగుణంగా పాఠశాలల్లో విద్యాసంస్కరణలు ఉండాలన్నారు.చదువు మాత్రమే సామాజిక రుగ్మతలను,అసమానతలను తొలిగిస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నార నాడు,నేడు మొదటి విడుతలో రూ.4000కోట్లకు పైగా వ్యయంతో ఇంచుమించు 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసామన్నారు. ప్రభుత్వ బడులన్ని ఇప్పుడు కార్పోరేట్ పాఠశాలకు మించిన మౌలిక వసతులు కలిగివున్నాయన్నారు.పిల్లలు ఇప్పుడు తాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమని ఘనంగా చెప్పుకుంటున్నారన్నారు.నాడు,నేడు రెండో దశ ఖర్చు అంచనా రూ.11,267కోట్లు అని తెలిపారు. నాడు,నేడుకింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామన్నారు. ఎమర్జెనీ కోవిడ్ రెస్పాన్స్‌ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికై వైద్య ఆరోగ్యశాఖ ఇందుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆస్పత్రుల్లో పీడియాట్రిక్ కేర్ యూనిట్లు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో,సామాజిక వైద్య కేంద్రాల్లో ఎమర్జెనీ కోవిడ్ రెస్పాన్స్‌ప్లాన్ అమలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో యుద్ధ ప్రతిపాదికన వసతులు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఎమర్జెన్సీ కోవిడ్ రెస్పాన్స్ ప్లానింగ్ పేరుతో రూ.696కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.



ఆదివారం గుజరాత్ వచ్చిన ప్రధాని మోడీకి వడోదరలో ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రజలు

# ఏరోస్పేస్ రంగాలు

≫ దేశీయంగా చేపడుతుంది. తొలి దేశీయ తయారీ రవాణా విమానం 2026 సెప్టెంబరులో అందుబాటులోకి రాగలదని మోడీ వెల్లడించారు.సభలోమోడీ మాట్లాడుతూ భారత్ నేడు యుద్ధవిమానాలు, ట్యాంకులు జలాంతర్గాములను తయారుచేస్తోందని, భారతీయ మందులు వ్యాక్సిన్లుప్రపంచ వ్యాప్తంగా మిలియన్లజనాభాప్రాణాలను కాపాడుతున్నాయని ఇపుడు రవాణా విమానాల తయారీలోకూడా భారత్ అతిపెద్ద అంతర్జాతీయ విపణి కేంద్రంగా మారుతున్నదని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చినతర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు తెచ్చామని, సంస్కరణలు ఉత్పాదక రంగానికి ఎంతోప్రయోజనంచేకూర్చాయని ఇందుకు ఎంతోప్రోత్సాహం కూడా ఇచ్చాయన్నారు. పిఎం గతిశక్తి నేషనల్ మాస్టర్‌ప్లాన్, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీద్వారా దేశంలోని లాజిస్టిక్ వ్యవస్థలో మార్పులు తీసుకువస్తున్నట్లు మోడీ వెల్లడించారు. రక్షణరంగ ఎగుమతులు ఇపుడు ఐదు బిలియన్ డాలర్లకంటే ఎక్కువ ఉన్నాయని, 2025 నాటికి రక్షణరంగ తయారీలో 25 బిలియన్ డాలర్లకు చేరుకోవాలన్న లక్ష్యంతో ఉన్నామని అన్నారు. సి295 విమానం ఐదునుంచి పదిటన్నుల సామర్థ్యంతో ఉంటుంది. గరిష్టంగా 71 మంది ప్రయాణీకులు లేదా 50 మంది పారాట్రూపర్ల వ్యూహాత్మకరవాణాకు అనుకూలంగా ఉంటుంది. రవాణాకోసమే ఎక్కువ వినియోగిస్తారు.టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ ఒప్పందంజరిగిన 56 విమానాల్లో సెప్టెంబరు 2023 నాటికి 16, ఆగస్టు 2025 మధ్య వస్తాయి. ఇక మొదటిది మేడిన్ ఇండియా 2026 సెప్టెంబరునాటికి బయటకు వస్తుందని, 2031 నాటికి ఎనిమిది విమానాలుచొప్పున మొత్తం 56 విమానాలను అందచేస్తారని వెల్లడించారు.

## నవంబర్ 12న తెలంగాణకు ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్30:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నవంబర్ 12న తెలంగాణకు రానున్నారు. ఈ సందర్భంగా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని జాతికి అంకితం చేయనున్నారు. రూ.6,120 కోట్లతో కేంద్ర ప్రభుత్వం రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునర్మిర్మాణం చేసింది. గత ఏడాది మార్చ్‌లోనే ఉత్పత్తి ప్రారంభమైంది. ఇప్పుడు నరేంద్ర మోడీ అధికారికంగా జాతికి అంకితం చేయనున్నారు. ఇప్పటికే కేంద్ర ఎరువుల శాఖ అధికారుల రామగుండం పోలీసులు కమిషనర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌తో ఏర్పాట్లను పరిశీలించారు.

## రూ. 5.24 కోట్లపై రాజగోపాల్‌కు ఇసి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు 30:** మునుగోడు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘం నోటీసు జారీ చేసింది. రాజగోపాల్‌రెడ్డి దాదాపు రూ.5.24 కోట్లను స్థానిక వ్యాపారులు,వ్యక్తులకు చెందిన 22 బ్యాంకు ఖాతాలకు మళ్లించారని, ఆ డబ్బంతా మునుగోడు ఉప ఎన్నికల్లో పంపిణీ చేయడం కోసమేనని టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి పలు పత్రాలను ఈసీకి సమర్పించారు.

ఆ ఖాతాల నుంచి డబ్బులు తీసుకోకముందే 22 బ్యాంక్ ఖాతాలను స్తంభింప జేయాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో ఈ తరహాలో భారీగా నగదు బదిలీ చేయడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని ఫిర్యాదులో పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఫిర్యాదుపై స్పందించిన ఎన్నికల సంఘం రాజగోపాల్‌రెడ్డికి నోటీసు జారీ చేసింది. సోమవారం సాయంత్రం 4 గంటల్లోగా సమాధానం చెప్పాలని వివరణ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని ఈసీ నోటీసులో పేర్కొంది.

### వారం - వర్జ్యం

**31-10-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
సప్తమి తె.03-02; పూర్వాషాఢ ఉ.08-31
వర్జ్యం మ.03-57 ల 05-26
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**వృషభం:** ముఖ్యమైన పనులు వాయిదా. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మిథునం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కర్కాటకం:** ఆదాయానికి మించిన ఖర్చు లుంటాయి. సాహస నిర్ణయాలు అమలు.

**సింహం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** విద్యార్థులు శ్రమకు తగిన ఫలితాలు పొందుతారు.కోర్టు వ్యవహారాలు వాయిదా.

**తుల:** అనాథాశ్రమాలకు శక్తిమేరకు సహాయం చేస్తారు. కుటుంబంలో స్పర్థలకు అవకాశం.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వల్ల స్వల్ప నష్టాలు. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. హోల్ సేల్ వ్యాపారులకు లాభాలధికం.

**మకరం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**కుంభం:** సామాన్యంగా ఉంటుంది. వృత్తి విద్యాకోర్సుల ఆసక్తి ఏర్పడుతుంది.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది.


- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మరో రూ. 2 పెరిగిన విజయ పాలు

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పాల వినియోగదారులపై ఆర్థిక భారం పెరగనున్నది.పాల వినియోగదారుల్లో ఎక్కువగా చెలామణిలో ఉండే విజయా మిల్క్ ప్యాకెట్ల ధరలు నవంబరు1 నుంచి పెరుగుతున్నాయి.ఈ విషయాన్ని కృష్ణా మిల్క్ యూనియన్ అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రీయంగాను, పొరుగు రాష్ట్రాల నుంచే మిల్క్ ప్యాకెట్లు ధరలు మార్కెట్లో పెంచారు.ఈ క్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ వాటి బాట పట్టింది.నవంబరు అ నుంచి విజయ ఫుల్ క్రీమ్, విజయ గోల్డ్ పాలదరలపై లీటరుకు రూ.రెండు పెంచింది.విజయ ఫుల్ క్రీమ్ అరలీటరు ప్యాకెట్ ధర రూ.34 ఉండగా,ఇకపై రూ.35 ధర పెరుగుతుంది.విజయ గోల్డ్ ప్యాకెట్ అర లీటరు ప్యాకెట్ ధర రూ.35 ఉండగా రూ.36కు పెరుగుతుంది.ఇడి అధికారికంగా పాల ఫ్యాకెట్ ధర కాగా వాటిని ఇంటికి తీసుకుని వచ్చి అందించే వెండర్ ప్యాకెట్‌కు రూ.1 అదనంగా తీసుకుంటారు.అంటే వినియోగదారునిపై అదనంగా లీటరు పాలకు రూ.నాలుగు పడుతుంది.రవాణా ఖర్చులు,ఫ్యాకింగ్ మెటీరియల్ ధర,నిర్వాహణ ఖర్చులు అనుహ్యంగా పెరగడం వలన ఈ ధరల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ స్పష్టం చేసింది.దీనితోడు పాల సేకరణ సందర్భంలో పాడిరైతులకు గతంలో కన్నా ఎక్కువ ధర చెల్లించ వస్తోందని వివరించింది,పేద,సామాన్య మధ్య తరగతి వినియోగదారులు ఉపయోగించే లోఫ్యాట్(డీటీఎం), ఎకానమీ(టీఎం),ప్రీమియం(ఎస్‌టీడీ) పాలధరల్లో ఎటువంటి మార్పు లేదని కృష్ణా మిల్క్ యూనియన్ ఎండీ కొల్లి ఈశ్వరబాబు తెలిపారు.

# పోరాడుతూనే ఉంటాం

≫వారందరికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానంలో ధన్యవాదాలు తెలిపారు.విశాఖలో 180 మందిపై వివిధ సెక్షన్లుతో అక్రమ కేసులు పెట్టారని,వారిలో 28మందిపై హత్యాయత్నం కేసులు పెట్టారని ఈ సమావేశంలో కొందరు నేతలు వివరించారు.వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి ధైర్యాన్ని ఇచ్చిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ చేసిన తీర్మానాన్ని సమావేశం ఏక గ్రీవంగా ఆమోదించింది.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఉద్వేగంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నియంత పోకడలు చెల్లవ న్నారు. రౌడీలు రాజ్యాలు ఏలకూడదన్నారు.అక్రమ నిర్భందాలకు జనసేన వెరవదన్నారు.ప్రభుత్వ వైఫల్యాలు తెలుస్తాయని జనవాణి అడ్డుకున్నామన్నారు. అధికారంలో ఉన్నవారు రౌడీలు మాదిరిగా ఎందుకు ప్రవర్తిస్తున్నారో అర్ధం కావడం లేదన్నారు.తమ పార్టీ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.వాటిలో అత్యధిక భాగం ప్రభుత్వం ప్రోసెసింగ్ చేస్తుందన్నారు.పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ జనసేన పార్టీకి జనాదరణ పెరుగుతుందన్నారు.జనసైనికలను ఇబ్బందులు పెట్టేలా ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు.విశాఖపట్టణంలో జరిగిన ఘటన రాష్ట్రం మొత్తం చూసిందన్నారు. కుట్ర పూరితంగా అధికారపార్టీ నాయకులు వ్యవహరించారన్నారు.ఐపిఎస్ అధికారి పవన్ కల్యాణ్ పట్ల వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.హోటల్‌లో చొరబడి మరీ జనసేన నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఘటనా స్థలంలో లేనివారిపై హత్యాయత్నం కేసులు పెట్టారన్నారు.ప్రభుత్వ దాష్టీకాలను జనసేన నాయకులు ఎదర్కొన్న తీరు అభినందనీయమన్నారు.పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నాయకులకు అండగా నిలబడి భరోసా ఇచ్చారన్నారు. న్యాయస్థానంపై ఉన్న నమ్మకం వమ్ముకాలేదన్నారు. పోలీసుల తీరు తప్పుబడుతూ తొమ్మిది మందికి కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు.వారందరికి అండగా నేనున్నాననే ఒక నమ్మకం,ధైర్యం పవన్ స్వయంగా వారిదగ్గరకు వెళ్ళి కల్పించారన్నారు.భవిష్యత్తులో ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం కట్టాలన్నారు.అధికారంలో ఉన్న పార్టీ అరాచకాలు,అవినీతిని నిలదీయాలని పిలుపును ఇచ్చారన్నారు.రాష్ట్రంలో జగనన్న కాలనీల నిర్మాణంపై నవంబరు మూడవ వారంలో మూడు రోజులు సోషల్ ఆడిట్‌ను నిర్వహించి,చివరి వారంలో జనసేన అధినేత పవన్‌కు అందిస్తామన్నారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. కార్యక్రమానికి ముందు జాతీయరహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసరసేవలందించేందుకు జనసేన పార్టీ ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను పవన్ కల్యాణ్ ప్రారంభించారు.



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.57కోట్లు
మరణాలు-65.93 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1601
మరణాలు - 5

**తెలంగాణలో**

తాజా కేసులు- 66
మృతులు -0

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 489165
2nd Prize Rs.7000/- 30588
3rd Prize Rs.3500/-
10960 23230 46173 47266 61733
62438 64257 84456 85333 96306
4th Prize Rs.200/-
0996 1247 1771 2935 3945 4769 5036
6798 7562 8302
5th Prize Rs.100/-
0288 0305 1018 2241 2256 2978 3186
6045 6914 8132
6th Prize Rs.50/-
0203 1198 3102 4797 5946 7151 8576
0248 1328 3150 4869 6017 7167 8650
0342 1338 3188 4900 6247 7226 8742
0554 1439 3281 4908 6249 7392 8861
0787 1826 3518 5019 6257 7416 9112
0793 2175 3554 5063 6264 7468 9307
0810 2209 3565 5077 6446 7582 9422
0836 2272 3643 5106 6526 7821 9616
0860 2481 3749 5251 6558 7979 9726
0864 2502 3927 5262 6643 8017 9773
0919 2541 4184 5417 6909 8052
0930 2644 4235 5502 6932 8159
1040 2682 4372 5642 6933 8266
1130 2748 4666 5656 6939 8267
1180 2986 4678 5798 7046 8482

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 267872
2nd Prize Rs.7000/- 55474
3rd Prize Rs.3500/-
10192 17969 37755 41958 46830
56852 61020 64312 65661 99848
4th Prize Rs.200/-
0115 0244 0568 0976 2091 3081 7363
7977 8224 9894
5th Prize Rs.100/-
0740 0894 3514 4875 5579 7536 8026
8038 8534 9562
6th Prize Rs.50/-
0640 1908 2737 4199 5970 7603 9091
0748 2006 2772 4267 6147 7717 9141
0765 2055 2819 4495 6174 7794 9153
0818 2081 2893 4627 6235 7836 9358
0891 2113 3281 4705 6329 8036 9365
1035 2152 3318 5155 6542 8053 9652
1118 2282 3513 5242 6639 8162 9714
1122 2443 3770 5260 6866 8223 9750
1426 2545 3795 5276 6902 8292 9827
1453 2587 3857 5310 6956 8467 9959
1494 2637 3956 5341 7001 8468
1566 2639 3984 5439 7006 8505
1631 2647 4172 5686 7019 8751
1664 2654 4177 5785 7103 8861
1824 2707 4185 5804 7217 8979

### ROSA DEER SILVER SUNDAY
DrawDate on:30/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 621638
2nd Prize Rs.7000/- 94620
3rd Prize Rs.3500/-
29740 36784 49153 59000 61596
65854 82175 91108 97311 97327
4th Prize Rs.200/-
2301 2791 4204 4270 5226 6276 8007
8700 9403 9553
5th Prize Rs.100/-
0585 1059 1199 3649 5169 5531 6067
7161 9345 9624
6th Prize Rs.50/-
0003 1446 2567 3671 5922 7978 9566
0033 1618 2585 3701 6012 8023 9668
0080 1626 2675 4132 6122 8027 9699
0177 1771 2723 4201 6170 8062 9711
0213 1829 2928 4269 6231 8178 9718
0231 1850 3046 4300 6280 8207 9753
0270 1907 3060 4405 6368 8604 9805
0511 2082 3145 4662 6450 8720 9852
0616 2098 3284 4873 6848 8893 9904
0686 2152 3409 5158 6998 9038 9941
0776 2165 3413 5340 7156 9098
0833 2295 3437 5387 7211 9134
1055 2305 3446 5525 7507 9139
1120 2327 3527 5597 7579 9289
1144 2477 3546 5912 7924 9522

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 738926
2nd Prize Rs.7000/- 61650
3rd Prize Rs.3500/-
00816 04601 05158 16210 23335
25052 34284 59047 67530 68666
4th Prize Rs.200/-
2012 3363 3371 3857 4213 4410 5652
6535 6982 7411
5th Prize Rs.100/-
0987 1583 2121 3254 4294 4598 5890
6831 8744 9665
6th Prize Rs.50/-
0062 1692 3025 4729 6630 8527 9422
0232 1747 3340 4753 6665 8545 9566
0303 1749 3372 5114 6738 8689 9601
0327 1843 3583 5371 6971 8716 9660
0465 1866 3805 5484 7058 8718 9676
0467 1900 3822 5512 7466 8850 9738
0481 1986 3830 5519 7488 8856 9744
0504 1992 3872 5560 7695 9067 9787
0608 2427 3955 5763 8076 9133 9949
0756 2488 3960 5842 8079 9149 9958
1019 2566 4038 6192 8192 9292
1156 2661 4170 6196 8209 9296
1161 2700 4197 6282 8221 9334
1253 2758 4280 6408 8235 9340
1479 2888 4705 6538 8304 9379

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 554849
2nd Prize Rs.7000/- 24302
3rd Prize Rs.3500/-
21237 34196 50726 58797 63527
80184 81653 88774 93131 99087
4th Prize Rs.200/-
0173 2205 3198 3921 4614 5255 6770
7052 7468 8823
5th Prize Rs.100/-
0202 1348 2272 3721 4462 4563 6108
6601 7233 9154
6th Prize Rs.50/-
0239 1216 3271 4440 6116 7225 8723
0459 1390 3311 4458 6241 7411 8727
0486 1416 3336 4545 6333 7483 9067
0554 1560 3466 4685 6404 7523 9310
0566 1770 3496 4866 6518 7810 9368
0572 1791 3582 5167 6582 7855 9528
0746 1911 3995 5267 6592 7945 9577
0747 1948 4000 5310 6760 8098 9655
0751 2116 4004 5392 6809 8191 9815
0759 2355 4104 5470 6872 8265 9918
0787 2477 4181 5522 6882 8277
0791 2499 4182 5630 6927 8341
0793 2578 4220 5810 6952 8444
0935 2646 4309 5852 7113 8530
1171 2691 4418 6111 7164 8650

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 131653
2nd Prize Rs.7000/- 10140
3rd Prize Rs.3500/-
09855 18558 19946 43304 56210
65384 77183 80538 87815 88364
4th Prize Rs.200/-
0510 0919 1610 2860 7266 7520 7594
7613 7908 8861
5th Prize Rs.100/-
1903 2108 2128 2455 2660 3623 3973
7523 7997 9928
6th Prize Rs.50/-
0159 1008 2283 4593 6033 7568 9158
0338 1063 2297 4775 6187 7583 9237
0576 1259 2578 4846 6241 7672 9246
0629 1302 2717 4877 6322 7833 9300
0633 1418 2906 4889 6329 8057 9319
0653 1444 2987 4928 6350 8223 9347
0665 1477 2989 4964 6409 8355 9429
0746 1572 3185 5065 6424 8374 9538
0782 1584 3250 5110 6440 8475 9645
0848 1853 3724 5305 6519 8568 9723
0867 1870 3890 5453 6596 8611
0888 1882 3997 5663 6622 8812
0914 1927 4045 5849 7138 8828
0942 2032 4299 5905 7393 8848
0994 2102 4449 5940 7535 8973

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 399137
2nd Prize Rs.7000/- 62112
3rd Prize Rs.3500/-
02654 13470 28292 32011 40045
44069 47768 60339 76194 77181
4th Prize Rs.200/-
0349 0456 0489 1063 1226 1905 5933
6467 8631 8710
5th Prize Rs.100/-
0551 0692 4617 4968 5060 5309 5920
7099 8446 8964
6th Prize Rs.50/-
0034 0990 2606 4374 6366 8002 9143
0113 1031 2627 4385 7059 8014 9313
0193 1045 2687 4460 7210 8030 9357
0197 1196 2732 4722 7220 8119 9382
0363 1390 3213 4732 7261 8198 9388
0390 1487 3237 5075 7274 8214 9435
0469 1537 3384 5121 7342 8384 9469
0476 1656 3468 5202 7412 8548 9641
0498 1733 3485 5241 7428 8562 9653
0553 1759 3769 5360 7483 8739 9712
0562 1808 3836 5603 7667 8770
0612 1965 3992 5635 7693 8800
0707 1999 4131 5881 7780 9055
0734 2225 4165 6246 7782 9065
0813 2526 4237 6351 7838 9132

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 763869
2nd Prize Rs.7000/- 69668
3rd Prize Rs.3500/-
28516 34204 35012 36307 39693
39927 43252 75019 75597 86431
4th Prize Rs.200/-
0525 2246 5553 6185 6497 6505 7266
8023 8789 8911
5th Prize Rs.100/-
0100 1579 1739 1928 2034 3514 5257
6183 6577 7611
6th Prize Rs.50/-
0007 1516 2922 4573 5856 7410 8528
0053 1585 3064 4702 5994 7594 8557
0203 1661 3116 4759 6014 7709 8606
0225 1718 3121 4783 6077 7723 8618
0298 1836 3147 4807 6253 7878 8644
0390 2028 3212 4852 6276 7983 8672
0391 2257 3431 4952 6471 8058 9428
0444 2436 3490 4973 6553 8068 9511
0599 2517 3499 5221 6791 8136 9719
0600 2616 3757 5265 6836 8183 9833
0936 2670 3862 5271 7038 8208
1047 2704 4096 5461 7109 8221
1253 2735 4203 5555 7244 8300
1367 2752 4394 5608 7251 8391
1498 2803 4399 5686 7264 8507

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 925733
2nd Prize Rs.7000/- 42560
3rd Prize Rs.3500/-
08755 29337 31667 38665 49326
54300 61753 66530 95660 98224
4th Prize Rs.200/-
0215 1504 1725 2185 3077 3354 5514
7203 8668 9162
5th Prize Rs.100/-
0566 0941 4416 4685 5500 5856 8526
8676 8780 9754
6th Prize Rs.50/-
0039 1246 3390 4263 5828 7383 9091
0214 1387 3414 4343 5876 7410 9181
0452 1751 3430 4369 6082 7507 9245
0522 1825 3441 4432 6093 7551 9401
0725 1965 3511 4547 6222 8194 9490
0764 2117 3521 4796 6401 8230 9559
0780 2180 3681 4912 6420 8270 9716
0804 2600 3682 5042 6600 8474 9726
0860 2686 3735 5177 6617 8535 9782
0930 2771 3905 5204 6713 8551 9954
1027 2963 3923 5380 6821 8569
1055 3028 3939 5391 6880 8788
1091 3093 3991 5446 6885 8803
1102 3172 4106 5544 6995 8915
1221 3309 4252 5663 7034 9020

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 864332
2nd Prize Rs.7000/- 38243
3rd Prize Rs.3500/-
17532 21561 29221 52252 59271
64412 84369 89759 94375 97479
4th Prize Rs.200/-
0084 1105 1667 1800 1894 2191 2392
3856 7264 9752
5th Prize Rs.100/-
0300 0701 0841 1647 2315 3513 4663
6128 7468 9744
6th Prize Rs.50/-
0034 2117 3683 4777 5817 7777 9142
0055 2254 3706 4800 5998 7831 9294
0223 2374 3786 4894 6009 7869 9354
0315 2404 3801 4996 6041 7986 9433
0489 2428 3916 5045 6171 8055 9450
0504 2464 3961 5162 6449 8058 9683
0706 2530 4083 5192 6513 8135 9717
0777 2719 4133 5195 6650 8165 9767
0917 2742 4138 5289 6887 8234 9794
1087 3076 4143 5383 7033 8422 9891
1423 3161 4519 5405 7086 8453
1437 3202 4576 5506 7206 8590
1536 3234 4655 5591 7221 8674
1654 3308 4724 5647 7347 8993
2007 3501 4768 5653 7773 9088

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 351744
2nd Prize Rs.7000/- 62976
3rd Prize Rs.3500/-
16334 27539 27825 38414 49204
51148 62308 73620 84738 95944
4th Prize Rs.200/-
0110 0340 0654 0674 2244 4283 4672
6595 8086 9537
5th Prize Rs.100/-
0419 1320 1433 1537 2481 3627 7979
8516 8642 9173
6th Prize Rs.50/-
0098 1283 3334 4938 6381 7731 8577
0157 1328 3360 4966 6412 7758 8609
0273 1470 3446 4982 6758 7783 8651
0328 1757 3532 5077 6781 7809 8734
0358 2349 3552 5411 7014 7907 8885
0383 2492 3690 5722 7030 7926 8990
0608 2535 3699 5733 7096 7957 9111
0734 2669 3820 5737 7100 7960 9466
0758 2972 3822 5845 7169 7987 9953
0774 3015 4001 6026 7193 8112 9996
0797 3021 4146 6118 7220 8125
0989 3100 4695 6168 7296 8217
1079 3121 4755 6223 7320 8243
1108 3151 4784 6258 7411 8349
1257 3269 4892 6293 7689 8448

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 494938
2nd Prize Rs.7000/- 83141
3rd Prize Rs.3500/-
15919 26583 37441 48130 48906
59426 61724 72502 83864 94314
4th Prize Rs.200/-
3179 4990 5226 5660 5775 6339 7343
7962 8896 9150
5th Prize Rs.100/-
0737 0836 1302 2229 2411 4190 6248
7356 8724 8842
6th Prize Rs.50/-
0042 1629 3441 4926 6121 7352 8781
0179 1700 3531 5015 6437 7642 8843
0436 1820 3967 5016 6460 7721 8972
0458 2268 4069 5153 6474 7816 9203
0579 2281 4256 5244 6526 7830 9385
0608 2328 4475 5252 6591 7918 9445
0909 2464 4479 5270 6601 7988 9624
0967 2517 4549 5276 6631 8012 9717
1090 2544 4580 5330 6704 8107 9755
1118 2681 4591 5411 6731 8139 9819
1150 2813 4632 5553 6894 8273
1241 3174 4758 5700 6987 8357
1249 3200 4839 5920 7123 8528
1538 3313 4875 5991 7221 8591
1597 3339 4906 6016 7237 8689

# కొండెక్కిన రూ.300 దర్శన టిక్కెట్ల కరెంట్ బుకింగ్ !

## కౌంటర్లకు చరమగీతం




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్ష దైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సామాన్య భక్తులు సైతం త్వరగా దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని శ్రీనివాసం వసతిసముదాయంలో ఉన్న 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కరెంట్‌బుకింగ్ కౌంటర్‌కు చరమగీతం పాడింది. ఈ కౌంటర్ ద్వారా రెండు సంవత్సరాల క్రిందట రోజుకు రెండువేల టిక్కెట్లు వరకు ఏరోజు దర్శనం ఆ రోజుకు సంబంధించి జారీచేసేవారు. ఈ కౌంటర్‌ద్వారా తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన సామాన్యభక్తులేగాక తెలుగురాష్ట్రాల భక్తులు తిరుపతికి చేరుకుని క్యూలైన్లలో నిలబడి పొందేవారు. టిక్కెట్లు అందుకున్న భక్తులు శ్రీనివాసం వసతిసముదాయం వద్ద నుంచే ఆర్టీసి బస్సుల్లో కొండకు చేరుకుని ప్రశాంతంగా ఇష్టదైవాన్ని దర్శించుకునే సదుపాయం ఉండేది. అయితే 2020లో కరోనా కారణంగా ఈ ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల జారీ కరెంట్‌బుకింగ్ కౌంటర్‌ను కూడా మూసివేశారు. ఆ తరువాత 2022 మార్చినెల నుంచి సాధారణ దర్శనాలు అమలుచేస్తున్నా ఈ కరెంట్‌బుకింగ్ కౌంటర్‌ను తిరిగి పునరుద్దరణ చేయలేదు. ఇదే సమయంలో ఆఫ్‌లైన్‌లో ఉచిత సర్వదర్శన టైమ్ స్లాట్ టోకెన్లు జారీచేసే కౌంటర్లను పునరుద్ధరించనున్న టిటిడి అధికారులు కరెంట్ బుకింగ్ 300 రూపాయలు టిక్కెట్ కౌంటర్‌ను పున:ప్రారంభిస్తే టిటిడికి ఆదాయంతోబాటు పలు రాష్ట్రాలకు చెందిన భక్తులు మరింతమంది సులభంగా వెంకన్నను దర్శించుకునే వీలుకలుగుతుందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలకు చెందిన సామాన్యభక్తులు, ఎటువంటి సిఫార్సులేఖలు లేకుండా నేరుగా స్వామివారి దర్శనం చేసుకునే భక్తులకు సాధారణ సర్వదర్శనం శరణ్యమైంది.

ప్రస్తుతం టిటిడి యాజమాన్యం అవసరాలకనుగుణంగా 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లతోబాటు ఆర్జితసేవలుచివరకు అంగప్రదక్షణ, వృద్ధులు, దివ్యాంగుల దర్శనాలను ఆఫ్‌లైన్ నుంచి ఆన్‌లైన్ చేసేసింది. అన్ని దర్శనాలు ఆన్‌లైన్‌లోనే భక్తులు ముందుగా బుక్‌చేసుకుని ఆయా తేదీల్లో తిరుమలకు రావలసి ఉంది. రోజువారీగా అంగ ప్రదక్షణ (శుక్రవారం మినహాయించి) 750 ఉచిత టోకెన్లు,వెయ్యిమందికి ప్రత్యేక దర్శనాల ఉచిత టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్నారు. దీనివల్ల చాలావరకు గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యభక్తులు ఈ టోకెన్లను పొందలేకపోతున్నారనేది అత్యధికశాతంమంది భక్తుల ఆవేదన. ఈ కారణాలతో తిరుపతిలో కరెంట్‌బుకింగ్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లు జారీచేసేలా పునరుద్ధరణచేస్తే మరికొంతమంది సామాన్యభక్తులకు వెంకన్న దర్శనం అందుబాటులోకి వస్తుందనేది కూడా భక్తులు చెబుతున్నారు.

రానున్న రోజుల్లో తిరుమలలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే శ్రీవాణి విఐపి బ్రేక్‌దర్శనాల టిక్కెట్లు తిరుపతి మాధవంలో ప్రత్యేక కౌంటర్లలో జారీచేయనున్నారు. వీరికి వసతి కూడా ఇందులోనే అందుబాటులోకి తీసుకురానున్నారు. మరి టిటిడి అధికారుల, పాలకమండలి ఆ దిశగా స్పందిస్తుందని భక్తులు ఆశిస్తున్నారు. మంగళవారం (నవంబర్ 1నుంచి) తిరుపతిలోని శ్రీనివాసం, గోవిందరాజస్వామి ఉచిత సత్రాలు, అలిపిరిభూదేవి కాంప్లెక్స్ వద్ద కౌంటర్లలో సర్వదర్శన ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 25వేల వరకు జారీకి టిటిడి సిద్ధమైంది.



# రేపు దేవదేవునికి పుష్పయాగం

## నేడు అంకురార్పణ

**తిరుమల, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామివారికి రేపు (మంగళవారం) నవంబర్ 1వ తేదీ మధ్యాహ్నాం ఆగమోక్తంగా టిటిడి అధికారులు పుష్పయాగం నిర్వహించనున్నారు. సాధారణంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత వచ్చే శ్రవణా నక్షత్రాన దేవదేవుడు గోవిందునికి పుష్పయాగం జరిపించడం పరిపాటి. ఈ ఏడాది కూడా ఇటీవలే సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత శ్రీనివాసుడి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రం మంగళవారం వస్తుండటంతో ఆ రోజు శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగుతుంది. రేపు ఉదయం శ్రీవారి ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్ప స్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణమండపానికి వేంచేపుచేసి స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అక్కడ పాలు, పెరుగు, తేనె,చందనం,పసుపు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేరోజు మధ్యాహ్నాం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు వివిధ రకాల పుష్పాలు,పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు.

ఈ కారణంగా ఆలయంలో స్వామివారికి జరిగే అష్టదళపాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జిత సేవలు రద్దయ్యాయి.



### తిరుమలలో కొనసాగుతున్న

# భక్తుల రద్దీ!

**తిరుమల, అక్టోబరు 30 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతపుసెలవులు ఆదివారం ఉదయం కూడా తిరుమలలో భక్తులు పోటెత్తారు. భారీగా భక్తులు కొండకు చేరుకోవడంతో కంపార్టుమెంట్లన్నీ నిండిపోయి భక్తుల లైన్లువెలుపల నాలుగు కిలో మీటర్లు వరకు చేరాయి. వెలుపల క్యూలైన్లలో గోవిందుని దర్శనానికి భక్తులు అవస్థలు పడుతున్నారు. ఆదివారం సాయంత్రానికి సర్వదర్శనంలో 24గంటలు సమయం నిరీక్షిస్తున్నారు. ఈ రద్దీ మంగళవారం వరకు కొనసాగే అవకాశం ఉంది. ఆదివారం సాయంత్రం వరకు భక్తుల రద్దీ వెలుపల క్యూలైన్లలోనే కొనసాగుతోంది. సాయంత్రం వరకు 57వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

### బ్లాక్‌లో దొరికిన సుపథం

# ప్రవేశ టిక్కెట్లు

**తిరుమల,అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని చెంత భక్తితో,సేవాభావంతో సేవలందించాల్సిన ఒఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చేతివాటం చూపించి తిరుమల వెంకన్న సుపథం ప్రవేశదర్శనటిక్కెట్లను బ్లాక్‌లో అధికధరకు విక్రయించాడు. పోలీసుల విచారణతో ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి వచ్చిన ఉదంతం ఇది.. 300 రూపాయలు దర్శన టిక్కెట్లను వందరెట్లు అధికధరకు భక్తులకు అందించి టిటిడి విజిలెన్స్‌కు పట్టుబడ్డాడు.

ఈ అక్రమాల్లో చిత్తూరుజిల్లాలోని కాణిపాకం వినాయక ఆల యంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగాగా పనిచేసే కరుణాకర్ కీలకపాత్ర పోషించాడనేది ఫిర్యాదు. కాణిపాకం ఆలయంలో కరుణాకర్ ఔట్‌సోర్సింగ్‌లో ఉద్యోగిగా సేవలందిస్తున్నాడు. తరచూ అతను తిరుమలకు వచ్చి తమకు తెలిసిన వారికి సుపథం దర్శనం చేయించేవాడని విజిలెన్స్ సమాచారం.

ఈ నేపథ్యంలో ఐదురోజుల క్రిందట కర్నాటకకు చెందిన 12మందిభక్తులకు 300 రూపాయలు సుపథం దర్శనం కోసం 32వేల రూపాయలు తీసుకుని దర్శన టిక్కెట్లు విక్రయించాడు. దీనిపై బాధిత భక్తుల ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ పోలీసులు కరుణాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కరుణాకర్‌పై తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# మన్నవరానికి త్వరలో పెద్ద కేంద్ర సంస్థ

## బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ వెల్లడి



**శ్రీకాళహస్తి,అక్టోబరు 30 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మన్నవరంలో త్వరలోనే ఓ పెద్ద కేంద్ర ప్రభుత్వ సంస్థ రాబోతుందని రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ తెలిపారు. ఆదివారం ఇక్కడి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన 'మీట్‌ద ప్రెస్‌కు' కోలా ఆనంద్ ముఖ్యఅతిధిగా వచ్చారు.ఈ సందర్భంగా ఆయన దేశంలోనూ, రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వ విజయకేతాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల గురించి వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 2009లో కేంద్ర ప్రభుత్వం ఎన్‌టిపిసి సారధ్యంలో భారీ పరిశ్రమను ఏర్పాటు చేసారు.అయితే తరువాత కాలంలో ఈ ప్రాజెక్టు రాజకీయ గ్రహణంలో కనుమరుగైంది.ఈ నేపథ్యంలో ఇక్కడ మరో కేంద్ర భారీ పరిశ్రమ రానున్నట్లు కోలా ఆనంద్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**ప్రజా హక్కుల పరిరక్షణకు ప్రజలు ఏకం కావాలి!**

నేడు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. దానిని పరిరక్షించుటకు రాజకీయ పార్టీలే కాదు.ప్రజలు కూడా ఏకం కావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో నేడు రౌడీయిజం, దౌర్జన్యం, దోపిడి ఎక్కువైందన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధికార పార్టీ 'పోలీసు రాజ్యాన్ని' నడిపిస్తున్నారని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకే హక్కుల పరిరక్షణకు ప్రజలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆది నుంచి రాష్ట్రంలో బిజెపి ఆందోళనలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ ఎపెట్టిన ఇసుక విధానం దారుణమని విజయవాడలో బైఠాయించామన్నారు. ఇక కోవిడ్ వేళల్లో కూడా ఇళ్ల నుంచే ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు చేసిన ఏకైక పార్టీ బిజెపి అని వివరించారు.బిజెపి ఎప్పుడూ ప్రజల పక్షమే అని కోలా ఆనంద్ వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రస్తుతం నెలకొన్నవాతావరణం గత 40సంవత్సరాల్లో ఎప్పుడూ లేదన్నారు.అధికారం శాశ్వతం కాదని వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక తిరుమలేశుని సన్నిధిలో రాజకీయ జోక్యం పెరిగిందని 'పలుకుబడి కల్గిన వారికి మాత్రమే శ్రీవారి దర్శనం'అన్నట్లు మారిందన్నారు.

**అమరావతి రాజధానికే బిజెపి కట్టుబాటు:**

భారత ప్రధాని నరేంద్రమోది శంకు స్థాపన చేసిన అమరావతి రాజధానికే కట్టుబడి ఉందన్నారు.ఈ మేరకు తిరుపతి లో అమిత్‌షా అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నామని రైతుల ఉద్యమానికి మద్దతు పలకాలని పిలుపు నిచ్చారని కోలా ఆనంద్‌కుమార్ వివరించారు. తమ పార్టీ మూడు రాజధానులకు వ్యతిరేకమని స్పష్టం చేసారు.ఒక రాజధాని నిర్మాణానికే దిక్కులేదు. ఉన్న ఆస్తుల్ని తాకట్టు ఎపెట్టి పరిపాలన సాగిస్తుందని,మూడు రాజధానులకు నిధులు ఎక్కడ నుంచి వస్తాయని ప్రశ్నించారు.కేంద్రం అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ స్టిక్కర్లను తగిలించుకొని పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు.

కేంద్రం అందిస్తున్న ఉచితబియ్యం, గృహాలు నిరుపేద లకు అందటం లేదని ఈ అంశాలను తాము ప్రణాళికా బద్దంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు వివరించారు.శ్రీకాళహస్తిలో స్కిట్ మూత పడటానికి రెండు పార్టీలూ కారణమే అన్నారు. రాబోవు ఎన్నికలు సజావుగా శాంతియుత వాతావరణంలో జరగాలన్నదే తన ఆకాంక్ష అని వివరించారు. కాగా బిజెపి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి వివరిస్తూ ఎక్కడ ఎన్నికలు జరిగినా విజయం సాధిస్తున్నామంటే నరేంద్రమోది పరిపాలనకు నిదర్శనం అన్నారు.




# సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లకు వేళాయె!

## రేపటి నుంచి టోకెన్ పొందితే అదేరోజు శ్రీవారి దర్శనం

**తిరుమల, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని సాఫీగా...మరింత త్వరగా దర్శనం చేసుకునేందుకు సామాన్యభక్తులకు అవకాశం కల్పిస్తూ తిరుపతిలో (రేపటినుంచి) నవంబర్ 1వతేదీ మంగళవారం నుంచి ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తారు. తిరుపతిలోని శ్రీనివాసం, అలిపిరి భూదేవికాంప్లెక్స్, గోవిందరాజస్వామి ఉచితసత్రాలు2లోని కౌంటర్లలో టోకెన్లు మంజూరుచేస్తారు. ఏరోజుకారోజు టైమ్ స్లాట్ టోకెన్లు పొందిన భక్తులు అదే రోజు ఆ సమయానికి కొండకు వస్తే నేరుగా క్యూలైన్లలో ఆలయంలోనికి చేరుకుని రెండుగంటల్లోపు స్వామివారిని దర్శించుకునేలా టిటిడి అధికారులు చూడనున్నారు. శని,ఆదివారాలతోబాటు సోమ, బుధవారాల్లో రోజుకు 20వేలనుంచి 25వేల వరకు టోకెన్లు, మంగళ, గురు, శుక్రవారాల్లో రోజుకు 15వేల టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీ చేస్తారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సాఫీగా, సంతృప్తిగా తక్కువ సమయంలో ఇష్టదైవం దర్శనం చేయించేలా టైమ్‌స్లాట్ టోకెన్లు మంజూరుచేస్తారు. భక్తులు తమ ఆధార్‌కార్డుతో తిరుపతికి వస్తే టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు అందుకుంటారు. ఇదేగాక సాధారణ సర్వదర్శనంలో కూడా భక్తులు తిరుమలకు చేరుకుంటే వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా స్వామివారిని దర్శించుకునే వెసలుబాటు కొనసాగుతుంది.

# రాజధాని రైతులపై అక్కుసుతోనే పాదయాత్రను నిలువరిస్తున్న ప్రభుత్వం

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు



**సచివాలయం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రాజధాని రైతులపై అక్కసుతోనే అమరావతి రైతుల మహాపాదయాత్రను అడ్డుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై టిడవిపి కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు మండిపడ్డారు. ఆదివారం రాజధాని అమరావతిలో విలేకరులతో మాట్లాడుతూ ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని ఆగిపోయిన నిర్మాణాలను పూర్తి చేయాలని రైతుల ప్లాట్లు అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా రాజధానిలో ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోగా రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు తమఆవేదనను తెలియజేసేందుకు పాదయాత్ర చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులన అడ్డుపెట్టుకుని ఆటంకాలు కలిగిస్తూ రైతులపై కేసులు పెడుతూ పాదయాత్రను అడ్డుకుంటున్నారన్నారు.

మూడు రాజధానుల పేరుతో చేసే ధర్నాకు మాత్రం ఎక్కడా ఆటంకం కలిగించకుండా ప్రభుత్వం పోలీసులు ప్రోత్సహిస్తున్నారని దానికి సంబంధించి ప్రజల నుంచి ఎలాంటి స్పందన లేకపోయినా రెచ్చగొట్టే ధోరణిలో మహాపాదయాత్ర జరిగే ప్రాంతంలో ప్రత్యేకంగా మూడు రాజధానులు కావాలంటూ పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ వివాదాలకు ప్రోత్సహిస్తున్నారన్నారు. రైతులు తలపెట్టిన పాదయాత్ర ఎట్టిపరిస్థితుల్లోనూ న్యాయస్థానం సహకారంతో నిలిచిపోయిన దగ్గరనుంచి అరసవల్లి వరకు కొనసాగిస్తామన్నారు. రైతులపై అర్థరహితమైన విమర్శలు చేస్తూ అధికార పార్టీ నేతలు మూడు రాజధానులు అవసరం అంటూ అన్ని ప్రాంతాలనురెచ్చగొట్టి విద్వేషాలను ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని విమర్శించారు. మూడు ప్రాంతాలకు మూడు రాజధానులు అంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ దీనిపై ఏ ప్రాంత ప్రజలు కూడా సంతృప్తిగా లేరని ఈ విషయంపై అవసరం అయితే అఖిలపక్ష పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలి తప్ప గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజధానిని మార్చడం సరికాదని దీనిపై న్యాయస్థానం సైతం పలుమార్లు రైతులకు అనుకూలంగా తీర్పులు ఇచ్చాయని గుర్తు చేశారు.




# ధార్మికసంస్థచే రాష్ట్రంలో కార్తీకదీపోత్సవాలు

## నవంబర్ 7న యాగంటి, 14న విశాఖపట్నం

**తిరుమల, అక్టోబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో లోకక్షేమంతోబాటు ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నవంబర్‌లో నిర్వహించే కార్తీకదీపోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేపట్టేదిశగా కార్యాచరణ రూపొందించింది. ఈ ఏడాది కార్తీకమాస దీపోత్సవాలను నవంబర్ 7వతేదీ సోమవారం ప్రసిద్ధ శైవపుణ్యక్షేత్రం యాగంటిలో, 14వతేదీ సోమవారం విశాఖపట్నంలో ,18వతేదీ శుక్రవారం తిరుపతిలో విజయవంతంగా నిర్వహించేందుకు చూస్తోంది. ఈ కార్తీకదీపోత్సవాల ఏర్పాట్లు, ఆయా ప్రాంతాల్లో భక్తుల్లో చైతన్యం, మహిళల్లో అవగాహనకు శ్రీవారిసేవకులు, కళాబృంధాలను సిద్దంచేస్తున్నారు. తులసిమొక్కలు పంపిణీచేయనున్నారు. కరపత్రాలు ముద్రించి ముందుగానే విస్తృతంగా ప్రచారం చేయాలని ఇప్పటికే టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. తిరుమల లడ్డూప్రసాదంతోబాటు ఈ ఏడాది తిరుచానూరు పద్మావతి అమ్మవారి లడ్డూప్రసాదంకూడా భక్తులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కార్తీక మాసంలో సామూహిక దీపోత్సవాలతో భక్తితత్త్వం పెంపొందింపజేయాలని ప్రధాన ఉద్దేశ్యం.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

## ఎపిఇపిడిసిఎల్, ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు



**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 30, ప్రభాతవార్త :** విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్టవంతమైన చర్యలు చేపట్టినట్టు ఎపిఇపిడిసిఎల్, ఎపిఎస్పీడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కడప జిల్లా చాపాడు మండలంలోని చియ్యపాడు గ్రామంలో శుక్రవారం ముగ్గురు వ్యక్తులు విద్యుత్ షాక్‌కుగురై మరణించిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి రైతులు మృతి చెందారని పేర్కొనడంలో వాస్తవం లేదన్నారు. విద్యుత్ స్టార్టర్‌లను దొంగల బారి నుంచి రక్షించుకునేందుకు రైతులు మోటారుకు విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన సర్వీసు వైర్ నుంచి జిఐ వైరుతో స్టార్టర్ బాక్స్‌కు అనుసంధానం చేసినట్టు తెలిసిందన్నారు. ఆ జిఐ వైరు తగిలి రైతులు మృతి చెందినట్టు ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో కొందరు రైతులు అనధికారికంగా విద్యుత్‌ను వాడుతూ ప్రమాదాలకు గురవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా నియంత్రికల ఫ్యూజులు కాలిపోయిన సందర్భాల్లో రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి ఎటువంటి సమాచారం అందించకుండా తామే స్వయంగా ఫ్యూజులు వేసేందుకు సిద్ధపడడం చాలా ప్రమాదకరమని తెలిపారు. ఇక భవన నిర్మాణాల సమయంలో కూడా నిర్మాణదారులు తగిన రక్షణ చర్యలు చేపట్టకుండా అజాగ్రత్తగా ఉండడం కూడా ప్రమాదాలు జరిగేందుకు కారణమవుతోందన్నారు. ఇటువంటి ప్రమాదాలను నివారించేందుకు వీలుగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సరఫరా జరిగే తీగలు ఎక్కడైనా తెగిపడినట్లయితే వ్యక్తులు వాటిని నేరుగా తాకకూడదని వెంటనే తమ సమీపంలోని విద్యుత్ శాఖ సిబ్బందికి గానీ లేదా అధికారులకు గానీ, లేదా టోల్ ఫ్రీ నెంబరు 1912 కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. వినియోగదారులు తమ భవనాల ఆవరణలోని అంతర్గత వైరింగ్‌కు నాణ్యత (ఐఎస్ఐ)కలిగి వున్న విద్యుత్ వైర్లు స్విచ్‌లు, పరికరాలను ఉపయోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. గృహాల్లోని స్విచ్ బోర్డులను పిల్లలకు అందనంత ఎత్తులో అమర్చుకోవాలని, ప్రతి ఇంటి విద్యుత్ సర్వీస్‌కు ఇంట్లో ఉపయోగించే పరికరాలకు తప్పనిసరిగా ఎర్త్ పైప్ ద్వారా ఎర్తింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల్ని అరికట్టవచ్చన్నారు. గృహాల డాబాలపైన దుస్తులు ఆరవేసేటప్పుడు, గృహ నిర్మాణ ప్రాంతాల్లో ఇళ్లపైన, సమీపాన విద్యుత్ సరఫరా జరిగే తీగలు ఉన్నట్లయితే నిబంధనల ప్రకారం తగినంత దూరం పాటించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణచర్యల పట్ల వినియోగదారుల్లో అవగాహనను పెంపొందించేందుకు కృషి చేశామని, భద్రతా అంశాలపై నిరంతర ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో తరచూ సమావేశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. వినియోగదారులు విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సంస్థకు సహకరించాలని కోరారు. రాష్ట్రంలోని అర్హులైన ఎస్సీ,ఎస్టీ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరాల కచ్చితంగా కొనసాగుతుందని తెలిపారు. దీనిపై ఎటువంటి అసహాలను నమ్మవద్దని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో కొత్తగా 66 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,అక్టోబరు30:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 66 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40, 135 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. ఇప్పటివరకు మృతి చెందిన వారిసంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 6876 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనానుంచి 8, 35, 529 మంది కోలుకోగా ఆదివారం 69 మంది కోలుకున్నారు.

**ప్రకటన**

బీడీల తయారీ వ్యయము గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, మాయొక్క బీడీల ధరలను 31.10.2022 నుండి సవరించడం జరుగుచున్నది.

| | |
|---|---|
| 960 బీడీలకు హోల్‌సేల్ ధర -28,800 & 48,000ల ప్యాకింగ్ | రూ.652/- ప్లస్ GST |
| 960 బీడీలకు రీటైల్ ధర | రూ.864/- (GST తో సహా) |
| 24 బీడీల ప్రతీ ప్యాకెట్ | రూ.24/- |

**మంగళూరు గణేష్ బీడీ వర్క్స్**

ప్రధాన కార్యాలయం: వినోభా రోడ్డు, మైసూరు-570005
ఫోన్: 0821-2420241/2427172, ఫ్యాక్స్: 0821-2420788
ఇ-మెయిల్: mgbworks@gmail.com

వార్త


ప్రార్థన ఏ మాత్రం వ్యర్థం కాదు. కాని అది ఎప్పుడెలాంటి ఫలితాన్నిస్తుందో మనకు అర్థంకాదు.

–గాంధీజీ

# పుతిన్‌కు ఏకైక మార్గం మోడీ భజన!

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భాసిల్లుతున్న భారత్ ప్రతిష్ట ఇపుడు మరింతగా ఇనుమడిస్తోంది. ఒక అగ్రరాజ్యం అధ్యక్షుడు అందులోనూ గత ఏడెనిమిది నెలలుగా ఒక దేశంపై దండయాత్రచేస్తున్న దేశాధ్యక్షుడు భారత ప్రధానిని పొగుడుతూ ప్రసంగించడం అంటే మామూలు విషయం కాదు. మోడీకి పుతిన్ భజన వెనుక పెద్ద వ్యూహమే ఉందని చెప్పవచ్చు. అగ్రరాజ్యాలన్నీ ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను ముక్తకంఠంతో ఖండిస్తున్నాయి. రష్యాపై ఆర్థిక, వాణిజ్య ఇతర అన్నిరకాల అవసరమైన ఆంక్షలన్నింటినీ ప్రకటించాయి. ఇప్పటికే అమెరికా ఆంక్షలతో సతమతం అవుతున్న ఈ రష్యా దేశం ఇపుడు యూరోపియన్ ఇతర కూటమి దేశాలనుంచి కూడా ఆంక్షలు ఎదుర్కొంటున్నది. ప్రపంచదేశాలకు చమురు సరఫరా నిలిచిపోయింది. ఎగుమతులు నిలిచిపోవడంతో రష్యా ఆర్థికవ్యవస్థ భారీగా క్షీణించింది. రూబుల్ పతనం అంచుకు చేరింది. ఈ తరుణంలో రష్యా నుంచి భారత్ అతి తక్కువధరకే చమురును కొనుగోలుచేయడం, వ్యవసాయరంగానికి అవసరమైన ఎరువుల సరఫరాను మరింత పెంచుకుంది. భారత్‌తో రాయితీ ధరలకే చమురు సరఫరాకు కూడా రష్యా ఒప్పందం చేసుకుంది. అందువల్లనే ఇపుడు భారత్ ఇంధన సంక్షోభం రాకుండా నియంత్రించుకోగలిగింది. ఓపక్క ఆంక్షలున్న దేశాల నుంచి ఎలాంటి దిగుమతులు చేసుకోవద్దని, అలాచేస్తే ఉల్లంఘన కింద పరిగణించి ఆదేశాలపైన చర్యలకు ఉపక్రమించకతప్పదని పదేపదే అమెరికా హెచ్చరిస్తూవచ్చింది. వాస్తవానికి అమెరికా ఆంక్షలను ఇరాన్, రష్యా, ఉత్తరకొరియా వంటి ఆదేశాలు చిరకాలంగా వ్యతిరేకిస్తూనే వస్తున్నాయి. భారత్ మాత్రం ఎలాంటి జంకుబొంకు లేకుండా రష్యానుంచి రక్షణరంగ సామగ్రిని కొనుగోలు చేయడంతోపాటు ముడిచమురు దిగుమతి, వ్యవసాయ ఎరువుల దిగుమతులను నిరాఘాటంగా కొనసాగించింది. అదే అంశం రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను విపరీతంగా ఆకర్షించినట్లుంది. దీనికితోడు ఐక్యరాజ్యసమితిలోకానీ, భద్రతా మండలిలో కానీ, మానవహక్కుల కమిటీలోకానీ రష్యాకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అన్ని తీర్మానాల ఓటింగ్‌కు కూడా భారత్ గైర్హాజరయింది. వీటిపై తటస్థ వైఖరినే అవలంభించింది. సమితి కీలక తీర్మానాల్లో భారత్ దూరంగా ఉండటంపైనే రష్యాకు ఎంతో అనుకూలంగా మారింది. అందువల్లనే భారత్‌తో దౌత్య, వాణిజ్యసంబంధాలను పుతిన్ తన కాలంలో మరింతపెంచుకుంటూ వచ్చారు. అంతేకాకుండా ప్రపంచదేశాల్లో ఉక్రెయిన్‌పై దండయాత్రతో రష్యాఅంటేనే కొంతమేర వ్యతిరేకత పెరిగింది. ప్రత్యేకించి యూరోపియన్, ఉత్తర దక్షిణ అమెరికా, కొన్ని ఆసియా దేశాల్లోను రష్యా అంటే తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నాయి. తమ దేశ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటంతోపాటు ఇతర దేశాలతో ఉన్న సంబంధాలను పునరుద్ధరించుకునేందుకు కూడా పుతిన్ మోడీపై చేసిన ప్రశంసలు కొంత ఆయనకు ఊతం ఇస్తాయన్న వ్యూహం కావచ్చని పరిశీలకుల అభిప్రాయం. భారత వ్యసాయ రంగానికి అవసరమయ్యే ఎరువులను 7.6 రెట్లు పెంచినట్లు వెల్లడించారు. అయితే ఇతర ప్రపంచదేశాలకు భారత్ కంటగింపుగా మారకుండా యుద్ధాన్ని విరమించాలని, చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, మధ్యవర్తిత్వానికి ముందుకు రావాలని కూడా పుతిన్‌కు స్పష్టంచేసింది. భారతప్రధాని మోడీ షాంఘై సదస్సు సందర్భంగా పుతిన్‌తో భేటీ అయి చేసిన విజ్ఞప్తికి కూడా రష్యా అధ్యక్షుడు ఎంతో సానుకూలంగా స్పందించారు. ఈ విషమ పరిస్థితికి సత్వరమే ముగింపు చెపుతామని పుతిన్ చెప్పిన యుద్ధకాండ ఎక్కడా ఆగలేదు. సరికదా ఇపుడు డర్టీబాంబు, అణుప్రమాదం ముప్పు వంటి హెచ్చరికలతో ఉక్రెయిన్‌పైనా పశ్చిమదేశాలపైన రష్యా మరింత విరుచుకుపడుతోంది. ఇవన్నీ పక్కనపెడితే భారతప్రధాని మోడీని పుతిన్‌ప్రత్యేకించి ప్రశంసించడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని పరిశీలకుల అభిప్రాయం. మోడీ అనుసరించిన స్వతంత్ర విదేశాంగ విధానం ఎంతో మేలు అని కొనియాడారు. ఇదే విధానాన్ని అటు పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కూడా ప్రశంసించిన సంగతి తెలిసిందే. అదే దారిలో పుతిన్‌కూడా మోడీ నిజమైన దేశభక్తుడని, మేకిన్ ఇండియా ఆలోచన ఆర్థికంగా నైతికంగా ఆదేశానికి వెన్నుదన్నుగా నిలిచిందని, భవిష్యత్తు అంతా ఇక భారత్‌దేనని, ప్రజాస్వామ్యదేశంగా భారత్ ఎంతో గర్వించాల్సిన తరుణమిది అంటూ పుతిన్ మోడీని ఆకాశానికి ఎత్తేసారు. ఉక్రెయిన్‌పై దండయాత్రతో ప్రపంచదేశాలకు శతృవుగాను, ఆధునిక నియంతగాను పరిగణింపబడుతున్న పుతిన్ భారత్‌ను మచ్చిక చేసుకోవడం ద్వారా ఆ అపప్రదను తొలగించుకోవాలని చూస్తున్నట్లు ఈ ప్రశంసలు వెనుక అంతరార్థంగా చెప్పుకోవచ్చు. అందుకే తనకు అందివచ్చిన అవకాశాలన్నింటినీ భారత్‌తో సానుకూలం చేసుకునేందుకే ప్రయత్నిస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే భారత్‌కూడా ఐక్యరాజ్యసమితి ఇతర అంతర్జాతీయ వేదికలపై రష్యాగురించి కానీ అటు పుతిన్ గురించి కానీ ఎక్కడా ప్రతికూల వ్యాఖ్యలు చేయకుండా తటస్థ వైఖరితో ముందుకుసాగుతోంది. ఇందుకు రెండు దేశాలమధ్య ఉన్న దౌత్యవాణిజ్య సంబంధాలేననిచెప్పాలి. మొత్తంగా చూస్తే భారతప్రధాని మోడీని ప్రశంసలతో ముంచెత్తడం వెనుక భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానం, ప్రపంచదేశాల్లో మోడీకి పెరుగుతున్న ప్రతిష్టతో పాటు మోడీ సాయంతో తనకు వస్తున్న వ్యతిరేకతను కొంత మేరకయినా తగ్గించుకోవచ్చన్న భావనతోనే పుతిన్ కొత్త విధానానికి తెరతీసారు. అందులోభాగమే మోడీని ప్రశంసలతో ముంచెత్తడమని నిస్సందేహంగా చెప్పవచ్చు.

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు.



తుకారాం

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.



ఆదిశంకరాచార్యులు

## ప్రజావాక్కు

### మహిళా కమిషనా? వైసిపి కమిషనా?

వైసిపి అధికారంచేపట్టిన తర్వాతఅభం, శుభం తెలియని చిన్నారులు, విద్యార్థినులు, యువతులు, వివాహితులు, వృద్ధ మహిళలపై మానభంగాలు, అరాచకాలుఎన్నో జరిగాయి. అమాత్యులైన అవంతి, అంబటి ధర్మాన ఆడియోలు, లోక్‌సభ సభ్యుడు మాధవ్ నగ్నవీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రపంచాన్ని చుట్టుముట్టాయి. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణిని శాసనసభలో కించపరిచిన సంఘటనలు జరిగినప్పుడు మహిళా కమిషన్ ఈ రాష్ట్రంలో ఎక్కడ ఉందో తెలియదు. ఇటీవల జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విడాకులు తీసుకుని పెళ్లిళ్లుచేసుకున్నందున మహిళాలోకానికి క్షమాపణ చెప్పాలని, మహిళల జీవితాలకు భద్రత లేదని నోటీసు జారీ చేయడం ఇదిమహిళా కమిషనా, వైసిపి కమిషనోఅర్థంకావడం లేదు.

–యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### మద్యనిషేధాన్ని అమలు చేయాలి

అందనిద్రాక్ష పుల్లన. ఈ నానుడి మద్యానికి కూడా మనం అన్వయించుకోవచ్చు. ఎందుకంటే మద్యం అందుబాటులో లేనినాడు మనిషి దానిని గురించిన ఆలోచనకే పోడు అని చెప్పవచ్చు. బీహారు ప్రభుత్వం గత ఆరుసంవత్సరాలుగా మద్యనిషేధాన్ని అమలు పరుస్తుందన్న విషయాన్ని ఇప్పుడు ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. అక్కడ మద్యనిషేధం అమలైన తొలినాళ్లలో అక్కడి ప్రజలు కొద్దిగా ఇబ్బందికిగురైన తర్వాత ప్రభుత్వనిర్ణయాన్ని స్వాగతించి, గౌరవించి, సహకరిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఫలితంగా అక్కడి సమాజంలో స్పష్టమైన మార్పు పొడచూపింది. సమాజంలో శాంతి చిగురించింది. నేరాలు తగ్గుముఖం పట్టాయి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందని సర్వేలు స్పష్టీకరిస్తున్నాయి. అంటే అది ఆ ప్రభుత్వం సాధించిన ఘనవిజయమనే చెప్పక తప్పదు.

–బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### కాగితాల్లోనే విద్యార్థుల భవిష్యత్ !

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సామర్థ్యాల పెంపు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమం కాగితాలకే పరిమితమైపోయి ఎటువంటి సత్ఫలితాలనివ్వకపోవడం ఆందోళనకరం. కరోనా నేపథ్యంలో వరుసగా రెండేళ్ల స్కూళ్లమూత, ఆన్‌లైన్ బోధనలతో విద్యార్థులకు శక్తి సామర్థ్యాలు బాగా తగ్గాయి. ప్రైమరీ విద్యార్థులు బేసిక్స్ కూడా మరిచిపోవడంతో వారిని గాడినపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకశిక్షణా తరగతులు ప్రారంభించింది. టీచర్లకు శిక్షణ పూర్తి చేసినా ఎలాంటిమంచి ప్రభావం కనబడడం లేదు.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### గ్రామపంచాయతీలకు అధికారాలు ఏవి?

రాష్ట్రంలోస్థానికసంస్థలకు ఎన్నికలుజరిగి20మాసాలు అయినా, రాష్ట్ర ప్రభుత్వం ఆయా సంస్థలకు నిధులు, అధికారాలు బదలాయించకపోగా కేంద్రంఇచ్చిన నిధులను కూడా వారి ప్రమేయం లేకుండా ఇతర అవసరాలకు మళ్లించడం కేంద్ర నిబంధనలు, పంచాయతీరాజ్ చట్టాన్ని ఉల్లంఘించడమే! కేంద్రం తానిస్తున్న నిధులకు ప్రత్యేక ఖాతాలు తెరిచి ఆయా సంస్థలకు నిధులు నేరుగా బదలాయించే ప్రక్రియ కూడా అటకెక్కించారు. కేంద్రమంత్రులుపూర్తిగా బ్యూరోక్రాట్ల మీదఆధారపడి, వ్యవస్థల సక్రమ నిర్వహణ అజమాయిషీపై పట్టు కోల్పోయారు. కేంద్రం లోపాలన నిర్వహణ అంతా ప్రధానమంత్రి కార్యాలయాలలో కేంద్రీకృతం అవ్వడం మరోజాడ్యం. కేంద్ర పాలన నుంచి గ్రామ పాలన వరకు ఏ వ్యవస్థ కూడా సమర్థవంతంగా పనిచేయని దుస్థితి నెలకొంది.

–గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కష్టేఫలి

ప్రతి ఒక్కరు ఈ కష్టేఫలి అనే మాటను గుర్తుపెట్టుకోవాలి. ఆ తరువాత పని చేయడం మొదలు పెట్టాలి. మొదలు పెట్టిన పనిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపకూడదు. తమ మాటలతో చేతలతో ఎవరైనా నిరుత్సాహపరుస్తున్నా పట్టించుకోకూడదు. పట్టిన పట్టు వీడకూడదు. దృఢ సంకల్పంతో తన పనిని చేసుకుంటూపోవాలి. అనుకున్నది సాధించాలి. అదృష్టంపై ఆధారపడకూడదు. దేవుడిపై భారం వేసి ఊరుకోకూడదు. ఎన్నో ఏళ్ల నాయకులు కష్టపడితేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఒకటి నుంచి డిగ్రీవరకు చదివితేనే విద్యార్థులు జీవితంలో స్థిరపడగలుగుతారు. వందలువేలసంవత్సరాలు ఘోరతపస్సు చేసిన తర్వాతే భక్తులకు దేవుడు ప్రత్యక్షమవుతాడు. కష్టపడితేనే ఎవరైనా, ఏదైనా సాధించగలుగుతారు. అంతేకానీ గాలిలో దీపం పెట్టి దేవుడా నీవే దిక్కు అంటే ఫలితం ఉండదు.

–మిథునం, హైదరాబాద్

### ఓటరు ఏం చేయనున్నాడో!

తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని తమ పార్టీ గురించి బిజెపినాయకులు గొప్పగాచెప్పుకుంటున్నారు. రేడియో అయితే తెలంగాణలోనూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయబడుతున్నాయి. బిజెపిపాలిత రాష్ట్రాలకు మిన్నగా కెసిఆర్ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. ఈ పథకాలే తమ పార్టీని మునుగోడు ఉప ఎన్నికలో గెలిపిస్తాయని టిఆర్ఎస్ నాయకులు నమ్ముతున్నారు.

–ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమాచార గోప్యతకు భద్రత ఏది?

**తుపాకీలు, ఫిరంగులు వంటి మారణాయుధాలను కనుగొని వాటిసహాయంతో సాహసయాత్రలు మొదలుపెట్టి, పొరుగుదేశాలపై దండయాత్రలు చేస్తూ ప్రపంచంమొత్తంపై ఆధిపత్యం చెలాయించాలనే ధోరణి నేటికీ కొనసాగుతూనేఉంది. కాకపోతే నేడు మారణాయుధాలు తమ భౌతికరూపం మార్చుకుని సామాజిక మాధ్యమాలుగా అవతారం దాల్చాయి. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని తమ కబంధహస్తాల్లో ఉంచుకుని నేడుప్రపంచంపై పెత్తనం చెలాయించాలని చూస్తున్నాయి కార్పొరేట్ సంస్థలు. దశాబ్దకాలంగా అంతర్జాల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది.**

అలేఖ్య

నేటి అంతర్జాల యుగంలో ప్రతి ఒక్కరు విభిన్న పార్శ్వాలతో జీవించాల్సిన అవసరం ఏర్పడుతోంది. ఒకప్పుడు మనిషి భౌతిక జీవనంతో పాటు ఆధ్యాత్మిక జీవితానికి కూడా విలువనిచ్చేవాడు. మనిషి బతకడానికి భౌతిక జీవనంఎంత అవసరమో, అదేవిధంగా ప్రశాంతమైన జీవనం కోసం ఆధ్యాత్మిక జీవితం కూడా అంతే అవసరం. కానీ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో భౌతిక జీవనం కన్నా, డిజిటల్ జీవనానికే మనిషి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాడు. మన డిజిటల్ జీవితాల నుండి సమాచారాన్ని సేకరించి మనల్నే శాసించే స్థాయికి నేడు బహుళ జాతి సంస్థలు చేరుకున్నాయి. వాటి కనుసన్నల్లోనే మన జీవితాలు ప్రస్తుతం గడుస్తున్నాయనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఏ దేశమైనా ఆ దేశంలో నివసించే పౌరుల సమాచారాన్ని గోప్యంగా ఉంచటం ఆ దేశ ప్రభుత్వాలవిధి. కానీ నేటి అంతర్జాల యుగంలో అనేక సుదూర ప్రదేశాలకు చెందిన వ్యక్తులు అంతర్జాలం అల్లిన సాలెగూళ్లలో సహజీవనం చేస్తున్నప్పుడు వారి సమాచారం మొత్తాన్ని గోప్యంగా ఉంచడం సాధ్యమయ్యే పనికాదు. ప్రపంచంలో అంతర్జాలం ద్వారా ప్రతి ఒక్కరం ఒకరికొకరం అభౌతికంగా సంబంధాలు కలిగివున్నాం. అటువంటి పరిస్థితుల్లో ఏ ఒక్కరి సమాచారం కూడా సురక్షితంగా ఉంటుందనుకోవటం మన అమాయకత్వమే. సమాచారం మొత్తం నేడు డిజిటల్ రూపాంతరం చెందడంతో, ఈ డిజిటల్ సమాచారంపై పెత్తనం కోసం నేడు ప్రపంచంలో తీవ్రమైన పోటీ వాతావరణం నెలకొన్నది. ఇటువంటి అనైతిక పోటీ వాతావరణంలో సమాచారంపై పట్టు సాధించాలనే ఆత్రుతలో ఎవరికి వాళ్ల అనైతిక ధోరణులు అవలంబిస్తూ గోప్యంగా ఉండాల్సిన వ్యక్తుల సమాచారాన్ని బహిరంగ మార్కెట్లలో అమ్మకానికి పెడుతున్నారు. వికీపీడియా ప్రకారం ఫేస్ బుక్కుల్లో సభ్యత్వంగల వాళ్లందర్నీ ఒక దేశంగా పరిగణిస్తే ప్రపంచంలోనే అతిపెద్ద జనాభాగల దేశంగా అది ముందు వరుసలో ఉంటుంది. వాస్తవానికి ఫేస్‌బుక్ ఒక భౌతిక ప్రపంచం కానప్పటికీ అమెరికాకు చెందిన ఈ కార్పొరేట్ సంస్థ మన దేశంలోని 240 మిలియన్లకు చెందిన ప్రజల వ్యక్తిగత సమాచారం కలిగి ఉంది. కేవలం వ్యక్తిగత సమాచారం మాత్రమే కాకుండా మన అలవాట్లు, మన ప్రవర్తన, మన దినచర్యలు మొదలయినవన్నీ ప్రయివేటు సమాచారాన్ని ఇది నిరంతరం నిక్షిప్తంచేస్తుంది. సామాజిక మాధ్యమాలు ఏ దేశ నిర్ణయాలనైనా తేలికగా ప్రభావితం చేయొచ్చు. మన దేశ ప్రజల గురించి ఇంతటి ప్రభావితమైన సమాచారం గల సామాజిక మాధ్యమలు నేడు మన ప్రజాస్వామ్య వ్యవస్థలపై వినియోగదారుల నిర్ణయాలపై ప్రభావం చూపకుండా ఉంటుంది అనుకోవడం మన పొరపాటు. నేడు మనం ఏం తినాలి, ఏ బట్ట కట్టాలో, ఏ వస్తువు కొనుగోలు చేయాలో, ప్రతిఎంపికపై సామాజిక మాధ్యమాల ప్రభావంఉందంటే అందులో ఏమాత్రం అసత్యం లేదు. గతంలో బ్రిటిష్‌వారు, ఫ్రెంచ్‌వారు, పోర్చుగీసువారు అందరూ సుదూర దేశాలపై దండయాత్రలు చేసినవారే. సముద్రాలను అన్వేషించడానికి ఉత్సాహంతో బయలుదేరిన యాత్రలు పొరుగు దేశాలపై దండయాత్రలుగా మారిపోయాయి. తమ సాహస యాత్రలను మొదట వ్యాపారంగా మార్చుకుని తదనంతరం పొరుగు దేశాలను తమ వలస రాజ్యాలుగా చేసుకోవడంలో సఫలీకృతులయ్యారు వీరు. వ్యాపారం పేరుతో అడుగు పెట్టిన వీళ్ల ఆ దేశాలపై పూర్తి ఆధిపత్యం సాధించి ఆదేశ ప్రజలను తమ బానిసలుగా మార్చుకున్నారు. తుపాకీలు, ఫిరంగులు వంటి మారణాయుధాలను కనుగొని వాటి సహాయంతో సాహసయాత్రలు మొదలు పెట్టి, పొరుగు దేశాలపై దండయాత్రలుచేస్తూ ప్రపంచం మొత్తంపై ఆధిపత్యం చెలాయించాలనే ధోరణి నేటికీ కొనసాగుతూనే ఉంది. కాకపోతే నేడు మారణాయుధాలు తమ భౌతికరూపం మార్చుకుని సామాజిక మాధ్యమాలుగా అవతారం దాల్చాయి. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని తమ కబంధ హస్తాల్లో ఉంచుకుని నేడు ప్రపంచంపై పెత్తనం చెలాయించాలని చూస్తున్నాయి కార్పొరేట్ సంస్థలు. దశాబ్ద కాలంగా అంతర్జాల




వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. వెబ్ 2.0 నుండి వెబ్ 4.0 వరకు ప్రతి ఒక్కరికి అందుతున్న అనేక రకాలైన అంతర్జాల ఉపయోగాల వల్ల ప్రపంచంతో మమేకం కావ డానికి అవకాశం ఏర్పడింది. ఒక్క మీటనొక్కి మనం ప్రపంచంలో ఏ మూల ఉన్న వస్తువునైనా నిమిషాలలో కొనుగోలుచేయగల అవకాశం ఏర్పడింది. మార్గం తెలియని సుదూర గమ్యాలను సైతం గూగుల్ మ్యాప్ ద్వారా మనం చేరుకోగలుగుతున్నాం. మనకు ఇష్టమైన వస్తువులు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా నేడు మనచేతిలోకి తెచ్చుకోగలుగుతున్నాం. కానీ వీటిని సాధించడానికి మన వ్యక్తిగత సమాచారాన్ని పణంగాపెడుతున్నాం అనే విషయాన్ని మాత్రం మర్చిపోతున్నాం. అంతర్జాలం కేవలం ఒక సాలె గూడే కాదు అది ఒక విష వలయం అనే విషయాన్ని కూడా మనం గుర్తెరగాలి. నేడు మన సమాచారం మొత్తాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని నియంత్రిస్తూ అవసరమైతే ప్రపంచానికి దానిని అమ్మేయటానికి కూడా నేడు అనేక విదేశాలకు చెందిన కార్పొరేట్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయనటంలో ఏ సందేహం లేదు. ఈ సమాచారం మీద గుత్తాధిపత్యం సాధించడంతో ప్రపం చాన్ని శాసించాలని కార్పొరేట్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ఒక రకంగా ఈ కార్పొరేట్ సంస్థలన్నీ సమాచార చోరులు అని మనం పరిగణించవచ్చు. చోరులకి ఎటువంటి నైతికత విలువలు, నియమ నిబంధనలు ఉంటాయనుకోవటం మన పొరపాటు అవుతుంది. నేడు దేశభద్రతను శాసించేది సరిహద్దులు కావు, సమాచారంపై నియంత్రణ నేడు ఏ దేశాన్ని అయినా శక్తిమంతంగా మారుస్తుంది. ఎవరైతే తమ వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని మరొకరికి అప్పగి స్తారో వాళ్ల వేరొకరికి బానిసలుగా మారుతారు అనటానికి సాక్ష్యంనేడు మనసమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలు. ఎంతో మంది ఆడపిల్లలు ఈ అంతర్జాల విష వలయంలో చిక్కుకుని అపరిచిత వ్యక్తులతో సావాసం చేస్తూ తమ వ్యక్తిగత సమాచారం మొత్తాన్ని వారికి అప్పగించి చివరికి వారి చేతుల్లో లైంగిక దోపి డీలకు గురై ఆత్మహత్యలు చేసుకున్న దుంతాలు నేడు మనందరికీ విదితమే. దురాశతో డబ్బు సంపాదించాలని అంతర్జాలంలోని ఆన్‌లైన్ వ్యాపార సంస్థల(600) చేతుల్లో మోసపోయి తమ వ్యక్తిగత సమాచారం మొత్తం వారికి అప్పగించి నిలువుదోపిడీకి గురవుతున్నవాళ్ల ఎంతో మందిని చూస్తున్నాం. దేశ వ్యాప్తంగా ఇప్పటికే 2562 మంది లోన్‌యాప్‌ల వల్ల మోసపోయి న్యాయం కోసం పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్నారు. నేడు మన దేశంలో ఎక్కువ శాతం మంది(1007 మిలియన్లు) వినియోగిస్తున్నది విదేశీ స్మార్ట్ ఫోన్లను మాత్రమే. వీటి ద్వారా తమ సమాచారం మొత్తం విదేశీ కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోతుందని గ్రహించడం లేదు ఎక్కువ మంది. విదేశాలకు చెందిన అంతర్జాలంలోని లోన్ యాప్ సంస్థలు మన దేశంలోనే ఎక్కువమంది జేబులకు చిల్లులు పెడుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇదేగనుక కొనసాగితే మన దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం విదేశాల గుప్పెట్లోకి వెళ్లిపోయే ప్రమాదం లేకపోలేదు. మరొకసారి విదేశీ వస్తు బహిష్కరణ నినా దంతో ముందుకు వెళితేగానీ ఈ పెనుప్రమాదం నుండి మనం బయట పడలేం. ఇప్పటికే మన ప్రభుత్వం ఆహారం, వస్తువులు, వ్యాక్సిన్లు, రక్షణ యంత్రాలు వంటి వాటిపై స్వావలంబన సాధిం చాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుంది. మరోసారి మన దేశం వలస రాజ్యాంగా మారకుండా ఉండాలి అంటే డిజిటల్‌రంగంలో కూడా స్వావలంబన సాధించాల్సిన అవసరంఉంది. మన సమగ్రత మన సార్వభౌమత్వం నేడు మన సమాచారాన్ని కాపాడుకోవడంలోనే నెలకొని ఉన్నదని అందరం గ్రహించాలి. డిజిటల్ స్వావలంబన కోసం అందరం నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికై అందరం వీటి మత్తులో, ఇవిఅల్లిన సాలెగూళ్లలో చిక్కు బడిపోయి ఉన్నాం. ఇప్పుడు వీటినుండి మనం బయట పడగల మా, ఇవి లేకుండా మనంజీవించగలమా అనిప్రతిఒక్కరికీ సందేహంరావచ్చు. స్వాతంత్ర్యం కోసం గాంధీ మహాత్ముడు ఏ విధంగా అయితే స్థితప్రజ్ఞతతో నిబ్ధతతో పరాయి పాలకులను పారదోలాడు.. అదే నిబద్ధతతో నిగ్రహంతో మనం ఈ విదేశీ డిజిటల్ విషవలయంలో నుండి బయట పడాల్సిన అవసరంఉంది. ప్రపంచవ్యాప్తంగా మన భారతీయుల కన్నా మేధావులైన వాళ్లు ఎవరూ లేరు. ఏ దేశంలో చూసినా మన భారతీయుల ఆవిష్కరణలే ఎక్కువగా కనబడుతుంటాయి. కానీ దురదృష్టవశాత్తు ఆవిష్కరణలు మనదేశంలో కాకుండా విదేశీ గడ్డలపై కాలు మోపిన తర్వాతే జరుగుతున్నాయి. ●

# ఐక్యభారత్‌కు ఊపిరులూదిన 'ఉక్కు మనిషి'

మునిగంటి శతృఘ్నచారి

పటేల్ గుజరాత్ రాష్ట్రంలోని నడియాడ్‌లో 1875 అక్టోబరు 31న లాడ్‌లాపటేల్ వేరేబాయిలకు నాలుగోవ సంతానంగా జన్మించారు. మెట్రిక్యులేషన్ తరువాత, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణుడై, 1910లో లండన్ వెళ్లి మిడిలేటెన్‌లో బారిస్టర్ చదువుకొని, 1913 తిరిగి మనదేశానికి వచ్చి అహ్మదాబాద్‌లో న్యాయవృత్తిచేస్తూ అనతికాలంలోనే పేరు, డబ్బు సంపాదించారు. గాంధీజీ స్వాతంత్ర్యపోరాటం, దాని అవశ్యకత గురించి తెలుసుకొని వృత్తిని, సంపాదనను వదులుకొని స్వాతంత్ర్య పోరాటంలో దూకారు. 1930లో ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా నాలుగుసార్లు పటేల్ కారాగార జీవితాన్నిగడిపారు. 1947 ఆగస్టు 15నాడు మనకు స్వాతంత్ర్యం లభించింది. గాంధీజీ ఆదేశానుసారం 15 ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు నాయకున్ని (ప్రధానిని)ఎన్నుకోవడానికి సమావేశమైనారు. 12 పి.సి.సి.లు పటేల్‌ను ఎన్నుకోగా, పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ వాళ్లు వాళ్ల ప్రాంతీయ నాయకుల్ని సూచించారు. ఒక్క పి.సి.సి కూడా నెహ్రూను ఎన్నుకోలేదు. ఈ తీర్మాణాన్ని నెహ్రూ తీవ్రంగా వ్యతిరేకించారు. గాంధీజీ ఆదేశానుసారం నెహ్రూ ప్రధానిగా, పటేల్ ఉప ప్రధానిగా, హోంమంత్రిగా ప్రమాణం చేశారు. పటేల్ తన పదవిని త్యాగం చేశారని చెప్పవచ్చు. స్వాతంత్ర్యం లభించే నాటికి 554 సంస్థానాలుండేవి. పటేల్ చొరవతో, పట్టుదలతో శక్తియుక్తులతో భారతదేశంలో కలిసిపోయాయి. ఓ మూడు తప్ప. ఒకటి జమ్మూకాశ్మీర్, రెండు ఇప్పుడు తెలంగాణ అని పిలువబడుతున్న నైజాం, మూడు గుజరాత్ రాష్ట్రంలోని జునాఘడ్. జమ్మూకాశ్మీరులోని ముస్లిం చాందసవాదులు జిన్నా ప్రోద్బలంతో 'మేం భారత్‌లో కలవాలంటే మాకు స్వయం ప్రతిపత్తి ఉండాలి, కేంద్రం పెత్తనం, అదుపు మాపై ఉండకూడదు' అని ప్రకటించారు. ఇక నిజాం 'మేము పాకిస్థాన్‌లోనైనా కలుస్తాంకానీ భారత్‌లో ఎట్టి పరిస్థితులలో కలువమని' ప్రకటించారు. నిజాం అండదండలతో జునాఘడ్ నవాబు కూడా పాకిస్థాన్‌లో కలుస్తాం కానీ భారత్‌లో కలువమని ప్రకటించాడు. ఇటువంటి పరిస్థితిలో ఏం చేయాలో అర్థంకాలేదు. స్వాతంత్ర్యం లభించిన సంతోషం లేకుండా పోయింది. జయప్రకాశ్ నారాయణ లాంటి పెద్దలు, మేధావులు ఈమూడింటిని కూడా కలిపేబాధ్యత పటేల్‌కు అప్పచెప్పండి, అవసరం అనుకుంటే సాయుధబలాల సహాయంతో కలిపే శక్తిసామర్థ్యాలు ఆయనకే ఉన్నాయని కేంద్రానికి సూచించారు. కాని నెహ్రూ ఒప్పుకోలేదు. జమ్మూకాశ్మీర్ తన తాతలతండ్రుల రాష్ట్రం కనుక తను విలీనం చేసే బాధ్యత తీసుకుంటానని, గుజరాత్ పటేల్ రాష్ట్రం కనుక జునాఘడ్‌ను ఆయన తీసుకుంటాడు, ఇక మిగిలిన నైజాం విషయం మనం పట్టించుకోకూడదు అని నెహ్రూ తేల్చిచెప్పారు. గాంధీజీ కూడా సరే అనడంతో ఇక ఎవ్వరికి ఇష్టంలేకపోయినా ఏమీ అనలేకపోయారు. జునాఘడ్‌లో 80శాతం ముస్లింలు, 20 శాతం మాత్రమే హిందువులు ఉన్నాకూడా ఎటువంటి షరతులు లేకుండా పటేల్ వారం రోజులలో విలీనం చేశారు. ఇక జమ్మూకాశ్మీర్ ముస్లిం చాందస వాదుల కోరిక మేరకే నెహ్రూ 370 ఆర్టికల్‌తో విలీనం చేశారు. మోడీ ప్రభుత్వం ధైర్యసహాసాలతో 370 ఆర్టికల్‌ను 2019లో రద్దు చేసింది. ఇక మిగిలింది నైజాం ఏరియా. నిజాంకు సైన్యాధికారి కాశీంరజ్వికి, సైనికులు రజాకార్లకు పట్టపగ్గాలు లేకుండాపోయాయి. నాలుగు విధాలుగా తెలంగాణ నష్టపోతూ వచ్చింది. వయసులో ఉన్న హిందూ మహిళలను చెరిచారు. జరుగుతున్న అత్యాచారాల గురించి హైదరాబాదులో ఉన్న వందేమాతరం రామచంద్రరావు, వెంకటరామిరెడ్డి లాంటి పెద్దలకు తెలియచేయడం, వాళ్లు ఢిల్లీలో ఉన్న పటేల్‌కు చెప్పడం, పటేల్‌వెళ్లి ప్రధాని నెహ్రూకు చెప్పడం, నెహ్రూ మనకు అనవసరం అని అనడం పరిపాటి అయిపోయింది. ఆరోజు 15 సెప్టెంబరు సూర్యాపేట సమీపంలోని సోమారం అనే గ్రామంలో ఓ 25 మంది హిందూ మహిళలను కాశీంరజ్వి, వారి అనుచరులు రజాకార్లు వివస్త్రలు చేసి, చేసి బతుకమ్మ ఆడించారు. ఈ విషయాన్ని హైదరాబాద్‌లోని పెద్ద మనుషులు 16 ఉదయం పటేల్‌కు తెలియచేశారు. పటేల్ రష్యాకు బయలుదేరుటకు సిద్ధమవుతున్నాడు. అప్పుడు పటేల్ ఓ గొప్ప సమయస్ఫూరిని ప్రదర్శించారు. పటేల్ నెహ్రూ దగ్గరకువెళ్లి నాకు గుండెలో నొప్పిఉంది. రష్యా వెళ్లలేనని చెప్పి నెహ్రూనురష్యావిమానం ఎక్కించి భారత సైన్యాన్ని నాలుగువైపుల నుంచి హైదరాబాద్ చుట్టుముట్టు మని ఆజ్ఞాపించి తాను హైదరాబాద్‌కు బయలుదేరి 17 ఉదయం నైజాంను అరెస్టు చేసి తెలంగాణను భారత్‌లో విలీనం చేశారుపటేల్. ఇంతటి ప్రతిభాపాటవాలు దృఢసంకల్పం, సమయస్ఫూర్తి ప్రదర్శించి వల్లనే నైజాం విరియా భారత్‌లో కలిసింది. ఏదిఏమైనా ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో హిందువుల ఉనికికి ప్రమాదం లేకుండా ఉన్నదంటే అది పటేల్ పుణ్యమే. ●



సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి

(రచయిత: కార్యదర్శి, రాష్ట్ర బి.సి.సంఘం, తెలంగాణ)

# పార్టీ పేరు షర్మిలకు లాభిస్తుందా?

రమాప్రసాద్ ఆదిభట్ల

పార్టీపేరు ఏ రాజకీయ పార్టీకైనా ఆ పార్టీ ఎదుగుదలలో ప్రముఖపాత్ర పోషిస్తుంది. పార్టీ ప్రజల ఆమోదాన్ని పొందడానికి, ఆ పార్టీ పేరు ఎంతో కొంత సహాయపడవచ్చు. పార్టీ పేరు బలమైన సెంటిమెంట్‌తో ఉన్నదైతే, ఆ అంశం ఆ పార్టీకి ఎంతో కొంత మంచి చేయవచ్చు. ప్రజల మనోభావాలకు, భావావేశాలకు అనుగుణంగా, ఏ రాజకీయ పార్టీకైనా పేరు ఉండాలి. అప్పుడా అంశం పార్టీకి కలిసొచ్చే అంశం అవుతుంది. అప్పుడా పార్టీ ప్రజల అభిమానాన్ని చూరగొని, రాజకీయ యవనిక మీద ఆ పార్టీ కలకాలం నిలబడేందుకు ఊతమిస్తుంది. 1982లో క్రీ.శే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు ఇదేం పేరు అని పెదవి విరిచిన వారులేకపోలేదు. ప్రజల్లోకి పోయేలా పార్టీ పేరు లేదనే భాష్యాలు కూడా కొందరు చేసేరు. తర్వాత కాలంలో ఎన్టీఆర్ తీసుకున్న తెలుగు 'ఆత్మగౌరవ' నినాదం కారణంగా, తెలుగుదేశం పార్టీ ఎవరి అంచనాలకూ అందనంత, బ్లాక్ బాస్టర్ బంపర్ హిట్టయింది. కనీవిని ఎరుగని రీతిన తొమ్మిది నెలల కాలంలో ఎన్టీఆర్ అధికారాన్ని చేపట్టడానికి పార్టీపేరు కొంత మేర తోడ్పడింది. చరిత్ర సృష్టించేందుకు సహాయపడింది. కాబట్టి సిద్ధాంతాలు, ప్రణాళికలు, లక్ష్యాలు గమ్యాలు ఏర్పరచుకునేటందుకు పార్టీ పేరు కూడా ఎంతో కొంత అవకాశం ఇచ్చేదిగా ఉండాలి. జెండా, ఎజెండా ఎత్తుగడలు, వ్యూహాలు, ప్రతివ్యూహాలు, విధానాలకు అనుగుణంగా పార్టీపేరు ఉంటే, పార్టీపేరు పార్టీకి ఎసెట్ అవుతుంది. పార్టీ విజయానికి పార్టీ పేరు పరోక్షంగా దోహదపడుతుంది. అందుకు భిన్నంగా విరుద్ధంగా ఉంటే ప్రతికూల ప్రభావం కూడా పార్టీ మనుగడ మీద భారీగానే ఉంటుంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ తనయ షర్మిల, తెలంగాణాలో స్థాపించిన పార్టీ పేరు వైఎస్సార్ తెలంగాణ పార్టీ. పొట్టిగా వైఎస్సార్‌టిపి. పార్టీ ఎదగడానికి ఈ పేరు అనుకూలంగా ఉంటుందా? వైఎస్సార్‌టిపి అనే పేరు షర్మిల రాజకీయ జీవితానికి లాభం చేకూర్చే అంశం అవుతుందా? అన్ని ప్రశ్నించుకుంటే, సమాధానాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. వైఎస్సార్ సమైఖ్యవాది. వైఎస్సార్ బతికి ఉంటే రాష్ట్ర విభజన జరిగేది కాదనేది అందరూ ఔననే నిజం. రెండు తెలుగురాష్ట్రాలలోను మెజార్టీప్రజల భావన సుమారుగా ఇదే. తేడా ఏంటంటే ఓ రాష్ట్రంలో ఈ అభిప్రాయం పాజిటివ్‌గా ఉంటే, రెండోరాష్ట్రంలో ఈ భావం నెగిటివ్‌గా ప్రజలలో పాతుకుపోయింది. రాష్ట్ర విభజనను వైఎస్సార్ గట్టిగా వ్యతిరేకించేరు. ప్రత్యేక తెలంగాణను ఏ సందర్భంలోనూ, ఏవిధంగానూ సమర్థించలేదు వైఎస్సార్ అలాంటి వైఎస్సార్‌ను తెలంగాణకు కలిపి వైఎస్సార్ తెలంగాణ అనడం ఏమాత్రం ఔచిత్యం? పైగా వైఎస్సార్ తెలంగాణ అనగానే వైఎస్సార్ ఆంధ్రా అనేది స్ఫురించదా? ఫలితంగా ఆంధ్రా భావజాల పార్టీగా తెలంగాణ సమాజం వైఎస్సార్‌టిపిని చూసే అవకాశం ఉందదా? వైఎస్సార్‌ను వైఎస్సార్‌గా చూడాలి. చూడగలగాలి. ప్రజలు చూసేలా షర్మిల అన్ని కోణాల్లో అన్ని రకాలైన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు వైఎస్సార్‌ను వైఎస్సార్‌గా చూసేలా పార్టీకి సంబంధించిన అన్ని అంశాలు ఉండాలి. అప్పుడే వైఎస్సార్ ఓ మహోశిఖర సమానంగా ప్రజలకు కనిపిస్తారు. ఓ మహోన్నత మూర్తిత్వంలా ఎంతో ఎత్తున వైఎస్సార్ అగుపిస్తారు. కాబట్టి మహనేతను మహోన్నత స్థాయిలో చూడమనేలా, షర్మిల పార్టీపేరు ఉంటే బాగుండేదేమో! అప్పుడు పార్టీ పేరు షర్మిలకు ఖచ్చితంగా ఏడెడ్ అనుకూలాంశం అయ్యేదేమో! వైఎస్సార్ ఆశయాలను, విధానాలను ఓన్ చేసుకొన్న పార్టీగా షర్మిల పార్టీ ప్రజలకు అనిపించేది. కనిపించేది. ప్రజల మెప్పుపొందగలిగేందుకు అవకాశం షర్మిలకు ఉండేది. అందుకు భిన్నంగా ఆంధ్రా, తెలంగాణ అనే బేధం పార్టీ పేరులోనే ఉంటూ, ఆ బేధానికి వైయస్సార్‌ను కలపడం, వైఎస్సార్‌ను తెలంగాణకు ముడిపెట్టడంవలన అనవసర చర్చలకు దారితీయవచ్చు. ప్రాంతాల వారీ భావనలకు వైఎస్సార్‌ను ముడిపెట్టి వైఎస్సార్ కీర్తి మసక పరిచేందుకు కారణం కావచ్చు. వైఎస్సార్‌ను సంకుచిత భావాలకు పరిమితం చేసినట్లు అవ్వొచ్చు. ఆదిలోనే అనవసర వాదాలకు, వివాదాలకు, అనుమానాలకు, అవాంఛనీయ ధోరణులకు అవకాశం, పార్టీపేరు ద్వారా షర్మిల తనే ఇచ్చినట్టు అవ్వొచ్చు. సున్నితమైన ఆంధ్రా, తెలంగాణ అనే ఇరుకిరుకు అంశాలను జోడించివైఎస్సార్ ఇమేజ్‌ను కుదించే ప్రయత్నానికి, షర్మిలే అంకురార్పణ చేసినట్టు అనిపించవచ్చు. ఈస్థితిలో ఈ రకమైన భావనలు క్రమంగా పెరిగి పెద్దవైతే, షర్మిలకు రాజకీయంగా ప్రజామోదం లభిస్తుందా? ఫలానా రకమైన మైండ్‌సెట్ ఉన్న పార్టీ వైఎస్సార్‌టిపి పార్టీ అనే అనవసర అంశం తెరపైకి వచ్చే ఆస్కారం ఉండవచ్చు. సహజసిద్ధమైన తెలంగాణ మనోభావాలకు విరుద్ధమైన భావనల మైండ్‌సెట్ గల పార్టీ వైఎస్సార్‌టిపి అని తెలంగాణ సమాజం భావిస్తే ఆ ప్రభావం పార్టీ భవిష్యత్తు మీద పడుతుంది. ఫలితంగా పార్టీపేరు షర్మిలకు రాజకీయంగా అవరోధంగా మారే అవకాశమూ లేకపోలేదు. నిజానికి షర్మిల తరుపు కార్డనుకుంటున్న 'వైఎస్సార్' కార్డు నిజంగా బలమైన ట్రంప్ కార్డే. అయితే వైఎస్సార్ అనే బలమైన అస్త్రం తాలూకా వాడివేడీ పార్టీపేరు తెచ్చేవ్యతిరేకత వలన సన్నగిల్లే అవకాశమూ లేకపోలేదు. షర్మిల పార్టీ బలాలు, బలహీనతలు, విధా నాలు తీసుకుంటున్న నిర్ణయాలు ఇత్యాది విషయాలు కూడా పార్టీ నిలబడే విషయంలో ప్రముఖపాత్ర పోషిస్తాయనేది కాదనలేనిసత్యం. ఏదేమైనా పార్టీపేరు విషయంలో లోతైన అధ్యయనం చేసుంటే బాగుండేది. తెలంగాణ సమాజం ఈ విషయాన్ని ఎలా తీసుకుంటుంది? ఎలా తీసుకుంటోంది? ఈ ప్రశ్నలకు సమాధానం మనం ఇప్పుడే చెప్పలేం. కాలమే సమాధానం చెప్పాలి. ●

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు ఆత్మీయ సమావేశం





అల్లిపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఎస్‌బిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తరంధ్ర పట్టభద్రుల వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా సీతంరాజు సుధాకర్‌కి ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ అత్యంత సౌమ్యుడు అని, అర్హులైన డిగ్రీ, మిగతా7లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

# వార్త

సోమవారం 31 అక్టోబర్ 2022



బాబు ట్యాక్స్, పప్పు ట్యాక్స్ పేరుతో

# అచ్చంనాయుడు వసూలు

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



ప్రభాతవార్త, విశాఖపట్నం

తెలుగుదేశం హయాంలో మాజీ మంత్రి అచ్చెన్నాయుడు చంద్రబాబు (బాబు ట్యాక్స్) లోకేష్ (పప్పు టాక్స్) పేరుతో వసూలు చేసి సగం నొక్కి సగం జమ చేసిన బంట్రోతు అని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం విజయ సాయి రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. అచ్చెన్నాయుడుకి దేహం పెరిగినట్టుగా మెదడు అభివృద్ధి కాలేదని, ఆయనకు చంద్రబాబు నాయుడు తన కాలికింద పడి ఉంటాడనే అధ్యక్షుడుని చేశాడని చెప్పారు. అచ్చెన్నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అడ్డొచ్చిన వాళ్ళందరినీ సుపారీ ఇచ్చి హత్యా రాజకీయాలు చేశాడని మండిపడ్డారు. నీ చేతులకు అంటిన నెత్తుటి మరకలు ఎప్పటికీ చెరిగిపోవని, నిమ్మాడలో నీ తమ్ముడని కూడా చూడకుండా హత్యకు స్కెచ్ వేశావని అన్నారు. ప్లాన్ సక్సెస్ కాలేదు కానీ హత్యాయత్నం కేసు ఇప్పటికీ నడుస్తోంది గదా? అని గుర్తు చేశారు. ఈ ఎస్ఐ స్కాములో 989 కోట్ల కుంభకోణం సూత్రధారులు నువ్వు, నీ చిన్న చాస్ పప్పు నాయుడు కాదా ? అని అచ్చెన్నాయుడుని ప్రశ్నించారు. టెక్కలిలో 16 గ్రానైట్ మైన్స్ ఎవరివి ? 2వేల కోట్ల మైనింగ్ సెస్ ఎగ్గొట్టిన నువ్వా వైయస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసేది అంటూ అచ్చెన్నాయుడుపై మండిపడ్డారు.

# అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక రంగం పరుగులు



25వేల ఎకరాల పారిశ్రామికవాడలతో అనకాపల్లి రాష్ట్రంలోనే నెంబర్ వన్
-జిల్లాలో 7 లక్షల మందికి ఉద్యోగావకాశాలు - కోడూరు ఇండస్ట్రియల్ పార్కు భూమి పూజలు చేసిన పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్



అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

కోడూరులో ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రియల్ పార్క్ ఈటో నగర్‌లతో అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెట్టబోతోందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఆదివారం ఆయన అనకాపల్లి మండల కోడూరు గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కుకు భూమి పూజ చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ త్వరలోనే అనకాపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్ర ంలోనే నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించనున్నదని చెప్పారు. 60 ఎకరాల్లో ఆటోనగర ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆటోనగర్ నుంచి అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారిని కలుపుతూ 60 అడుగుల రోడ్డును ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో ఇప ్పటికే అచ్చుతాపురం, లంకెలపాలెం, ప్రాంతంలో ఉన్న భూమితో పాటు విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఎక్కువ భాగం జిల్లాలోనే ఉంటుందన్నారు. చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు కోడూరు లేఅవుట్ లో ఏ59-47 సెం.భూమిని 300 చ.మీ. నుండి 1500 చ.మీ విస్తీరణం గల 250 స్థలాలుగా అభివృద్ధి మిగతా7లో

# టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల సిట్ నివేదికలు బహిర్గతం చేయండి



-బీజేపీ, జనసేన కలిస్తేనే నిజమైన ప్రత్యామ్నాయం
-రైల్వేజోన్ సాధనలో వైసీపీ చేసిందేమీలేదు
-కేంద్ర పథకాలకు వైసీపీ స్టిక్కర్లు
: రాష్ట్ర కమల దళపతి సోమువీర్రాజు

ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖ భూ కుంభకోణాల్లో తెలుగుదేశం, వైయస్సార్‌సీపీ పార్టీల నేతల ప్రమేయం ఉందని, ఈ కారణంగానే ఈరెండు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సిట్ నివేదికలను ఆయా ప్రభుత్వాలు బహిర్గతం చేయడం లేదని భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు సోమువీర్రాజు ఆరోపించారు. ఆదివారం మధ్యాహ్నం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావుతో కలిసి సంయుక్తంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రస్తుతం విశాఖలో భూకుంభకోణాలు తారాస్థాయికి చేరిందన్నారు. కబ్జాదారులతో ప్రభుత్వం పెద్దలు చేతులు కలిపి విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారని ఆరోపించారు. అందుకు ఉదాహరణ దసపల్లా, రుషికొండ, హయగ్రీవ భూముల బాగోతమే అన్నారు. విశాఖ భూ కుంభకోణాలకు సంబంధించిన సిట్ నివేదికలు తక్షణమే బహిర్గతం చేయాలంటూ తాను ఈనెల 11న రాష్ట్ర గవర్నర్‌కు లేఖ రాశామన్నారు. వైసీపీ పెద్దల భూకుంభకోణం సిట్ నివేదికలు ఉందని ఈ కారణంగానే వైసీపీ ప్రభుత్వం రెండు ప్రభుత్వాల సిట్ నివేదికలు బహిర్గతం చేయకుండా నాన్చుతోందని ఆరోపించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య పరస్పర ఆరోపణలు తప్పితే ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సెక్షన్ 22ఏ పేరుతో సామాన్యులను నానా ఇబ్బందులు పెడుతున్నారని, మిగతా7లో

విద్యుత్ ప్రమాదాల నివారణకు

# పటిష్ట చర్యలు

ఏపీ ఈపీడీసీఎల్, ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి కె.సంతోషరావు



అల్లిపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్టవంతమైన చర్యలు చేపట్టినట్టు ఏపీ ఈపీడీసీఎల్, ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కడప జిల్లా చాపాడు మండలంలోని చియ్యపాడు గ్రామంలో శుక్రవారం ముగ్గురు వ్యక్తులు విద్యుత్ షాక్‌కు గురై మరణించిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మిగతా7లో

# మాతృశ్రీనగర్‌లోని శివాలయంలో అన్నసమారాధన



7లో

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం





అల్లిపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఎస్‌బిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ సత్తి వీర రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియపై ఆదివారం ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని మాట్లాడుతూ అర్హులైన డిగ్రీ, డిప్లమో ఉత్తీర్ణత సాధించిన అందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే వీలుగా ఓటరుగా నమోదు చేయించాలని తెలిపారు. మారిటైంబోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్తిరామకృష్ణారెడ్డి, గౌతమి, సత్తి సుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, బాకీ శ్యాంకుమార్‌రెడ్డి, కర్రీ రామారెడ్డి, పి వి వి సురెడ్డి, బోర కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులతోనే నవ సమాజ ప్రగతి

ఘనంగా వీజేఎఫ్ అవార్డుల ప్రదానోత్సవం



11లో

# ఐజేయు జాతీయ మహాసభల్లో పసుపులేటి రాముకు ఘన నివాళులు






విశాఖపట్నం, ప్రభాతవార్త

చెన్నైలో జరుగుతున్న ఐజేయు పదవ జాతీయ మహాసభల్లో ఇటీవల గుండెపోటుతో మరణించిన కామ్రేడ్ పసుపులేటి రాము మృతి పట్ల జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక సలహాదారులు దేవులపల్లి అమర్ రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి ఐవి సుబ్బారావు చందు జనార్ధన్ల ఆధ్వర్యంలో ఘనంగా ఐజేయు జర్నలిస్టులు నివాళులర్పించారు. ఈ సభలో పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి ఉన్నారు. ఈ మహాసభల్లో విశాఖ జిల్లా నుంచి ఏపియూడబ్ల్యుజే జర్నలిస్టుల సంఘ నాయకులు ఆర్.రామచంద్రరావు కోరాడ చంద్రరావు, బి.నాగరాజు, రాంకోటి అచంట రామకృష్ణ తూము కామేశ్వరరావులు ఉన్నారు.

## దేవదాయ, ధర్మాదాయ శాఖలో ఈఈగా చలమలశెట్టి వెంకటరమణకు పదోన్నతి

విశాఖపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



దేవదాయ, ధర్మాదాయ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ)గా చలమలశెట్టి వెంకటరమణకు పదోన్నతి కల్పిస్తూ ఆ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. నగరంలో వున్న శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో గత 30 ఏళ్లగా సేవలందిస్తు... ప్రస్తుతం డిఈఈగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు ఈఈగా పదోన్నతి కల్పించారు. శ్రీఅమ్మవారి ఆలయ అభివృద్ధిలో కీలకపాత్ర వహించిన వెంకటరమణకు పదోన్నతి రావడం పట్ల ఆలయ సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, తన సేవలను శ్రీఅమ్మవారి ఆలయ అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తానని, ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని వివరించారు. అమ్మవారి కృపాకటాక్షం వల్లే ఈ స్థాయికి చేరానని, తనకు పదోన్నతి వచ్చేందుకు కారుకులైన ఈఓ, ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## గిరిజన సంక్షేమ శాఖ పాడేరు గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉపసంచాలకులు ఐ.కొండలరావు

### గురుకుల హాస్టల్ నిర్వాహణపై అధికారులపై డిడి ఆగ్రహం
### సక్రమంగా అమలు కాని మెనూ, రికార్డులు నిర్వాహణ లేదు
### మేల్ వార్డెన్‌ను మార్చి ఫిమేల్ వార్డెన్ స్పాట్‌లో నియమించిన డిడి
### నాలుగు గంటల పాటు గురుకులంలోనే డిడి తనిఖీలు



పాడేరు, అక్టోబర్ 30,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు ఆదివారం మధ్యాహ్నం గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు.ముందుగా గురుకులంలో ఉన్న తరగతి గదులను పరిసరాలను సందర్శించారు. అనంతరం గురుకుల పాఠశాల,కళాశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజనవిద్యార్థినులకు భోజనాలు ఏవిధంగా పెడుతున్నారో పరిశీలించేందుకు వంట గదిని,అలాగే విద్యార్థినుల కోసం వండుతున్న వంటలను డిడి కొండలరావు స్వయంగా పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం సమయం కావడంతో గిరిజన విద్యార్థినులకు వండిన అన్నం,చికెన్, చారు,పప్పు, పెరుగులను డిడి తనిఖీ చేయగా మెనూలో నాణ్యత లోపించడంతో పాటు తాలింపు అన్నం,చికెన్ కూర,గోంగూర చెట్నీ పెట్టాల్సి ఉండగా గోంగూరు చెట్నీ లేదు ఉడికిన చికెన్ కూర నాణ్యత లేకపోవడంతో పాటు చారు పల్చగా ఉండటం అలాగే పెరుగు కూడా పల్చగా ఉండటంతో హాస్టల్ నిర్వాహణ చేస్తున్న వార్డెన్‌పై డిడి కొండలరావు ఆగ్రహం వ్యక్తం చేసారు.విద్యార్థినులకు నాణ్యమైన మెనూ పెట్టాల్సిన బాధ్యత సంబంధిత ప్రిన్స్‌పాల్‌పై ఉన్నా నిర్లక్ష్యం వ్యవహరించడంతో ప్రిన్స్‌పాల్ అశోక్‌బాబుపై డిడి కొండలరావు అసంతృప్తి వ్యక్తం చేసారు గురుకులంలో విద్యనభ్యసిస్తున్న రోజూ వారిగా పెట్టె మెనూ బోర్డును కూడా బియ్యం బస్తాలతో నకం మైనివేసి ఉండటాన్ని డిడి గమనించి మెనూ బోర్డు కనిపించేలా బస్తాలను వేసే ప్రదేశంలో పెట్టాలని ప్రిన్స్‌పాల్‌ను సూచించారు.అలాగే వసతి గృహానికి సంబంధించిన స్టాక్ రిజిష్టర్‌ను డిడి తనిఖీ చేయగా రిజిష్టర్ కూడా సక్రమంగా నిర్వహించకపోవడంతో వార్డెన్‌పై డిడి ఆగ్రహం వ్యక్తం చేసారు.





అంతేకాకుండా విద్యార్థులు భోజనం చేసే మెస్‌ప్రదేశం కూడా శుభ్రంగా లేకపోవడాన్ని గమనించి నిర్వాహకుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసారు.విద్యార్థినులకు వండిస్తున్న భోజనాన్ని పరిశీలిస్తూ విద్యార్థినులతో ప్రతీరోజూ మెనూ ఎలా పెడతారంటూ డిడి ఆరా తీసారు.విద్యార్థినులు భోజనం అనంతరం చేతులు కడుక్కోవడానికి బయటకు వెళ్లడం గమనించి వాష్ రూంలోకి వెళ్లి డిడి పరిశీలించగా నీటి సరఫరా పైపులు ఉన్నాయి గానీ వాటికి ట్యాప్‌లు లేకపోవడంతో వెంటనే ట్యాప్‌లు వేయించాలని డిడి కొండలరావు ప్రిన్స్‌పాల్‌ను ఆదేశించారు.పాడేరు బాలికల గురుకుల పాఠశాలలో మహిళా వార్డెన్ విధులు నిర్వహించాల్సి ఉండగా పురుష వార్డెన్ బాధ్యతలు నిర్వహించడం గమనించి తక్షణమే మహిళా వార్డెన్‌ను నియమించాలని పురుష వార్డెన్ బాలికల వసతి గృహంలో విధులు నిర్వహించరాదని ఉన్నతధికారుల ఆదేశాలు ఉన్నాయని తక్షణమే మహిళా వార్డెన్‌కు గురుకుల వసతి గృహం వార్డెన్ బాధ్యతలు అప్పగిస్తూ డిడి కొండలరావు ఆదేశాలు జారీ చేసారు.పాడేరు బాలికల గురుకుల పాఠశాల,కళాశాల పనితీరుపై వసతి గృహం నిర్వాహణపై డిడి అసంతృప్తి వ్యక్తం చేస్తూ తాను మళ్లీ గురుకుల పాఠశాల తనిఖీకి వస్తానని ఇదే సమస్యలు,మెనూ సక్రమంగా అమలుకాని పక్షంతో సంబందిత బాధ్యులపై చర్యలు తీసుకుంటానని డిడి కొండలరావు గురుకుల నిర్వాహకులను హెచ్చరించారు. వసతి గృహంలో వంటలు వండే వర్కర్లు వంటలను నాణ్యత ఉండేలా వండాలని సూచించారు.గిరిజన సంక్షేమ శాఖ పాడేరు ఉపసంచాలకు ఐ.కొండలరావు గురుకుల పాఠశాల,కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడానికి వచ్చి సుమారు నాలుగు గంటల వరకూ గురుకుల నిర్వాహణపై తనిఖీ చేయడం గమన్హాం.డిడి గురుకులంతో పాటు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విస్తృతంగాఇ తనిఖీలు నిర్వహించడంతో పాటు వసతి గృహాల్లో రాత్రి పూట బసచేసి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అలాగే నాణ్యమైన విద్యాభ్యాసం ఉపాధ్యాయులు అందిస్తున్నారా లేదా అనేదానిపై డిడి కొండలరావు ప్రత్యేక దృష్టి సారించడంతో వసతి గృహం నిర్వాహకుల్లో కొంతమేరకు అలజడిగానే ఉంది.ముందుగా ఆశ్రమాల్లో, గురుకులాల్లో తనిఖీలు చేస్తూ నిర్వాహకుల లోటుపాట్లను తెలుసుకుంటూ మళ్లీ ఇటువంటి తప్పులు చేయకుండా ఉండాలని మళ్లీ తనిఖీలకు వస్తే మెనూ అమలులో, విద్యాబోధనలో తేడాలు వస్తే ఉపేక్షించేది లేదని సున్నితంగా హెచ్చరిస్తూ డిడి కొండలరావు ఆకస్మికతనిఖీలు చేస్తూ వసతి గృహాల నిర్వాహణపై సంబందిత అధికారులు పర్యవేక్షణ తరుచూచేయాలని డిడి ఆదేశాలు జారీచేస్తున్నారు.పాడేరు బాలికల గురుకులం పురుష వార్డెన్‌ను తొలగించి మహిళా వార్డెన్‌ను తక్షణమే నియమించడంతో డిడి ఆకస్మిక తనిఖీలకు బెంబేలెత్తిస్తున్నాయి.

## బాధిత బాలికకు ఓదార్పు

ఆరిలోవ, అక్టోబర్ 30, ప్రభాతవార్త



డైయిరీ ఫారం ఆదర్శనగర్‌లో శనివారం ఓ మైనర్ బాలిక అత్యాచారయత్నానికి గురై కెజిహెచ్ ఆసుపత్రి వన్ స్టాప్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న బాలికను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కె.జయశ్రీ ఆదివారం పరామర్శించారు. అనంతరం ఆ బాలికకు ధైర్యం చెప్పి మేమందరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవల్సిన చర్యలు గురించి సఖీ (దిశా)వన్ స్టాప్ సెంటర్ సిబ్బందితో చర్చించారు. ఆమెతో పాటు వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, ఎపిఈడబ్ల్యూఐడి డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, కనకరాజు, ఆర్‌జెడి చిన్న, నాగేశ్వరరావు, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో గంటా తనయుడు పుట్టినరోజు వేడుకలు



నక్కపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ పుట్టినరోజు కార్యక్రమం నక్కపల్లిలో ఆదివారం నిర్వహించారు. ఉపమాకలో టీడీపీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు, పళ్లు, పాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఉమాక నాయకులు కె.బుజ్జి ప్రగాడ వీరబాబు, జగదీష్, వంగలపూడి శ్రీనులు ఉన్నారు.

## రాధాకృష్ణ మహోత్సవాలు జయప్రదం చేయండి

నక్కపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



విశాఖలో నవంబర్ 7న జరిగే రాధాకృష్ణ మహోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు పిలుపునిచ్చారు. మండల శాఖ అధ్యక్షులు పాము సత్యనారాయణ అధ్యక్షతన ఆదివారం ఉపమాకలో యాదవ సంఘం నియోజకవర్గపు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్కే బీచ్‌లో గల గోకుల్ పార్కు దగ్గర ఈ మహోత్సవం జరగనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు భరణికాన బాబూరావు, సబ్బి శ్రీను, లొడగల చంద్రరావు, కురందాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, గొర్ల బాబూరావులు ఉన్నారు.



హెచ్‌బీ కాలనీలో ఘనంగా చట్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నాయకులు మంత్రి శంకర్‌నారాయణ అధిక సంఖ్యలో బీహారీలు పాల్గొన్నారు. (గాజువాక, ప్రభాతవార్త)

## తుంగ్లాంలో ఉచిత కంటి వైద్యశిబిరం

గాజువాక, అక్టోబర్30, ప్రభాతవార్త




స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో తుంగ్లాంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమానవ జీవితంలో కళ్లు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అటువంటి కంటి సంరక్షణ గురించి ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సుమారు 195మంది కంటి పరిక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్లు రవికుమార్, సుధ, సాగర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరిపురంలో ఛట్ పూజల్లో ఎమ్మెల్యే గణబాబు



గాజువాక, అక్టోబర్ 30, ప్రభాతవార్త

పశ్చిమనియోజకవర్గం శ్రీహరి పురంలోని జవహర్‌నగర్, అన్నపూర్ణ నగర్‌లలో నార్త్ ఇండియన్స్ వారి ఛట్ పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్ద ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో నార్త్ ఇండియన్స్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లంకెలపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక

లంకెలపాలెం, అక్టోబర్ 30, ప్రభాతవార్త



లంకెలపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 1985-86 బ్యాచ్ అపూర్వ కలయిక జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒక చోట చేరి తమ కష్ట సుఖాలను మాట్లాడుకొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని స్కూల్‌కి ఏదో కార్యక్రమం చేయాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, పచ్చికూరు రమణమూర్తి, జెర్రిపోతుల అప్పారావు, గుర్రం శంకర్‌రావు, శనివాడ రమణ, సత్యనారాయణ, పెద్దపాటి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇజెయు సమావేశాలకు ఏపియూడబ్ల్యూజె విశాఖ బృందం



నక్కపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

చెన్నైలో జరుగుతున్న ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) జాతీయ పదవ ప్లీనరీ సమావేశాలకు ఉమ్మడి విశాఖ జిల్లాల నుంచి జాతీయ కౌన్సిల్ సభ్యులు, ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సభలు 31 వరకు జరగనున్నాయి. ఈ సభలు సందర్భంగా జాతీయ మీడియా ప్రభుత్వ సలహాదారులు దేవులపల్లి అమర్, జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు





శ్రీనివాసరెడ్డి, బల్వీర్‌సింగ్‌లను కలిసిన సందర్భం. కలిసిన వారిలో జాతీయ కౌన్సిల్ సభ్యులు రావులవలస రామచంద్రరావు, నాగరాజు (పాడేరు), రామకోటి, అచంట రామకృష్ణ, కోరాడ చంద్రరావు, తూము కామేశ్వరరావులు ఉన్నారు. ఏపీ నుంచి రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు ప్రవేశపెట్టిన నివేదికను ఏపి నుంచి ఆమోదం తెలపడం జరిగింది.

## బాలికను ప్రభుత్వం తరపున ఆదుకుంటాం...

### జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

అమ్మలేదని కుమారుడు మృతి చెందడంతో పాటు కుటుంబంలో అందరూ చనిపోవడంతో అనాధ అయినబాలికను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ఉమ్మడి జిల్లాల చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండల కేంద్రంలోని సంతబయలులో ఒకరోజు వ్యవధిలో తల్లి, కుమారుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ చైర్‌పర్సన్ బాధిత కుటుంబంలో అనాధ బాలిక ప్రియాంకను ఆదివారం పరామర్శించారు. బాలికతో మాట్లాడి ధైర్యాన్ని చెప్పి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని గృహం మంజూరు చేస్తామని, బాలికను ఓదార్చారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ కుటుంబంలో అందరూ చనిపోయి బాలిక అనాధగా మిగలడం తనను తీవ్రంగా బాధించిందన్నారు. వైఎస్సార్ బీమాను అందేలా, బాలికకు జీవన ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపీడీవో కిరణ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి గోపి, వైసీపీ మండల నేతలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు మంజూరు చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్‌కు వినతి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 30 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని దుర్గాగూడ కాలనీకి సీసీరోడ్డు మంజూరు చేయాలని ఆ కాలనీ వాసులు ఆదివారం జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రను కలిసి వినతిపత్రం అందించారు. సీసీరోడ్డు లేక కాలనీ వాసులంతా రాకపోకలకు బురదగా ఉన్న మట్టి రోడ్డుపై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చాలా సార్లు వాహనాలు బురదలో కూరుకుపోయి పడరాని పాట్లు పడుతున్నామని, సీసీ రోడ్డు మంజూరు చేసి మారాకపోకల కష్టాలు తీర్చాలని కాలనీ వాసులు గణపతి, లింగేశ్వరరావు, గంగారావు, దమయంతి, పద్మ, ముక్తమ్మ, రత్నకుమారి, సుందరవర్మలు కోరారు. దీనికి స్పందించిన చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి త్వరలోనే సీసీ రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించి వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.



## విమ్స్‌లో మెగా డయాబెటిక్ క్యాంప్

ఆరిలోవ, అక్టోబర్ 30, ప్రభాతవార్త

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నందు మూడు రోజుల పాటు మెగా డయాబెటిక్ క్యాంపును నిర్వహిస్తున్నట్టు విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజుల పాటు ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి ఈ క్యాంపు జరగనున్నట్లు పేర్కొన్నారు. మరెన్ని వివరాలు కొరకు 9381935060, 9398822637 సంప్రదించగలరని తెలిపారు.

## నేడు శరభన్నపాలెంలో 'మినీ జాబ్‌మేళా'

### సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగులకు ఎంపి మాధవి పిలుపు



కొయ్యూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఈనెల 31న సోమవారం మండలంలోని శరభన్నపాలెంలో నిర్వహించనున్న మినీ జాబ్‌మేళా'ను నిరుద్యోగులు సద్వినియోపర్చుకోవాలని అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి కోరారు. స్థానిక విలేకరులకు పంపిన ఒకప్రకనటలో ఆమె ఇలా తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సదుద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి నిరుద్యోగులు పెద్దఎత్తున హాజరై ఉపాధిఅవకాశాలు పొందాలని ఎంపి కోరారు. శరభన్నపాలెం ఆశ్రమపాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాకు ఐదుకంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నట్టు ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, తదితర ఉన్నతాధికారులు విచ్చేయనున్నట్టు ప్రచారం సాగుతోంది.

## కంతారంలో నేడు 'గడప గడపకూ మనప్రభుత్వం'

### విచ్చేయనున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అరకు ఎంపి మాధవి



కొయ్యూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఈనెల 31న మండలంలోని కంతారం గ్రామసచివాయలపరిధిలోని కంతారం గ్రామంలో 'గడప గడపకూ మనప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపిడిఓ మేరీరోజ్, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు జల్లిబాబులు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈ కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి విచ్చేయనున్నట్టు వివరించారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని అన్నిప్రభుత్వశాఖల అధికారులు, ఉద్యోగులు ఎంపిపి, వైస్‌ఎంపిపి,జెడ్పీటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లతో పాటు పార్టీ అభిమానులు, నేతలు, కార్యకర్తలు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## దేశనాయకులను ఆదర్శంగా తీసుకోవాలి



చోడవరం, అక్టోబరు 30, ప్రభాతవార్త

చోడవరం శాఖా గ్రంథాలయంలో చిల్డ్రన్స్ క్లబ్‌లో భాగంగా గ్రంథాలయానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హెచ్‌ఎం టీ.సత్యం మాస్టర్ వచ్చి విద్యార్థులకు దేశనాయకులు కోసం పలు విషయాలు వివరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశం తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఉన్నప్పుడు వల్లభాయ్ పటేల్ ఉపప్రధానిగా ఎను న్నకున్నారు. పటేల్ 1875 అక్టోబరు 31న జన్మించారు. గాంధీకి అత్యంత సన్నిహితులు. ఎటువంటి సమస్యనైనా ధైర్యంతో ఎదుర్కొనే సమర్థుడు అందువల్ల అతనికి భారతదేశం ఉక్కుమనిషిగా పిలువబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పేటల్‌కు భారత రత్న అవార్డు కూడా ఇచ్చారు. కాశ్మీర్ సమస్య పరిష్కారం గురించి ఎక్కువ కృషి చేసి ఒక కొలిక్కి తీసుకువచ్చిన మహనీయుడు. నిస్వార్థపరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని చెప్పారు. విద్యార్థులను ఉద్దేశించి మీరు అందరూ ఆ మహనీయులను ఆదర్శంగా తీసుకుని మీ జీవితాన్ని మంచిగా చదువుకోవలసిందిగా కోరారు. కార్యక్రమంలో చోడవరం శాఖాగ్రంథాలయ అధికారిణి జి.తిరుమలకుమారి పాల్గొన్నారు.

## సాయి మందిరంలో రక్తదాన శిబిరం

గొలుగొండ అక్టోబర్ 30, ప్రభాతవార్త



మండలంలో పాత కృష్ణాదేవిపేట శ్రీ సత్యసాయి మందరింలో అదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. సాయి 97వ జయంతి సందర్భంగా మందిరంలో ప్రతినిదులు రక్తదాన విభిరం నిర్వహణకు పూనుకోని విశాఖ ఎస్‌టిఆర్ బ్లాడ్‌బ్యాంక్ వారి సహకారంలో శిబిరం నిర్వహించారు. మందరం ప్రతినిదులు అందించిన పిలుపుకు దాతలు భారీగా తరలివచ్చి శిబిరంలో రక్తదానం చేసారు. సాయి అనుగ్రహంలో ప్రజా సేవవలో బాగంగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర వ్వహిస్తున్న ప్రతినిదులు ప్రత్యేక కార్యక్రమంగా రక్తదానం శిబిరం ఏర్పాటు తలచినట్లు తెలిపారు. ప్రతినిదులుగా తమపిలుపును గౌరవిస్తు శిబిరంలో పాల్గోన్న రక్తదాలు 70పైగా పాల్గోన్న వారికి దన్యవాదములు తెలిపారు. ప్రజలు భక్తులు సహయక సహకారం అందించారు.

## వైసిపి గ్రామ కమిటీల సమావేశం

గొలుగొండ అక్టోబర్ 30, ప్రభాతవార్త



ఎంపిపి గజ్జలపు మణికుమరి ఎంపిటీసి సిగ్మెంట్ పరిదిలో గల పంచాయితీల వైసిపి గ్రామ కమిటీల నియామకం కోసం ఆదివారం పాత కృష్ణాదేవిపేటలో సమావేశం నిర్వహించారు. ఎంపిపి అధ్వర్యంలో నిర్వహించి సమావేశంలో గ్రామ కమిటీలు నియాకంపై చర్చించారు. ప్రభుత్వం హయాంలో సిగ్మెంట్‌లో చేపట్టే అభివృద్ధి, సంక్షేమంపై చంర్చించారు. రాబోవు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఏన్నికల్లో ఓటు హక్కు నమెదుపై స్థానిక సర్పంచులతో మాట్లాడారు. 2019కి పట్టభద్రులు అయిన వారి వివరాలు సేకరించి వారి ఓట్టు హక్కుకు నమెదు చేయించాలని సూచించారు. సర్పంచ్‌లు పందిరి సత్యంనాయుడు,ఎమంచిలి రఘురామచంద్రరావులతో మాట్లాడి గ్రామ కమిటీలు, భూత్ కమిటీలు నియాకం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయుకులు గిరిబాబు, కసవరాజు సత్యనారాయణ, మూడు పంచాయితీ వైసిపి మఖ్యనాయుకులు పాల్గోన్నారు.

## 'అమ్మ'వారి సన్నిధిలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి

కొయ్యూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త



ఆదివారం అరకుఎంపి గొడ్డేటిమాధవి మండలంలోని చింతాలమ్మఘాట్‌రోడ్డులో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీచింతాలమ్మతల్లిని, అలాగే నడింపాలెం- శరభన్నపాలెంగ్రామాల మధ్య కొలువైయున్న ఎరగ్రొండమ్మతల్లిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అటుపై స్వగ్రామమైన వెలగలపాలెంలో అన్నసంతర్పణ నిర్వహించారు. తనతండ్రి దివంగత కామ్రేడ్ గొడ్డేటిదేముడు స్మారక ఘాట్‌ను సందర్శించి ఆ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాధవి భర్త నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్, యువనేత గొడ్డేటిమహేష్, బాబు, ప్రజాప్రతినిధులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తోటచరిస్మా



పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామవార్డు మహిళా సంరక్షకులు ఎంప్లాయిస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాయకరావుపేటకు చెందిన తోట చరి స్మాను నియమించారు. పాయకరావుపేట మండలం మంగవరం గ్రామం సచివాలయంలో తోటచరిస్మా మహిళా పోలీస్‌గా బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారు. ఈమేరకు రాష్ట్ర ఎంప్లాయిస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చరిస్మా నియామకం పట్ల అంతా హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీప్రకాష్ పూర్వవిద్యార్థిని రోహిణికి డాక్టరేట్

పాయకరావుపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త



శ్రీప్రకాష్ విద్యాసంస్థల పూర్వవిద్యార్థిని పినపాత్రుని రోహిణికి అనంతపురం జవహర్ లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నుంచి డా క్టరేట్ డిగ్రీపొందారు. జెఎన్‌టియుఎ రీసెర్చ్ అలాగే డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సిశోభాబిందు పర్యవేక్షణలో రోహిణి సమర్పించిన ఇమేజ్ రీకన్‌స్ట్రక్షన్‌ప్రేమ్ వర్క్స్ యూజింగ్ డీప్‌లెర్నింగ్ ఫర్ కంటెంట్ బేస్డుమెడికల్ ఇమేజ్ రిట్రీవల్ పరిశోధనాఅంశానికి కంప్యూటర్ సైన్సు ఇంజనీరింగ్‌లో జెఎన్‌టియుఎ నుంచి రోహిణి డాక్టరేట్ డిగ్రీ పొందారు. పరిశోధనలో భాగంగా పలు అంతర్జాతీయ సదస్సుల్లో అలాగే జర్నల్సులో వ్యాసాలు ప్రచురించారు. రోహిణి ఇంటర్మీడియట్ వరకూ శ్రీప్రకాష్ విద్యాసంస్థలో విద్యనభ్యశించారు. పేట మండలంలో మంగవరం గ్రామానికి చెందిన రోహిణి ప్రస్తుతం ప్రముఖ విశ్వవిద్యాలయంలో అసిస్టెంటు ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు ఆత్మీయ సమావేశం

5వ పేజీ తరువాయి...

డిప్లమో ఉత్తీర్ణత సాధించిన డిగ్రీ చదువుకున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సత్తి రామకృష్ణరెడ్డి గౌతమి, సత్తి సుబ్బారెడ్డి, సురెడ్డి, రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక రంగం పరుగులు

5వపేజీ తరువాయి...

చేసేందుకు రూ. 40.57లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. వీటిలో 40 ప్లాట్లు ఎస్సీ, 16 పాట్లు ఎస్టిలకు కేటాయించామన్నారు. జిల్లాలో మొత్తం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 7 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రామిక అభివృద్ధికి మరో 40 ఎకరాలేను ఇచ్చేందుకు రైతుల ముందుకు వచ్చినట్లు తెలిపారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి మాట్లాడుతూ మంత్రి అమర్నాధ్ చొరవతో జిల్లాలోని యువత కలలు నిజమవుతున్నాయన్నారు. అనకాపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి మోడల్‌గా ఆయన తర్చిదిద్దుతున్నారన్నారు. 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇస్తారని చెప్పారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధితో పాటుగా ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలల్లో నైపుణ్య అభివృద్ధి చెంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వీటిని పరిశ్రమలతో అనుసంధానం చేయడం జరిగింది అన్నారు. అనంతరం ఇండిస్ట్రియల్ పార్కు సేకరించిన భూమికి సంబంధించిన రైతు గొర్లె తాతారావు చనిపోయెనిందున వారి కుటుంబానికి రూ.కోటి 4 లక్షల చెక్కును మంత్రి అందజేశారు. ఈ సమావేశానికి అనకాపల్లి ఎంపీపీ గొర్లె అప్పలనాయుడు అధ్యక్షత వహించగా వైస్ జెడ్‌పిపి బి వరాహాసత్యవతి, ఎమ్మెస్ ఎం ఇ డైరెక్టర్ నదియా, ఆర్డిఓ ఏ చిన్నకృష్ణ, ఐఐసీ జోనల్ మేనేజర్ త్రినాధ్, డి దిలీప్‌కుమార్, ఎం జానకిరామరాజు, సర్పంచ్ సేనాపతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు...

5వ పేజీ తరువాయి...

తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి రైతులు మృతి చెందారని పేర్కొనడంలో వాస్తవం లేదన్నారు. విద్యుత్ స్టార్టర్‌లను దొంగల బారి నుంచి రక్షించుకునేందుకు రైతులు మోటారుకు విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన సర్వీసు వైర్ నుంచి జిఐ వైరుతో స్టార్టర్ బాక్స్‌కు అనుసంధానం చేసినట్టు తెలిసిందన్నారు. ఆ జిఐ వైరు తగిలి రైతులు మృతి చెందినట్టు ప్రాధమిక విచారణలో నిర్ధారణ అయినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో కొందరు రైతులు అనధికారికంగా విద్యుత్‌ను వాడుతూ ప్రమాదాలకు గురవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా నియంత్రికల ఫ్యూజులు కాలిపోయిన సందర్భాల్లో రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి ఎటువంటి సమాచారం అందించకుండా తామే స్వయంగా ఫ్యూజులు వేసేందుకు సిద్ధపడడం చాలా ప్రమాదకరమని తెలిపారు. ఇక భవన నిర్మాణాల సమయంలో కూడా నిర్మాణదారులు తగిన రక్షణ చర్యలు చేపట్టకుండా అజాగ్రత్తగా ఉండడం కూడా ప్రమాదాలు జరిగేందుకు కారణమవుతోందన్నారు. ఇటువంటి ప్రమాదాలను నివారించేందుకు వీలుగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సరఫరా జరిగే తీగలు ఎక్కడైనా తెగిపడినట్లయితే వ్యక్తులు వాటిని నేరుగా తాకకూడదని వెంటనే తమ సమీపంలోని విద్యుత్ శాఖ సిబ్బందికి గానీ లేదా అధికారులకు గానీ, లేదా టోల్ ఫ్రీ నెంబరు 1912 కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. వినియోగదారులు తమ భవనాల ఆవరణలోని అంతర్గత వైరింగ్‌కు నాణ్యత (ఐఎస్ఐ)కలిగి వున్న విద్యుత్ వైర్లు స్విచ్‌లు, పరికరాలను ఉపయోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. గృహాల్లోని స్విచ్ బోర్డులను పిల్లలకు అందనంత ఎత్తులో అమర్చుకోవాలని, ప్రతి ఇంటి విద్యుత్ సర్వీస్‌కు ఇంట్లో ఉపయోగించే పరికరాలకు తప్పనిసరిగా ఎర్త్ ఫైప్ ద్వారా ఎర్తింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల్ని అరికట్టవచ్చున్నారు. గృహాల డాబాలపైన దుస్తులు ఆరవేసేటప్పుడు, గృహ నిర్మాణ ప్రాంతాల్లో ఇళ్లపైన, సమీపాన విద్యుత్ సరఫరా జరిగే తీగలు ఉన్నట్లయితే నిబంధనల ప్రకారం తగినంత దూరం పాటించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణ చర్యల పట్ల వినియోగదారుల్లో అవగాహనను పెంపొందించేందుకు కృషి చేశామని, భద్రతా అంశాలపై నిరంతర ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో తరచూ సమావేశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. వినియోగదారులు విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సంస్థకు సహకరించాలని కోరారు. రాష్ట్రంలోని అర్హులైన ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరాల కచ్చితంగా కొనసాగుతుందని తెలిపారు. దీనిపై ఎటువంటి అసహాలను నమ్మవద్దని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల సిట్ నివేదికలు బహిర్గతం చేయండి

5వపేజీ తరువాయి...

ఫలితంగా సుమారు 30వేల కుటుంబాలు అధికారుల వేధింపులకు గురవుతున్నాయన్నారు. ఈ ఏడాది అక్టోబరు 11న గవర్నర్‌కు లేఖ రాశానని, అక్టోబర్ 19న రాజపత్రాన్ని జారీ చేశారని వివరించారు. 22ఏ అంశాన్ని సమగ్రంగా చర్చించి పరిష్కారం చూపమని తాను రాసిన లేఖలో పేర్కొన్నానని వివరించారు. దీంతో ప్రత్యేక కమిటీకి సిఫార్సు చేశారని, రిటైర్డ్ జిల్లా జడ్జి ఆధ్వర్యంలో ఏడుగురితో ఒక సలహా బృందాన్ని ఏర్పాటు చేసా_ర్నారు. కమిటీని అడ్డం పెట్టుకుని అధికారపక్షం అక్రమ వసూళ్ళకు పాల్పడితే వారి పని పడతామని వారు హెచ్చరించారు. విశాఖను పరిపాలనా రాజధాని చేస్తామని డబ్బాలు కొడుతున్న వైసీపీ ఇప్పటి వరకూ విశాఖకు ఏం చేశారని నిలదీశారు. కేంద్రం ఇచ్చే పథకాలకు వైసీపీ స్టిక్కర్లు వేసుకుంటున్నారని మండిపడ్డారు. విశాఖ రైల్వే జోన్ సాధనకు సంబంధించి వైసీపీ చేసిందేమీ లేదని తేల్చిచెప్పారు. విశాఖ రైల్వేజోన్ సాధనకు తమ పార్టీ పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని వివరించారు. సామాజిక న్యాయం అంటూ గొప్పలు చెప్పున్న వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క బీసీ నేతకైనా నిజమైన హోదా, స్వాతంత్రం ఉందా అని ప్రశ్నించారు. సామాజిక న్యాయం పేరిట వైసీపీ దగా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బీజేపీ, జనసేన పార్టీలేనని సోమువీర్రాజు, జీవీఎల్ స్పష్టం చేశారు. దీనిపై ప్రధాని కార్యాలయం నుంచి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉందన్నారు. విశాఖలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పట్ల ప్రభుత్వ, పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తున్నామన్నారు. విజయవాడలో పవన్‌ను కలిసి సంఘీభావం ప్రకటించామని పేర్కొన్నారు. జరిగిన ఘటనపై కేంద్రప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. సరైన సమయంలో చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎవరి బొమ్మా శాశ్వతం కాదన్నారు. ఋషికొండను చూస్తే తప్పేంటని ప్రశ్నించారు. నిబంధనలు సక్రమంగా ఉంటే అనుమతించడానికి అడ్డంకి ఏంటన్నారు. మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్‌రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.


## మాతృశ్రీనగర్‌లోని శివాలయంలో అన్నసమారాధన

అల్లిపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

కార్తీకమాసం ఉత్స వాలల్లో భాగంగా గాజువాక మాతృశ్రీనగర్‌లోని వున్న శివాలయంలో ఆదివారం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ధానాల్లో కెల్ల అన్నధానం చాలా గొప్పదానం అని అందులోనూ కార్తీక మాసం సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు దామా సుబ్బారావు దంపతులు పాల్గొన్నారు. భక్తులు యావన్మంది స్వామివారిని దర్శించి అన్నప్రసాదము స్వీకరించారు.

## పాడేరులో డెంగ్యూతో టీచర్ సునీత మృతి

పాడేరు, అక్టోబర్ 30,ప్రభాతవార్త



పాడేరు ఇంగ్లీషు మీడియం కాన్వెంట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న సునీత డెంగ్యూతో మృతి చెందారు.వివరాల్లోకి వెళితే..అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో లోచలిపుట్టు వీధిలో నివాసం ఉంటున్న సునీత కు అనారోగ్యంతో శనివారం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం జాయిన్ అయ్యారు.చికిత్స పొందుతున్న సునీతకు రక్తపరీక్షలు చేయగా డెంగ్యూ పాజిటీవ్ రావడంతో వైద్యులు చికిత్సలు నిర్వహించారు.అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సునీత ఆదివారం తెల్లవారుజామున అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందారు.సునీతకు డెంగ్యూ పాజిటీవ్‌తోనే మృతి చెందినట్టు పాడేరు జిల్లా ఆస్పత్రి ఇన్‌చార్జి డాక్టర్ కె.కృష్ణారావు ధృవీకరించారు.ఇదిలా ఉండగా అందరితో స్నేహపూర్వకంగా ఉండే టీచర్ సునీత మృతి చెందటంతో పాడేరు తోటి ఉపాధ్యాయులు,స్నేహితులు,కుటుం సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. టీచర్ సునీత భౌతిక కాయాన్ని తన స్వగ్రామమైన హుకుంపేట మండలం సూకూరు గ్రామానికి బంధువులు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.టీచర్ సునీతను కడసారి చూసేందుకు సెయింటెన్స్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, అలాగే పాడేరు శ్రీ అక్షర ఉన్నత పాఠశాల యాజమాన్యం సిబ్బంది, స్నేహితులు, కుటుంబ సభ్యులు వెళ్లి భౌతిక కాయం వద్ద నివాళులు అర్పించారు. టీచర్ సునీత అంతిమ యాత్రలో అధికసంఖ్యలో ఉపాధ్యాయులు,ఉద్యోగులు,పాత్రికేయులు, కుటుంబ సభ్యులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. టీచర్ సునీత ఆకస్మికంగా మృతి చెందటంతో లోచలిపుట్టు వీధి విషాయ చాయలు అలుముకున్నాయి. టీచర్ సునీతకు భర్త,ఇద్దరు పిల్లలు ఉన్నారు. పాడేరు పట్టణ ప్రాంతంలో డెంగ్యూ విజృంభిస్తూ ఉంది.డెంగ్యూతో తాజాగా టీచర్ సునీత బలికావడంతో పాడేరు పట్టణ ప్రజలు తీవ్ర భయాందోళనతో ఉన్నారు. పాడేరు జిల్లా ఆస్పత్రికి ఈనెలలో(అక్టోబర్) 9 డెంగ్యూకేసులు నమోదు అయినట్టు తెలుస్తోంది.ఈ సమాచారిన్ని సంబందిత మలేరియా అధికారులకు అందించనట్టు వైద్యులు పేర్కొన్నారు.డెంగ్యూ గతంలో కూడా పాడేరు పట్టణాన్ని భమాందోళనకు గురి చేసింది. డెంగ్యూతో ఒక వర్తకుడుతో పాటు మరి కొంత మంది గతంలో మృతి చెందిన విషయం విధితమే.మలేరియా అధికారులు అప్రమత్తం అయి అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో స్ప్రేయింగ్ పనులు చేపట్టి అపరి శుభ్రంగా ఉన్న ప్రదేశాలను దృష్టి సారించాలని పాడేరు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## వేరువేరు చోట్ల రెండు మృతదేహాలు లభ్యం

గాజువాక, అక్టోబర్30, ప్రభాతవార్త





గాజువాక ఉడాకాలనీలో రోడ్డు పక్కన మృతదేహం లభ్యమయింది. స్థానికులు సమాచారం మేరకు న్యూపోర్ట్స పోలీసులు మృతదేహాన్ని తీసి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుడు మైలార అప్పారావు(40)గా గుర్తించారు. మృతుడుకు భార్య, బాబు, పాప ఉన్నారు. ఈయన వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే హత్య చేసి పడేసిఉంటారని పోలీసులు భావిస్తున్నారు. డీసీపీ, ఏడీసీపీ, సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మిండి దరి రామ్‌నగర్ సోనీ అపార్టుమెంట వద్ద ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. స్థానికుల సమాచారం మేరకు గాజువాక పోలీసులు వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని గుర్తు పట్టిన వివరం ఉండడంతో పాటు దుర్వాసన వస్తుండి కాబట్టి మృతుడు చనిపోయి 4రోజు 5రోజులు అయి ఉండవచ్చును అని పోలీసులు అంటున్నారు.

## ఎన్టీపీసీ కాలుష్యంతో సతమతమవుతున్నామంటూ ఎమ్మెల్యేకి వినతి

పరవాడ, అక్టోబర్30, ప్రభాతవార్త

ఎన్టీపీసీ కాలుష్యంతో సతమతమవుతున్నామని కలపాక పంచాయితీ మూల స్వయంభువరం గ్రామస్తులు కలపాక సర్పంచ్ బొండా కనకారావు ఆధ్వర్యంలో పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఆయనను నేరుగా కలిసి తమ సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నవంబర్ రెండవ బుధవారం సంబంధిత అధికారులను తీసుకొని గ్రామానికి వచ్చి సమస్యను ప్రత్యక్షంగా చూస్తామని హామీ ఇచ్చారు.

## కరాటే బెల్ట్ గ్రేడింగ్ సర్టిఫికేట్లు ప్రధానం చేసిన కెవిఆర్

గాజువాక, అక్టోబర్30, ప్రభాతవార్త

గాజువాక ఆటోనగర్ కాలనీలో సౌత్ ఇండియా వడకోస్ అకాడమీ అధ్యక్షులు సతీష్‌కుమార్, కార్యదర్శి రాము ఆధ్వర్యంలో కరాటే క్రీడాకారులకు బెల్ట్ గ్రేడింగ్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్సీపి గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు చేతుల మీదుగా విజేతలకు బెల్ట్ సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటూ కరాటే నేర్చుకోవడం వలన ఆత్మస్థైర్యంతో పాటు ఆత్మవిశ్వాసం మానసిక వికాసం పెంపొందించుకోవచ్చని అన్నారు. క్రీడాకారులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు.

## 31న జాతీయ ఐక్యతా దినోత్సవం ర్యాలీ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఆజాదికా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం ర్యాలీని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ ర్యాలీ సోమవారం ఉదయం 7గం.కు స్థానిక తలారిసింగి కూడలి నుండి ఐటీడీఏ మీదుగా అంబేద్కర్ కూడలి వరకూ ఉంటుందన్నారు. ఈ ఐక్యతా ర్యాలీలో జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠ శాలలు, కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అన్ని వయసుల ప్రజలు పాల్గొనాలని కోరారు. అదేవిధంగా వార్డు, పంచాయితీ, మండల స్థాయిల్లో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో, అన్ని వయసుల వారితో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నేషనల్ యూనిటీ డే (రాష్ట్రీయ ఏక్తా దివస్) ర్యాలీలు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

## నేడు శరభన్నపాలెంలో మినీ జాబ్ మేళా

### నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, అక్టోబర్30, ప్రభాతవార్త

ఈ నెల 31వ తేదీ సోమవారం కొయ్యూరు మండలం శరభన్నపాలెంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మినీ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మినీ జాబ్ మేళాలో మోహన్ స్పింటెక్స్, సెంట్రల్ ఫార్మసీ, మథర్ అండ్ ఫాథర్ హోమ్ నర్సింగ్ సర్వీసెస్ అనే మూడు సంస్థలు పాల్గొంటాయని వాటి ద్వారా హెల్పర్స్, ఆపరేటర్స్, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, ట్రైనీస్, డెలివరీ బాయ్స్, బేసిక్ కేర్ టేకర్స్, నర్సింగ్ స్టాఫ్ మొదలగు 125 ఖాళీలు భర్తీ చేయటం జరుగుతుందని వివరించారు. ఈ జాబ్ మేళాకు ఆసక్తి గల 5 నుండి 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, ఎఎన్ఎం, ఎంపిహెచ్ డబ్ల్యు, జిఎన్ఎం, బి.ఎస్.సి నర్సింగ్ శిక్షణ పొందిన 18 నుండి 35 సం.ల వయసు గల యువతీ యువకులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యు.ఏపీఎస్ఎస్‌డిసి.ఇన్ అనే వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, లేదా ఆ రోజు నేరుగా హాజరు కావచ్చని కలెక్టర్ సూచించారు. ఎంపికైన అభ్యర్థులు విజయవాడ, విశాఖపట్నంలలో పని చేయాల్సి ఉంటుందని, వారి అర్హతలు, ఎంపికైన సంస్థ ఆధారంగా రూ.7,500 నుండి రూ.15,000ల వరకు జీతం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. జాబ్ మేళాకు హాజరయ్యేవారు వారి దరఖాస్తు, విద్యార్హతల జిరాక్స్ ప్రతులు, ఆధార్, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు.

## సావిత్రి మృతిపై సమగ్ర విచారణ చేయాలి

### దిశ, నిర్భయ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలి -మృతి చెందిన స్వాతి కుటుంబానికి 25లక్షలు పరిహారం చెల్లించాలి - అత్యాచారం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, శిక్షించాలి

పాడేరు, అక్టోబర్30, ప్రభాతవార్త

డుంబ్రిగుడ మండలం కొల్లా పుట్టు పంచాయితీ నందివలస గ్రామంలో గెమ్మెల సావిత్రి మృతిపై సమగ్ర విచారణ జరిపి దుండగులను కటినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస డిమాండ్ చేశారు. గెమ్మిలి సావిత్రి (24) మృతిపై సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గెమ్మిలీ సావిత్రి మృతి అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారం చేసి చంపినట్లు ఆనవాళ్లు ఉన్నాయన్నారు. కొంతమంది నిందితులను రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోందని అప్పలనర్స ఆరోపించారు. ఈ ఘటనకు పాల్పడిన దుండగులపై నిర్భయ, దిశ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి నిందితుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన సావిత్రి కుటుంబానికి ఉద్యోగం, భూమితోపాటు 25 లక్షల పరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రోడ్డును నిర్మించండి....

యలమంచిలి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలోని తులసి నగర్‌లో జగనన్న కాలనీలోకి వెళ్లేం దుకు కొంతమేర మాత్రమే గ్రావెల్ రోడ్డుగా వేసి వదిలేశారు. అయితే రోడ్డు ఎక్కడివరకు వేశారో అక్కడ వరకు ఎత్తుగా ఉండి మిగిలినది రోడ్డు వేయకపోవడంతో పల్లంగా ఉండటం వలన గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాల వల్ల చిన్న గొయ్యిలా ఏర్పడి నీరు చేరింది. అలాగే మిగతా కాలనీల లే అవుట్‌లలో, రోడ్డు, పట్టణంలో వర్షా లు పడితే చాలు రోడ్లు బురదమయంగా మారతాయి. అయితే 2021 జూన్ 7న తులసీనగర్‌లో జగనన్న లే అవుట్‌లో గృహాల నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, పాలకవర్గం కలిసి శంకు స్థాపన చేశారు. సుమారు సంవత్సరం నాలుగు నెలల క్రితం ఈ కాలనీలో గృహ నిర్మాణాలు ప్రారంభించినప్పటికి మిగతా లేఅవుట్లలో కన్నా ఈ లేఅవుట్లో వేగవంతంగానే ఇళ్ల నిర్మాణం జరుగుతున్న తీరును గమనించవచ్చు. అయితే గత కొన్ని రోజుల క్రితం వాతా వరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా విస్తారంగా వర్షాలు పడటంతో కాలనీలోకి వెళ్ళ డానికి పూర్తిగా కాకపోయినా సగం వరకు కాస్తంత ఎత్తులో ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు మినహా మిగతాది పల్లపు ప్రాంతం కావడం వలన రోడ్డుకి సంబంధించి లోతట్టు ప్రాంతంగా మారి పోయిం ది. వర్షాలు తగ్గినప్పటికే రోడ్డులో నీరు రోజుల తరబడి నిలిచిపోవడంతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితిగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో మిగతా లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం కోసం తెప్పిస్తున్న నిర్మాణ సామగ్రితో వస్తున్న వాహనాల టైర్లు ఆ బురదలో ఇరు క్కుని పోయి ఎంత ప్రయత్నించినా బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా ఆఘ మేఘాలపై కేవలం ఈ లేఅవుట్‌కి పక్కనే పెంకుల ఫ్యాక్టరీ పక్క నుండి తులసీనగర్ వరకు హుటాహుటిన 1.60 లక్షలతో కేవలం 3 రోజుల్లో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేశారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

## సిఆర్టీలకు బ్రేక్ లేకుండా జీతాలు ఇవ్వాలి



పాడేరు, అక్టోబర్30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు పెండేలి రాంబాబు, ప్రధాన కార్యదర్శి టి.సత్యనారాయణ అధ్యక్షతన సీఆర్టిల అత్యవసర సమా వేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గత 12 నెలలు జీతాలు అమలు చేయాలని, గత సంవ త్సరంలో 12 నెలలు పది రోజులు బ్రేక్‌తో కూడిన జీతాలు చెల్లిస్తూ ఇప్పుడు పది నెలలు ఇస్తామనడం చాలా అన్యాయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 2008లో పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అందరిని క్రమబద్ధకరించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న 1798 మంది కూడా ఈ వృత్తినే నమ్ముకుంటూ ఎప్పటికైనా క్రమబద్ధకరణ అవుతుందని ఆశతో ఎదురు చూస్తున్నామని కావున క్రమాబదీకరణ అయ్యేవిధంగా చూడాలని మా కుటుంబంలో రోడ్డున పడకుండా ప్రభుత్వం వారు ఆదుకోవాలని లేనిపక్షనా ఆందోళన చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వర్కింగ్ టీం సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా కార్తీక దీపారాధన

పాడేరు, అక్టోబర్30, ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమా నీలకం టేశ్వర స్వామీ వారి దేవాల యంలో నాగపం చమి సందర్భంగా ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా 5వ రోజు కార్తీక దీపారాధన కార్య క్రమాన్ని ఆలయ కమిటీ చైర్పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్య లక్ష్మి, డా.నరసింగరావు దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ కొండలరావు దంపతులు, ఐటిడిఎ ఏఓ హేమలత దంపతులు, జంప్రంగి ప్రసాద్ దంపతులు, వార వేణుగోపాల్ నాయుడు దంపతులు, బోడి బాలం నాయుడు దంపతులు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం, మజ్జి బలరాం, కటారి శ్రీనివాస్ నాయుడు, దాసరి నాగు, దేసిది బాబురావు, ఇంబిదిశెట్టి రమేష్, కోనే శివ, పలసి బాలన్న, కొట్టగుళ్ళి పోతురాజు, కొట్టగుళ్లి రామారావు, ఆలయ ప్రధాన అర్చ కులు రామం పంతులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయానికి మండల ఇంజనీర్ ఇరిగేషన్ శాఖ కటారి శ్రీనివాస్ నాయుడు క్రాంతి ఈశ్వరి దంపతులు ఇచ్చిన భజన సామాగ్రిని, ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, డా.తమర్బ నరసింగరావు దంపతులు చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు తరుపున ధన్యవాదాలు తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా నాలుగు వారాలు ఉదయం పూట ప్రసాద పంపిణీ అందచేస్తున్న ఉప్పల వెంకట రత్నం, వైదేహి దంపతులు తెలిపారు.

## ఏం కోడూరులో కార్తీక మాస ఉత్సవాలు

మాడుగుల అక్టోబర్ 30 ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం కోడూరు గ్రామంలో గల శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ చింత వెంకటనారాయణమూర్తి ఆదివారం తెలిపారు. ఈనెల 26 నుంచి నవంబర్ 23 వరకు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఈనెల 31న తొలి సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకాలు దేవోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం తెలిపారు. అలాగే నవంబర్ 4న ఏకాదశి పర్వ దినోత్సవాలు, ఏడో తేదీన ద్వితీయ సోమవార ఉత్సవాలు, 14వ తేదీన తృతీయ సోమవారం ఉత్సవాలు, 21న చతుర్థి సోమవారం కార్తీక మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా ఈనెల 14న ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు ప్రజలు దాతలు భక్తులు సహాయ సహకారాలతో నిర్వహి స్తున్న ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాలింతరాలి మృతి



ముంచంగిపుట్టు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలంలో గల కుమడ పంచాయతీ పనసల పుట్టు గ్రామ నిక్కుల పార్వతి, గణపతి దంపతులకు 20 రోజుల క్రితం ఆడ శిశువుని జన్మనిచ్చింది. ప్రస్తుతం శిశు క్షేమంగా ఉన్నప్పటికీ బాలింతరాలికి సిజరింగ్ చేసి డెలివరీ చేయడంతో పాటు కొద్ది రోజల వ్యవధిలో కుటుంబ నియంత్రణ కారణంగా అనారోగ్యానికి పాలయింది. కుటుంబ సభ్యులు తెలియపరచిన వివరాలలోకి వెళితే నిక్కుల పార్వతి, గణపతి దంపతులు ముగ్గురు పిల్లలు కలిగి ఉన్నారు. అయినప్పటికీ నాలుగో కాంపులో ఆడ శిశువును జన్మనిచ్చిన కొద్ది రోజుల వ్యవధిలో కుటుంబ నియంత్రణను పాడేరు జిల్లా ఆసుపత్రిలో చేయించుకుని స్వగ్రామానికి వెళ్లి పోయారు. కొద్ది రోజులు గడిచాక అనారోగ్యానికి గురై వైద్యం నిమిత్తం ముంచంగిపుట్టు సామా జిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ఉదయం తీసుకురాగా ఆసుపత్రిలో వైద్యులు సెలవు పెట్టి గ్రామాలలో వెళ్ళిపోయి ఉండడంతో విధుల్లో ఉన్న స్టాఫ్ నర్సు ఆమెను పరిశీలించి అత్యవసర చికిత్స నిమిత్తం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ ను సిద్ధం చేసి పంపిస్తుండగా కిలగడ గ్రామ సమీపంలో ఆస్వస్థతకు గురవడంపై గమనించిన అంబులెన్స్ సిబ్బంది బాలింతరాలిని పల్స్ రేటు చూసి మృతి చెందినట్లు గుర్తించి కిలగడ గ్రామ సమీపంలో నుండి ముంచింగి పుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రంలో మృతదేహాన్ని తిరిగి చేర్చ వేశారు.

## ప్రతీ ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనేదే సీఎం లక్ష్యం

తగరపువలస, అక్టోబర్ 30 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో సి.ఎం జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారనీ భీము నిపట్నం శాసన సభ సభ్యులు ముత్తెంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికి ఇల్లు కార్యక్రమం ఆదివారం తగరపువలస, 2వ వార్డు గొల్లవీధిలో ఎన్టీఆర్ పార్కులో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ వైకాపా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుంటే కొందరు సినిమా డైలాగ్స్ చెపు తున్నారనీ అన్నారు. రాజకీయం వేరు, సినిమా డైలాగులు చెప్పడం వేరనీ, సినిమాలో మాత్ర మే వారు హీరో అయితే రియల్ హీరో జగన్మోహన్ రెడ్డి అనీ చెప్పారు. లంచాలు తీసుకోకుండా పరిపాలన అందిస్తున్నారనీ తెలిపారు. రూ.30 కోట్ల వర్క్ రూరల్‌లో 70 కోట్లు పనులు అభివృద్ధి చేసామనీ తెలిపారు. అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలను అందించిన నాయకులు జగన్మో హన్ రెడ్డి అనీ అన్నారు. ప్రజల నుండి వసూలు చేసినది తిరిగి వారికి అందించే మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనీ అన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు దత్త పుత్రుడు అనీ చెప్పారు. ఇక్కడ వాటర్ సమస్య, వీధి లైట్లు సమస్య ఉందనీ భీమునిపట్నం మున్సిపాలిటీ జనవరి 1 లోపు భీమునిపట్నంలో వాటర్ సమస్య, వీధిలైట్లు సమస్య ఉండకూడదనీ అన్నారు. మంగమారిపేట, చేపలుప్పాడ, కాపులుప్పాడ అన్నం పెట్టే నాయకులు జగన్మోహన్ రెడ్డి అయితే చంద్రబాబు సున్నం పెట్టే నాయకులనీ ఎద్దేవాచేశారు. విశాఖ రాజధాని అవుతోందనీ, ఎవరూ ఆపలేరనీ చెప్పారు. తగరపువలసలో కళ్యాణ మండపం గురించి జివిఎంసి కమీషనర్ రాజబాబు ను అడిగారు. విశాఖ జివిఎంసి కమీషనర్ రాజబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల గృహా లలో ఫస్ట్ ఫేజ్‌లో 1లక్ష 03 వేలు, 15 వేలు 2ఫేజ్, ఇప్పుడు భీమునిపట్నం జోన్ 1,2,3 వార్డ్ లకు సంబంధించి 828 పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సిటీలో చాలా రేట్లు ఉన్న పేదవానికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో సిఎం పనిచేస్తున్నారనీ, ఇల్లు లేనివారందరూ ఇల్లు కట్టు కోవాలనీ తెలిపారు. లోన్ సహకారం వస్తుందనీ చెప్పారు. అన్ని సదుపాయాలతో ఇల్లు కడుతారనీ తెలి పారు. మంచి ఆలోచన నిమిత్తం జగన్మోహన్ రెడ్డి ఇచ్చారనీ తెలిపారు. అదేవిధంగా జివిఎంసి ప్రజలకు సంబంధిత అంశాలపై జివిఎంసి ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ, వాటర్ సమస్యపై దృష్టి పెడుతున్నామనీ చెప్పారు. తగరపువలసలో డిశంబర్ లోగా వాటర్ సమస్య, కమ్యూనిటీ హాల్, వీధిలైట్లు చేస్తామని తెలిపారు. అనంతరం1వ వార్డ్ సంతపేట సచివాలయం పరిధిలో రూ.18.40 లక్షలతో కాలువలు, రోడ్లు, చిట్టివలస సచివాలయం పరిధిలో రూ.18.80 లక్షలతో కాలువలు, రోడ్లు, 2వ వార్డ్ బాలాజీనగర్ సచివాలయం పరిధిలో రూ.19.20 లక్షలతో కాలువలు, రోడ్లు, ఆదర్శనగర్ 1సచివాలయం పరిధిలో రూ.20 లక్షలతో కాలువలు, రోడ్లు పనులకు ఆయ న శంఖుస్థాపన చేశారు. 1,4 వార్డుల కార్పోరేటర్లు అక్కరమాని పద్మావతి, దొలపల్లి కొండబాబు, జోనల్ కమీషనర్, ఎమ్మార్వో, జోనల్ అధికారులు, వైకాపా నాయకులు, కొప్పల ప్రభావతి, 1వ వార్డ్ అధ్యక్షుడు తమ్మిన అశోక్, 2వ వార్డ్ అధ్యక్షురాలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆర్.పిలు రజక సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ అరుణశ్రీ, సరళ, 3వ వార్డు ఇన్‌చార్జ్ మైలపల్లి షణ్ముఖరావు, మాజీ కౌన్సిలర్ మైల్లపల్లి లక్ష్మణరావు, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, గాడు శ్రీను, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఎలమంచి సూర్యనారాయణ, దాట్ల పెద్దబాబు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షలుతోనే నిందలు వేస్తున్నారు : సర్పంచ్ లక్ష్మి

ఆనందపురం అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఆనందపురం పంచాయతీ పొడుగుపాలెం గ్రామానికి చెందిన షినగం ఎల్లమ్మ వృద్ధురాలు మృతికి కారణమంటూ నాపై నిందలు వేస్తున్నారని స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి ఖండించారు. ఆదివారం సాయంత్రం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన పొడుగు పాలెంలో జెసిబి ఢీకొని నగం ఎల్లమ్మ మృతి చెందిన సంగతి తెలిసిందే. 26న పొడుగు పాలెంలో అంగన్వాడి కేంద్రాన్ని నిర్మాణానికి మార్కింగ్ వేయడానికి స్థానిక వీఆర్వోతో పాటు ఇంజనీరింగ్ సిబ్బంది వెళ్లి జెసిబితో పనులు చేయడానికి ప్రారంభించారు ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి స్తంభాలను జెసిబి తో అంగన్వాడీ నిర్మాణ స్థలం నుండి ముందుకు తీసుకెళ్తుండగా జెసిబి ఢీకొని షీనగం ఎల్లమ్మ మృతి చెందింది. ఈ మేరకు వీఆర్వో ఇంజనీరింగ్ సిబ్బంది సంఘ టన స్థలం నుండి వెళ్లిపోయారు. ఎల్లమ్మ కుటుంబ సభ్యులు రాజకియ కక్షలు నేపథ్యంలో నాపై, మా పార్టీ పైన నిందలు వేసి మృతి కారణం స్థానిక సర్పంచ్ అంటూ పలు పత్రికల్లో ప్రచురితమయ్యాయి. జెసిబి తగిలి వృద్ధురాలు మృతి చెందడంతో సర్పంచి రాజకీయ కక్షలతో హత్య చేయించిందని అనడం సరికాదన్నారు. తనపై తమ పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తున్న వాటిని ఖండిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శినగం రామారావు చందక ఆప్పల స్వామి స్కూల్ కమిటీ చైర్మన్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఎంపీకి డిస్కాన్ ఆహ్వానం



మాడుగుల అక్టోబర్ 30 ప్రభాతవార్త

అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నవంబర్ ఆరవ తేదీన అనకాపల్లిలో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన వాసవి క్లబ్ జిల్లా సర్వసభ్య సమావేశానికి రావలసిందిగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బివి సత్యవతిని ఆదివారం నిర్వాహకులు ఆహ్వానించారు. అనకాపల్లిలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమని తప్పకుండా వస్తాను అంటూ చెప్పడంతో వారు ఎంపికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వాసవి క్లబ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ సి ఎస్ కుమార్, జిల్లా గవర్నర్ ఎస్ శ్రీను, ఉప గవర్నర్ ఎస్ మధు, రీజనల్ చైర్మన్ రాజేష్, బిబి రమణమూర్తి పాల్గొన్నారు.

## పిల్లలను బడికి పంపండి.. బంగారు భవిష్యత్తు అందిస్తాం

నక్కపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త




తల్లిదండ్రులుగా తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, వారికి బంగారు భవిష్యత్తు అందిస్తామని ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు అన్నారు. ఆదివారం ఉదయం ఉపమాకలో కొంతమంది తల్లిదండ్రులను కలిసి ఆయన మాట్లాడారు. పాఠశాలకు మధ్యలో గైర్హాజరు అవుతున్న విద్యార్థులను గుర్తించి క్రమం తప్పకుండా ప్రతీరోజూ పంపించేలా ఆయన కోరారు. సాయంత్రం ఇంటికి వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ఇచ్చిన అంశాలను చదివించాలని కోరారు. పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద ద్వారా రుచికరమైన భోజనాన్ని పెడుతున్నారని, అమ్మ ఒడి ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని, బ్యాగులు, పుస్తకాలు, బూట్లు, యూనిఫామ్ తదితర ఎన్నో సౌకర్యాలను కల్పిస్తున్నారని ఆయన వారికి తెలియజేశారు. పిల్లలను కేవలం బడికి మాత్రమే పంపాలని ఇతర పనులను వారికి అప్పగించకూడదని అన్నారు. తల్లిదండ్రులు నుండి విశేష స్పందన లభిస్తుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జనసేనలో చేరిన ఆకేటి గోవిందరావు



నక్కపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని న్యాయం పూడి గ్రామ ఎంపీటీసీ సీనియర్ రాజకీయ నాయకులు ఆకేటి గోవిందరావు ఆదివారం రాత్రి జనసేన పార్టీలో చేరారు. అనకాపల్లి పార్లమెంట్ నాయకులు గెడ్డం బుజ్జి నాయకత్వంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు పరిచయం చేశారు. ఈ మేరకు ఆకేటి గోవిందరావుకు పార్టీ కండువేసి ఆహ్వానించారు పార్టీ కోసం కష్టపడమని చెప్పారు. గోవిందరావు సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఉప్మాక దేవస్థానం చైర్మనగా, పిఏసిఎస్ డైరెక్టర్‌గా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఎంపీటీసీ ఫోరం జిల్లా నాయకులు ఇలా పనిచేసిన వ్యక్తి అటువంటి గోవిందరావు జనసేనలో చేరారు. విజయవాడ పార్టీ కార్యాలయంలో నాదెండ్ల మనోహర్ పార్టీలోకి ఆహ్వానించారు. బుజ్జితో పాటు గెడ్డం చైతన్య జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.

30-10Pg6exHMNWJQE:Layout 1 10/31/22 12:19 AM Page 1



# ప్రపంచం గుర్తించిన తెలుగుమేధావి రామకృష్ణారావు

## కోనేరు రామకృష్ణారావు భవన్ ప్రారంభం, ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**రుషికొండ (విశాఖపట్నం), అక్టోబర్ 30, ప్రభాతవార్త :** ప్రముఖ తత్వవేత్త, గాంధేయవాది, గీతం మాజీ ఛాన్స్‌లర్ పద్మశ్రీ స్వర్గీయ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు భవన్‌ను ఆదివారం భారత మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎమ్.వెంకయ్యనాయుడు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ కోనేరు రామకృష్ణారావు ప్రపంచం గుర్తించిన తెలుగు మేధావి అని విద్యావేత్తగా, తత్వవేత్తగా దేశానికే గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థిగా తనకు కోనేరు రామకృష్ణారావు మాటలు ప్రేరణగా నిలిచి భారత ఉపరాష్ట్రపతి పదవి వరకు నడిపించాయన్నారు. గీతంకు అంతర్జాతీయంగా గుర్తింపు తేవడంలో స్వర్గీయ కోనేరు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనవని ప్రేమ, శాంతి వసుదైక కుటుంబం వంటి భావనతో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలన్న ఆకాంక్ష తప్ప పరదేశాల ఆక్రమణ ఆలోచన భారతీయుల వారసత్వంలో లేవన్నారు. గాంధీ మహాత్ముని ఆశాయలను అర్థం చేసుకుని ఆచరించిన కోనేరు రామకృష్ణారావు తన కుటుంబ సభ్యులను ఎంతగా


ఆదివారం జరిగిన సభలో మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రభావితం చేశారో వారు గీతంకు అందించిన భారీ విరాళం ద్వారా అర్థమవుతోందన్నారు. విజ్ఞానాన్ని పంచడం, సంపదను సృష్టించడం, సమాజ హితానికి పంచిపెట్టడం గొప్ప ఆలోచనగా అభివర్ణించారు. ఒకప్పటి నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాలు ప్రపంచానికి విజ్ఞానాన్ని పంచాయని గీతం వంటి విద్యాసంస్థలు ఆ దిశగా ఎదగాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. కోనేరు రామకృష్ణారావు కుటుంబ సభ్యులు ఇచ్చిన విరాళం సద్వినియోగం కాగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి హఠాన్మరణం అనంతరం విశ్వవిద్యాలయం బాధ్యతలు స్వీకరించడానికి కోనేరు రామకృష్ణారావు వెన్నంటి ఉన్నారని తెలిపారు. విద్యార్థులలో విలువలు పెంచడానికి అవసరమైన విధంగా గీతం శిక్షణ ఇస్తుందన్నారు. గీతం ద్వారా పలు సామాజిక కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలను అక్షరాస్యత పెంపు మానసిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు స్వర్గీయ కోనేరు రామకృష్ణారావు ఆకాంక్షల మేరకు ఆయన కుటుంబ సభ్యులు గీతంకు విరాళంగా ఇచ్చిన దాదాపు 4.5 కోట్ల రూపాయల నిధులను వినియోగిస్తామన్నారు. ఒక విద్యాసంస్థకు ఇంత పెద్ద మొత్తంలో విరాళం అందించడం తెలుగు రాష్ట్రాలలో ఇదే ప్రథమం అన్నారు. కోనేరు రామకృష్ణారావు కుమారుడు కోనేరు శరత్‌చంద్రరావు, అల్లుడు పూర్ణసగ్రుతి తమ ప్రసంగంలో రామకృష్ణారావుకు భారతదేశం తెలుగు వారు అన్నా ఎంతో అభిమానం అని తెలిపారు. నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి స్వర్గీయ ఎన్‌టిఆర్ వరకు కోనేరు రామకృష్ణారావు సంబంధాలు కలిగి ఉండేవారని తెలిపారు. గీతం పట్ల ఆయనకు గల ఆపేక్షతో సామాజిక కార్యక్రమాలకు నిధులు అందించాలని భావించేవారని ఆమేరకు తాము ఆయన కోరికను తీర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ బి గీతాంజలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు. కోనేరు రామకృష్ణారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నాలుగైదు నాలుకలతో మాట్లాడుతున్న పవన్

## మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,అక్టోబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్ నాలుగైదు నాలుకలతో మాట్లాడుతున్నారని ఏపీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) విమర్శించారు.ఆయన ఎప్పుడు ఏమీ మాట్లాడింది ఆయనకే గుర్తులేదా అని ఎద్దేవా చేసారు. కర్నూలు రాజధాని కావాలని తన హృదయంలో ఉందని ఒక సారి, విశాఖ రాజధాని కావాలని ఒక సారి ఆయన మాట్లాడిన విషయం గుర్తుంచుకోవాలన్నారు.చంద్రబాబు పేదలకు మూడు సెంట్లు భూమి ఇస్తానని నమ్మించి మోసం చేసారన్నారు.దీనిపై పవన్ ఆయన ప్రభుత్వ మద్దతుదారుగా వ్యవహరించారే తప్పించి స్పందించలేదన్నారు. జగనన్న ఇళ్ళపై సోషల్ ఆడిట్ చేస్తారంటాని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మంగళగిరిలో జరిగిన జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో జరిగిన పలు తీర్మానాలపై ఆదివారం నాని స్పందిస్తూ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో మహిళలపై దాడులు చేసిన వారికి మద్దతునిస్తూ తీర్మానం చేస్తారా అని ప్రశ్నించారు. మంత్రులపై దాడులు చేసినందుకు పవన్‌ను చంద్రబాబు కలిసారన్నారు. పవన్ ముందస్తు అనుమతి తీసుకోకుండానే విశాఖలో ర్యాలీ చేసారని నాని ఆరోపించారు.చంద్రబాబు కోసం దిగజారుడు



రాజకీయాలు చేస్తున్నారన్నారు. తుని రైల్వే స్టేషన్‌పై దాడులకు పాల్పడిందెవ్వరో ప్రజలకు తెలుసునన్నారు.కాపు యువకులపై అక్రమ కేసులు పెడితే సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని రద్దు చేసారన్నారు.ముద్రగడపై దాడి సమయంలో పవన్ ఎందుకు ప్రశ్నించలేదన్నారు. కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరుకు మొదట మద్దతు పలికి,ఆ తరువాత మాట మార్చారన్నారు.మంత్రి ఇంటిపైన.ఎంఎల్‌ఏ ఇంటిపైన దాడి చేసింది జనసేన కార్యకర్తలు కాదా అని ప్రశ్నించారు. పవన్‌ను చంద్రబాబు ఆడిస్తున్నారన్నారు.

# అభివృద్ధి,సంక్షేమాలకు చిరునామా ఆంధ్రప్రదేశ్

## ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను


జగ్గయ్యపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వవిప్ ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబరు 30, ప్రభాతవార్త :** భారతదేశం లోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని, ప్రతి గడపకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతున్నాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలోగల 12వ వార్డు విద్యానగర్‌లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయనపాల్గొని ఇంటింటికి తిరిగి ఇప్పటి వరకు వారు ప్రభుత్వం నుండి పొందిన లబ్ధికి సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ వారి సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే అధికారులకు సూచనలు జారీచేశారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చుట్టూప్రజలు తిరిగేవారని, వారు సిఫార్సు చేసిన వారికే ప్రభుత్వ పథకాలు అందేవని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడా నేడు అలాంటి పరిస్థితులులేవన్నారు.


ప్రారంభానికి సిద్ధమైన స్విమ్మింగ్‌పూల్

**నేడు మంత్రి దాడిశెట్టి రాజా, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పర్యటన:**ప్రభుత్వవిప్ ఉదయభాను ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీ సాయంత్రం రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా, ఏపి రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ (శాప్) చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి జగ్గయ్యపేటకు విచ్చేసి అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్నారు. రూ.14 కోట్లతో చేపడుతున్న జగ్గయ్యపేట-చిల్లకల్లు రోడ్డు విస్తరణ పనులకు మంత్రి దాడిశెట్టి రాజా శంకుస్థాపనచేయనుండగా చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి రూ.35లక్షలు వ్యయంచేసి ఆధునీ కరించిన స్విమ్మింగ్‌పూల్‌ను ప్రారంభిం చనున్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి చైర్మన్‌గా ముత్తినేని విజయశేఖర్, ఉపాధ్యక్షునిగా మానేపల్లి బ్రహ్మం, 12 మంది డైరెక్టర్ల ప్రమాణస్వీకారోత్సం నిర్వహిస్తారు. కాగా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్-చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా పఠాన్ ఫిరోజ్‌ఖాన్, పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్‌కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రజక బజార్‌కు చెందిన తుమ్మడపు వెంకటేష్ బైక్ ప్రమాదంలో తీవ్రంగాగాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా విప్ ఉదయ భాను, యువ నేత ఎస్‌వి కృష్ణప్రసాద్ ప్రభుత్వా సుపత్రికి వెళ్లి భౌతిక కాయాన్ని పరిశీలించి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలి పారు. అంతిమయాత్రలో కృష్ణప్రసాదు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజి) కూడా పాల్గొన్నారు.

# పట్టపగలు మహిళ దారుణ హత్య

## అల్లుడే హంతకుడంటున్న కుటుంబ సభ్యులు

## మల్లేరులో ఉద్రిక్తత..భారీగా మోహరించిన పోలీసులు


హత్యకు గురైన రోజా, ఆందోళనకారులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

**గంగవరం, అక్టోబరు 30, ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలో ఆదివారం పట్టపగలే ఓ వివాహిత తన ఇంట్లోనే దారుణ హత్యకు గురైంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలాఉన్నాయి. చౌడేపల్లె మండలం కాట్పేరికి గ్రామానికి చెందిన రాజప్ప కుమార్తె రోజా(26)కు గంగవరం మండలం కల్లుపల్లె పంచాయతీ మల్లేరు గ్రామానికి చెందిన ఆదెప్పనాయుడు కుమారుడు యాదగిరితో రెండేళ్ళ క్రితం పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహం జరిగినప్పటి నుంచి తమ కుమార్తెను తన భర్తతోపాటు అత్త మామలు వేధించి హింసించేవారని, అల్లుడు తమ కుమార్తె పట్ల ఒక ఉన్మాదిలాగా ప్రవర్తించేవాడని రోజా తల్లిదండ్రులు వాపోయారు. తమ కుమార్తెను ఇంట్లోకి రానివ్వకుండా, భోజనం కూడా తనంత తానుగా కాక అత్తమామలు పెడితేనే తినాలని,తమ కుమార్తెను ఇంట్లోకి రానివ్వకుండా పక్కనే ఉన్న పశువుల పాక లాంటి షెడ్డులో ఉంచి అంటరాని వారిలాగా చూసేవారని బోరున విలపించారు.ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం తమ కుమార్తెను గుర్తుతెలియని దుండగులు బంగారు నగల కోసం గొంతు కోసి దారుణంగా హత్య చేసి నగలను అపహరించుకుపోయారని తమ అల్లుడు తమకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడని తెలిపారు. తమ కుమార్తెకు సంబంధించిన నగలను తమ అల్లుడు,అత్త మామలు వివాహం జరిగిన రెండు నెలలకే లాకున్నారని,తమ కుమార్తె మెడలో కూడా పసుపు దారంతోనే తాళి బొట్టు ఉండేదని, దొంగ తనానికి వచ్చిన దుండగులు ఇంట్లో బీరువాలో ఉన్న నగదును దోచుకోకుండా వెళ్తారా అని,పట్టపగలు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఇంట్లోకి వచ్చి ఎవరు హత్య చేస్తారని వారు ప్రశ్నించారు.తన కుమార్తె హత్యకు గురైందని తెలుసుకున్న కుటుంబ సభ్యులు,బంధువులు మూకుమ్మడిగా దాడికి ప్రయత్నించారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.పథకం ప్రకారం మా కుమార్తెను అల్లుడే హత్య చేసి ఉంటాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు.విషయం తెలుసుకున్న పలమనేరు డీఎస్పీ గంగయ్య తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతురాలి బంధువులను అదుపుచేసి వెంటనే క్లూస్ టీమ్‌ను, పోలీస్ జాగిలం రప్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వాస్తవాలను వెలికి తీసి అసలైన హంత కులను త్వరలో పట్టుకుంటామన్నారు.మృతదేహన్ని శవ పరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 4న జగ్గయ్యపేటలో చంద్రబాబు బాదుడే బాదుడు

## రోడ్ షో, బహిరంగ సభల ఏర్పాట్లపై జిల్లా టిడిపి కసరత్తు

**జగ్గయ్యపేట, అక్టోబరు 30, ప్రభాతవార్త :** అభివృద్ధి లేకుండా కేవలం విధ్వంసం, హింస, అక్రమ కేసులు, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను ఇబ్బందుల పాల్జేయటంపై తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు నవంబర్ 4న జగ్గయ్యపేటకు విచ్చేసి బాదుడే బాదుడు కార్యక్రమంలో రాష్ట్ర దుస్థితి గురించి వివరిస్తారని మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఆదివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో యలమంచిలి రాఘవ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చంద్రబాబు జగ్గయ్యపేట పర్యటన వివరాలను ఆపార్టీ నాయకులు వెల్లడించారు. మాజీమంత్రి రఘురామ్ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సంక్షేమం పేరుతో బూటకపు బటన్‌నొక్కుడు కార్యక్రమాన్ని ప్రారంభించిన వైనాన్ని, ప్రజలపై అనేక రకాలుగా మోపిన భారాలను తెలుగుదేశం పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహనరెడ్డి బాదుడే బాదుడు అంటూ విమర్శలు చేశారని నేడు వాస్తవంగా వైసిపి దుష్టపాలనతో బాదుడే బాదుడు అనేది ప్రతిరోజూ ప్రజలకు అనుభవంలోకి వస్తూనే ఉందన్నారు. పప్పులు, నూనెలు నిత్యావసర వస్తువుల ధరలు ఏనాడు లేనివిధంగా పెరిగిపోయి సామాన్యులు జీవించటమే కష్టంగామారిన పరిస్థితులను జగన్మోహనరెడ్డి గుర్తించలేక అసమర్ధపరిపాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. రకరకాల పేర్లతో కరెంటు ఛార్జీలు పెంచారని, రైతులకు ఏనాడు లేని విధంగా అన్యాయం చేస్తూ మీటర్లు పెట్టటం దారుణమన్నారు. ఆస్తిపన్నులను పెంచి చెత్త పన్నులను తొలిసారిగా ప్రజలపై విధించారని, ప్రజల్ని మూడు రాజధానుల పేరుతో అమరావతిని పూర్తిగా నాశనం చేయడానికి దుష్టపన్నాగం పన్నుతున్నారని ఆరోపించారు. చట్టబద్ధంగా వెనక్కు తీసుకోలేని విధంగారాజధాని నిర్మాణానికి రైతులతో ఒప్పందం చేసుకుని అమరావతిని రాజధానిగా తెలుగుదేశం ప్రభుత్వం చేస్తే మూడు ప్రాంతాల సెంటిమెంట్‌ను తెచ్చి రాష్ట్ర ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వీటన్నింటిని, ప్రభుత్వ వైఫల్యాలను చంద్రబాబు ప్రజలకు విడమర్చి చెప్తారన్నారు.

ఈనెల 4వ తేదీన నంది గామలో రోడ్‌షో పూర్తిచేసుకుని చంద్రబాబు జగ్గ య్యపేటకు విచ్చేస్తారని పేర్కొన్నారు. మాజీ ఎం ఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ప్రజలపై ఎలాంటి భారం మోపకుండా సుపరిపాలనచేస్తే నేడు ప్రతి రంగాన్ని, అన్ని వ్యవస్థలను జగన్మోహనరెడ్డి నాశనం చేశా రన్నారు.


ఆదివారం మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న
మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

అన్ని రకాలుగా పెరిగి పోతున్న ధరలకు అదుపులేకుండా పోయిం దన్నారు. ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేందుకు చంద్రబాబు స్వయంగా బాదుడే బాదుడు కార్యక్రమానికి విచే స్తున్నారని ఈపర్యటనను విజయవంతం చెయ్యాలని వారు విజ్ఞప్తిచేశారు. కాగా సమావేశంలో స్థానిక టిడిపి నాయకులు శ్రీరాం సుబ్బారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, బొల్లా రామకృష్ణ, కట్టా వెంకట నరసింహారావు, గట్టిడి దుర్గాప్రసాదు, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, యలమంచిలి రాఘవ, షేక్ సత్తార్, గింజుపల్లి రమేష్, కళ్యాణం కృష్ణారావు, గద్దం హుస్సేన్ (ఏసుబాబు), కానూరి కిషోర్, రావూరి శ్రీనివాసరావు, ధూళిపాళ్ళ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు వీభూదిపట్టీ మాయం ఘటనపై

# ఆలయ ఉపప్రధాన అర్చకుడిపై సస్పెన్షన్ వేటు

### ఎఇఒ సూపరెండెంట్‌లు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లకు మెమోలు జారీ

### ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి వెల్లడి

**కాణిపాకం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారికి భక్తులు సమర్పించిన వీభూదీ పట్టీ మాయం ఘటనపై ఆలయ ఉప ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్‌ను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ అధికారులు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆలయ ఏఈఓ, ఇద్దరు సూపరెండెంట్‌లు, ఇద్దరు టెంపు ఇన్స్‌పెక్టర్‌లకు మెమోలు జారీ చేశారు. ఈమేరకు ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఏఈఓ రవీంద్రబాబు, ఎక్స్ అఫిసియో సభ్యుడు సోమశేఖర్ గురుకుల్‌లు కలసి చైర్మన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కాణిపాకం ప్రధాన ఆలయ మహా కుంభాభిషేకం సందర్భంగా వేలూరు గోల్డన్ టెంపుల్ స్వామీజీ శ్రీనారాయణి అమ్మన్ ముఖ్య అతిథిగా హాజరై సుమారు 18 లక్షలు జరిపి దేవాదాయ చట్టం నిబంధనలను అతిక్రమించి దాతలు అందించిన వీభూది పట్టీని అధికారులకు అప్పగించకుండా తన వద్దనే పెట్టుకున్న ఆలయ ఉప ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్‌ను ఆదివారం సస్పెండ్ చేసినట్లు ఆలయ ఛైర్మన్ వెల్లడించారు. అలాగే ఈ ఘటనలో బాధ్యతారాహి త్యంగా వ్యవహరించిన ఆలయ ఏఈఓ, ఇద్దరు సూపరెండెంట్‌లు, ఇద్దరు టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లకు చార్జి మెమోలు జారీ చేసి వివరణ కోరినట్లు తెలిపారు. వారి ఇచ్చే వివరణను బట్టి వారిపై తదుపరి చర్యలు వుంటాయని ఛైర్మన్ తెలిపారు. అలాగే దేవస్థానంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ తిరుమలలో స్వామివారి దర్శన టిక్కెట్‌లను అధిక ధరలకు విక్రయిస్తూ విజిలెన్స్ అధికారులకు పట్టుబడిన కరుణాకర్‌ను శాశ్వతంగా విధుల నుండి తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈఘటనలో దేవస్థానం ఏఈఓ హరిమాధవరెడ్డి పాత్ర ఎంత మేరకు వుందో విచారించి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇదిలా వుండగా భవిష్యత్తులో వీభూది పట్టీ మాయం ఘటనలు వంటివి పునరావృతం కాకుండా


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఏఈఓ రవీంద్రబాబు, శేఖర్ స్వామిలు

రూపాయలు విలువగల వజ్రాలు పొదిగిన 320 గ్రాముల బంగారు వీభూది పట్టీని స్వామివారికి ప్రతి రోజూ అలంకరించేందుకు కానుకగా సమర్పించారు. ఇందుకు సంభందించి అప్పటికప్పుడు రశీదులు ఇవ్వకుండా ఆలయ ఉప ప్రధాన అర్చకుడు ధర్మేశ్వర్ గురుకుల్ తన వద్దనే వుంచుకున్నాడు. ఈనేపథ్యంలో దాతలు నెల రోజుల అనంతరం ఆలయ అధికారులను రశీదు ఇవ్వాల్సిందిగా కోరడంతో నిబంధనలకు విరుద్ధంగా భక్తులు సమర్పించిన బంగారు వీభూది పట్టీ మాయం ఘటనపై మంత్రి దృష్టికి విలేకరులు తేవడంతో వెంటనే మంత్రి ఈఘటనపై విచారణకు ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు విచారణ భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా భక్తులు ఇచ్చే ప్రతి కానుక దేవస్థానంకు చెందే విధంగా ఏరోజుకు ఆరోజు రికార్డుల్లో నమోదు చేసి ఈఓ దృష్టికి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఐదు వేల రూపాయలకు తక్కువ విలువగల కానుకలను హుండీలో వేసే విధంగా, ఆపైవిలువగల కానుకలకు రశీదులు వెంటనే ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం స్వామివారి ఆభరణాలు భద్రంగా లాకర్‌లో భద్రపరచినట్లు తెలిపారు. దీనిపై భక్తులకు ఎటువంటి అపోహాలు వద్దని, భక్తులు స్వామివారికి విరాళాలు చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ మోహన్‌రెడ్డి తెలిపారు.

# తగ్గని రద్దీ, సామాన్య భక్తులకు తప్పని తిప్పలు

## 30వేల మంది దర్శనం, రికార్డు స్థాయిలో అభిషేకాలు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 30 ప్రభాతవార్త:** కార్తీక మాసం వచ్చేసింది. శివాలయ దర్శనం, ఇక్కడ దీపాలు వెలిగిస్తే మంచిదనే భావంతో భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ముఖ్యంగా ఆదివారం ఆలయానికి సుమారు 30వేల మంది భక్తులు వచ్చినట్లు సాయంత్రం దేవస్థానం అధికారులు అందించిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. అయితే వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అలాగే భద్రత విషయంయంలో ఆచితూచి అడుగులేస్తున్నారు. సంస్కరణలు చేపడుతున్నారు.అయినా ఇక్కడకు వచ్చిన భక్తులను దళారులుఏదో ఒక రూపంలో మభ్యపెడుతున్నారు. భక్తులను ఇబ్బంది పెడుతున్నారు. సంస్కరణలు చేపడుతున్న అధికారులు అమలులో విఫలమౌ తున్నారు.దాంతో దొడ్డిదారి దర్శనాలుపెరుగుతున్నాయి.సామాన్య భక్తులకు తిప్పలుతప్పటం లేదు.

**కిటకిట లాడుతున్న ఆలయం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి లెక్కలేనంత మంది అతిధులు వస్తున్నారు. దాంతో ఈ ఆలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తుల దర్శనం పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. అతిధుల ముసుగులో కొందరు తమ పబ్బం గడుపుకుంటున్నారు.ఆలయాధికారి ఏమో మధ్యవర్తులను కట్టడి చేయటానికి ఎంతో ప్రయత్నిస్తున్నారు కానీ పేరుకు సంస్కరణలు, రికార్డులు, నమోదులు. అయితే మధ్య వర్తుల దందా యథేచ్ఛగా సాగుతుంది. ఇక్కడి ఆలయంలో


శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రద్దీ దృశ్యం

లెక్కకు మించి ఎపిఆర్‌ఓలు ఉండటంతో ఎవరు ఎవరిని దర్శనాలకు తీసుకెళుతున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆదివారం సాయంత్రం అందిన సమాచారం మేరకు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు వివరించారు.సాయంత్రం రాహుకాల సమయంలో ంహుకాల మండపాల వద్ద కిట కిట లాడారు. అలాగే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కిక్కిరిసి కనబడ్డారు. అయితే నిత్యం ఇఓ వికె సాగర్‌బాబు ఆలయంలో పరిశీనలు జరుపుతున్నారు. రాహుకేతుదోష నివారణ మండపాల్లో నిఘా పెట్టారు.అయితే దళారుల దందా కొనసాగుతూనే ఉంది. దొడ్డిదారి పూజలు నిరాటంకంగా సాగుతున్నాయి. ఓ వైపు అధికారులు నిబందనలు ఉల్లఘించినారంటూ 'సస్పెషన్లు' చేస్తునే ఉన్నారు.అయినా ఇక్కడ కట్టడి కావటం లేదు. సామాన్య భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది.

**అభిషేకాల్లో రద్దీ రద్దీ రద్దీ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఉదయం నుంచి ఓ వైపు అభిషేకాలకు,మరో వైపు కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉదయం నుంచే కాకుండా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలకు రద్దీ ఏర్పడుతుంది. దాంతో అభిషేకాలకు హాజరయ్యే భక్తులు అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు.ఆదివారం కూడా అభిషేకాలకు సొమ్ములు చెల్లించిన వారు రన్నింగ్ క్యూతో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. సాయంత్రం అభిషేకాలకు కూడా ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది.

**రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 1005 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 2768 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 2381 మంది, రూ.750టిక్కెట్లతో1021, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 262 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 261 మంది, రూ.5వేల టిక్కెట్లు 54 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 78 శనీశ్వరాభిషేకాలు 4,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాబిషేకాలు 42 జరిగినట్లు సమాచారం అందించారు.

## మన్యంలో పర్యాటకుల సందడి



**సీతంపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** సీతంపేట ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులు పోటెత్తారు. మన్యంలోని పర్యాటక ప్రాంతాలైన ఆడలీ వ్యూ పాయింట్, సున్నపుగెడ్డ, మెట్టుగూడ జలపాతాల్లో స్నానాలు ఆచరించి వీకెండు ఆదివారాన్ని ఎంజాయ్ చేసారు. అలాగే ఎన్టిఆర్ అడ్వంచర్ పార్క్‌లోని సాహసోపేతమైన క్రీడల్లో మహిళలు, చిన్నారులు పాల్గొని ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. కార్తీకమాసం ప్రారంభం సంద ర్భంగా ఆదివారం పర్యాటకుల తాకిడితో మన్యంలో సందడి వాతావరణం నెలకొంది.

**అఖిలభారత యాదవ మహాసభ**

## జాతీయ ప్రధాన కార్యదర్శి నరేంద్ర



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** అఖిలభారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నర్తు నరేంద్రయాదవ్‌ను నియమించారు. 2వ సారి వరుసగా నరేంద్రను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు మహేష్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. తనను నియమించడం పట్ల కార్యనిర్వాహక అధ్యక్షులు దేవనాదన్ జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు అన్నా రామచంద్రయ్య, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాక వెంగలరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం లక్ష్యాలను, ఆశయాలను నెరవేర్చి తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని చెప్పారు.

## ఎపిజిఇఎ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా భరత్‌భూషణ్‌రాజ్



**పాలకొండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) పార్వతీపురం జిల్లా ఆర్గనై జింగ్ సెక్రటరీగా నూతులపాటి భరత్ భూషణ్‌రాజ్ నియమించబడ్డారు. ఆది వారం జిల్లాలో జరిగిన నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా ఆయనకు ఈ పదవిని అందజేశారు. భరత్ భూషణ్ రాజ్ ఎస్‌సిఎస్‌టి ఉద్యోగ సంఘాలకు ఉత్తరాంధ్రలో దళిత సంఘాలకు అనేక రకాలుగా సేవలందిస్తూ వచ్చారు. కవి, రచయితగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి సుపరిచితులైన ఆయనకు ఆర్గనైజింగ్‌సెక్రటరీగా బాధ్యతలు అప్పగించడం పట్ల ఎపి ఉద్యోగుల సంఘం పాలకొండ డివిజన్ ప్రతినిధి బృందం, పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ జిల్లా ఉద్యోగుల సేవకై పునరంకితమవుతానని, ఉద్యోగుల సమస్యలపై పోరాటానికైనా సిద్ధంగా వున్నానని తెలిపారు.

## సేవలకు తగిన గుర్తింపు



**రాజాం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** సేవలకు తగిన గుర్తింపు అని సింహాచలం దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు కొల్లూరు వెంకట నాగేశ్వర రావు (రవిబాబు) స్థానిక రెడ్‌క్రాస్ చైర్మన్ కొత్తా సాయిప్రశాంత్‌కుమార్ అన్నారు. ఆదివారం కోవిడ్ 19 రిలీఫ్ టీం ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెంకి చైతన్యకుమార్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రక్తదాన, అవయవదానాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి రక్తం అందించడంలో ఆయన ముందుండి అనేక మంది ప్రాణాలు కాపాడిన వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోవిడ్ 19 రిలీఫ్ టీం సభ్యులు అప్పలరాజు, వడ్డాది నాని, దామెర రాజా, ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, కొల్లూరు తిరుమలేశ్వరరావు, కళాకారులు ఆర్నిపల్లి వెంకట నాయుడు, ఓల్డ్ ఫ్రెండ్స్ కార్యదర్శి బీవీ అచ్యుత్‌కుమార్, మోహనరావు పాల్గొన్నారు.

## శారదాపీఠాధిపతి జన్మదిన వేడుకలు సందర్భంగా ఆహార కిట్లు పంపిణీ



**కొత్తూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** విశాఖ శ్రీశారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి జన్మదిన వేడుకలను స్థానిక సంఘ సేవకులు, మానవతా వాది ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మండల కన్వీనర్ పొగిరి రవి ఆధ్వర్యంలో కార్యక్రమ దాతలు శ్రీదుర్గా జ్యూయలరీ షాపు యజమానులు గుడ్ల కృష్ణారావు, గుడ్ల అశోక్‌ల చేతుల మీదుగా శనివారం నిస్సహాయ స్థితిలో గల పలు కుటుంబాలకు నిత్యావసర వస్తువుల కిట్లను కొత్తూరుకు చెందిన ప్రముఖ జ్యూయలరీ షాపు యజమాని గుడ్ల కృష్ణారావు తనయుడు గుడ్ల అశోక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన కొత్తూరు కర్లెమ్మ, పారాపురం గ్రామాలకు చెందిన ముప్పై కుటుంబాలకు ఆహార వస్తువుల కిట్లను అందజేయడం విశేషం. స్వామిజీ పుట్టినరోజు సందర్భంగా యేటా నిరు పేదలకు కిట్లను అందజేయడం జరుగుతుందని నిర్వాహకుల్లో ఒకరైన పొగిరి రవి విలేకర్లకు తెలియజేశారు. స్వామిజీ పుట్టినరోజున ఏటా నిర్వహకులు చేపడుతున్న సామాజిక కార్యక్రమాలపై మండలంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పొగిరి రవి, పిన్నింటి రామారావునాయుడు, ఉన్న జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టపూడివలసలో భారీగా పారిశుధ్య పనులు



**వీరఘట్టం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** మండలంలోని చిట్టపూడివలస పంచాయతీలో శుక్ర, శనివారాల్లో సర్పంచ్ ప్రతినిధి కుమిలి లక్ష్మణరావు ఆధ్వర్యంలో భారీగా పారిశుధ్య పనులు నిర్వహించారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తా చెదరాలను తొలగించడమే కాకుండా కాలువల్లో నిండుకున్న మట్టిని పారిశుధ్య కార్మికులతో తీయించారు. అంతే కాకుండా కాలువలపై ఎవరైనా అక్రమంగా కట్టడాలు చేపట్టినా, కాలువలపై ఉంచినా వాటిని వెను వెంటనే తొలగించారు. అంటు వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా పరిసరాలను శుభ్రం చేయిస్తున్నట్లు లక్ష్మణరావు వెల్లడించారు. తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడా పంచాయతీకి సహకరించాలని ఆయన కోరారు.

## నాడు-నేడుతో మహర్దశ



**మందస, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** మండలంలో హరిపురం గ్రామంలో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి నాడునేడుతో మహర్దశ వచ్చిందని సర్పంచ్ పురుషోత్తం తెలిపారు. ఇటీవల కాలంలో వచ్చిన ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్‌వర్మ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఆసుపత్రి ఉద్దాన వాసులకు అన్ని విధాలుగా మెరుగైన సదుపాయాలు అందిస్తుందని గ్రామపెద్దలు, యువకులు తెలిపారు.

## సంగం సంగమేశ్వరస్వామి ఆలయంలో పూజలు



**వంగర, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీసంగమేశ్వర స్వామి దేవాలయం సంగాంలో కార్తీక పంచమి తదుపరి షష్టి సందర్భంగా ఆదివారం ఆలయ అర్చకులు సిద్ధాంతం గణపతిరావు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, బిళ్వదల పూజ చేయడం జరిగింది. భక్తులు వేకువ జాము నుంచే నాగావళి, వేగావతి, సువర్ణ ముఖి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకునానరు. అనంతరం భక్తులు శివునికి ప్రీతికరమైన ప్రసాదాలను పెట్టి పూజలు చేపట్టారు.

## దువ్వాడ విజయానికి సమిష్టి కృషి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** టెక్కలి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే పోటీ అభ్యర్థి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కృషి చేసి రానున్న 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం తన నివాస గృహం కోటబొమ్మాళిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయం తాడేపల్లిలో ఇటీవల టెక్కలి నియోజకవర్గం ముఖ్యనాయకులు 70మందితో సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే అభ్యర్థిగా దువ్వాడను ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేడాడ తిలక్ కూడా హాజరవ్వడం జరిగిందన్నారు. సీనియర్ నాయకులు గడ్డవలస నాగభూషణరావు మాట్లాడుతూ మామీద ఉన్న నమ్మకంతో 18 నెలల ముందు దువ్వాడను ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి ప్రకటించారని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కోటబొమ్మాళి మండలం తరపున సమిష్టిగా కష్టపడి పని చేస్తామన్నారు. పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దువ్వాడ విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించి దువ్వాడను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం శుభపరిణామన్నారు. అక్కయ్యవలస పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి డాక్టర్ జనార్ధనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యకర్తలకు గౌరవించడం లేదన్న మాట అవాస్తవమన్నారు. తాడేపల్లిలోని సమావేశంలో 70 మంది కార్యకర్తలకు ఎంతో ఆప్యాయంగా చూసుకోవడంతో మాలో మరింత ఉత్సాహం పెరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజారామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, బమ్మిడి గణపతిస్వామి, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, గొద్దు చిరంజీవులు, బోయిన కృష్ణారావు, మెట్ట సింహాచలం, తర్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు వివరాలు సరి చూసుకోవాలి



**మెళియాపుట్టి, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** ఖరీఫ్ 2022 సీజన్‌లో వేసిన పంట వివరాలు రైతు భరోసా కేంద్రాలు ద్వారా గ్రామ వ్యవసాయ మరియు రెవెన్యూ సిబ్బంది జాయింటు అజమాయిషితో పంట వివరాలు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు వద్ద పంట నమోదు వివరాలు ప్రదర్శించమని మండల వ్యవసాయాధికారి తెలిపారు. రైతులు రైతు భరోసా కేంద్రం దగ్గర తమ పంట వివరాలు ఒకసారి సరి చూసుకుని ఏవైనా మార్పులు ఉంటే వెంటనే గ్రామ వ్యవసాయ సహాయకులకు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు చేసుకున్న రైతులు పంటల బీమా, సున్నా వడ్డీ, ధాన్యం అమ్మకం, పంట నష్టపరిహారం వర్తిస్తుందని తెలిపారు. మెళియాపుట్టి రైతు భరోసా కేంద్రం వద్ద పంట నమోదు జాబితాను ఎంపిపి ఉదయ్‌కుమార్, వైస్ ఎంపిపి ఆదినాయుడు, సర్పంచ్ వసు సమక్షంలో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఎఎ త్రివేణి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పిక్నిక్



**గార, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** కార్తీక మాసం మొదటి వారాన్ని పురస్కరించుకుని మొగదాలపాడు బీచ్‌లో పిక్నిక్ సందడి బాగా కనిపించింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు తమ కుటుంబాలతో సహపంక్తి భోజనాలు చేశారు. ఆ తర్వాత సముద్ర స్నానాలు చేసి శాలిహుండం బౌద్ధస్థూపాలు, శ్రీకూర్మంలోని శ్రీకూర్మనాథున్ని దర్శించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గార ఎస్సై మధుసూదనరావు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భావనపాడు పోర్టుకు మూలపేట పోర్టుగా నామకరణం

**-మీ త్యాగఫలమే మూలపేట పోర్టు - జిల్లా కలెక్టర్, మంత్రి, ఎమ్మెల్సీ**





**సంతబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** మూలపేట పోర్టుకు సంబంధించి పరిహారంలో ఎకరా భూమికి రూ.20లక్షలు అందిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మూలపేట గ్రామంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వాసితులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్సీ మాట్లాడుతూ మూలపేటలో చేపట్టిన పోర్టు నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మీ త్యాగాలతోనే జిల్లా అభివృద్ధి జరుగుతుందన్నారు. మీరంతా పోర్టు నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మీ త్యాగాలతోనే జిల్లా అభివృద్ధి జరుగుతుందన్నారు. మీరంతా పోర్టు నిర్మాణానికి సానుకూలంగా ముందుకు వచ్చినందుకు దశాబ్దాల కల నిజమవుతుందని, మీ త్యాగాలతోనే ఈ పోర్టు నిర్మాణం జరుగుతుందని అన్నారు. అలాగే ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. భావనపాడు పోర్టు పేరు మార్చి మూలపేట పోర్టుగా చేస్తామని అన్నారు. అలాగే నిర్వాసితులకు ఎటువంటి రాజకీయాలు చేయకుండా పరిహారం అందాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఎకరాకు 20లక్షలు అందిస్తామని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ వర్తిస్తుందని అన్నారు. దీనికి నిర్వాసితులు మాట్లాడుతూ ఎకరాకు పరిహారం 20లక్షలు తక్కువ అని ఇంకా కొంచెం పెంచాలని కోరారు. అలాగే కొంత మందికి సర్వేలో భూములు తక్కువ చూపిస్తున్నాయని అటువంటి వారికి మళ్లీ రీసర్వే జరిపి పూర్తి పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి గోవింద్, స్థానిక సర్పంచ్ జీరు బాబూరావు, వైసిపి నాయకులు నక్క భీమారావు, కోత సతీష్, జీరు రాంబాబు, పిలక రవికుమార్‌రెడ్డి, అధికారులు, మూలపేట, విష్ణుచక్రం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
సోమవారం, 31 అక్టోబర్ 2022

## గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కారం

**- ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం**



**ఆమదాలవలస, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుస్థిరంగా సుభిక్షంగా ఉంచే శక్తి ఒక్క జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆదివారం ఆమదాలవలస మండల కట్టచార్యుల పేట సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధ్యంతం అంతా తానై కార్యక్రమాన్ని నిర్వహించిన స్పీకర్ తమ్మినేని సిఎం జగన్మోహన్‌రెడ్డి సుభిక్ష పాలనను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఆశీర్వదించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాల లబ్ధిని, గత మూడేళ్లలో మండలంలో ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజానీకం ముందు ఉంచేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సిఎం రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ జన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, వైస్ ఎంపిపి మానుకొండ వెంకట రమణ, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, స్థానిక సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, వైసీపీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడమే కాదు...సంరక్షణ చేపట్టండి

**- జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బిలాఠ్కర్**



**సంతబొమ్మాళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడమే కాదు బాధ్యతగా వాటిని సంరక్షణ కూడా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠ్కర్ అన్నారు. సంత బొమ్మాళి మండలం వడ్డితాంద్ర గ్రామంలో రోడ్డు పక్కన ఆదివారం ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మన పని అయిపోయిందని అనుకుంటే లక్ష్యం నెరవేరదని అవి పెరిగేంత వరకు సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ బాధ్యతను స్థానిక గ్రామ పంచాయతీ, ఉపాధిహామీ సిబ్బంది సంయుక్తంగా చేపట్టాలని సూచించారు. గతంలో ఈ మొక్కలు సంరక్షణ చేసిన వారికి నేటికి వేతనాలు అందలేదని కోత సతీష్, నాగభూషణరావులు కలెక్టర్ దృష్టికి తేగా ప్రతిదీ పేమెంట్ దృష్టితో చూడకూడ దని ఇది చెట్లు పెంచే కార్యక్రమం అన్నారు. జిల్లాలో ఈ ఏడాది 50వేల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని పీడీ చిట్టిరాజులు కలెక్టర్‌కు తెలిపారు. అలాగే రెండు రోజుల్లో 5వేల మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. గతంలో రోడ్డుకిరువైపులా నాటిన మొక్కలలో చనిపోయిన వాటి స్థానంలో మళ్లీ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత స్థానిక వేతనదారులకు, పంచాయతీ ప్రతినిధులకు అప్పగిస్తున్నామని పీడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిడి మురళీకృష్ణ, స్థానిక పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి అట్లాడ తిరుపతి రావు, కోత సతీష్, సొసైటీ డైరెక్టర్ నాగభూషణరావు, సూరాడ రాజా రావు, ఇఓపిఆర్‌డి శశి భూషణరావు, ఎపిఓ వాసునాయుడు, ఈసి మునింద్ర, పంచాయతీ కార్యదర్శులు తులసి, వాసవి, ఉపాధి టెక్నికల్ సహాకులు, క్షేత్ర సహాయకులు, సచివాలయ సిబ్బంది, వేతన దారులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల కమిటీ సమావేశం

**సంతకవిటి, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఆదివారం ఆశ వర్కర్లు పాఠశాల ఆయాలకు, పాఠశాలలో వంట వండినవారు ధర్నా చేయడం జరిగింది. ఆశా వర్కర్లకి జీతం 26వేలు పెంచుతూ వారికి రిటైర్‌మెంట్ సమయంలో బెనిఫిట్ కల్పించాలి. అలాగే వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందాలని, ఆయాలకు జీతాల పెంపు మరియు వారికి తీసివేకుండా ఉండాలి. పాఠశాలలో వండే వంటవారికి జీతాలు పెంచాలని సంతకవిటిలో సిఐటియు యూనియన్ లీడర్ రామ్మూర్తినాయుడు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. నవంబర్ 21వ తేదీన విజయనగరంలో మహాధర్నా ఉంది. కాబట్టి ఎక్కువ సంఖ్యలో అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రతిఒక్క పట్టభద్రుడు ఓటరుగా నమోదు కండి

**వంగర, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** వంగర మండలంలోని 31 అక్టోబర్ 2019కి ముందు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు, ప్రైవేటు ఉద్యోగులు, వ్యవ సాయదారులు, కార్మికులు, పోస్టు గ్రాడ్యుయేషన్, ఉన్నత విద్యను అభ్యసి స్తున్న విద్యార్థులు అందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కును తప్పక నమోదు చేసుకోవాలని తహశీల్దార్ డి.ఐజాక్ కోరారు. ఓటు హక్కును వినియోగించుకోవడం అనేది మన యొక్క హక్కు మాత్రమే కాదు బాధ్యత కూడా, కనుక ఎవరికైతే ఇప్పటి వరకు ఎమ్మెల్సీ ఓటు హక్కు లేనటువంటి ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటర్‌గా వచ్చే నెల 7 తేదీలోగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రామ స్థాయిలో సచివాలయ బిఎల్‌ఓలు, మండలస్థాయిలో తహశీల్దార్ మరియు ఎంపిడిఓలు దీనిని డిగ్రీ పూర్తి చేసిన వ్యక్తిని ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకునేటట్లు చూడాలన్నారు.

## గెలుపే ధ్యేయంగా పని చేయాలి



**కొత్తూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో గెలుపే ధ్యేయంగా పని చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తికి సూచనలు అందించినట్లు స్థానిక విలేకర్లకు మాతల క్యాంపు కార్యాలయం నుంచి సమాచారం అందింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు కలమటతో నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులకు సంబంధించి వన్‌టువన్ సమావేశంలో ముఖాముఖి జరిపారని తెలిసింది. ఈ వన్‌టువన్ ముఖాముఖి కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ తాజా సర్వే పరిస్థితుల గురించి సమీక్షించినట్లు తెలిసింది. రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరాలని అందుకు ప్రతి దేశంనేత అలాగే దేశం కార్యకర్తలు కష్టించి పని చేయాలని చంద్రబాబు సూచించినట్లు దేశం వర్గాలు చెబుతున్నాయి.

8th page©©©:Layout 1 31/10/22 10:11 PM Page 1



## దోమపోటు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి!



**పాచిపెంట, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వరిపంటలో దోమపోటు పత్తిలో రసం పీల్చుపురుగుల ఉధృతంగా ఉండటం వలన వీటిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండకపోతే రైతులు చాలా వరకు నష్టపోయే అవకాశం ఉందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో గంగన్నదొరవలస గ్రామంలో ఆదివారం పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ వరిపంటలో సన్న రకాలైన బిపిటి 5204, ఆరజిఎల్ 2537 రకాలలో దోమపోటు అధికంగా ఉందని రైతులు సరైన సస్యరక్షణ తీసుకోకపోతే సుడులు సుడులుగా ఎండిపోయి తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎపిసిస్ ఎస్‌సిఆర్ పి.తిరుపతినాయుడుతో కలిసి పంటలను పరిశీలించిన అనంతరం దోవపోటు నివారణకు ఎలాంటి ఖర్చు లేకుండా కేవలం తూటికాడ కషాయం తయారీతో రసాయనాల కంటే కూడా మెరుగైన ఫలితాలతో దోమపోటును నివారించుకోవచ్చని తెలిపారు. తూటికాడ కషాయం తయారీ 20 లీటర్ల ఆవు మూత్రంతో 15 కిలోల తూటికాడ ఆకులను ముద్దగా చేసి మరిగించి మూడు పొంగులు వచ్చిన తరువాత 12 గంటల చల్లార్చి వడగట్టిన ద్రావణాన్ని ఒక ట్యాంకుకు ఒక లీటరు కషాయం కలిపి పిచికారి చేసుకున్నట్లయితే దోమపోటును సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. దశపత్ర కషాయం రైతు రాము మాట్లాడుతూ తన పత్తి చేనులో దశపత్ర కషాయాన్ని పిచికారి చేయడం ద్వారా రసంపీల్చుపురుగులు ఆకు తినే పురుగులను నివారించుకుని కొత్తగా చిగుర్లు రావడం గమనించాలని గ్రామంలో మిగతా రైతులు కూడా దీనిని గమనించారని తెలిపారు. అనంతరం వ్యవసాయ అదికారి మాట్లాడుతూ వరిలో దోమపోటును సమర్థవంతంగా నివారించే తూటికాడ కషాయాన్ని అన్ని గ్రామాలలో తయారు చేయించి రైతులకు తెలియజేయాలని దీని ద్వారా రసయాలపై ఖర్చు తగ్గడమే కాకుండా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చని కాబట్టి ప్రకృతి సేద్య సిబ్బంది అన్ని గ్రామాలలో తూటికాడ కషాయాన్ని తయారు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు సురేష్, విజయ్ రైతులు పాల్గొన్నారు.

## రహదారులను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలి



**గరుగుబిల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాల రహదారులు మరమ్మతులకు గురయ్యాయి. అయినప్పటికీ మెరుగు పరిచేందుకు సంబందిత అదికారులు పట్టించుకోక పోవడంతో రహదారి మీదుగా ప్రయా ణించే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారులు మరమ్మతులకు గురై సంవత్సరాలు తరబడు తున్నప్పటికీ మెరుగు పరిచేందుకు పట్టించుకోకపోవడం దారుణమని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. మండల పరిధిలోని పెద్దూరు నుంచి బురద వెంకటాపురం గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో మరమ్మతులకు గురైంది. అదేవిధంగా రహదారి పరిధిలోని కల్వర్టు వద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో రహదారి మీదుగా ప్రయాణించే వాహనచోదకు భయాందోళనలకు గురవుతున్నారు. అదేవిధంగా రావుపల్లి నుంచి కొత్తూరు వెళ్లే పంచాయతీరాజ్ రహదారి పూర్తిస్థాయిలో గోతుల మయంగా తయారైంది. పార్వతీపురం, శ్రీకాకుళం, ప్రదాన రహదారి నుంచి కొంకడివరం వెళ్లే రహదారి గురైంది. అయినప్పటికీ మెరుగుపరిచేందుకు సంబదిత అదికారులు పట్టించుకోకపోవడంతో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. అదేవిధంగా శివ్వాం పంచాయతీ పరిధిలోని సీమలవానివలస రహదారిని మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ విషయం పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ చర్యలు శూన్యం అంటున్నారు. ఇప్పటికైనా సంబందిత అదికారులు పట్టించుకుని మరమ్మతులకు గురైన రహదారులను మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## విక్టర్ ప్రసాద్‌పై చర్యకు ఆర్యవైశ్యులు డిమాండ్



**గరివిడి, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు వి.వి.ఎస్.ఎస్.ఎన్.గుప్తా డిమాండ్ చేశారు. అహింస మార్గంలో స్వాతంత్ర్యం సాదించి నవభారత నిర్మాణానికి ఆద్యులైన మహా నాయకునిపై అవమానకర వ్యాఖ్యానాలు చేయడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి ఇటువంటి వాఖ్యానాలు చేసిన ప్రసాద్ క్షమాపణ చెప్పి, పదవికి రాజీనామా చేయాలని, ఆర్యవైశ్యులు డిమాండ్ చేశారు. ప్రసాద్ వ్యాఖ్యానాలను నిరసిస్తూ స్థానిక వాసవి ఆలయ ప్రాంగణంలో గల గాంధీ విగ్రహానికి క్షీరాబిషేకం చేశారు. ఆర్యవైశ్యులు ప్రసాద్ తీరుని గర్హించారు. అదినేత ప్రసాద్‌పై చర్యలకు వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వానిక, వైకాపాకి తీరని చేటు, మచ్చ తెచ్చే ప్రసాద్‌పై చర్యలు చేపట్టే వరకు ఆర్యవైశ్యులు తమ నిరశన తెలుపుతారని ఆర్యవైశ్యుల సంఘ ప్రతినిధులు హెచ్చరించారు. గాంధీ విగ్రహానికి పాలాబిషేకం చేసి శుద్ధి చేసిన ఆర్యవైశ్యులు ప్రసాద్ తీరుపై విరుచుకు పడ్డారు. ఈ కార్యక్రమంలో వి.వి.ఎస్.ఎస్.ఎన్.గుప్తాతో పాటు ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులు చీమకుర్తి వెంకటరాజు, సత్యారావు, పాండురంగ, అమరా శంకరరావు, వడ్డాది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో జిల్లా ప్రదముడిగా మరడాన



**బాడంగి, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసులు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో బాడంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదోతరగతి విద్యార్థి మరడాన శివ ప్రధమ స్థానంలో నిలిచాడు నిన్న విజయనగరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక చేతుల మీదుగగా ప్రశంసా పత్రం రెండువేల నగదు బహుమతి అందుకున్నారు. శివకు గైడ్ టీచర్‌గా వ్యవహరించిన గొంగాడ త్రినాథరావుకి హెచ్‌ఎం త్రినాథరావు, పాఠశాల సిబ్బంది అబినందనలు తెలిపారు.

## వైభవంగా గైరమ్మ సంబరాలు



**గజపతినగరం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** వైభవంగా గైరమ్మ సంబరాలు స్థానిక దిగువవీధి చెందిన కమిటీ నిర్వాహకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పులివేషాలు, బిందెలు డ్యాన్స్, కర్రసాము తదితర వేషాలు ప్రజలను విశేషంగా ఆకర్షించే ఈ వ్యాసాలు చూసేందుకు గజపతినగరం పురిటిపెంట మండలంలోని పలు గ్రామాల ప్రజలు తరలి వచ్చారు. దీంతో గజపతినగరంలో సందడి వాతావరణం నెలకొంది నిర్వాహకులు కర్రి రామునాయుడు, కర్రి నానాజీ, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరిగింది.

## దటీజ్... శ్రీరాములునాయుడు



- వృధా ఖర్చులకు కళ్లెం
- దుబారా ఖర్చులకు గొళ్లెం
- అడ్డగోలు చెల్లింపులకు అడ్డుకట్ట

**విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)**

విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్‌లో గత కొన్నేళ్లుగా జరుగుతున్న అడ్డగోలు చెల్లింపులకు కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు అడ్డుకట్ట వేస్తున్నారు. వాస్తవ ఖర్చులకు దూరంగా ఉన్న బిల్లుల చెల్లింపుల్లో కోత విధిస్తున్నారు. ముఖ్యంగా వృధా ఖర్చులకు కళ్లెం, దుబారా ఖర్చులకు గొళ్లెం వేస్తున్నారు. కార్పొరేషన్‌లో వివిధ విభాగాల్లో చేస్తున్న ఖర్చులకు, పెడుతున్న బిల్లులకు చాలా వ్యత్యాసం ఉండడంతో నిర్మొహమాటంగా చెల్లింపుల్లో కత్తెర వేస్తున్నారు. దీంతో ఐదు నెలల్లోనే కోటి రూపాయల మేరకు కార్పొరేషన్‌కు ఆదాయం మిగిల్చారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్‌గా శ్రీరాములునాయుడు ఈ ఏడాది మే 18వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ప్రభుత్వ పథకాల అమలు, సిబ్బంది పనితీరుపై దృష్టి సారిస్తూనే నిర్వహణా ఖర్చుల నియంత్రణపై నిఘా పెట్టారు. ప్రధానంగా ఇంజనీరింగ్, హెల్త్ విభాగాల నుంచి వివిధ పనులకు సంబంధించిన బిల్లులు కమిషనర్ పేషీకి వస్తుంటాయి. పేషీలో సీసీ సి.హెచ్. చంద్రశేఖర్ బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించి కమిషనర్‌కు నివేదిస్తారు. ఆయా పనులను బట్టి వాస్తవంగా ఎంత ఖర్చు అవుతుందో సమగ్రంగా తెలుసుకుని బిల్లు మొత్తాలను చెల్లించేందుకు చర్యలు చేపడుతున్నారు. తక్కువ పనులు చేసి, ఎక్కువ బిల్లులు పెట్టిన అధికారులపై సీరియస్ అవుతున్నారు. అదేవిధంగా కార్యాలయంలో నిర్వహణా ఖర్చులు తగ్గించుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కమిషనర్ శ్రీరాములునాయుడు సమయస్ఫూర్తిగా వ్యవహరించి దుబారా ఖర్చులకు, వృధా ఖర్చులకు కళ్లెం వేస్తూ కార్పొరేషన్ ఆదాయానికి గండి పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## జగనన్న లే అవుట్‌లో మౌళిక వసతులు : డిప్యూటీ సీఎం



**సాలూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ మున్సిపల్ పరిధిలో ఉన్న చంద్రంపేట సమీపంలో గుమడాం-5 జగనన్న కాలనీ లేఅవుట్‌లో ప్రభుత్వం మంజూరు చేసిన కోటి 60 లక్షల రూపాయలతో నూతన రహదారుల అభివృద్ధి పనులు డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పరిశీలించారు. ఆదివారం ఉదయం వైఎస్సార్‌పార్టీ శ్రేణులతో కలిసి రాజన్నదొర అక్కడికి చేరుకుని నూతన రహదారి, మౌళిక వసతుల పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులు అడిగితెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ సిఎం మాట్లాడుతూ జగనన్న కాలనీలో లేవుట్‌లో రోడ్లు, విద్యుత్ స్తంబాలు వంటి మౌళిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని అందువలన ఇళ్ల పట్టా లబ్దిదారులు ఇక్కడ ఇళ్లు నిర్మించుకుని వారి సొంత ఇంటికల నెరవేర్చుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ హనుమంత్ శంకరరావు, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, జరజాపు ఈశ్వరరావు, రాపాక మాధవరనావు, గిరి, రఘు, గొర్లె వెంకటరమణ, బంకురు శ్రీను, పిరిడి రామకృష్ణ, వైకాపా నాయకులు కార్యకర్తలు సంబందిత అదికారులు పాల్గొన్నారు.

## ఆ చిన్నారులను కలిసిన బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి



**నెల్లిమర్ల, అక్టోబరు 30 ప్రభాతవార్త :** నెల్లిమర్లలోని కస్తూరిబా పాఠశాలలో వసతి, విద్యాభ్యాసం సదుపాయాలు పొందుతున్న నిరుపేద చిన్నారులను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు ఆదివారం పాఠశాలకు వచ్చి కలిశారు. వారితో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. అలాగే సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. నెల్లిమర్లకు చెందిన నిరుపేద పిల్లలు గంగ, చినతల్లి, సరస్వతిలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమీషన్ చైర్మన్ అప్పారావు ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చేర్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం ఆయన పాఠశాలకు వచ్చి పిల్లల పరిస్థితిని సమీక్షించారు. అక్కడి నుంచే తన సెల్ ఫోన్ ద్వారా పిల్లల తల్లికి ఫోన్ చేసి పిల్లలతో మాట్లాడించారు. అలాగే వసతి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రత్యేక అధికారి ఉమకు వివరించారు. పిల్లలను చూసేందుకు వారి తల్లిని, అమ్మమ్మను మాత్రమే అనుమతించాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా అప్పా రావు మాట్లాడుతూ తొలుత పిల్లల ఇంటికి వెళ్లానని, ఇంటిలో తల్లిగాని, అమ్మమ్మ గాని లేకపోవడం వల్ల వారిని కలవలేకపోయానని అన్నారు. తర్వాత పాఠశాలకు వచ్చి పిల్లలను కలిశానని అన్నారు. చిన్నారుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని అప్పారావు వివరించారు.

## విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలు : ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పి.శ్రీకర్

**విజయనగరం (ప్రభాతవార్త) :** ప్రతి ఒకరు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పి.శ్రీకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మహారాజ డీగ్రీ కళాశాలలో ఎన్.సి.సి విద్యార్థులకు పోటీ పరీక్షలలో మెళకువల గురించి అవగాహన కల్పించారు. ఉన్నత లక్ష్యం చేరుకోవాలంటే క్రమ పద్ధతిలో చదవాలన్నారు. రానున్న కాలంలో పోటీ పరీక్షలకు ఏ రకమైన నోటిఫికేషన్లు రాబోతున్నాయో తెలుసుకోవాలన్నారు. పబ్లిక్ సర్వీసు కమీషన్ వెబ్సైటు ఎప్పటికపుడు పరిశీలించాలన్నారు. వాటిలో విజయం సాధించాలంటే ముందుగా సిలబస్ పట్ల అవగాహన, ప్రణాళికాబద్ధంగా చదవడం, పాత పరీక్ష పత్రాలను ప్రాక్టీసు చేయడం, ఏ రకమైన ప్రశ్నలు అడుగుతున్నారు వంటి అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. అలాగే ప్రతిరోజు దినపత్రికలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే అంశాలను చదవాలన్నారు.

## వాహనాలు వేలం

**రామభద్రపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** ఈ నెల 31న స్థానిక రామభద్రపురం పోలీస్టేషన్లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు గతంలో వేలం పెట్టి అవ్వని వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎస్.ఐ సురేంద్ర నాయుడు అన్నారు. గతంలో సారా, బ్రాందీ, అక్రమంగా తరలించిన రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో సబ్ సూపరింటెండెంట్ శైలజరాణి ఆదేశాలు మేరకు ఈ నెల 31న ఉదయం 10 గంటలకు పోలీస్టేషన్లో వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఈ వేలంలో పాల్గొనవచ్చునని తెలిపారు.

## విద్యాభివృద్ధి కోసం సీఎం కృషి



**శృంగవరపుకోట, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. ఆదివారం మండలంలోని జెడ్ కుమరాంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పథకం కింద మంజూరైన 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న పాఠశాల భవనానికి సంబందించి ఎమ్మెల్సీ రఘురాజు శంకుస్థాపన చేశారు. నాడు-నేడు పథకం కింద రాష్ట్రంలో అన్ని పాఠశాలు అభివృద్ధి చెందుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు పిఎసిఎస్ చైర్మన్ ఇందుకూరి రామరాజు సుంకర ఈశ్వరరావు, యాళ రమణ, ఎంపిటిసి దేముడు, మాజీ ఎంపిపి ఒంట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
సోమవారం, 31 అక్టోబర్ 2022

## వైభవంగా అమ్మవారి కలశ జ్యోతి ఉత్సవం





**విజయనగరం (ప్రభాత వార్త) :** ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి దసరా, సిరిమాను మాసోత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారి వనం గుడిలో చండి హోమం నిర్వహించారు. ఆలయ ఇఓ కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం చండి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. వనం గుడి వద్ద జ్యోతులను వెలిగించారు. ఇదిలా ఉండగా ఆదివారం అమ్మవారిని పలువురు భక్తులు దర్శించుకున్నారు. కార్తికమాసం కావడంతో శ్రీ పైడితల్లి అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా అమ్మవారి వనం గుడి నుండి చదురు గుడి వరకు అమ్మవారి కలశ జ్యోతి ఉత్సవ ఊరేగింపు శ్రీ పైడిమాంబ నామ స్మరణతో ఉత్సాహంగా సాగింది. దారి పొడవునా పైడిమాంబ దీక్షాదారులు, మహిళా భక్తులు, ఆలయ అధికారులు, అమ్మవారి ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు అమ్మవారి దీక్షాదారులతో కలిసి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఉత్సవవిగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అమ్మవారి కలశ జ్యోతి ఊరేగింపు వైభవంగా జరిగింది. అక్టోబర్ 1వ తేదీ మంగళవారంనాడు పైడితల్లి అమ్మవారి ఉత్సవాల్లో చివరి ఘట్టమైన ఉయ్యాల కంబాల ఉత్సవం జరుగనుంది. బుధవారంనాడు అమ్మవారి దీక్ష తీసుకున్న భక్తులు వారి దీక్షను విరమించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లును దేవస్థానం అధికారులు చేస్తున్నారు.

## విశాఖ భూకుంభకోణంపై ముఖ్యమంత్రి సమాదానం చెప్పాలి

**- లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి**



**విజయనగరం (ప్రభాత వార్త) :** ప్రభుత్వ అస్తులను, భూములను కంటికి రెప్పలా కాపాడవలసిన ఐఎఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలు విస్మరించి అందినకాడికి దోచుకున్న తీరుపై ఏమి చర్యలు తీసుకుంటారో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చెప్పాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి డిమాండ్ చేశారు. ఆదివారం విశాఖపట్నం రామా థియేటర్ వద్దనున్న శ్రీనగర్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి విశాఖలో జరిగిన భూకుంభకోణంపై భారీ బహిరంగ సభ నిర్వహించారని, ఆ సభలో లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా తాను పాల్గొని అప్పటి ప్రభుత్వంపై వత్తిడి తేవడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సిట్ రిపోర్టు విడుదల చేసి అవినీతి అధికారులపై, నాయకులపై తగిన చర్యలు తీసుకుంటారని అనుకున్నామని, చర్యలు తీసుకోకపోగా వైకాపాకి అధికారం వచ్చాక విశాఖపట్నంలో మరిన్ని భూ కుంభకోణాలు జరిగాయని, 2017లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నివేదికను ఎందుకు విడుదల చెయ్యడానికి ప్రభుత్వం జంకుతున్నదని భీశెట్టి ప్రశ్నించారు. రాష్ట్రంలోని కొంత మంది ఐఏఎస్ అధికారులు ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీ ముఖ్య నేతల స్వార్థ ప్రయోజనాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. భూ కుంభకోణంలో ప్రమేయమున్న ఎవ్వరిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వదిలిపెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు. ఈ సమావేశంలో ఉద్యమ సంస్థ రాష్ట్ర ప్రతినిధి నాయుడు వేణు గోపాల్, సిటీ ప్రతినిధి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నగరంలో 2కె పరుగు

**- రాష్ట్రీయ ఏక్తా దివస్‌లో భాగంగా నిర్వహణ**

**విజయనగరం (ప్రభాతవార్త) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా నిర్వహిస్తున్నట్టు జిల్లా యువజన సర్వీసుల అధికారి రామానందం తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో సోమవారం 2కే పరుగు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. రింగు రోడ్డులోని భాష్యం స్కూల్ నుంచి ఉదయం 7.30 గంటలకు రెండు కిలోమీటర్ల పరుగు ప్రారంభమై అల్లూరి సీతారామరాజు విగ్రహం కూడలి వరకు పరుగు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున ఈ పరుగులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావుకు**

## జిల్లా ఎంపీడీవో అసోసియేషన్ అభినందనలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కార్యాలయంలో ఇటీవల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ప్రతిష్టాత్మకమైన ఇండియన్ రెడ్ క్రాస్ అవార్డ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా తీసుకున్న సందర్భంగా విజయనగరం జిల్లా ఎంపీడీవో అసోసియేషన్ ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రాజకుమార్, ఇంచార్జ్ డిపిఓ నిర్మలాదేవి, వివిధ మండల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## అక్టోబర్ 31 నుండి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** అవినీతి వలన కలిగే సామాజిక రుగ్మతలను అరికట్టే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరుపుకుంటున్నామని విజయనగరం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ ఎ.ఈశ్వరరావు పేర్కొన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వారి ఆదేశానుసారం ఈ సంవత్సరం 31.10.2022నుండి 06.11.2022 వరకు 'విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు' జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరం వారోత్సవాలకు 'అభివృద్ధి చెందిన భారతదేశం-అవినీతి రహిత భారతదేశం' అన్న ప్రధాన ఉద్దేశంతో వారోత్సవాలు జరుపుకోవాలని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశించిందన్నారు. ఇందులో భాగంగా 31వ తేదీ ఉదయం 11 గంటలకు అందరూ సత్య నిష్ఠా ప్రతిజ్ఞ చేస్తారని, ఈ సందర్భంగా వారం పాటు, భారత తపాలాశాఖ, క్విజ్‌లు, సెమినార్లు, వర్క్ షాప్‌లు డిబేట్లు నిర్వహిస్తోందని పేర్కొన్నారు.



# నవంబర్ 8న మన్యుసుక్త హోమం

అల్లిపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

విశాఖ నగర మెయిన్ రోడ్ నందు వేంచేసిన శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో నవంబర్ 8వ తారిఖు మంగళవారం శ్రీ స్వామివారికి మన్యుసుక్త హోమం నిర్వహించనున్నామని తెలిపారు. కార్తీక పౌర్ణమి నాడు ఉదయం 8.30నిమిషముల నుంచి 10గంటల వరకు జరుగునని ఈ మన్యుసుక్త హోమం, మరియు చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 10గంటలకు ఆలయము మూసివేయబడును కావున ప్రసాదమునకు వచ్చు భక్తులు 10.30లోపున ఆలయమునకు వచ్చి ప్రసాదము తీసుకోవలిసిందిగా కోరారు. ఈ మన్యుసుక్త హోమం ప్రతి నెల కూడా సదురు హోమం జరుగును రుసుము రూ.516గాను, హోమం ఫలితం నరగోషా, శత్రుగోషా ఋణభాధ నివారణ, గ్రహ శాంతి, కార్యసిద్ధి కలుగును అని దేవాలయం కార్యనిర్వహాణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

# గీతంలో కోనేరు రామకృష్ణారావు భవన్ ప్రారంభం

## ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

రుషికొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త



ప్రముఖ తత్వవేత్త, గాంధేయవాది, గీతం మాజీ ఛాన్స్‌లర్ పద్మశ్రీ స్వర్గీయ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు భవన్‌ను ఆదివారం భారత మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎమ్ వెంకయ్యనాయుడు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ కోనేరు రామకృష్ణారావు ప్రపంచం గుర్తించిన తెలుగు మేధావి అని విద్యావేత్తగా,తత్వవేత్తగా దేశానికే గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థిగా తనకు కోనేరు రామకృష్ణారావు మాటలు ప్రేరణగా నిలిచి భారత ఉపరాష్ట్రపతి పదవి వరకు నడిపించాయన్నారు. గీతంకు అంతర్జాతీయంగా గుర్తింపు తేవడంలో స్వర్గీయ కోనేరు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనవని ప్రేమ, శాంతి వసుదైక కుటుంబం వంటి భావనతో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలన్న ఆకాంక్ష తప్ప పరదేశాల ఆక్రమణ ఆలోచన భారతీయుల వారసత్వంలో లేవన్నారు. గాంధీ మహాత్ముని ఆశాయలను అర్థం చేసుకుని ఆచరించిన కోనేరు రామకృష్ణారావు తన కుటుంబ సభ్యులను ఎంతగా ప్రభావితం చేశారో వారు గీతంకు అందించిన భారీ విరాళం ద్వారా అర్థమవుతోందన్నారు. విజ్ఞానాన్ని పంచడం, సంపదను సృష్టించడం, సమాజ హితానికి పంచిపెట్టడం గొప్ప అలోచనగా అభివర్ణించారు. ఒకప్పటి నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాలు ప్రపంచానికి విజ్ఞానాన్ని పంచాయని గీతం వంటి విద్యా సంస్థలు అదిశగా ఎదగాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. కోనేరు రామకృష్ణారావు కుటుంబ సభ్యులు ఇచ్చిన విరాళం సద్వినియోగం కాగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎమ్ వి వి ఎస్ మూర్తి హఠాన్మరణం అనంతరం విశ్వవిద్యాలయం బాధ్యతలు స్వీకరించడానికి కోనేరు రామకృష్ణారావు వెన్నంటి ఉన్నారని తెలిపారు. విద్యార్థులలో విలువలు పెంచడానికి అవసరమైన విధంగా గీతం శిక్షణ ఇస్తుందన్నారు. గీతం ద్వారా పలు సామాజిక కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలను అక్షరాస్యత పెంపు మానసిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు కు స్వర్గీయ కోనేరు రామకృష్ణారావు ఆకాంక్షల మేరకు ఆయన కుటుంబ సభ్యులు గీతంకు విరాళంగా ఇచ్చిన దాదాపు 4.5కోట్ల రూపాయల నిధులను వినియోగిస్తామన్నారు. ఒక విద్యాసంస్థకు ఇంత పెద్ద మొత్తంలో విరాళం అందించడం తెలుగు రాష్ట్రాలలో ఇదే ప్రథమం అన్నారు. కోనేరు రామకృష్ణారావు కుమారుడు కోనేరు శరత్‌చంద్రరావు, అల్లుడు పూర్ణసగ్రుతి తమ ప్రసంగంలో రామకృష్ణారావుకు భారత దేశం తెలుగు వారు అన్నా ఎంతో అభిమానం అని తెలిపారు. నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి స్వర్గీయ ఎన్‌టిఆర్ వరకు కోనేరు రామకృష్ణారావు సంబంధాలు కలిగి ఉండే వారని తెలిపారు. గీతం పట్ల ఆయనకు గల ఆపేక్షతో సామాజిక కార్యక్రమాలకు నిధులు అందించాలని భావించేవారని ఆమేరకు తాము ఆయన కోరికను తీర్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, ప్రో వైస్ ఛాన్స్‌లర్‌లు ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ బి గీతాంజలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు. కోనేరు రామకృష్ణారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



ఆరోగ్యమే మహా భాగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జీవీఎంసీ 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి అన్నారు. ఆదివారం సీతమ్మధార టిపిటి కాలనీలో బృందావనం పార్కు ఆవరణలో పేద బాలబాలికల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని టిపిటి కాలనీలో నివాసితుల సంక్షేమసంఘం అధ్యక్షురాలు గొర్తి ప్రసన్నతో కలిసి పద్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం జనరల్ ఫిజీషియన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.బి. స్వామి, కంటివైద్య నిపుణులు డాక్టర్ పి. విశ్వమిత్ర, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కె.రామయ్య, చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ పి. కృష్ణ ప్రసాద్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె. కృష్ణమూర్తి బాలబాలికలకు, విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. సంఘ పూర్వపు అధ్యక్షురాలు గుంటూరు భారతీవెంకటేశ్వరి, సంఘ కార్యదర్శి రవికుమార్, కోశాధికారి ఎ బాబూరావు, జాయింట్ సెక్రటరీ కె.కృష్ణకుమారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు హరగోపాల్, బి. సంజీవరావు, రొటేరియన్ బివి విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాపాహోమ్ ప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరం

అల్లిపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త




సూర్యబాగ్ ఏరియా పోలీస్ కమిషనరేట్ పరిధిలోగల పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపాహోమ్ ప్రాంగణంలో పాపాహోమ్ బాలురు కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రముఖ వైద్యులు డక్టార్ బికే స్వామి ప్రారంభించారు. అనంతరం వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులు జనరల్ ఫిజిషియన్ డాక్టర్ బి కే స్వామి కంటి వైద్య నిపుణులు డాక్టర్ పి విశ్వమిత్ర, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కె రామయ్య చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ పి కృష్ణ ప్రసాద్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె కృష్ణమూర్తిలు వైద్య సేవలు అందించారు అనంతరం శిబిరంలో పాల్గొన్న వైద్యులు పాపహోం బాలలకు విద్యార్థులకు తమ ప్రసంగం ద్వారా ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన తగు జాగ్రత్తలను ఆహార నియమాలను విరించారు. ఆరోగ్యమే మహాభాగ్యం కనుక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ మహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డి సుర్యాప్రకాష్‌రావు, ఉపాధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, కార్యదర్శి టి హేమచందర్, పాపహోం ప్రతినిధులు సిహెచ్ వెంకటేశ్వరావు, ఎంవి రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ

అల్లిపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ అన్నారు. అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో నిరుపేదలకు ఆర్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ పాల్గొని అన్నవితరణ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నప్రసాదాన్ని వృధా చేయకూడదు అని అన్నారు. గత 13 సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా పేదలకు అన్నప్రసాదం అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో దాతలు భారత వికాష్‌పరిషత్ నారి శాఖ కార్యదర్శి ఎంఎస్ఎల్ శైలజ, జి బి కుమార్ సేవకులు ఎస్ శ్రీనివాస్, ఏ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణా కేంద్రాలతో యువతకు ఉపాధి పరిశ్రమలు

## ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్





అనకాపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలనను సరించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను (స్కిన్ డెవలప్మెంట్ సెంటర్స్) ఏర్పాటు చేస్తున్నట్లు పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఆదివారం రేబాక పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం సెంటర్లో ఒక పూట 60మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారని త్వరలోనే రెండు పూటలా రెండు బ్యాచ్‌లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని చెప్పారు. మూడు నెలల శిక్షణ అనంతరం వివిధ పారిశ్రామిక సంస్థల్లో ప్లేస్ మెంట్ చూపిస్తారని చెప్పారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచంలోనే అత్యంత నైపుణ్యం గల యువత మన దేశంలోనే అందులో ఎక్కువడా మన తెలుగువారే ఉన్నారని వెల్లడించారు. అమెరికాలో ఉద్యోగం పొందిన భారతీయుల్లో 40శాతం తెలుగు వారే ఉన్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో మన యువత ముందు ఉంటున్నారని అద్భుతాలు సాధిస్తున్నారని ఆయన ప్రశంసించారు. గ్రామీణ యువతకు తగిన ప్రోత్సాహం అవకాశాలు కల్పించినట్లయితే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి , ఎంపీపీ గొర్లె అప్పలనాయుడు, దిలీప్‌కుమార్, ఎంజానికి రామరాజు రేపాక సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ, కోఆర్డినేటర్ చాముండేశ్వరరావు సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తిలో కాన్సుమర్ అవేర్నెస్ ప్రోగ్రాం






అల్లిపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

కంజూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ అధ్యక్షుడు ఎ గోవిందరావు ఆధ్వర్యంలో ఆదివారం పెందుర్తిలో శ్రీబాలాజీ కాలేజ్ ఆవరణలో కాన్సుమర్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సి.సి.ఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి.హెచ్. హరిబాబు పాల్గొన్నారు. అనంతరం ఆయన కస్టమర్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమానికి డా.ముత్యాల బాలాజీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, బాలాజీ కాలేజ్ సెక్రటరీ ,సినిమా డైరెక్టర్ శ్రీధర్, రిటైర్డ్ మునిసిపల్ కమిషనర్ ఆర్ వి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ







అల్లిపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఫిలిప్పీయన్స్‌లో ఇగ్లేషియ ఈక్రిస్టో చర్చ్ ను స్థాపించిన ఎద్వాడో వి మనాలో పుట్టినరోజు పురస్కరించుకుని 51వ వార్డు వుడా కమ్యూనిటీ హాల్లో ఆదివారం కేర్ ఆఫ్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో ఆర్గనైజర్స్ చంద్రశేఖర్ మరియు రాజేష్, నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు హాజరయ్యారు. ఈసందర్భంగా సుమారు వేయి మందికి ఈ సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, బి.తిరుమలరావు దమయంతి, శ్యామ్, వై.వరలక్ష్మి, రాణి, సాధు, దర్మందర, వినోద్, అభిషేకరూప తదితరులు పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తి మూర్తి

**-భూములపై ఉద్యమం అభినందనీయం**
**-తనవంతుగా 20నెలల గౌరవ వేతనం చెక్‌ను పవన్‌కు అందించిన మూర్తి -మూర్తిని ఘనంగా సన్మానించిన పవన్‌కళ్యాణ్**

అల్లిపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

జనసేన పార్టీలో చేరి మహా విశాఖ నగరపాలక సంస్థ కార్పొరేటర్ గా గెలుపొందిన పీతల మూర్తి యాదవ్ విశాఖ భూకబ్జాలు పై చేస్తున్న పోరాటాలు జనసైనికులకు స్ఫూర్తి కావాని ఆ పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ కొనియాడారు. విశాఖలో అరెస్ట్ అయిన జనసైనికుల సంఘీభావం సభలో పవన్‌కళ్యాణ్ మూర్తి యాదవ్‌ని సన్మానించారు. రుషికొండ విధ్వంసంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేయడం సాధారణం విషయం కాదన్నారు. వేల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను సంరక్షణకు పీతల మూర్తి యాదవ్ చేస్తున్న ఉద్యమం జనసైనికులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జీవీఎంసీ ప్రజల పై వేసే చెత్త పన్ను ఆస్తి మూలాధారిత పన్నులపై అలుపెరుగని ఉద్యమం చేస్తున్నారన్నారు. అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని అన్యాయంగా కేసుల్లో ఇరుక్కున్న సైనికులకు, ఉద్యమాలు చేసే యాదవ్ వంటి నాయకులకు తమ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈసందర్భంగా పీతల మూర్తి యాదవ్ తన పదవీకాలం ప్రారంభించనప్పటి నుంచి నేటి వరకు తీసుకున్న 20నెలల గౌరవ వేతనం లక్షా ఇరవైవేల రూపాయల చెక్‌ను నా సేన నా వంతుగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ కు విరాళంగా అందించారు. జనసేన సైనికుడుగా పార్టీ అధ్యక్షుడు ఆలోచన విధానాన్ని అమలు చేయడం తన ప్రధమ కర్తవ్యమన్నారు. అలాగే విశాఖలో ప్రభుత్వ భూములు కాపాడడం విశాఖ పౌరుడుగా తన భాధ్యతన్నారు. విశాఖ భూములపై కన్నేసి రాజకీయ నాయకులకు ఇక్కడ రాజకీయ భవిష్యత్ లేకుండా ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.



# జర్నలిస్టులతోనే నవ సమాజ ప్రగతి

విశాఖపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

నవ సమాజ ప్రగతిలో జర్నలిస్టులు పాత్ర అత్యంత ప్రశంసనీయమని, ప్రజా సమస్యల పరిష్కారంలో వారు చూపుతున్న మార్గం భవిష్యత్ తరాలకు ఆదర్శనీమని పలువురు ప్రముఖులు కొనియాడారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం (వీజేఎఫ్) ఆదివారం ఏయూలోని వైవిఎస్ మూర్తి ఆడిటోరియం వేదికగా నిర్వహించిన ప్రతిభకు ప్రోత్సాహం కార్యక్రమం అధ్యంతం కనులుపండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి విచ్చేసి జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు తన దివ్య ఆశీస్సులు అందించారు. జర్నలిస్టులు బాగుంటేనే మెరుగైన సమాజానికి దోహదపడుతుందని స్వామీజీ తన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు జర్నలిస్టులకు కూడా తమ శారదాపీఠం ఎప్పుడూ అండగా వుంటోందన్నారు. ఈ సందర్భంగా వైజాగ్ జర్నలిస్టుల ఫోరం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అత్యంత ప్రశంసనీయమని కొనియాడారు. అవార్డు గ్రహీతలందరికీ స్వామిజీ శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ అతిధులుగా హాజరైన నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, రాష్ట్ర మార్కెటెం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఏయూ వీసీ ప్రసాదరెడ్డి, ఈపీడీసీఎల్ సీఎండీ కె.సంతోషరావు, ఉపకార్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు, సినీ హీరో ఉపేంద్ర, బ్రహ్మకుమారీ రామేశ్వరి, పవర్ డిప్లొమో ఇంజనీర్స్ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ పాత్రికేయులు రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడి పనిచేయడం వల్లే మెరుగైన సమజానికి దోహదం చేస్తుందన్నారు. ఎన్నిక వత్తిడులున్నప్పటికీ పాత్రికేయులు ప్రజా సమస్యలపై పోరాటం పటిమతో అలుపెరగని విధంగా ముందుకు సాగుతున్నారన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, ఈ ఏడాది మీడియా అవార్డులు పండుగను మరింత ఘనంగా నిర్వహించామన్నారు. పిల్లలకు కూడా అందరికీ ఉపకార వేతనాలు పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా అతిథులు చేతులమీదుగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అవార్డు దక్కించుకున్న సీనియర్ ఎడిటర్, సీనియర్ పాత్రికేయులు మంగు రాజ్‌గోపాల్‌కు ఉత్తరాంధ్ర లెజెండ్ అవార్డును ప్రదానం చేశారు. వీరితో పాటు సీనియర్ పాత్రికేయులు ప్రభాకర్‌శర్మ, హిందూ పత్రిక పాత్రికేయులు ఉమామహేశ్వరరావు, వార్త సీనియర్ పాత్రికేయులు పి.ఎ.రావు, న్యూస్ 9 టుడే పాత్రికేయులు ఎస్‌విబి కుమార్, జర్నలిస్టులు సూర్యం, హేమసుందర్, రామానాయుడు తదితర 39 మందికి అవార్డులను ప్రదానం చేశారు. జర్నలిస్టుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన పైలా శివతేజ మెమోరియల్ అవార్డును నీట్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్టు తమటాపు కృష్ణమూర్తినాయుడు తనయుడు దినేష్‌కు బహుకరించారు. ఈ సందర్భంగా ప్రముఖ కొరియాగ్రాఫర్ ఆర్.నాగరాజు పట్నాయక్ ఆధ్వర్యంలో ఒడిశా, తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలు నుంచి విచ్చేసిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ కార్యదర్శి దాడి రవికుమార్, మీడియా అవార్డుల కమిటీ ఛైర్మన్ ఆర్.నాగరాజ్ పట్నాయక్, ఇతర సభ్యులు మూర్తి, ఈశ్వరరావు, వరలక్ష్మి, ఎంఎస్ఆర్ ప్రసాద్, గిరిజబాబు, పైలా దివాకర్, గయాజ్, మాధవ్, శేఖర్‌మంత్రి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు కావాలి

**గత ఓటర్ల జాబితాలో పేరు ఉందని భ్రమ పడవద్దు**

**-నవంబర్ 7లోగా ఓటరుగా నమోదుకావాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



పాడేరు/ గూడెంకొత్తవీధి, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని పట్టభద్రులందరూ ఓటరుగా నమోదుకావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో అధిక సంఖ్యలో పట్టభద్రులు ఉన్నప్పటికీ ఓటరు నమోదు తక్కువగా ఉందన్నారు. గత ఓటరు జాబితాలో పేరు ఉందనే భ్రమలో ఉండవద్దని, ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఓటరుగా నమోదు కావలసిన అవసరం ఉందని చెప్పారు. కావున జిల్లాలో డిగ్రీ పొందిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. పట్టభద్రులు ఫారం-18 సమర్పించి ఓటరుగా నమోదుకావచ్చని, తమ సమీప తహశీల్దార్లకు ఓటరు నమోదు ఫారాలను అంద జేయవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటరుగా నమోదు అయ్యేందుకు నవంబర్ 7వ తేదీ వరకు అవకాశం ఉందని, కావున ఈలోగా ఫారం-18లను సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ వివరించారు.

## లబ్ధిదారులందరికీ ఇళ్ల నిర్మాణం

**ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ ఆదేశం**



పాడేరు అక్టోబర్30, ప్రభాతవార్త

అర్హులైన లబ్ధిదారులందరికీ పక్కా గృహాలు నిర్మించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో శంకుస్థాపనలు చేయాలన్నారు. ఆదివారం ఆయన క్యాంప్ కార్యాలయం నుండి గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడేరు డివిజన్‌కు 11,552 ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటికే 2376 ఇళ్లు నిర్మాణాలు ప్రారంభించారని చెప్పారు. 11మండలాల్లో ఈనెల 31వ తేదీ నుండి వచ్చే నెల 6వ తేదీ వరకు 8779 ఇళ్లు నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. గృహ నిర్మాణం స్థాయిలకు ఎఫ్‌టిఓలు జనరేట్ బిల్లులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని చెప్పారు. నూరు శాతం ఇళ్లు గ్రౌండింగ్ జరగాలని అన్నారు. ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం రూ 1 లక్ష 80 వేలు అందిస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీబిహెచ్ శ్రీనివాస్, ఈఈబి బాబు, డిఈలు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



పాడేరు, అక్టోబర్30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జగనన్న క్రీడా సంబరాలు పోస్టర్‌ను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగరావు సంయుక్తంగా ఆవిష్కరించారు. డిసెంబర్ 21న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జగనన్న పుట్టినరోజు సంబరాలు పేరిట జగనన్న క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా స్థాయి అన్ని క్రీడా విభాగాలకు రూ.50 లక్షల బహుమతులు అందించి క్రీడాకారులను ప్రోత్సాహ పరచాలని ఉద్దేశంతో ఈ జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగ్లన్న దొర, ఎంపిటిసి సన్యాసి దొర, జిల్లా క్రీడాధికారి జగన్మోహన్‌రావు, జిల్లా పాఠశాల ఫెడరేషన్ కార్యదర్శి పి.సూరిబాబు, జిల్లా క్రీడా సంయుక్త కార్యదర్శి టి.సాధు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త చౌదరి సంస్మరణ సభ



మాధవధార, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మాధవదారకు చెందిన వ్యాపారవేత్త, సామాజిక కార్యకర్త చౌదరి కళ్యాణ్ కుమార్ సంస్మరణ సభ ఆదివారం బిజెపి నాయకుడు కె.వి.రమణ ఆధ్వర్యంలో మాధవధార ఈస్ట్ పార్కులో జరిగింది. ఆర్.ఎస్.ఎస్ శాఖ నుంచిఎ అన్నె నాగేశ్వరరావు, శుక్లా కళ్యాణ్ సేవా తత్పరత గురించి మాట్లాడారు. మిత్రులు సనపల వరప్రసాద్, మూల అప్పారావు తమ మిత్రుడు కళ్యాణ్ గొప్పతనం ప్రసంగించారు. ఈ సంతాప సభలో బిజెపి నాయకులు ఎస్.బంగార్రాజు, బమ్మిడి గోపాల్ ఈస్ట్ పార్క్ మిత్రు లు చలమయ్య, ఎం.హరి తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని, కళ్యాణ్ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## ఆశ్రమ పాఠశాలల్లో మెనూ పక్కాగా అమలు చేయాలి

**శ్రీహరి కోటకు విజ్ఞాన యాత్ర 3,120 మంది విద్యార్థులు -3 మూడు నెలలకు ఒకసారి**

**డిప్యూటీ వార్డెన్ బాధ్యతలు మార్పు : ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ**



పాడేరు అక్టోబరు 30 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పక్కాగా అమలు చేయాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల కృష్ణ పేర్కొన్నారు. నాణ్యమైన పోషకాహారం అందిస్తే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకుంటారని అన్నారు. శనివారం రాత్రి ఐటిడిఏ సమావేశ మందిరంలో 11 మండలాల ఏటిడబ్ల్యుఓలు, హెచ్‌డబ్ల్యు ఓలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జెసిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజికల్ యాప్, బైజూస్ యాప్ లు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరచ డానికి ప్రతి బైజూస్‌లో ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన మెనూ అమలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులకు గుడ్లు పాలు సక్రమంగా సరఫరా చేయాలని ఆదేశించారు. జగనన్న విద్యాకానుక కిట్లు ప్రతి విద్యార్థికి పంపిణీ చేయాలని అన్నారు. విద్యాక్యాలెండరు, పాఠ్యాంశాలు ప్రణాళిక ప్రకారంగా అమలు చేయాలన్నారు. డైట్ బిల్లులు ప్రతినెల ఐదవ తేదీలోగా జెఎన్‌బి నివాస్‌యాప్‌లో నమోదు చేయాలన్నారు. విద్యార్థుల హాజరును ప్రతి రోజు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. సికిల్ సెల్ సేవలు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. డ్రాపౌట్లు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, డిఇఓ డా.పి.రమేష్, సూపరింటెండెంట్ శ్రీనివాస రెడ్డి, ఏటిడబ్ల్యుఓలు ఎల్.రజని, క్రాంతి కుమార్, మల్లిఖార్జున 11 మండలాల ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హెచ్‌డబ్ల్యుఓలు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఐద్వా రాష్ట్ర నాయకురాలు వివి జయ డిమాండ్**

అరకులోయ అక్టోబర్ 30 ప్రభాతవార్త

దుంబ్రిగుడ మండలం కొల్లా పుట్టు పంచాయితీ నంది వలస గ్రామంలో సావిత్రి (24) అనే యువతిపై గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారం చేసి చంపేశారని, తక్షణం నిందితుల్ని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ మెంబర్ వివి జయ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దుంబ్రిగుడ మండలంలో యువతిపై గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారం చేసి చంపేశారని తెలిపారు. తక్షణమే పోలీస్ అధికారులు ఆ వ్యక్తులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత శనివారం రాత్రి ఈ సంఘటన జరిగినట్లు తెలిసిందన్నారు. మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు అమల్లోకి వస్తున్నప్పటికీ మహిళలపై దాడులు మాత్రం ఆగడం లేదని, మహిళలపై దాడులకు, అరాచకాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షిస్తే, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కావని ఆమె చెప్పారు.

## లక్కవరంలో ఉత్సాహంగా వైశ్య కార్తీక సమారాధన

చోడవరం అక్టోబర్ 30 ప్రభాతవార్త

చోడవరం మండలం లక్కవరం జంక్షన్‌లో గల ఉప్పల సతీష్ మామిడితోటలో ఆదివారం ఆర్యవైశ్యులు నిర్వహించిన కార్తీక వన ఆరాధన ఉత్సాహంగా జరిగింది. సుమారు 1500 మంది ఆర్యవైశ్యులు కార్యక్రమానికి హాజరయ్యారు. 2001 నుంచి కూడా ఈ సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అయితే కరోన కారణంగా గత రెండేళ్ల పాటు వన సమారాధన నిర్వహించలేదు. మరల ఏడాది నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలందరూ రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారు. చోడవరం వాసవి క్లబ్ అధ్యక్షులు ఉప్పల సతీష్ ఆధ్వర్యంలో పెనుగొట్టు నారాయణరావు ప్రాజెక్ట్ చైర్మన్‌గా, వ్యవహరించగా వాసవి క్లబ్ వనిత క్లబ్ యూత్ క్లబ్ కపుల్ క్లబ్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులతో పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. మొత్తం మీద ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

చోడవరం అక్టోబర్ 30 ప్రభాతవార్త

చోడవరం చిత్ర కళ నిలయం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రేమ సమాజంలో పాఠశాల కళాశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. మొత్తం 60 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు నవంబర్ 1వ తేదీన ప్రేమ సమాజంలో జరిగే కార్యక్రమంలో బహుమతులు ధృవపత్రాలు అందజేస్తారు. చిత్ర కళ నిలయం వ్యవస్థాపకులు బొడ్డేడ సూర్య నారాయణ మాస్టారు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కాగా నవంబర్ 5 తేదీన జాతీయ చిత్రకళ దినోత్సవ పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిత్రకళాం ప్రతినిధులు డివన్ ప్రసాద్, ఎన్ దేముడు, ప్రసాద్ రాజా, ప్రకాష్ రావు పాల్గొన్నారు.

## సదరన్ క్యాంప్ అభినందనీయం : జెడ్పీటీసీ



చింతపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఏఎస్ పి.ప్రతాప్ శివకిషోర్ దివ్యాంగుల కొరకు స్థానికంగా నిర్వహిస్తున్న సదరన్ క్యాంప్ అభినందనీయమని జెడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. ఆదివారం ఆయన స్థానిక ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 4,5 తేదీలలో నిర్వహించే సదరన్ క్యాంపు దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరమ న్నారు. సదరన్ క్యాంపులో ధృవపత్రం పొందిన వారికి ఫించను వర్తిస్తుందన్నారు. దీనిని దివ్యాం గులందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. మన ప్రాంతంలో సదరన్ క్యాంపు నిర్వ హించాలని అనేక సందర్భాలలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, పాడేరు శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడి పిఓ గోపాలకృష్ణ రోణంకిలను కోరానని, వారి కృషి వలన సదరన్ క్యాంప్ నిర్వహిస్తున్నందుకు వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్షేమ పథకాల అమలులో వైసీపీ : జెడ్పీటీసీ



చింతపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో పథకాలు అమలు చేయడం జరుగతుందని జెడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలోని లమ్మసింగి పంచాయితీ, రాజుతోట గ్రామంలో ఆదివారం నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో భాగంగా సచివాలయ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలకు కావలసిన మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం ఎంతో చొరవ చూపుతుందన్నారు. త్రాగునీరు, రహదారులకు మన ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.అనుషాదేవి, స్థానిక ఎంపిటిసి రావుల నాగమణి, నాయకులు కొర్ర రఘు, నూకరాజు, లోవరాజు, శ్రీనివాస్, సురేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో పార్టీ బలోపేతం

## రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు : సివేరి అబ్రహం

అరకులోయ అక్టోబర్ 30 ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయవచ్చునని సివేరి అబ్రహం పేర్కొన్నారు. ఆదివారం అరకులోయలో తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన వివిధ మండలాల నాయకులు, కార్యకర్తల సమావేశంలో సివేరి అబ్రహం మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, అభివృద్ధి తిరోగమనం వైపు పయనిస్తున్నదని విమర్శించారు. పార్టీ పూర్వవైభవం తీసుకురావడానికి అందరూ సమిష్టి కృషి చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో టీడీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని నాయకులు, కార్యకర్తలకు అబ్రహం సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## విశిష్టమైనవి జగద్గురుపీఠం సేవలు

**ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన**

మాధవధార, అక్టోబర్ 30 ప్రభాతవార్త



అంతర్జాతీయ ఆధ్యాత్మిక సేవా సంస్థ ది వరల్డ్ టీచర్ ట్రస్టు (జగద్గురుపీఠం) వివిధ రంగాల ద్వారా అందించే నిస్వార్థ సేవలు అని విశిష్ట మైనవని తద్వారా సమాజానికి ఎంతోమేలు జరుగుతుందని ఇలాంటి సంస్థతో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని పిల్లల వైద్య నిపుణులు డా.రజినీ ముఖర్జీ పేర్కొన్నారు. తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఇ.కె. సంస్కృతి సదన్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. నాలుగు రోజుల శిశువుల నుండి ఎనభై ఏళ్ల వృద్ధులవరకు 165 మందికి పైగా చిన్నారులు, మహిళలు, పురుషులు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ హాస్పిటల్ వైద్యులు జనరల్ ఫిజీషియన్ డా.బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆహ్లాదకర ప్రాంగణంలో కుటుంబ పరమైన వాతావరణంలో వైద్య సేవలందించినతీరు మంచి అనుభూతి కలిగిందన్నారు. ట్రస్ట్ సేవా కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని స్త్రీలవైద్య నిపుణులు డా.రేఖాశర్మ అన్నారు. వరల్డ్ టీచర్ ట్రస్ట్ డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ ఇచట మాస్టర్ హోమియో వైద్యం ద్వారా గత 27 సంవత్సరాలుగా సేవలదిస్తున్నా మన్నారు. సామాన్య జనుల సేవ కోసమే తమసంస్థ భౌగోళిక అధ్యక్షులు మాస్టర్ కె.పార్వతీ కుమార్ ఈ సంస్కృతి సదన్ ఏర్పాటు చేశారని అన్నారు. వైద్య బృందం పర్యవేక్షణలో హైటు,వెయిట్, ఆక్సిజన్ లెవెల్స్, బిపి, షుగర్ రక్తపరీక్షలు చేసి ప్రాథమిక ఆరోగ్య పరీక్షల నంతరం తదుపరి వైద్యంపై పలు సలహాలను సూచించారు ఆరోగ్యశ్రీ పరిధిలోనికి వచ్చే వ్యాధులకు, గ్రహణం మొర్రి తదితర శస్త్ర చికిత్సలను పూర్తిగా ఉచితంగానే చేస్తామని సెవెన్ హిల్స్ వైదులు తెలిపారు. సెవెన్ హిల్స్ మార్కెటింగ్ మేనేజర్ మింది లోకేశ్ నేత్రత్వంలో హాస్పిటల్ క్యాంప్ కో-ఆర్డినేటర్ పి.నాగేంద్ర, కళావతి, బిదీషాదాస్, రాజేశ్వరి, కెవిఎస్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిర నిర్వహణలో బి.ఉషా సుజన్, దాట్ల రాధ, సిహెచ్ శ్రీనివాసరాజు, జ.రవికుమార్, పద్మారావు, బాలకృష్ణ, రామకృష్ణ, వాలంటీర్ ధనలక్ష్మి, వంశీకృష్ణవర్మ పాల్గొని సహకరించారు.

## భక్తి భావాలను పెంపొందించుకోవాలి

పద్మనాభ మండలం అక్టోబర్ 30 ప్రభాతవార్త



పద్మనాభం మండలంలో ఉన్న పంచాయితీలలో త్రైత్ర సిద్ధాంతం గురించి భక్తి భావాలను పెంపొందించుకోవాలని తద్వారా అనేక విషయాలను తెలుసుకోవాలని ఈ విషయాలను పరిగణలోనికి తీసుకొని భక్తి భావాలను పెంపొందించుకోవాలని మనమందరము ఒకటే అని తెలుసుకోవాలని పద్మనాభ మండలం త్రైత్ర సిద్ధాంత గ్రామ సభ్యులు జి కృష్ణ సూరప్పుడు కే సురేష్ బి భవాని కే రాజు కే సంతోష్ లక్ష్మి బి అప్పలనాయుడు త్రైత్ర సిద్ధాంత ప్రెసిడెంట్ కే త్రినాధరావు అనేక విషయాలను తెలియపరిచారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



యలమంచిలి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

స్థానిక ఎస్.జి.ఏ. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న గుండాల కిరణ్ కుమార్ ఆంధ్రా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్ తెలిపారు. ఈయన ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన దళిత ఉద్యమాలపై పరిశోధనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్ కిరణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్.రామారావు, ఫిజికల్ డైరెక్టర్ పోలిరెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో స్వీట్ షాప్ దగ్ధం

యలమంచిలి, అక్టోబర్ 30 ప్రభాతవార్త




పట్టణ మెయిన్ రోడ్డులో గల ఓ స్వీట్ దుకాణంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ తో దగ్ధమైంది. యారాడా సత్యనారాయణ అనే వ్యాపారి యలమంచిలి పట్టణ ఆర్టీసీ కాంప్లెక్స్ అవుట్ గేట్ ఎదురుగా దుర్గా స్వీట్ అనే దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే శనివారం రాత్రి దుకాణాన్ని మూసివేసి ఇంటికి వెళ్లాడు. ఆదివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో దుకాణం నుంచి దట్టమైన పొగ రావడంతో స్థానికులు నుంచి సమాచారం అందుకున్న స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.రాంబాబు తన సిబ్బందితో హుటాహుటిన చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే దుకాణంలో ఉన్న సామాగ్రి, రెండు తోపుడు బళ్ళు కాలి బూడిదయ్యాయని దుకాణదారుడు తెలియజేశారు. సుమారు రూ.3లక్షలు ఆస్తి నష్టం జరిగిందని దుకాణ యజమాని తెలిపారు.

## మరణించిన ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని వనబసింగి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మతం నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు సహచార ఉపాధ్యాయులు వారి ఇంటికి చేరుకుని వారి కుటుంబాన్ని ఓదార్చారు. అయితే మృతుడు నాగేశ్వరరావుకు భార్య పిల్లలు ఉండటంతో వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో ఆదివారం సహచర ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు వారి ఇంటి వద్దకు వెళ్లి ఉద్యోగ కుటుంబ పొదుపు సంఘం తరపున బాధిత కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితాలను అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ప్రసాదరావుపడాల్ కే కృష్ణారావు ఆర్ చంద్రశేఖర్ పి.మేఘనాథుడు ఎస్ బాలయ్య సిహెచ్ రాజు పడాల్ ఆర్ రామకృష్ణ కె నరసింహమూర్తి తదితర ఉపాధ్యాయులు వారి కుటుంబాన్ని ఓదార్చారు.

## జీకేవీధి మండలంలో కనిపించని అభివృద్ధి జాడ

**ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి అభివృద్ధికి సహకరించాలని కోరుతున్న టిడిపి నాయకులు**



గూడెంకొత్తవీధి అక్టోబర్ 30 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో 16 పంచాయితీల మారుమూల గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని గూడెంకొత్తవీధి మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు చెక్క నాగరాజు, గూడెంకొత్తవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెలితే మండలంలో అనేక సమస్యలతో అన్ని పంచాయతీల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, కనీస రహదారి సౌకర్యాలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నప్పటికీ నామమాత్రంగానే కొన్ని గ్రామాలలో తిరుగుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మారుమూల ప్రాంతాలలో పంట పొలాలకు నీరు అందించే చెక్ డ్యాములు శిథిలవస్థకు చేరి కనీసం పంట పొలాలకు నీరు అందించలేని పరిస్థితుల్లో రైతులు ఉన్నారని, ప్రజలను రైతులను ఉద్దేశించి గ్రామాలలో అన్ని కనీస మౌలిక సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టి మండల మన్య ప్రాంత అభివృద్ధికి సహకరించాలని, కనీస నీటి సౌకర్యం లేని అనేక గ్రామాలు మండలంలో ఉన్నాయని, వాటన్నిం టినీ గుర్తించే ప్రయత్నం అధికారులు తీసుకొని ప్రజాప్రతినిధులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి 16 పంచాయతీల సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని అన్నారు.

## ఎల్లమ్మకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు

ఆనందపురం అక్టోబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని పాడుగుపాలెం గ్రామంలో జెసిబి ప్రమాదం వలన చనిపోయిన సినగం ఎల్లమ్మ కుటుంబ సభ్యులను ఆదివారం సిపిఎం నాయకులు పరామర్శించి నివాళులర్పించారు. ఆదివారం ఎల్లమ్మ పెద్దకర్మ కార్యక్రమం కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నర్సింగరావు ఐద్వా నాయకులు కే.నాగరాణి పాల్గొని ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, మీసాల సత్యనారాయణ, కొట్టియాడ రెడ్డి బాబు, బంటుపిల్లి అప్పలస్వామి పాల్గొని ఎల్లమ్మకు నివాళులర్పించారు.

## అనాధ పిల్లల మధ్య రవితేజ జన్మదిన వేడుకలు

ఆనందపురం 30అక్టోబర్ ప్రభాతవార్త



విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు వర్ధమాన సినీ హీరో గంటా రవితేజ జన్మదినోత్సవ వేడుకలు అనాధ పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు. వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో అనాధ పిల్లల మధ్యకేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. తన తండ్రి భీమిలి మాజీ ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు ఆర్థిక సాయంతో మండలంలోని పెద్దిపాలెం సమీపంలో తాళ్లవలస వద్దగల మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న అనాధ బాలల సంరక్షణ కేంద్రంలో పిల్లలకు మధ్యాహ్న భోజనం అందజేసి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. సుమారు 30 మంది పిల్లలకు స్వీట్ బాక్సు స్నాక్స్, స్టేషనరీ అందజేశారు. ముడసల శ్రీను, వడ్ల భార్గవ్, బాలు, వెంపాడ కుమార్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## రాజన్న పాలనను మరిపించిన జగనన్న : ఉప ముఖ్యమంత్రి

మాడుగుల అక్టోబర్ 30 ప్రభాతవార్త



నాటి రాజన్న సుపరిపాలనను మరిపించిన నేత సీఎం జగన్ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల కె.కోటపాడు మండలం రొంగలినాయుడు పాలెం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజన్న పాలన రాష్ట్రానికి ఆదర్శమైందని, మరి జగనన్న పాలన రాజన్న పాలన మరిపిస్తూ మరింత ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. తరతమ బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి చేకూరాలని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జగనన్నను దీవించాలని కోరారు. ఈ సందర్భంగా మన బడి నాడు-నేడు ఫేజ్-1లో రూ.17.50 లక్షలతో ఆధునీకరించిన పాఠశాల పనులను ఆయన ప్రారంభించారు. అలాగే ఎస్సి కాలనీలో కమ్యూనిటీ హాల్ మరమ్మతుల కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. తక్షణ గ్రామీణాభివృద్ధి పనుల నిమిత్తం రూ.20 లక్షలు విడుదల చేశారు. గత ప్రభుత్వం వేసిన ఛిద్రమైన రోడ్లకు పూర్తి స్థాయిలో నవీకరణకు ఆదేశాలు జారీ చేసినట్టు మంత్రి తెలిపారు. అంతకుముందు భారత రత్న అంబేద్కర్, మహా నేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడుకు ప్రతి ఇంట ఘన స్వాగతాలు పలికారు. కాలనీల డ్రైనేజీ నిర్మాణాలకు ప్రతిపాదనలు స్వీకరిస్తూ, పలు స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం మూడేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థి భేరి విజయవంతం చేయండి : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం అక్టోబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర వికేంద్రీకరణ విశాఖ రాజధాని కి మద్దతుగా జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం చోడవరంలో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన విద్యార్థి భేరిని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. ఆదోని సాయంత్రం చోడవరం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వెనుకబడ్డ ఉత్తరాంధ్ర ముఖ్యంగా ఉమ్మడి విశాఖ జిల్లా అభివృద్ధిని కాంక్షిస్తూ విశాఖ రాజధాని ఎంతో అవసరమని అన్నారు. అంతేకాకుండా వికేంద్రీకరణ పేరుతో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ రాజధానికి మద్దతు తెలుపుతూ విద్యార్థి గర్జనను విజయవంతం చేయాలని కోరారు. అనకాపల్లి జిల్లాతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లాలో గల అన్ని ప్రాంతాల విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయ అధ్యాపక వర్గం యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఉదయం 9 గంటలకు విద్యార్థులంతా చోడవరం శివాలయం వద్దకు చేరుకోవాలని అక్కడ నుంచి ర్యాలీగా కొత్తూరు జంక్షన్ మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ సాగుతుందని అనంతరం కళాశాల మైదానంలో పెద్ద ఎత్తున గర్జన సభ నిర్వహిస్తామని చెప్పారు. జిల్లాలో గల మంత్రులు విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి ఈ గర్జన సభను విజయవంతం చేయాలని తద్వారా విశాఖ రాజధానికి మద్దతు ప్రకటించాలని కోరారు. జేఏసీ కన్వీనర్ న్యాయవాది డేవిడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

31-10Pg5:Layout 1 10/31/22 11:58 PM Page 1





## నిరుపేద బీహార్ ఎమ్మెల్యేకు నితీష్ సర్కారు సొంత ఇల్లు గిఫ్ట్

### ఉద్వేగంతో కన్నీరు మున్నీరయిన ఎమ్మెల్యే ఋక్స్

**పాట్నా, అక్టోబరు 30:** రాజకీయాలు రాజకీయ నాయకుల అవినీతి అక్రమాస్తులగురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఎమ్మెల్యేలు అంటేనే పెద్ద బంగ్లాలు, ఖరీదైన కార్లు సహజంగా ఉంటాయి. ఈ కాలంలో ఓ ఎమ్మెల్యేకు కనీసం ఓ ఇల్లుకూడా లేదు. ఈరోజుల్లో విలువలకు కట్టుబడి ఉండేప్రజాప్రతినిధులు ఉన్నారనేందుకు ఆయనే నిదర్శనం. బీహార్ ఎమ్మెల్యే రామ్‌వ్రిక్స్ సదా. రాష్ట్రంలో అతిపేద ఎమ్మెల్యే. ఇటీవలే ఆయనకు రాష్ట్రప్రభుత్వం ఓఇంటిని బహుమతిగా అందచేసింది. దాంతో ఎమ్మెల్యే రామ్‌వ్రిక్స్ భావోద్వేగానికి గురయ్యారు. కన్నీరు పెట్టుకున్నారు. తనకు సొంత ఇల్లు వస్తుందని అసలు అనుకోలేదని వ్రిక్స్ అన్నారు. తాను బీహార్‌లో అత్యంత నిరుపేద ఎమ్మెల్యేనని ఏది లభించినా అది నాకు పండుగేనని నా ఇంటి తాళాలు, నేను చూస్తున్న ఇల్లు నాజీవితంలో ఎప్పుడూ కలలోకూడా ఊహించలేదని అందుకే ఉద్వేగానికి లోనయ్యానని నేను ముసాహర్ కులంనుంచి వచ్చానని, లాలూప్రసాద్ యాదవ్ నన్ను నాయకుడిని ఎమ్మెల్యేనిచేసారని చెపుతూ సదా భోరున విలపించారు. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సదా తన ఆస్తుల విలువ 70వేలుగా ప్రకటించారు. 25వేల నగదు,ఐదువేలు నగదు ఆతని భార్యకు చెందినది. అలాగే సొంత ఊరయిన రౌన్‌గ్రామంలో 30 వేల విలువచేసే తాను ఉంటున్న రెండు గదుల ఇల్లు. పదివేల విలువచేసే కొద్దిపాటి వ్యవసాయ భూమి అన్నీ కలిపి 70వేలే ఆ ఎమ్మెల్యే ఆస్తి. ఎమ్మెల్యేల గృహనిర్మాణ ప్రాజెక్టులో భాగంగాఇళ్లను స్వాధీనంచేసుకున్న ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో సదా కూడా ఉన్నారు. ఆయనకు బీహార్ సర్కార్ మూడంతస్తులభవనం ఇంటి తాళాలు అందించింది. ఆ ఇల్లు పాట్నాలోని బీహార్ అసెంబ్లీకి కూతవేటు దూరంలో ఉన్న బీర్‌చంద్‌పటేల్‌పథ్‌ప్రాంతంలో నిర్మించారు. ఎన్నికల్లో అలౌలి నియోజకవర్గంనుంచి పశుపతికుమార్‌పై ఆర్జెడి అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 2005లో కూడా పోటీచేసి ఓడారు. అయినా పట్టువదలని విక్రమార్కుడిగా పోరాడి 2020లో పోటీచేసి ఎమ్మెల్యే అయ్యారు.

## మొగదిషులో కారుబాంబు పేలుడు

### 100మందికి పైగా మృతి, 300 మందికి గాయాలు



**మొగాదిశు, అక్టోబరు 30:** సోమాలియా రాజధాని మొగాదిశులో విద్యా మంత్రిత్వశాఖ కార్యాలయం బయట పేలిన రెండు కారు బాంబుల కారణంగా 100 మంది చనిపోగా మరో 300 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారని దేశ అధ్యక్షుడు హసన్ షేక్ మహ్మద్ ప్రకటించారు. మా ప్రజలపై అరాచకం సాగించారని, నరమేధం సృష్టించారని, చనిపోయినవారిలో తల్లులు వారి చిన్న పిల్లలు కూడా ఉన్నారని తెలిపారు. చదువుకోసం వెళ్లిన విద్యార్థులు, వ్యాపారులు ఇపుడు వారి జీవితాలకోసం కుటుంబాలకోసం సతమతం అవుతున్నారని అధ్యక్షుడు తెలిపారు. ఇస్లామిస్ట్‌గ్రూప్ అల్‌షబాబ్ పనే ఇదని దేశ అధ్యక్షుడు ప్రకటించారు. అయితే భారీ ఎత్తున జరిగిన ఈ మారణహోమానికి తమది బాధ్యత కాదని చెపుతోంది. ఇప్పటివరకూ ఎలాంటిప్రకటన కూడా విడుదలచేయలేదు. మొగాదిశులోని రద్దీకూడలిలో ఉన్న విద్యామంత్రిత్వశాఖ కార్యాలయం వద్ద జరిగింది. రెండో కారుబాంబు బాధితులను రక్షించేందుకు అంబులెన్సులు ఆప్రాంతానికి చేరుకోగానే మళ్లీపేలిందని అధ్యక్షుడు ప్రకటించారు. ఇదేవిధంగా ఇదే ప్రాంతంలో 2017లో అక్టోబరులోనే జరిగిన బాంబు పేలుడులో సుమారు 500 మంది చనిపోయారు. ట్రక్ బాంబు ఒకటి పేలింది.హోటల్ కె5 వద్ద జరిగిన ఈపేలుడులో అనేకమందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులసంఖ్య మరింతపెరిగే ప్రమాదం ఉందని మహ్మద్ తెలిపారు. తీవ్రగాయాల పాలయినవారికి తక్షణ వైద్యసాయం అందించేందుకు ఆదేశాలు జారీచేసామని, వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందన్నారు.

## హాలోవీన్ వేడుకల్లో విషాదం 151 మంది మృతి

**సియోల్, అక్టోబరు 30:** దక్షిణకొరియా రాజధాని సియోల్‌లో హాలోవీన్ వేడుకల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 151 మంది చనిపోయారు. ఉత్సాహంగా సాగిన సంబరాల్లో ఒక్కసారిగా విషాదం నెలకొంది. ఇటావోన్ ప్రాంతంలో ఇరుకైన వీధిగుండా వేలాదిమంది ముందుకువెళుతుండగా ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఇటావోన్ లీజర్‌లోని హామిల్టన్ హోటల్ సమీపంలోని లక్షలమంది వేడుకల్లో పాల్గొనగా దగ్గర్లోని ఓ బార్‌కు తమ అభిమాన సెలబ్రిటీ వచ్చాడని తెలుసుకని అంతా అటువైపు పరుగెత్తారు. ఇరుకైన వీధిలో వందలమంది వెళ్లడంతో తొక్కిసలాటజరిగి 151 మంది మృతిచెందగా మరో 150 మందికి గాయాలయ్యాయి. చనిపోయినవారిలో 19 మంది విదేశీయులు కూడా ఉన్నారు. సమాచారం అందిన వెంటనే 400 మంది ఎమర్జన్సీ సిబ్బంది 140 అంబులెన్స్‌లతో రంగంలోకి దిగారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రుల్లో సుమారు 50 మందికి గుండెపోటు వచ్చిందని వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు అగ్నిమాపక విభాగంచీఫ్ చోయ్‌సియోంగ్‌బియోమ్ మీడియాకు తెలిపారు. కరోనా నిబంధనలను సడలించడం వల్ల ప్రజలు ఒక్కసారిగాపెద్దసంఖ్యలో హాలోవీన్ ఉత్సవానికి హాజరయ్యారు. మృతులసంఖ్య మరింతపెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి కొన్ని విడియోలు బయటికి వచ్చాయి. ఓ విడియోలో ఓ ఇరుకైన రోడ్డుమీద కొందరు వ్యక్తులకు సిపిఆర్ చేస్తున్న దృశ్యాలు కనిపించాయి. మరో విడియోలో కుప్పలుగా పడి ఉన్న మనుషులను కొందరు ఎమెర్జన్సీ సిబ్బంది బయటకు లాగుతున్న దృశ్యాలున్నాయి. ఈ ఘటనపై దేశాధ్యక్షుడు యూన్ సుక్ ఎయోల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. గాయపడినవారికి మెరుగైన వైద్యసాయం అందించాలని అధికారులను ఆదేశించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ప్రథమ మహిళ జిల్‌బైడెన్, బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునక్‌లు ఈ సంఘటనపై తీవ్ర విచారం వ్యక్తంచేసారు. 2014లో ఒక పెద్దసైజు పడవమునిగి పోవడంతో 304 మంది చనిపోయారు. వీరంతా హైస్కూలు విద్యార్థులే.



## రోదసీ రంగంలో అంతర్జాతీయంగా పోటీ ఇస్తున్న భారత్

### మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** రోదసీలోకి ఉపగ్రహాలను విజయవంతంగా పంపించడంతో అంతర్జాతీయ వాణిజ్యవిపణి మార్కెట్‌లో భారత్ బలమైన పోటీదారుగా నిలిచిందని, గతంలో క్రయోజెనిక్ రాకెట్ టెక్నాలజీని అందించేందుకు ఇతర దేశాలు నిరాకరించాయని, భారతశాస్త్రవేత్తలు ఈ టెక్నాలజీని దేశంలోనే అభివృద్ధి చేయడంతో ఇపుడు విదేశీ ఉపగ్రహాలు కూడా ఇస్రో సాయంతో అంతరిక్షంలోకి వెళుతున్నాయని ప్రధానిమోడీ అన్నారు. నెలనెలా నిర్వహించే మన్‌కీబాత్‌లో ప్రధాని మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన పరిజ్ఞానంలో భారత్ విదేశాలకు గట్టిపోటీగా నిలుస్తోందని, మన శాస్త్రవేత్తల ప్రతిభకు ఇదొక నిదర్శనం అన్నారు. దశాబ్దాలపాటు మనదేశంపై అమెరికా మిసైల్ టెక్నాలజీ కంట్రోల్‌రెజిమ్ ఆంక్షలు ఉండేవని, దీపావళికి ముందు 36 సమాచార ఉపగ్రహాలను విజయవంతంగా ఇస్రో కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని, మరో 36 బ్రాడ్‌బాండ్ ఉపగ్రహాలను త్వరలోనే ప్రయోగిస్తోందని ఇస్రో కృషి ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు ఖ్యాతి నార్జించి పెట్టిందన్నారు. ఉప్రగహాలన కక్ష్యలోకి పంపించడం ద్వారా దేశవ్యాప్తంగా డిజిటల్ కనెక్టివిటీని మరింతపెంచుతుందని అన్నారు. మారుమూలప్రాంతాలుకూడా ఇపుడు దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సులువుగా అనుసంధానించ గలుగుతామన్నారు. దేశంలో యువతకోసం అంతరిక్షరంగం వచ్చిన తర్వాత విప్లవాత్మక మార్పు లు వచ్చాయన్నారు. దేశీయ పరిశ్రమలు, స్టార్టప్‌లు కొత్త ఆవిష్కరణలు, కొత్త సాంకేతికతలను తీసుకురాగలిగాయన్నారు. ఈనెల 14,15 తేదీల్లో మొత్తం 23ఐఐటిలు తమ ఆవిష్కరణలు, పరిశోధన ప్రాజెక్టులను ప్రదర్శించేందుకు మొదటిసారి ఒకే వేదికపైకి వచ్చాయన్నారు. హెల్త్‌కేర్, వ్యవసాయం, రోబోటిక్స్, సెమికండక్టర్లనుంచి 5జి కమ్యూనికేషన్లవరకూ 75కి పైగా అత్యుత్తమ ప్రాజెక్టులు ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఛాత్ పూజ ప్రాశస్త్యాని వివరించిన మోడీ సంస్కృతి విశ్వాసం, ప్రకృతితో ఎంత మమేకం అయి ఉన్నామో ఈ సూర్యారాధన సంప్రదాయం రుజువు చేస్తుందన్నారు. ఆ రవి అనుగ్రహం వల్లనే నేడు సౌరశక్తినుంచి విద్యుత్ ఉత్పత్తిచేసే అతిపెద్ద దేశాల్లో ఒకటిగా మారామన్నారు. తమిళనాడులోని కాంచీపురంలో ప్రధానమంత్రి కుసుమ్ యోజన పథకంతో లబ్ధిపొంది తన పొలంలో సోలార్‌పంప్‌సెట్ ఏర్పాటు చేసుకున్న రైతును ప్రస్తావించారు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లో ఒకరైతు సోలార్‌పంపును కూడా ఏర్పాటు చేసుకున్నాడని నేడు సోలార్ విద్యుత్ పరిశ్రమలతోరైతులు అనుసంధానం కాగలుగుతున్నారన్నారు. గుజరాత్‌లోని మోఢేరా దేశంలోనే మొట్టమొదటి సోలార్‌గ్రామం అని అన్నారు. బెంగళూరు వాసి సురేష్ 20 ఏళ్లక్రితం నాటికి మొక్కలు ఇపుడు 40 అడుగుల పొడవుగా చెట్లు అయ్యాయన్నారు. సహకర్‌నగర్‌లో బస్‌షెల్టర్ కూడా నిర్మించాడని భాష సంస్కృతిని ప్రోత్సహించేందుకు ప్రజలకు కన్నడంలో రాసిన ఇత్తడి పలకలను అందించాడన్నారు. కోయంబత్తూరులోని అనైకట్టిలో గిరిజన మహిళలు 10వేల పర్యావరణ అనుకూలమైన టెర్రకోట టీకప్పులను ఎగుమతిచేయడానికిరూపొందించామన్నారు. త్రిపురలోని కొన్ని గ్రామాలు బయో విలేజ్2 స్థాయికి చేరాయన్నారు.సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ జయంతి సందర్భంగా ఈనెల 31వ తేదీ జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే వచ్చే 15వ తేదీన బిర్సా ముండా జయంతి సందర్భంగా మోడీ ఆయనకు నివాళులు అర్పించారు. ఇదేనెలలో బ్రిటిష్ పాలకులు గిరిజనులను ఊచకోతకోసిన గుజరాత్; రాజస్థాన్ సరిహద్దుల్లోని మాన్‌గర్‌లో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. 1913లో జరిగిన గిరిజన ఉద్యమానికి గోవింద్ గురూజీ నాయకత్వం వహించారని, అమరవీరులందరికీ గోవింద్ గురూజీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. అలాగే నవంబరు 8వ తేదీ జరిగే గురు పూరబ్ సందర్భంగా గురునానక్‌దేవ్‌కు నివాళు లర్పించారు. తన జీవితం మొత్తం మానవాళి కోసం వెలుగులు నింపారని ప్రధాని అన్నారు. దశాబ్దాల నిరీక్షణ తర్వాతనే కర్తార్‌పూర్‌సాహిబ్ కారిడార్ అభివృద్ధినిచూసామని అంటూ కార్తీక పూర్ణిమ పండుగల సందర్భంగా దేశప్రజలందరికీ మన్‌కీబాత్‌లో మోడీ తన శుభాకాంక్షలను తెలియజేసారు.

## 15 ప్రపంచదేశాల్లో కీలకపదవుల్లో భారతసంతతి నేతలే



**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ప్రపంచదేశాల్లో భారతీయ సంతతికి చెందిన వ్యక్తులు, ప్రముఖులు పలువురు కీలకపదవుల్లో ఉన్నారు. మొత్తం 15 దేశాల్లో భారతీయ మూలాలున్నవారే ప్రధానమంత్రులు ఇతర కీలకపదవుల్లో ఉన్నారు. అమెరికాలో ప్రవాసభారతీయుల కోసం పనిచేస్తున్న ఒక సంస్థ ఆసక్తికరమైన సర్వేచేసింది. భారత సంతతినేతల జాబితాను వెల్లడించింది. 15 దేశాల్లో 200 మందివరకూ భారత సంతతినేతలున్నతస్థాయి పదవుల్లో ఉన్నారని పేర్కొంది. వీరిలో ఆరుగురు దేశాధినేతలు అని తెలిపింది. బ్రిటన్ ప్రధానిగా రిషి సునక్, గయానా అధ్యక్షుడుగా వమ్మద్ ఇర్ఫాన్ ఆలీ, పోర్చుగల్‌ప్రధానిగా ఆంటోనియో కోస్టా, మారిషస్ ప్రధానిగా ప్రవింద జగన్నాథ్, మారిషస్ అధ్యక్షుడుగా పృథ్వీరాజ్ సింగ్ రూపన్, సురినామ్ అధ్యక్షుడుగా చంద్రికా ప్రసాద్ శాంటోకి వంటివారు భారతీయ మూలాలున్న నాయకులేనని వెల్లడి అయింది. ఇక డిప్యూటీ నేతలుగా అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, గయానా ఉపాధ్యక్షుడు భరత్ జగ్‌దేవ్, ఐర్లాండ్ ఉపాధ్యక్షుడుగా లియో వరాద్కర్‌లను వెల్లడించింది. వీరేకాకుండా 55 మంది భారత సంతతినేతలు కేబినెట్ మంత్రులుగాను 63 మంది ఎంపిలుగాను సేవలందిస్తున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ రాయబారులుగా పదిమంది, ఇద్దరు కాన్సులేట్ జనరళ్లుగా వ్యవహరిస్తున్నారని వెల్లడించింది. అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లోను భారత సంతతి నేతలు ప్రముఖులుగా ఉన్నారు. రాజకీయాల సంగతి అటుంచితే ప్రపంచ వ్యాప్తంగా ఒక్క అమెరికాలోనే 112 మంది భారతీయ మూలాలున్నవారు వివిధ రంగాల్లో పదవులు చేపట్టారు. ఇక మారిషస్, ఫిజి, సింగపూర్, సురినామ్‌దేశాల్లో చీఫ్‌జస్టిస్‌లు భారత సంతతివారే. అమెరికాలోని పలు సర్క్యూట్ కోర్టుల్లోను భారత సంతతి వ్యక్తులు జడ్జిలుగా నియమితులయ్యారు. అంతేకాదు ఫిజి, గయానా, సింగపూర్, మారిషస్ దేశాలు కేంద్రీయ బ్యాంకుల అధిపతులుగా భారత సంతతివారే సేవలందిస్తున్నారు.

## ప్రపంచదేశాల్లో 63.57 కోట్లకు చేరిన కరోనా కేసులు

### 65.93 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూనే ఉన్నాయి.ఆదివారం నాటికి మొత్తం అన్ని దేశాల్లోను కలిపి 63.57 కోట్ల మందికి కరోనాసోకినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. వారిలో 65.93 లక్షలమంది



చనిపోయారు. మరో 36,235 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.44 కోట్ల కుపైగా నమోదుకాగామరో 1.43 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.43 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.42 లక్షల మంది చనిపోయారు. మరో 7713 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.69 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 54.06 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతు న్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.77 కోట్లకుపైగా కరోనా కేసులునమోదు కాగా వారిలో 15.52 లక్షలమంది చనిపోయారు. మరో 7828 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.32 కోట్లకుపైగా నమో దుకాగా మరో 29.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తు న్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.36 కోట్లకుపైగా నమోదుకాగా మో 14.87 లక్షలమంది చనిపోయారు. 9543 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.71కోట్ల కుపైగా నమోదుకాగా మరో 49.55 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.32 లక్షలమంది ఇప్పటివరకూ చనిపోయారు. మరో 10,148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో3,32,729 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా మరో 2,57,850 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్ల కుపైగా ఉన్నాయి.మరో 4.10 లక్షల మంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనా సోకి వారిలో 21,563 మందిచనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,46,574 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉన్నట్లు తేలింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1601, ఐదుగురు మృతి

**దేశంలో మొత్తం బాధితులు 4,46,52,266**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1601 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,52,266కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,04,933మంది కోలుకోగా 18,317మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెం దినవారి సంఖ్య 5,29,016కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి (రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,31,458కి చేరగా,79,81,541 మంది వరకు కోలుకున్నారు.1,48,385మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,21,525కి చేరింది.అందులో 67,46,763మంది కోలుకున్నారు. 71,378 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,726కి చేరింది. అందులో 40,26,446మంది కోలు కున్నారు. 40,298మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,91,733కి చేరింది. అందులో 35,51,787 మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

## ఒకే ఇంటిపేరుతో 178 మంది..

## టోక్యోలో ఒక్కటయిన మొత్తం సభ్యులు



**టోక్యో,అక్టోబరు 30:** ఇంటిపేరు, వ్యక్తులకు ఒకేపేరు ఉన్న వ్యక్తులు ప్రపంచంలో చాలామంది ఉన్నా వీరంతా ఒకేసారి కలుసుకుంటే ఆ థ్రిల్ వేరుగా ఉంటుంది.ఊహించడానికి కూడా కష్టమే. అయితేఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసారు కొందరు. జపాన్‌రాజధాని టోక్యోలో ఈ సంఘటన జరగింది. ఇంటిపేరు ఉన్నవారు ఒకేచోట సమావేశమై ప్రపంచరికార్డును సొంతంచేసుకోవడం మరో చెప్పుకోదగ్గ విశేషం. వ్యక్తిగత పేరు ఇంటిపేరు ఒకటే ఉండే వ్యక్తులు అనేకమంది ఉంటారు. మొత్తం 178 మంది పేర్లన్నీ హిరోకాజు తనకా కావడం విశేషం.షిబుయా వార్డులో తనకా హిరోకాజు అసోసియేషన్ చేపట్టిన ప్రయత్నం విజయవంతం కావడంతో 2005లో మార్తా స్టీవర్ట్ అనే పేరున్న 164 మంది వ్యక్తులు సృష్టించిన రికార్డు కనుమరుగయ్యింది. అదేపేరుతో ప్రసిద్ధ అమెరికన్ వ్యాపారవేత్త వీరందరినీ ఒకే చోటుకు అప్పట్లో తెచ్చారు. టోక్యోలో సమావేశం అయిన హిరోకాజు తనకాలో మూడునుంచి 80 మధ్యవయసు కలవారు అనేక నేపథ్యాలు, వృత్తుల నుంచి వచ్చారు. వియత్నాంనుంచి కూడా రావడం మరోవిశేషం. ధృవీకరణ నిబంధనల ప్రకారం ఒకేచోట చేరిన వీరంతా ఐదునిమిషాలు అదేప్రదేశంలో ఉండాలి. కాగా అసోసియేషన్‌ప్రతినిధి 53యేళ్ల హిరోకాజు తనకా మాట్లాడుతూ తాము మూడో ప్రయత్నంలో విజయం సాధించా మన్నారు. ఈ కార్యక్రమాన్ని 2011లో 71 మంది 2017లో 87 మంది వచ్చా రన్నారు. అసోసియేషన్ ప్రతినిధి తనకా 1994లో అదపేరు ఉన్న వ్యక్తుల కోసం సంస్థను స్థాపించారు. జపాన్‌ప్రొబేస్ బాల్‌జట్టు ఒసాకా కింటెట్సూ బఫేలోస్‌గా పిలిచే జపాన్‌ప్రొబేస్ బాల్‌జట్టుకు ఎంపికైన మదటి తనకా ఇతడు. ప్రస్తుతం ఈ మాజీ ఆటగాడు ఫీచర్ అనే మారుపేరుతో ఉన్న సమూహంలో సభ్యుడిగా ఉన్నాడు. సభ్యు లందరికీ ఒకేపేరు ఉండటం అత్యంత విచిత్రమైన అనుభూతి అని ఈ సంఘటన తనను లోతుగా కదిలించిందని అన్నాడు.



## మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ ఫోన్ హ్యాక్ చేయించిన పుతిన్

**లండన్, అక్టోబరు 30:** బ్రిటన్‌మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ వ్యక్తిగత ఫోన్‌ను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ హ్యాక్‌చేయించాడన్న వార్తలు కలకలం సృష్టించాయి. ట్రస్ బ్రిటన్ విదేశాంగమంత్రిగా ఉన్న సమయంలో ఆమెదగ్గర పనిచేసిన పుతిన్ ఏజెంట్లు ఫోన్ హాక్‌చేశారని డైలీమెయిల్ వార్తాపత్రిక సంచలన కథనం వెలుగులోకి తెచ్చింది. ఈ ఏజెంట్లు ట్రస్ సన్నిహిత మిత్రుడు క్వాసీ క్వార్టెంగ్‌తో చేసిన ప్రైవేటు సందేశాలతోపాటు అంతర్జాతీయ మిత్రదేశాలతో చర్చల్లో అత్యంత రహస్య వివరాలను తెలుసుకున్నారని పేర్కొంది. ఈ సందేశాలలో ఉక్రెయిన్‌లో యుద్ధం గురించి ఆయుధాల రవాణాకు సంబంధించిన వివరాలతో సహా వివిధ దేశాల విదేశాంగమంత్రులతో చర్చలు ఉన్నాయని తెలిపింది. దాదాపు ఒక సంవత్సరం పాటు ట్రస్ ఫోన్‌నుంచి ఈ సందేశాలను హ్యాక్‌చేసారని డైలీమెయిల్ తెలిపింది. కాగా విదేశీ చేతుల్లోకివెళ్లిన సందేశాల్లో జాన్సన్‌పై ట్రస్, క్వార్టెంగ్ చేసిన విమర్శలున్నాయి. ఇవి బ్లాక్‌మెయిల్ ప్రమాదానికి దారితీసిందని డైలీమెయిల్‌పేర్కొంది. ప్రధానమంత్రి పదవిచేపట్టే క్రమంలో కన్సర్వేటివ్‌పార్టీ నాయకత్వ ప్రచార సమయంలో ఈ హ్యాకింగ్ అంశం గుర్తించారని నివేదించింది. కాగాబ్రిటన్‌ప్రధాని అయిన 45 రోజుల్లో లిజ్‌ట్రస్ ఆ పదవినుంచి తప్పుకున్నారు. బ్రిటన్ నూతన ప్రధానిగా గతవారం రిషిసునక్ ఎన్నికయిన సంగతి తెలిసిందే.

## మరుగుజ్జు పెళ్లికి రావాలని ప్రధాని మోడీకి ఆహ్వానం




**షామ్లీ(యుపి), అక్టోబరు 30:** ఉత్తరప్రదేశ్‌లోని షామ్లీ జిల్లాకు చెందిన అజీమ్ మన్సూరి అనే వ్యక్తి తన వివాహానికి ప్రధాని నరేంద్ర మోడీ, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లను ఆహ్వానించాలనుకుంటున్నారు. ఇందులో విశేషం ఏముందంటే అజీమ్‌కు ఒక స్పెషాలిటీ ఉంది. ఆతని ఎత్తు 2.3 అడుగులు మాత్రమే. ఈ ఏడాది నవంబరులో తను పెళ్లిచేసుకుంటున్నాడు. తన పెళ్లిచేసుకోబోయే వధువు ఎత్తు మూడు అడుగులు కావడం విశేషం. తమ పెళ్లికి ప్రధానితోపాటు యుపి సిఎం హాజరుకావాలని అజీమ్‌కోరు కుంటున్నాడు. ఇందులో భాగంగా ఢిల్లీ వెళ్లి మోడీతోపాటు యోగి ఆదిత్య నాథ్‌ను కలిసి వివాహ ఆహ్వానపత్రిక అందిస్తానని అజీమ్ చెపుతున్నాడు. మరుగుజ్జు కావడంతో పెళ్లికూతురు కోసం తాను చాలా ఏళ్లుగా వెతికాడు. ఈ విషయంలో తనకు సాయం చేయాలని పలువురు రాజకీయ నాయకులను ప్రభుత్వ అధికారులను కూడా కలిసి విజ్ఞప్తి చేసాడు. తనకు పిల్లను చూసి పెట్టాలంటూ 2019లో యుపి మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్ కలిసాడు. ఐదో తరగతిలో చదువు ఆపేసిన మన్సూరికి చాలా ఏళ్ల పోరాటం తర్వాత హాపూర్ గ్రామంలో ఆతనికి వధువు దొరికింది. గత ఏడాది మార్చిలో మూడు అడుగుల పొడవున్న బుషారాను కలిసాడు. అదే ఏడాది ఏప్రిల్‌లో వీళ్ల నిశ్చితార్థం జరిగింది. అయితే బుషారా గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తర్వాతనే పెళ్లిచేసుకోవాలని జంట నిర్ణయించుకుంది. నవంబరు ఏడున వీరి పెళ్లి జరగనుంది. పెళ్లికి మన్సూరి ప్రత్యేకమైన షేర్వాని, త్రీపీస్ సూట్‌ను కుట్టించుకున్నాడు. చిన్నప్పుడు పాఠశాలలో తోటి విద్యార్థులనుంచి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న మన్సూరి ధైర్యంగా నిలిచాడు. షామ్లీ జిల్లాలో ఒక సౌందర్యసాధనాల దుకాణాన్ని నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మొత్తానికి సుదీర్ఘకాలం తర్వాత ఇపుడు ఒక ఇంటివాడు కాబోతున్నాడు. పెళ్లికి ప్రధాని, యుపిసిఎం వస్తారోలేదో వేచిచూడాల్సిందే.

## భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న 'ఎక్స్‌బిబి' కొవిడ్ వేరియంట్



**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** కొవిడ్‌కేసులు సింగపూర్‌లో భారీ స్థాయిలో పెరుగుదలకు మార్గం వేసిన ఒమిక్రాన్ ఉపవేరియంట్ ఎక్స్‌బిబి ఇతర అనుబంధ జాతుల వైరస్‌లో భారత్‌లోకూడా వేగంగా వృద్ధిచెందుతున్నట్లు పరిశీలనలో తేలింది. ఎక్స్‌బిబి, ఎక్స్‌బిబి3 వేరియంట్లు భారత్‌లోని తొమ్మిది రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్నట్లు సర్వేలు తేల్చాయి. వీటిలో తమిళనాడు అగ్రస్థానంలో ఉంది. వైరస్‌మార్పులను ట్రాకింగ్‌చేసే జిఐఎస్ఎయిడ్ డేటా ప్రనకారం ఈనెల 23వతరకూ భారత్‌లో 380 ఎక్స్‌బిబి కేసులు వెలుగులోకి వచ్చాయి తమిళనాడులో అత్యధికంగా ఎక్స్‌బిబి ఉప వేరియంట్‌ను గుర్తించారు. ఇక్కడ 175 కేసులు నమోదయ్యాయి. పశ్చిమబెంగాల్‌లో 103 కేసులను గుర్తించారు. మొదటి రాష్ట్రం పశ్చిమబెంగాల్‌లో ఆగస్టులో ఈ ప్రమాదకరమైన ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌ను గుర్తించారు. ఇతర రాష్ట్రాలు ఒడిశాలో 35, మహారాష్ట్రలో 21, ఢిల్లీలో 18, పుదుచ్చేరిలో 16, కర్ణాటకలో తొమ్మిది, గుజరాత్‌లో రెండు, రాజస్థాన్‌లో ఒకటి చొప్పున ఈ ఉప వేరియంట్‌లు వెలుగులోకి వచ్చాయి. ఈ 380 కేసుల్లో ఎక్స్‌బిబి.3 వేరియంట్ 68.42శాతం వేగంగా విస్తరిస్తోంది. ఎక్స్‌బిబి అన్ని వైరస్‌లకంటే అత్యధికంగా ఉన్నట్లు గణాంకాలుచెపుతున్నాయి. ఎక్స్‌బిబి.2 వేరియంట్ 15శాతం, ఎక్స్‌బిబి1 వేరియంట్ 2.63శాతం తీవ్రస్థాయిలో వ్యాపించినట్లు జిఐఎస్ఎయిడ్ సంస్థ గుర్తించింది. భారత్‌లో ఈ వేరియంట్ అంటే ఎక్స్‌బిబి వేరియంట్ ఆధిపత్యస్థాయిలో వ్యాపిస్తోందని మహారాష్ట్ర సార్స్ కోవ్2 జన్యుశ్రేణిని పరిశీలిస్తున్న డాక్టర్ రాజేష్ కార్యకార్టె తెలిపారు. ఒమిక్రాన్ వేరియంట్‌లలో ప్రపంచ వ్యాప్తంగా భారత్‌లో ఇప్పటివరకూ ఎక్స్‌బిబి, బిఎ2.10.1, బిఎ2.75 వంటి ఉప వేరియంట్లు ఉన్నాయి. భారత్‌లో ఇపుడు ఎక్స్‌బిబి3 మరింత వేగంగా విస్తరిస్తుందని ఆయన అంచనావేసారు. రోగనిరోధక కణాలనుసైతం తప్పించుకుని ముందుకు పోతుందని కూడా చెపుతున్నారు. ఇప్పటివరకూ ఎక్స్‌బిబి వేరియంట్‌ప్రధానంగా సింగపూర్, బంగ్లాదేశ్, భారత్ వంటి ఆసియాదేశాల్లోనే కనిపించింది. ఈ తీవ్రత మరో కొవిడ్‌వేవ్‌కు దారితీస్తుందన్న భయాందోళనలు కూడా ఉన్నాయి. ఎక్స్‌బిబి ఆస్ట్రేలియా, దక్షిణకొరియానుంచి కూడా విస్తరిస్తున్నట్లు అధ్యయనాల్లో తేలింది. ఎక్స్‌బిబికారణంగా ఆసియాలో అంటువ్యాధులుప్రబలే అవకాశం ఉందని కూడా గుర్తించారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ వివరాలప్రకారం ఎక్స్‌బిబి వేరియంట్ ప్రపంచంలో 1.3శాతంప్రాబల్యంతో ఉన్నట్లుతేలింది. 35 దేశాల్లో ఈ వేరియంట్‌ను గుర్తించినట్లు కూడా అంతర్జాతీయ సంస్థ ప్రకటించింది.



# దీని నుంచి కూడ నేను పాస్ అవుతా

## షాకింగ్ న్యూస్ చెప్పిన స్టార్‌బ్యూటీ సమంత...

సౌత్‌తోపాటు పాన్‌ఇండియా మార్కెట్‌లో కూడ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు తన సత్తా నిరూపించుకున్న సంగతి తెలిసిందే. ఆమెఇపుడు తాజాగా యశోద పాన్‌ఇండియా స్థాయిలో రిలీజ్ కాబోతోంది.. ఇదిలా ఉంటే సమంత తాజాగా పెట్టిన పోస్ట్ షాకింగ్‌గా మారింది.. ఇందులో సమంత కొన్నాళ్లుగా కండరాలకు సంబంధించి మాయో సైటిస్ అనే వ్యాధితో బాధపడుతున్నానని అయితే. ఇపుడే ఈ విషయాన్ని చెప్పకూడ దనుకున్నానని, కానీ దీని నుంచి తీసుకుంటున్న ట్రీట్మెంట్‌తో పూర్తిగా కోలుకోవటానికి మరి కొంత సమయం పడుతుందని వైద్యులు చెప్పారని, అందుకే ఇపుడే చెబుతున్నానని, అయితే దీని నుంచి కచ్చితంగా నేను కోలుకుంటానని డాక్టర్ చెప్పారని ఆమె పేర్కొంది. మానసికంగా అలాగే శారీరకంగా కూడ మంచి రోజులు ఉన్నాయి. చెడ్డరోజులు కూడ ఉన్నాయి.. కచ్చితంగా దీని నుంచి కూడ నేను పాస్ అవుతానని సమంత పేర్కొన్నారు.. దీంతో సామ్ నుంచి ఊహించని ఈ పోస్ట్ అభిమానుల్లో షాకింగ్‌గా మారింది.. ఆమె త్వరగా కోలుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.



**సమంత త్వరగా కోలుకోవాలి: మెగాస్టార్ చిరంజీవి**

స్టార్ హీరోయిన్ సమంత పోస్ట్‌కు మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. 'డియర్ సామ్.. కాలానుగుణంగా మన జీవితాల్లో సవాళ్లు వస్తాయి. బహుశా మన సొంత అంతర్గత శక్తిని కనుగొనటానికి వీలు కల్పిస్తుంది.. మీరు అంతకన్నా ఎక్కువ అంతర్గత బలంతో అద్భుతమైన అమ్మాయి నేను కచ్చితంగా అనుకుంటున్నాను.. మీరు ఈ సవాలును కూడ అధిగమిస్తారు. అతి త్వరలో మీ అందరికీ ధైర్యం మరియు కొనసాగాలని కోరుకుంటున్నాను. దేవుడు నీ తోడు ఉండు గాక.. అని అన్నారు.. సామ్ త్వరగా కోలుకోవాలని మరియు తన అద్భుతమైన నటనతో మళ్లీ తమ హృదయాలను గెలుచుకోవాలని ఫ్యాన్స్ అందరూ కోరుకుంటున్నారు.. కాగా సామ్ తదుపరి చిత్రం 'యశోద' నవంబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం విదితమే.



**ఎన్టీఆర్ ట్వీట్:** సమంత ట్వీట్‌కు టాలీవుడ్ యంగ్‌టైగర్ ఎన్టీఆర్ రీట్వీట్ చేశారు.. 'నువ్వు త్వరగా కోలుకోవాలి.. నీకు ఆ వ్యాధి నుంచి కోలుకునే శక్తిని దేవుడు అందించాలని కోరుకుంటున్నానని పోస్ట్‌చేశారు. ఎన్టీఆర్ చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

# రామ్ అల్లాడి దర్శకత్వంలో 'పేజెస్'

న్యూయార్క్ ప్రాంత వాసి అయిన చిత్ర దర్శకుడు రామ్ అల్లాడి అనేక అంతర్జాతీయ పురస్కారాలను, ప్రశంసలను అందుకున్నారు. ఇపుడు మహిళలు, స్వేచ్ఛపై ఆధారపడిన పేజెస్ అనే రాజకీయ నేపథ్య చిత్రంతో వస్తున్నారు. ఈసినిమా టీజర్ ఈ మధ్యే విడుదలైంది.. ఆసక్తికరంగా ఉండటంతో పాటు అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది.. పేజెస్ చిత్రాన్ని హిందీ, బెంగాలీ, కన్నడ, మలయాళ, తెలుగు, తమిళ, ఆంగ్ల భాషల్లో రూపొంది స్తున్నా రు.. ఫిమేల్ ఓరియెంటెడ్ చిత్రమిది. ఇందులో కల్పనా తివారీ ప్రధాన పాత్రలో నటించారు.. దర్శకుడు రామ్



అల్లాడి మాట్లాడారు. సామాజిక స్వేచ్ఛకు, వ్యక్తిగత స్వేచ్ఛకు మధ్య ఉన్న వ్యత్యాసరం మాచిత్రంలో మరో ప్రధ్యాన అంశం అన్నారు . స్వాతంత్ర్యానంతర పరిణామాల వల్ల ప్రభావితమైన ఒక రాజకీయ కుటుంబ నేపథ్యంలో సాగే సినిమా అన్నారు. ఢిల్లీ, భారత-పాకిస్థాన్ సరిహద్దు. బంగ్లాదేశ్ లోని నవఖాలి, తెలంగాణప్రాంతాల్లో ముడిపడిన కథ అన్నారు. రెండ దశాబ్దాల నా ప్రవాస భారతీయ జీవితం నన్ను కథ రాయటానికి ప్రభావితం చేసిందన్నారు.. ఇది పూర్తిస్థాయి కల్పిత కథ అని, ఈచిత్రంలో కల్పనా తివారీ తోఆపటు మరో ముగ్గురు మహిళలు ప్రధానపాత్రల్లో నటించారన్నారు. హైదరాబాద్, వరంగల్, పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు, కథ,స్క్రీన్‌ప్లే, ఛాయాగ్రహణం, సంగీతం ఈసినిమాలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

# 'అభిరామ్' నుంచి మెలోడీ సాంగ్



లెజెండరీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై యష్‌రాజ్, నాంది సినిమా ఫేమ్ నవిమి గాయక్ జంటగా రామకృష్ణార్జున్ దర్శకత్వంలో జింకా శ్రీనివాసులు నిర్మించిన చిత్రం అభిరామ్.. ఈచిత్రం నుంచి విడుదలైన సైదులో సైదులా పాట ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది.. ఈచిత్రంలో పాటలు టిప్స్‌ద్వారా విడుదల అవుతున్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైందీ చిత్రం.. ఈసందర్భంగా ఈచిత్రం నుంచి చాల్లే చాల్లే.. లిరికల్ సాంగ్‌ను దర్శకుడు శివ నిర్వాణ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు. ఈచిత్రం నుంచి ఇలాంటి మెలోడీ సాంగ్‌ను చూడటం జరిగిందన్నారు. ఈ పాటను వింటుంటే ఇంకా వినాలనిపిస్తోందన్నారు. మీనాక్షి భుజంగ్ మ్యూజిక్ బాగుందన్నారు. విజువల్స్ కూడ ఆకట్టుకున్నాయన్నారు. హీరో, హీరోయిన్లు చాలా బాగా చేశారన్నారు. ఈచిత్రం పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత జింకా శ్రీనివాసులు మాట్లాడుతూ ఈచిత్రంలోహీరో హీరోయిన్లు పోటీపడి నటించారన్నారు. లవ్, యాక్షన్ కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్ కలయికతో ఒక వినూత్నమైన కథాంశంతో తెరకెక్కుతోందన్నారు. త్వరలో



న్యూ ఈవెంట్ లుక్
ఫరియా అబ్దుల్లా

# 'బేడియా' నుంచి తుంకేశ్వరి.. పాట

బాలీవుడ్ యంగ్ స్టారన వరుణ్‌ధావన్,కృతిసనన్ జంటగా నటిస్తున్న సినిమా బేడియా.. ఈచిత్రాన్ని తొలి క్రియేచర్ కామెడీ మూవీగా దర్శకుడు అమర్ కౌశిక్ తెరకెక్కిస్తున్నారు. జియో స్టూడియోస్ సమర్పణలో మ్యాడాక్ ఫిలింస్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. దినేష్ విజాన్ నిర్మాత.. హిందీతోపాటు తెలుగులో తోడేలు టైటిల్‌తో నవంబర్ 25న విడుదల చేయనున్నారు. తాజాగా బేడియా నుంచి తుంకేశ్వరి అనే పాటను విడుదల చేశారు. డాన్స్ నెంబర్‌గా కంపోజ్ చేసిన ఈపాట ఫిల్మ్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది.. తుంకేశ్వరి పాటలో వరుణ్ కృతి డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.. ఈ పాటలో స్టార్ హీరోయిన్ శ్రద్ధాకపూర్ చేసిన స్పెషల్ అప్పియరెన్స్ అసలైన హైలెట్‌గా నిలిచింది. సచిన్ జిగర్ స్వరపరిచారు.. ఈ పాటను తెలుగులో కార్తీక్, అనూష మణి పాడారు. వరుణ్ ధావన్ మాట్లాడుతూ, ఫ్లోర్ అదిరిపోయేలా డాన్స్ నెంబర్ అన్నారు థియేటర్‌లో



ఆడియెన్స్ ఈపాటకు స్టెప్పులేస్తారని అన్నారు. ఈపాటలో పెర్ఫార్మ్ చేయటాన్ని ఎంజాయ్ చేశానని, క్యాచీ లిరిక్స్, మంచి ట్యూన్‌తో ఈ పాట మీకు బాగా నచ్చుతుందన్నారు. కృతిసనన్ మాట్లాడుతూ, వరుణ్ దావన్ సరసన ఇలాంటి పాటలో కన్పించి చాలా రోజులవుతుందన్నారు. ఈ పాట షూటింగ్ టైమ్‌ను ఎంజాయ్ చేశామన్నారు. ఇదొక మంచి ఎక్స్‌పీరియన్స్ అని తెలిపారు. ఈ ఏడాది నవంబర్ 25న పాన్ ఇండియా స్థాయిలో హిందీ, తెలుగు , తమిళ భాషల్లో విడుదల కానుంది.. త్రీడీఫార్మాట్‌లో కూడ ఈసినిమా రిలీజ్ కానుండటం విశేషం

# వేడుకగా తిమ్మాపూర్ గ్రామం దత్తత కార్యక్రమం

సక్సెస్‌ఫుల్ నిర్మాత అభిషేక్ అగర్వాల్... మంచిహిట్ సినిమాలను అందించటమే కాకుండా సామాజిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో కూడ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.. తాజాగా మరో అడుగు ముందుకు వేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామాన్ని ఆయన దత్తత తీసుకున్నారు.. అభిషేక్ అగర్వాల్ , ఆయన కుటుంబం చంద్ర కళ ఫౌండేషన్ స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారు.. తన తండ్రి తేజ్ నారాయణ్ అగర్వాల్ 60వ పుట్టినరోజు,దివంగత అమ్మమ్మ చంద్రకళ 90వ జయంతి సందర్భంగా తిమ్మాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్నారు.. చంద్రకళ ఫౌండేషన్ 3వ సార్థక్ దివస్‌ను హైదరాబాద్‌లోని జెఆర్సీ కన్వెన్షన్‌లో ఘనంగా



నిర్వహించారు. అభిషేక్ అగర్వాల్, తేజ్ నారాయణ్ అగర్వాల్, అనుపమ్ ఖేర్, వివేక్ అగ్నిహోత్రి, పల్లవి జోషి, పివి సింధు, ఉత్తరప్రదేశ్ మంత్రి నందగోపాల్, కావ్యరెడ్డి, స్నేహలతా అగర్వాల్, విశాంత్ అగర్వాల్, అర్చన అగర్వాల్, సోనమ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.. తిమ్మాపూర్ విలేజ్ మైల్‌స్టోన్‌ను ఆవిష్కరించారు.. తిమ్మాపూర్ గ్రామ విద్యార్థులు కూడ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. అనుపమ్‌ఖేర్ మాట్లాడుతూ, అభిషేక్ అగర్వాల్ కుటుంబం ఒక గొప్ప పనికి శ్రీకారం చుట్టిందనాౖరు. అభిషేక్ అగర్వాల్ తండ్రి పుట్టినరోజున గ్రామాన్ని దత్తత తీసుకోవటం మరింత ఆనందకరమైన విషయం అన్నారు. గొప్ప పనులు చేసేవారికి అందరి ఆశీస్సులు ఉంటాయన్నారు.. అభిషేక్ అగర్వాల్ వెంట మేం ఉంటామన్నారు.. తిమ్మాపూర్ లో మళ్లీ కలుస్తాం అన్నారు. కార్యక్రమంలో పివి సింధు, పల్లవి జోషి, వివేక్ అగ్నిహోత్రి, శ్రీమతి కావ్యరెడ్డి, యుపి మంత్రి నందగోపాల్, కాశీ సుధీర్ తదితరులు మాట్లాఆరు.

# లండన్‌లో సూపర్‌స్టార్ ఫ్యామిలీ



సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఫ్యామిలీ తాజాగా లండన్‌లో హాలిడే ను ఎంజాయ్ చేస్తున్నారు.. తన ప్రియమైన భార్య నమ్రత, పిల్లలతో ఆనందంగా ఉన్న సందర్భాలకు సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇందులో సూపర్‌స్టార్ మహేష్ బాబు చాలా అద్భుతంగా కన్పిస్తు న్నారు. నమ్రత శిరోద్కర్ తన ఇన్‌స్టా ప్రొఫైల్‌కి తన భర్త, పిల్లలు, స్నేహి తులతో కలిసి ఫోజు లిచ్చిన మరో సెల్ఫీని షేర్ చేశారామె.. క్షణాల్లో ఇవి వైరల్‌గా మారాయి.. మహేష్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు. ఇదిలా ఉంటే మహేష్ బాబు తదుపరి ప్రాజెక్టు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఎస్ఎస్ఎంబి 28లో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం తదుపరి షెడ్యూల్ నవంబర్ మొదటి వారం నుంచి ప్రారంభం కానుంది.

# మీ మనస్సులో ఉండిపోయే సినిమా

## 'అనుకోని ప్రయాణం' సక్సెస్‌మీట్‌లో రాజేంద్రప్రసాద్

నటకిరీటి' రాజేంద్రప్రసాద్, నరసింహరాజు, ప్రధానపాత్రల్లో ఆపిల్ క్రియేషన్స్ బ్యానర్‌పై డాక్టర్ జగన్‌మోహన్ డి.వై నిర్మాతగా వెంకటేష్ పెదిరెడ్ల దర్శకత్వంలో రూపొందిన చిత్రం అనుకోని ప్రయాణం.. బెక్కం వేణుగోపాల్ సమర్పణలో అక్టోబర్ 28న థియేటర్లలో ఈచిత్రం విడుదలై హిట్ అందుకుంది.. ఈచిత్రానికి అన్నివర్గాలనుంచి అపూర్ణ ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో



యూనిట్ సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఒక మంచి సినిమా వస్తే తెలుగు ప్రేక్షకులు ఎంత గొప్పగా ఆదరిస్తారో అనుకోని ప్రయాణం మరోసారి రుజువు చేసిందన్నారు. ఇంత అద్భుతమైన టాక్ రావటానికి కారణమైన ప్రేక్షకులకు హృదయపూర్వక సమస్కారాలు అని అనాౖను. ప్రతి ఒక్కరూ పాజిటివ్ రివ్యూలు ఇచ్చార్నారు. ఇలాంటి సినిమాలు అరుదుగా వస్తుంటాయన్నారు.. ఈచిత్రం చూశాక ప్రేక్షకులు గొప్ప ఫీలింగ్‌ను ఇంటివరకూ తీసు కెళ్తున్నారన్నారు. ఈ ఫీలింగ్ పక్కవారితో పంచుకుంటే మంచి సినిమా తీయటానికి మేం పడిన తపనకు తగిన ఫలితం దక్కినట్టు అవుతుందన్నారు. శివ గుర్తుండిపోయే పాటలు చేశారన్నారు. సినిమా చూసిన ప్రేక్షకులు స్పందించిన తీరును మర్చిపోలేనన్నారు.. ఈసినిమాను మిగతా భాషల్లో కూడ డబ్‌చేసి అందిస్తామన్నారు. మీ మనస్సులో ఉండిపోయే సినిమా అన్నారు ఈసినిమాను మరింత ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో దర్శకుడు వెంకటేష్ పెదిరెడ్ల, నిర్మాత డాక్టర్ జగన్‌మోహన్ డి.వై తదితరులు మాట్లాడారు.

# గ్రాండ్‌గా 'రూమ్' ఫస్ట్‌లుక్ రిలీజ్




అశ్విన్, రమష్.కె సమర్పనలో పద్మావతి పిక్చర్స్ పతాకంపై అభిషేక్ వర్మ, మనోచిత్ర జంటగా పద్మమగన్ దర్శకత్వంలో వి.ఎస్.సుబ్బారావు నిర్మించిన చిత్రం రూమ్.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఫిలిం ఛాంబర్‌లో విడుదల చేశారు. ముఖ్య అతిథులుగా ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, నటుడు బెనర్జీ, నిర్మాత రామ్‌రాజ్ చేతులమీదుగా రూమ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వీరితోపాటు యూనిట్ సభుయలు పాల్గొన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ , గ్యాంగ్‌లీడర్ వంటి ఎన్నో పెద్ద సినిమాల డిస్ట్రిబ్యూషన్ చేసిన సుబ్బారావు అఖండ కూడ పెద్ద విజయం సాధిస్తుందని నమ్మి డిస్ట్రిబ్యూషన్ చేశారని, అటువంటి వ్యక్తి రూమ్ సినిమాను నిర్మిస్తున్నారన్నారు. నిర్మాత రామరాజుగారి అబ్బాయి అభిషేక్ వర్మ హీరోగా నటించాడని అన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈచిత్రం హిట్ అవ్వాలన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత సుబ్బారావు, నిర్మాత రామరాజ్, నటుడు బెనర్జీ, దర్శకుడు పద్మ మగన్, హీరోయిన్ మనోచిత్ర, హీరో అభిషేక్ వర్మ, సహనిర్మాత అశ్విన్, సంగీత దర్శకుడు వినోద్ యాజమాన్య, చీఫ్‌గెస్ట్ దర్శకుడు కన్మణి మాట్లాడారు.

# ఆడియెన్స్‌కు నచ్చేలా ఉంటుంది

## -'లైక్, షేర్ సబ్‌స్క్రైబ్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనిట్

ప్రామిసింగ్ హీరో సంతోష్ శోభన్, దర్శకుడు మేర్లపాక గాంధీ తాజా చిత్రం లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్.. వెంకట్ బోయనపల్లి , నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి అముక్త క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో సంతోష్ శోభన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. నవంబర్ 4న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు..నాచురల్‌స్టార్ నాని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకులు మారుతి , నందిని రెడ్డి పాల్గొన్నారు.. నాని మాట్లాడుతూ, సంతోష్ శోభన్ చాలా పరిణితితో నటించాడని




అన్నారు. అపుడే దర్శకునితో చెప్పానని సంతోష్‌లో నన్ను చూసుకున్నాన అని అన్నారు. మేమిద్దరం ఇంద్రగంటి స్కూల్ నుంచే వచ్చామన్నారు. సంతోష్ చాలా సినిమాలు చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రంతో వరుసగా విజయాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రముఖ దర్శకుడు మారుతి మాట్లాడుతూ, గాంధీ టైమింగ్ నాకు చాలా ఇష్టం అన్నారు. సంతోష్ శోభన్ నానిని గురువులా భావింఇచ మంచి నటుడిగా ఎదగటం ఆనందంగా ఉందన్నారు. నా కెరీర్‌లో బెస్ట్ ఇచ్చిన నాని గారు ఇక్కడికి రావటం చాలా హ్యాపీగా ఉందన్నారు. ఆయనతో మళ్లీ కలిసి పనిచేయాలన్నారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ, నానిగారు ఇచ్చిన కాంప్లిమెంట్ మర్చిపోలేనిదని అన్నారు. అందరూ ఈసినిమాను చూసి ఎంజాయ్ చేయాలన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మేర్లపాక గాంధీ, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, సీనియర్ నటుడు బ్రహ్మాజీ, సుదర్శన్, నందిని రెడ్డి , ప్రవీణ్ లక్కరాజు తదితరులు మాట్లాడారు.

31-10Pg7exHMNWJQE:Layout 1 10/31/22 12:18 AM Page 1



# సీమ మీదుగా 130 కి.మీల వేగంతో మరో 17 రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్ మీదుగాముఖ్యమైన మరో 17 ఎక్స్‌ప్రెస్ రైళ్లను గంటకు 130 కి.మీ వేగంతో గడిపేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతో తిరిగే పలు రైళ్లను, 140 కిలోమీటర్ల వేగంతో తిరిగే సామర్థ్యాన్ని కలిగిన డబ్ల్యూఎపి-7 విద్యుత్ రైలింజన్లను రాబోయే రోజుల్లోరానున్న రైళ్లకు తగువిధంగా వినియోగించుకునేందుకు తగినన్న విద్యుత్ రైలింజన్లను సిద్ధంగా ఉంచడంతోపాటు, అర్హులైన, సమర్థులైన లోకో క్రూ సిబ్బందిని అందుబాటులో ఉండాల్సిందిగా సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. న్యూఢిల్లీ-బెంగుళూరు-న్యూఢిల్లీల మధ్య తిరిగే నెంబర్ 12628/27 కర్ణాటక డైలీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను వాడి-గుంతకల్లు6వాడిల మధ్య గంటకు 130 కిలోమీటర్ల వేగంతో నడపాలని నిర్ణయించారు. బెంగుళూరు-హాజరత్ నిజాముద్దీన్-బెంగుళూరుల మధ్యతిరిగే నెంబర్ 22691/92 రాజధాని డైలీసూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను సికింద్రాబాద్- గుంతకల్లు- సికింద్రాబాద్‌ల మధ్య, నాందేడ్- బెం గుళూరు- నాందేడ్‌ల మధ్య తిరిగే నెంబర్ 16593/94 నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను చిత్తాపూర్- గుంతకల్లు- చిత్తాపూర్‌ల మధ్య, యశ్వంతపూర్- ఢిల్లీసరాయ్ రోహిళ్ల-యశ్వంతపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12213/14 దూరంతో వీక్లి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వాడి-గుంతకల్లు-రేణిగుంట-గుంతకల్లుల మధ్య, టాటా-యశ్వంత పూర్- టాటాల మధ్య తిరిగే 18111/12 టాటానగర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను చిత్తాపూర్-పడమటి గుంతకల్లు-చిత్తాపూర్‌ల మధ్య, జైపూర్-యశ్వంతపూర్- జైపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 82654/53 సువిధ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వాడి-గుంతకల్లు-వాడిల మధ్య, అమ్మదాబాద్-చెన్నై-అహ్మదాబాద్‌లమధ్య తిరిగే నెంబర్ 22920/19 హంసఫర్ వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌రైళ్లను వాడి-గుంతకల్లు- రేణిగుంట-గుంతకల్లు-వాడీల మధ్య, అహ్మదా బాద్- చెన్నై-అహ్మదా బాద్‌లమధ్య తిరిగే నెంబర్ 20954/53 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వాడి-గుంతకల్లు-రేణిగుంట-వాడిల మధ్య, ఏక్తా నగర్-చెన్నై-ఏక్తానగర్‌ల మధ్యతిరిగే నెంబర్ 20920/19 కవాడియావీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వాడి-గుంతకల్లు- రేణిగుంట- గుంతకల్లు-వాడీల మీదుగా, ముంబై-తిరువనంతపురం- ముంబైల మధ్య తిరిగే నెంబర్ 16331/32 త్రివేంద్రం వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వాడి-గుంతకల్లు- వాడీల మధ్య ఎగోరఖ్‌పూర్- యశ్వంతపూర్- గోరఖ్‌పూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 22533/34 గోరఖ్‌పూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌రైళ్లను సికింద్రాబాద్- గుంతకల్లు-సికింద్రాబాద్‌లమధ్య, అహ్మదాబాద్- యశ్వంతపూర్-అహ్మదాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 16501/02 అహ్మదాబాద్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వాడి-గుంతకల్లు-వాడిల మధ్య, తిరు పతి- జమ్ముతావి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 22705/06 హంసఫర్ వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను సికింద్రాబాద్- రాయచూర్- గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు-రాయచూర్-సికింద్రాబాద్‌ల మధ్య, ముంబై ఎల్‌టిటి- చెన్నై-ముంబై ఎల్‌టిటిల మధ్య తిరిగే నెంబర్ 22170/80 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వాడి-గుంతకల్లు- వాడిల మధ్య కడప-విశాఖ పట్నం- కడపల మధ్య తిరిగే నెంబర్ 17487/88 తిరుమల డైలీఎక్స్‌ప్రెస్ రైళ్లను కడప-తిరుపతి- కడపల మధ్య, కాచిగూడ-మంగళూరు-కాచిగూ డలమధ్య తిరిగే నెంబర్ 12789/90 మంగళూరు బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను గుత్తి-రేణిగుంట-గుత్తిల మధ్య, తిరుపతి-హాజరత్ నిజాముద్దీన్-తిరుపతిల మధ్య తిరగే నెంబర్ 12707/08 ఎపి సంపర్క్ క్రాంతి ట్రైవీక్లీ సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైళ్లను డోన్-కడప- రేణిగుంట-కడప- డోన్‌ల మధ్య 130 కి.మీ వేగంతో రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.



వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చక స్వాములు

## వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య కల్యాణం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ప్రతినెలా షష్టి రోజున నిర్వహించే శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం కార్తీక శుద్ధ షష్టి సందర్భంగా ఆలయంలో విశేష భక్తుల నడుమ ఆదివారం నిర్వహించడమైనది. అలాగే ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నిత్యం స్వామి అమ్మవార్లను ఊయలలో ఉంచి అర్చకులు ఊంజలసేవ చేస్తుండగా, భక్తులు స్వామి అమ్మవార్ల చుట్టూ వున్న సహస్ర దీపాలను వెలిగించారు. నిత్యం సహస్ర లింగాలను అర్చక స్వాములు తయారు చేసి, లింగాకారములో అలంకరించి సహస్ర లింగార్చన పూజలు, నిత్య ఆర్జిత సేవలైన ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవావరణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం మరియు ఇతర సేవలు నిర్వహించడమైనది. కార్తీకమాసంలో నిత్యము నిర్వహించే ఈ ప్రత్యేక పూజలను కార్తీక మాసాంతము వరకు నిర్వహిస్తారని ఆలయ ఇవో దర్బముళ్ల భ్రమరాంభ తెలిపారు. ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ అధికముగానే ఉన్నది.

# సాధారణ కార్యకర్తలకు సైతం ఉన్నత పదవులు

### మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న అసాధారణ నిర్ణయంతో సాధారణ కార్యకర్తలకు సైతం ఉన్నత పదవులు లభిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని కస్తూరిదేవిగార్డెన్‌లో నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నెల్లూరు వ్యవసాయ మార్కె టింగ్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమం- అభినందన సభకు మంత్రి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా కాకాణి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న అసాధారణ నిర్ణయంతో సాధారణ కార్యకర్తలకు సైతం ఉన్నత పదవులు లభిస్తున్నా యన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా సమాన అవ కాశాలు కల్పిస్తున్నామన్నారు. అలాగే పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు వుంటుందని చెప్పడానికి నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నియామకమే నిదర్శనమ న్నారు. పార్టీజెండా మోసిన ప్రతి ఒక్కరికీ తామం తా అండగా వుంటామన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి తనతో కలిసి అడుగులు వేసిన ప్రతి కార్యకర్త, నాయకులకు గౌరవించుకోవాల్సిన ఎంతైనా వుందన్నారు. ఆ లక్ష్యంతో పనిచేసే శాసనసభ్యులలో ప్రధానంగా నెల్లూరురూరల్ ఎమ్మెల్యే నిలుస్తారన్నారు. నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అభివృద్ధికి కృషిచేస్తానని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**కార్యకర్తల కళ్ళలో వెలుగులు నింపడమే లక్ష్యం: రూరల్ ఎమ్మెల్యే:** కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ నన్ను నమ్మినా వెంట ప్రయాణించే ప్రతి కార్యకర్త..నాయకుల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం రాజకీయపోరాటాన్ని కొనసాగిస్తానన్నారు. రాజకీయాలలో తన కోసం పార్టీజెండా మోపిన .తన కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఎప్పుడూ తనవద్ద స్దానం వుంటుందన్న ఆయన కార్యకర్తల కళ్ళల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నానన్నారు. బీసీలకు నెల్లూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పదవి లభించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ సందర్బంగా నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన కూకటి హరిబాబు యాదవ్, వైస్‌చైర్మన్ గుండాల మధుసూధన్‌రెడ్డి, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యేలు వారిని ఘనంగా సత్కరించారు. కాగా ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, విజయాడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దుర్గమ్మ ఆలయం వద్ద క్యూలైన్లలో భక్తుల రద్దీ

## బాబు ట్యాక్స్, పప్పు ట్యాక్స్ పేరుతో అచ్చంనాయుడు వసూలు

### రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



**ప్రభాతవార్త, విశాఖపట్నం:** తెలుగుదేశం హయాంలో మాజీ మంత్రి అచ్చెన్నాయుడు చంద్రబాబు (బాబు ట్యాక్స్) లోకేష్ (పప్పు టాక్స్) పేరుతో వసూలు చేసి సగం నొక్కి సగం జమ చేసిన బంట్రోతు అని వైఎస్సా ర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేది కగా ఆదివారం విజయసాయిరెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. అచ్చెన్నాయుడుకి దేహం పెరిగినట్టుగా మెదడు అభివృద్ధి కాలేదని, ఆయనకు చంద్రబాబునాయుడు తన కాలికింద పడి ఉంటాడనే అధ్యక్షుడుని చేశాడని చెప్పారు. అచ్చెన్నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అడ్డొచ్చిన వాళ్ళందరినీ సుపారీ ఇచ్చి హత్యా రాజకీ యాలు చేశాడని మండిపడ్డారు. నీ చేతులకు అంటిన నెత్తుటి మరకలు ఎప్పటికీ చెరిగిపోవని, నిమ్మాడలో నీ తమ్ముడని కూడా చూడకుండా హత్యకు స్కెచ్ వేశావని అన్నారు. ప్లాన్ సక్సెస్ కాలేదు కానీ హత్యా యత్నం కేసు ఇప్పటికీ నడుస్తోంది గదా ? అని గుర్తు చేశారు. ఈ ఎస్ఐ స్కాములో 989 కోట్ల కుంభకోణం సూత్రధారులు నువ్వు, నీ చిన్నచాస్ పప్పు నాయుడు కాదా ? అని అచ్చెన్నాయుడుని ప్రశ్నించారు. టెక్కలిలో 16 గ్రానైట్ మైన్స్ ఎవరివి? 2వేల కోట్ల మైనింగ్ సెస్ ఎగ్గొట్టిన నువ్వా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసేది అంటూ అచ్చెన్నాయుడుపై మండిపడ్డారు.

### ఎమ్మెల్యేలకు ప్రలోభం కుట్ర కేసు

# హైకోర్టు స్టే తొలగించాలంటూ పోలీసుల పిటిషన్

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపిన టిఆర్ఎస్ ఎంఎల్ఎలను ప్రలోభపెట్టేందుకు జరిగిన కుట్ర కేసులో విచారణపై హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయించేందుకు పిటిషన్ దాఖలు చేయాలని సైబరాబాద్ పోలీసులుల నిర్ణయించారు. మునుగోడు ఎన్నికల వరకు ఈ కేసు విచారణను నిలిపి వేయాలని హైకోర్టు ఆదేశించడంతో ఎన్నికలు ముగిసిన తరువాత స్టేను తొలగించేందుకు న్యాయ నిపుణుల సలహాలతో పిటిషన్ వేసేందుకు సైబరాబాద్ పోలీసులు సన్నద్ధమ వుతున్నారు. ఈ విషయంలో మునుగోడు ఎన్నికల ఫలితాలు ఆరవతేదీన వెలువడనుండడంతో ఆ తరువాతే దీనిపై ముందడుగు వేయాలని అధికారులు భావిస్తున్నారు.

మునుగోడు ఎన్నికల వేళ టిఆర్ఎస్ ఎంఎల్ఎలను ప్రలోభపెట్టేందుకు కుట్ర జరిగిన కేసు సంచలనం రేపడం తెలిసిందే. శివార్లలోని మొయినాబాద్‌లో గల తాండూ రు ఎంఎల్ఏ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ కేంద్రంగా జరిగిన ఈ కుట్ర కేసులో హైదరాబాద్‌కు చెందిన నందకుమార్, ఎపిలోని చిత్తూరుకు చెందిన సింహయాజి, ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మ పట్టుబడడం విదితమే. రోహిత్ రెడ్డిని టిఆర్ఎస్ నుంచి బయటకు రప్పించేందుకు వంద కోట్ల రూపాయ లు, ఆయనతో పాటు వచ్చేందుకు రెడీ అయిన మరో ముగ్గురు ఎంఎల్ఎలకు తలా 50 కోట్ల రూపాయలు ఇచ్చేందుకు తాము సిద్ధంగా వున్నామని రామచంద్ర భారతి చెప్పడం తెలిసిందే. ఢిల్లీ సర్కారును కూడా ఇదే విధంగా అత్యవసరంగా పిటిషన్ దాఖలు చేయడంతో దీనిపై విచారించిన న్యాయస్థానం ఎంఎల్ఎలకు ప్రలోభపెట్టేందుకు కుట్ర కేసు పై పోలీసుల విచారణను తాత్కాలికంగా నిలిపివేస్తూ శనివారం సమయంలో ఈ కేసు విచారణను రాష్ట్ర ,పోలీసులు కాకుండా హైకోర్టు స్వీయ పర్యవేక్షణలో విచారించాలని బిజెపి నాయకులు పట్టుబడితే దీనిపై ఎలా వ్యవహరించాలనే దానిపైనా

### మునుగోడు ఎన్నికల తరువాత ముందడుగు

కూలుస్తామని, ఇంతకు ముందు కర్నాటకలోనూ ఇలాగే కూల్చామని అతగాడు వెల్లడించడం సంచలనం రేపిం ది. రోహిత్ రెడ్డితో పాటు పోలీసులు సంయుక్తంగా పక్కాగా జరిపిన స్టింగ్ ఆపరేషన్‌లో రామచంద్ర భారతి, నందకుమార్, సింహయాజిలు దొరికిపోయారు. వీరిని గత బుధవారం రాత్రి అరెస్టు చేసి మరుసటి రోజు ఎసిబి కోర్టులో హాజరుపరచగా ఈ కేసును విచారించిన న్యాయమూర్తి డబ్బులు లేకపోవడంతో నిందితులకు వెంటనే బె యిలు మంజూరు చేశారు. ఈ కేసులో నిందితులకు సిఆర్‌పిసి 41ఎ కింద నోటీసులు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. కాగా ఎసిబి కోర్టు ఆదేశాలను సైబరాబాద్ పోలీ సులు హైకోర్టులో సవాల్ చేసి కొట్టివేయించి ముగ్గురు నిందితులను రిమాండుకు తరలించడంలో సఫలమయ్యారు. అయితే ఇదే సమయంలో ఈ కేసు అంతా డ్రామాగా చెబుతూ బిజెపి నాయకులు హైకోర్టులో నాడు స్టే ఇచ్చింది. మునుగోడు ఎన్నికలను ఈ కేసు ప్రభావం చూపే వీలుందని బిజెపి నాయకులు త మ పిటిషన్‌లో కోరడంతో దీనిపై పోలీసుల విచారణను తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే ఈ స్టే మునుగోడు ఎన్నికలు ముగిసే వరకు మాత్రమే అంటే నవంబర్ ఆరవ తేదీ వరకే వుంటుంది. ఆ తరువాత ఈ కేసు విచారణ పోలీసులు యధావిధిగా కొనసాగించే వీలుండే అవకాశాలున్నాయి. అయితే ఈ స్టేను బిజెపి నాయకులు పొడిగించుకునే అవకాశాలుండడంతో సైబరాబాద్ పోలీసులు దీనిని తొలగించేందుకోసం ముందస్తుగా పిటిషన్ వేసేందుకు రెడీ అవుతున్నారు. బిజెపి నాయకులు కోరుతున్నట్లుగా ఎంఎల్ఎలకు ప్రలోభపెట్టేందుకు కుట్ర కేసుపై హైకోర్టు విధించిన స్టే మరికొన్ని రోజుల పాటు కొనసాగితే దీనిపై ఎలా ముందుకు వెళ్లాలనే దానిపైనా సైబరా బాద్ పోలీసులు న్యాయ నిపుణులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఇదే పోలీసులు సమాలోచనలు జరుపుతున్నారు. ఈ కేసును సిబిఐ చేత విచారి ంచాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తుండడం తెలిసిందే. అయితే రాష్ట్రంలో సిబిఐ విచారణకు అనుమతిని నిరాకరిస్తూ సర్కారు నిర్ణయం తీసుకోవడంతో ఈ విష యంలో హైకోర్టు ఎలా వ్యవహరిస్తుందనేది చూడాల్సి వుంది. ఒకవేళ బిజెపి నాయకులు కోరుతున్నట్లుగా ఎంఎల్ఎలకు ప్రలోభపెట్టేందుకు కుట్ర కేసు విచారణను సిబిఐ చేబట్టాలని నిర్ణయిస్తే అప్పుడు సిబిఐ అధికారులు రాష్ట్ర సర్కారు నుంచి అనుమతి తీసుకోవాల్సి వుంటుంది. దీనికి సర్కారు అనుమతి ఇచ్చే అవకాశాలు తక్కువగా వు న్నాయి. ఒకవేళ హైకోర్టు పర్యవేక్షణలో రాష్ట్ర పోలీసులు విచారించే వీలుంటే దానికి సర్కారు ఆమోదించే వీలుంది. మొత్తం మీద ఎంఎల్ఎలకు ప్రలోభపెట్టేందుకు కుట్ర కేసుపై విచారణ ఎలా సాగుతుందనేది మునుగోడు ఎన్నికల తరువాతే తేలనుంది.



ఆదివారం ఎస్పీబాలు విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రముఖ సంగీత దర్శకుడు కోటి తదితరులు

## గుంటూరు నాజ్‌సెంటర్‌లో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ మహోత్సవం గుంటూరు నాజ్‌సెంటర్‌లో ఆదివారం ఎంతో ఘనంగా జరిగింది. కళాదర్బార్ సంస్థ వ్యవస్థాపకులు విగ్రహావిష్కరణ కమిటీ చైర్మన్ పొత్తూరు రంగారావు నేతృత్వంలో ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరి కోటేశ్వరరావు (కోటి) ఈవిగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యేలు షేక్ మహ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్ ముఖ్యఅతిధులుగా పాల్గొని 16భాషల్లో దాదాపు 50వేల పాటలు పాడి తెలుగునేలకు దేశ విదేశాల్లో గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎస్పీబాలు అని ప్రస్తుతించారు. ఆ మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించిన రంగారావు ధన్యుడని ప్రశంసించారు. కార్యక్రమంలో విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, టెలికాం సలహా కమిటీ ఉమ్మడి గుంటూరు జిల్లాసభ్యులు నిమ్మరాజు చలపతిరావు, విగ్రహశిల్పి రాజ్‌కుమార్ వడియార్, కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# తొమ్మిది రాష్ట్రాల్లో అత్యంత పేలవంగా రుణ మాఫీ

- కష్టాల్లో ఉన్న రైతులకు మాఫీ అమలుపై అనుమానం
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాల మాఫీ చేసే విషయంలో తెలంగాణలో అత్యంత పేలవంగా అమలవుతోందని బ్యాంకింగ్ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అధ్యయనంలో తేలింది. తెలంగాణతో పాటు, మధ్యప్రదేశ్, పంజాబ్, కర్నాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయ రుణాల మాఫీ అమలు రేటు దారుణంగా ఉందని నివేదికలో వెల్లడించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధకుల అధ్యయనం ప్రకారం 2014 సంవత్సరం నుండి తొమ్మిది రాష్ట్రాలు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించాయని పేర్కొంది. అయితే ఈ తొమ్మిది రాష్ట్రాల్లో ఇటీవల కాలం వరకూ వ్యవసాయ రుణాల మాఫీ యొక్క ఉద్దేశించిన లబ్దిదారుల్లో సగం మంది మాత్రమే వాస్తవానికి రుణ మాఫీని అందుకున్నారని తెలిపింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 5 శాతం, మధ్యప్రదేశ్‌లో 12 శాతం, జార్ఖండ్‌లో 13 శాతం, పంజాబ్ రాష్ట్రంలో 13 శాతం మేర వ్యవసాయ రుణాల మాఫీ అమలు అత్యంత పేలవంగా నమోదైందని వివరించింది. వ్యవసాయ రుణాల మాఫీని ప్రకటించిన నేపథ్యంలో అర్హులైన రైతులకు వాటిని అమలు చేసే సందర్భంలో వెనుకబడిపోయాయయని వ్యాఖ్యానించింది. అయితే కర్నాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మాత్రం రుణ మాఫీ అమలుకు సంబంధించి రైతులకు ఒకింత మెరుగ్గా ఉందని తెలియచేసింది. ఇందులో భాంగా కర్నాటకలో 38 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 52 శాతం మేర వ్యవసాయ రుణాల మాఫీ జరిగడం ఒకింత రైతులకు ఊరట కలిగించే అంశమని పేర్కొంది.

కాగా 2018 సంవత్సరంలో చత్తీస్‌గఢ్, 2020లో మహారాష్ట్ర అమలు చేసిన వ్యవసాయ రుణాల మాఫీ వరుసగా 100 శాతం, 91 శాతం మేర అర్హులైన రైతులకు అమలు చేశాయి. 2017 సంవత్సరంలో మహారాష్ట్ర ప్రకటించిన 67 లక్షల మంది రైతులకు 34 వేల కోట్ల రూపాయల విలువైన మాఫీ 68 శాతం మంది లబ్దిదారులైన రైతులకు అమలు చేయబడిందని ఎస్‌బిఐ పరిశోధకులు ఆ నివేదికలో తెలిపారు. అలాగే 2014లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో ప్రారంభించి తొమ్మిది రాష్ట్రాలు ప్రకటించిన సుమారు 2.53 లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ రుణాల మాఫీ ఫలితాలపై ఆధారపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని 42 లక్షల మంది రైతులలలో 92 శాతం మంది రుణాల మాఫీకి అర్హులైన రైతులు ప్రయోజనం పొందారు. తెలంగాణలో ఆ సంఖ్య కేవలం 5 శాతం మాత్రమే అని పేర్కొంది. 2014 సంవత్సరం నుండి 3.7 కోట్ల మంది అర్హులైన రైతుల్లో కేవలం 50 శాతం మంది రైతులు మాత్రమే ఈ ఏడాది మార్చి నెల నాటికి రుణ మాఫీ మొత్తాన్ని అందుకున్నారు.

రుణ మాఫీ ప్రచారం పెద్ద ఎత్తున ప్రకటించినప్పటికీ ఆయా రాష్ట్రాలు వ్యవసాయ రుణాల మాఫీలు ఉద్దేశించిన అంశాలకు ఉపశమనం కలిగించడంలో విఫమైనట్లు వెల్లడించింది. రైతుల క్లైములను తిరస్కరించడం, వాగ్దానాలను నెరవేర్చడానికి పరిమితి విధించడం లేదా తక్కువ ఆర్థిక మొత్తాన్ని పరిగణలోకి తీసుకోవడం వంటి వాటి వల్ల రుణ మాఫీ అమలు రేటు తక్కువగా ఉండటానికి కారణమయ్యాయని ఎస్‌బిఐ పేర్కొంది. అంతేకాకుండా లక్ష్యాల మేరకు రైతులకు మాఫీ ప్రయోజనాలు చేకపోవడమే కాకుండా, వాస్తవంగా అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు ఇది ఎంత వరకూ సహాయం చేశాయనేది సందేహాస్పదమేనని ఎస్‌బిఐ తన అధ్యయన నివేదికలో వ్యాఖ్యానించింది.

### ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో

## టిఆర్ఎస్ నేతలు అభాసుపాలు

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల దృష్ట్యా టిఆర్ఎస్ తీరు పట్ల ప్రజలు విసిగిపోయారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. ఎమ్మెల్యే కొనుగోలు అంశం మీద టిఆర్ఎస్ నేతలు అభాసుపాలు అవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఫిరాయింపులకు పెట్టింది పేరు టిఆర్ఎస్, కెసిఆర్ అంటూ విమర్శలు గుప్పించారన్నారు. ఆదివారం ఆయన మీడియాకు వీడియో విడుదల చేశారు. 2018 ఎన్నికల అనంతరం టిఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ఫిరాయింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఫిరాయింపుల చరిత్ర ఉన్న టిఆర్ఎస్ బిజెపిపై నిందలు వేస్తే రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరు అన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చే వారిని రాజీనామాచేయించి తమ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా ఎన్నుకునే సంప్రదాయం బిజెపి ఉందన్నారు. మును గోడులో ఓటమి భయంతోనే సిఎం కెసిఆర్ నాటకాలు ఆడుతున్నారంటూ మండిపడ్డారు.

# ధాన్యం కొనుగోలుకు రైతుల ఎదురుచూపు

**హైదరాబాద్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతులు ధాన్యాన్ని కుప్పలుగా పోసి కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారు. వరి చేలు కోసిన రైతులు పొలాలు, రోడ్ల పక్కన, వ్యవసాయ మార్కెట్లలో ధాన్యాన్ని ఆరబోసి అమ్ముకునేందుకు తాపత్రయపడుతున్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క జిల్లాల్లో కూడా ఇంత వరకూ ధన్యాం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల్లో ధాన్యం చేతికి వచ్చి 10 రోజులు దాటినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక రైతులు తక్కువ ధరలకు దళారులు, వ్యాపారులకు తెగనమ్ముకుంటున్నారు. జిల్లాల్లో వడ్ల నాణ్యత పరీక్షించేందుకు వాడే మాయిశ్చర్ యంత్రాలు, ధన్యాన్ని శుభ్రం చేసేందుకు వాడే ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ మిషన్లు, గన్నీ బ్యాగులతో పాటు, కొనుగోలు చేసిన వడ్లను తరలించేందుకు అవసరమైన లారీలను ఇంత వరకూ సమకూర్చుకోకపోవడం విశేషం. ఈ వానాకాలం సీజనులో వరి సాధారణ విస్తీర్ణం 42.04 లక్షల ఎకరాలకు గాను 64.55 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. తద్వారా 1.51 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రం మొత్తం మీద దాదాపు 7,000కు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించినా ఇంత వరకూ ఒక్క కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయలేదని రైతులు వాపోతున్నారు.

## మ్యాచ్‌లో బద్ధకిస్టుగా మారిన రోహిత్



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాతోజరిగిన మ్యాచ్‌లో భారత ఆటగాళ్ల పేలవమైన ఫీల్డింగ్ టీమిండియా కొంపముంచింది. కెప్టెన్ రోహిత్‌శర్మ ఈమ్యాచ్‌లో మరీబద్ధకంగా కనిపించాడు. మార్క్రమ్ రనౌట్ విషయంలో రోహిత్ తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. షమీవేసిన ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో ఐదో బంతిని మిల్లర్ ఆన్‌సైడ్ ఆడాడు. సింగిల్‌కు కాల్ ఇచ్చిన మిల్లర్ పరిగెత్తేలోపే బంతిని రోహిత్‌శర్మ అందుకున్నాడు. ఆ సమయంలో నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న మార్క్రమ్ క్రీజుమధ్యలోనే ఉన్నాడు. ఈక్రమంలో రోహిత్‌మంచి రనౌట్‌ఛాన్స్ మిస్‌చేసాడు. ఎంతటైమ్ గ్యాప్ వచ్చినా కనీసం వేగంగాపరిగెత్తి వికెట్లను తాకించినా మార్క్రమ్ ఔట్ అయ్యేవాడు. బంగారంలాంటి రనౌట్‌ఛాన్స్ మిస్‌చేసాడు. అంతకుముందు కోహ్లీకూడా మార్క్రమ్ ఇచ్చిన క్యాచ్‌ను వదిలేసాడు. అలా రెండుసార్లు ఔటయ్యే ప్రమాదంనుంచి తప్పించుకుని మార్క్రమ్ అర్ధసెంచరీతో మెరిసాడు.

## టి20 వరల్డ్‌కప్‌లో రాహుల్ ఫ్లాప్‌షో!



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో కెఎల్‌రాహుల్ ఫ్లాప్‌షో కొనసాగుతోంది. పెర్త్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో కెఎల్‌రాహుల్‌మళ్లీ నిరాశపరిచాడు. 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. రాహుల్‌క్రీజ్‌లో ఉన్నంతసేపూ అసౌకర్యంగా ఉన్నాడు. మొదటి ఓవర్ ఒక్కపరుగు కూడా చేయకుండానే మెయిడిన్‌చేసాడు. ఆ తర్వాత సిక్స్ కొట్టాడు. కెఎల్‌రాహుల్ లుంగీ ఎంగిడి బౌలింగ్‌లో స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. కెఎల్‌రాహుల్ ఔట్‌పై సోషల్‌మీడియాలోట్రోల్స్ నడుస్తున్నాయి. రాహుల్‌పాకిస్థాన్ మ్యాచ్‌లో నాలుగే పరుగులుచేయగా నెదర్లాండ్స్ మ్యాచ్‌లో కేవలం 9పరుగులేచేసాడు. దక్షిణాఫ్రికా మ్యాచ్‌లోరాహుల్ మళ్లీ 9పరుగులకే నిరాశపరిచాడు. ఈమ్యాచ్‌లో రోహిత్, రాహుల్; కోహ్లీ, హుడా, పాండ్యాలు కూడా తక్కువపరుగులకే ఔట్ అయ్యారు. వీరందరి వికెట్లను లుంగి ఎంగిడి తీయడం విశేషం.




# టీమిండియాపై సఫారీల గెలుపు

### ఐదు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా విజయం

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో ఆదివారం పెర్త్ గ్రౌండ్‌లోజరిగిన మ్యాచ్‌లో టీమిండియాపై చివరి ఓవర్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. వరుసగా రెండు విజయాలుసాధించి హ్యాట్రిక్ లక్ష్యంగా సాగినా మూడో మ్యాచ్‌లో భారత్ తడబడింది. దక్షిణాఫ్రికా చేతిలో ఐదు వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. ముందు బ్యాటింగ్‌చేసిన టీమిండియా తొమ్మిది వికెట్ల నష్టానికి 133 పరుగులు చేయగా స్వల్ప లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా చివరి ఓవర్‌లో ఛేదించింది. లక్ష్యఛేదనలో రెండో ఓవర్‌లోనే డీకాక్, రూసో వికెట్లను కోల్పోయిన దక్షిణాఫ్రికా, మర్క్రమ్ మిల్లర్ నాలుగో వికెట్‌కు 76 పరుగులుజోడించడంతో కోలుకుంది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన సఫారీఆటగాళ్లు జట్టును సెమీస్‌రేసులో నిలిపారు. రోహిత్‌శర్మ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా లుంగీ ఎంగిడి దెబ్బకు భారత్ టాప్ ఆర్డర్ విలవిల్లాడింది. ఒకే ఓవర్‌లో రోమిత్, రాహుల్‌ను ఔట్‌చేసిన ఎంగిడి తర్వాత ఓవర్‌లో విరాట్‌కోహ్లీ, హార్ధిక్ పాండ్యాలను పెవిలియన్‌కు చేర్చాడు. దీనితో భారత్ 49 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో సూర్యకుమార్ యాదవ్ 40 బంతుల్లో 62 పరుగులుచేసి కొంతరాణించాడు. భారత్ 20ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 133 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగిడినాలుగు వికెట్లు తీయగా పార్నెల్ మూడు వికెట్లు తీసాడు. పేస్, స్వింగ్‌కు అనుకూలించే పిచ్‌పై 134 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా రెండో ఓవర్‌లోనే ఫామ్‌లో ఉన్న డీకాక్ రూసో వికెట్లను కోల్పోయింది. కెప్టెన్ బవుమా 10పరుగులతో త్వరగానే పెవిలియన్‌చేరడంతో సఫారీజట్టు 24 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో మర్క్రమ్ 52, మిల్లర్ 46 బంతుల్లో 59 నాటౌట్‌గా నిలిచారు. ఆచితూచి ఆడుతూ 100 పరుగులవరకూ వికెట్‌పడకుండా జాగ్రత్తలు వహించారు. రోహిత్‌సహా ఫీల్డర్లు రనౌట్‌చేయలేకపోవడం విరాట్‌కోహ్లీచేతిలోపడిన బంతిని వదిలేయడంతో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్‌కు లైఫ్ లభించింది. బ్రేక్‌తర్వాత ఇద్దరూ స్వేచ్ఛగా షాట్లు ఆడారు. దక్షిణాఫ్రికా 100 పరుగుల మార్క్‌ను చేరుకోగానే మార్క్రమ్‌ను హార్ధిక్ పాండ్య ఔట్‌చేసాడు. సఫారీల విజయానికి 18 బంతుల్లో 25రన్స్ అవసరమైన దశలో అశ్విన్ బౌలింగ్‌ను టార్గెట్‌చేసుకుని మిల్లర్ రెండు సిక్స్‌లు బాదాడు. అదే ఓవర్‌లో స్టబ్స్ ఎల్బీగా వెనుదిరిగాడు. చివరి రెండు ఓవర్లలో దక్షిణాఫ్రికా విజయానికి 12పరుగులు అవసరం కాగా మిల్లర్ అండతో మరో రెండు బంతులు మిగిలి ఉండ గానే సఫారీజట్టు సక్సెస్‌సాధించింది.

# వెయ్యి పరుగుల విజేతగా కోహ్లీ



**పెర్త్:** టి20 ప్రపంచకప్ గ్రూప్2లోభాగంగా దక్షిణాఫ్రికాతో ఆదివారంజరిగిన మ్యాచ్‌లోభారత్‌స్టార్ బ్యాటర్ కోహ్లీ అరుదైన ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ 12పరుగులకే ఔట్‌అయినా ఆతని ఖాతాలో ఈ రికార్డుచేరింది. 11 పరుగుల వ్యక్తిగత స్కోర్‌వద్ద ఉండగా టి20 ప్రపంచకప్ టోర్నీల్లో వెయ్యిపరుగుల మార్కును చేరాడు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారత క్రికెటర్‌గా నమోదయ్యాడు. కోహ్లీ టి20 ప్రపంచకప్‌ల్లో 22 ఇన్నింగ్స్ ఆడి 80కిపైగా సగటుతో 1001 పరుగులుచేసాడు. వీటిలో 12 అర్ధసెంచరీలున్నాయి. ఈమ్యాచ్‌లో కోహ్లీ 28 పరుగులుచేసి ఉంటే శ్రీలంక దిగ్గజం మహేళ జయవర్ధనేపేరిట ఉన్న అత్యధికపరుగులు రికార్డు దాటేసేవాడు. జయవర్ధనే టి20 ప్రపంచకప్‌ల్లో 31 మ్యాచ్‌లు ఆడి 1016 పరుగులుచేసాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న కోహ్లీ సౌతాఫ్రికా మ్యాచ్‌లోమాత్రం నిరాసపరిచాడు. తొలిమ్యాచ్‌లోపాకిస్థాన్‌పై చరిత్రాత్మక ఇన్నింగ్స్ 82 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచిన కోహ్లీ తర్వాత నెదర్లాండ్స్‌మ ఆ్యచ్‌లోకూడా అర్ధసెంచరీ 62 పరుగులతో రాణించాడు. అయితే సౌతాఫ్రికామ్యాచ్‌లోమాత్రం కోహ్లీతోసహా టాపార్డర్‌మొత్తం విఫలం అయింది. దీనితో టీమిండియా 49 పరుగులకే సగం వికెట్లు నష్టపోయింది.

# టి20 ప్రపంచకప్‌లో ఎట్టకేలకు పాక్‌బోణీ

### ఆరువికెట్ల తేడాతో నెదర్లాండ్స్‌పై గెలుపు



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌ఎట్టకేలకు బోణీ కొట్టింది. తొలి రెండు మ్యాచ్‌లో ఓడిన పాకిస్థాన్ నెదర్లాండ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్‌చేసిన డచ్‌జట్టు 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 91 పరుగులుమాత్రమేచేసింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ మరో 6.1 ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. బాబర్ ఆజమ్ నాలుగుపరుగులతో మరోసారి నిరాశపరచగా రిజ్వాన్ ఒక్కపరుగు తేడాతో అర్ధసెంచరీ మిస్‌చేసుకున్నాడు. హైదర్ ఆలీ స్థానంలో జట్టులోకి వచ్చిన ఫకర్‌జమాన్ 20 పరుగులుచేసాడు. అంతకుముందు టాస్ గెలిచిన నెదర్లాండ్స్ కెప్టెన్ ఎడ్వర్డ్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కానీ పాకిస్థాన్ బౌలర్లు నెదర్లాండ్స్ బ్యాట్స్‌మెన్‌ను వణికించారు. మూడో ఓవర్‌లోనే ఓపెనర్ మైబర్గ్‌ను పేసర్ షాహీన్ ఆఫ్రిదీ పెవిలియన్‌చేర్చాడు. టి20 ప్రపంచకప్‌లో షాహీన్‌కు ఇదే తొలివికెట్. పాక్‌పేసర్ రవూఫ్ నెదర్లాండ్స్ బ్యాటర్ బాస్ డి లీడేను గాయపరిచాడు .ఇన్నింగ్స్ 5.5 ఓవర్‌లో 142 కిలోమీటర్ల వేగంతో హ్యారిస్ విసిరిన బౌన్సర్ లీడే హెల్మెట్‌కు బలంగా తాకింది చబంతి బలంగా తాకడంతో ఆతడి కుడికంటికింద చర్మం తెగిపోయి రక్తం కారింది. కన్నుకింది భాగంలో వాపువచ్చింది. వెంటనే మైదానంలోకి వచ్చిన ఫిజియో ఆతడిని తీసుకువెళ్లాడు. గాయం కారణంగా లీడే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఆతడికి కుట్లువేసారు. పాక్‌బౌలర్లువరుస విరామాల్లో వికెట్లు తీయడంతో నెదర్లాండ్స్ కోలుకోలేకపోయింది. డచ్ బ్యాటర్లలో అకెర్‌మన్(27) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పాక్ బౌలర్లలో స్పిన్నర్ షాదాబ్‌ఖాన్ మూడు వికెట్లు తీయగా మహ్మద్ వసీం జూనియర్ రెండు వికెట్లు తీసాడు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 16 పరుగులకే ఓపెనర్ బాబర్ ఆజమ్ రనౌట్‌గా వెనుదిరిగాడు. ఈ టి20 ప్రపంచకప్‌లో తొలిమ్యాచ్ ఆడిన ఫకర్‌జమాన్ 20 పరుగులుచేసి ఔట్‌కాగా రిజ్వాన్49 పరుగులవద్దపెవిలియన్‌చేరాడు. విన్నింగ్‌షాట్ కొట్టబోయిన మసూద్ 12పరుగులకే గ్లోవర్‌బౌలింగ్‌లో క్యాచౌట్ అయ్యాడు.షాదాబ్‌ఖాన్ 4పరుగులు చేసి లాంఛనంగా విజయం వైపు జట్టును నడిపించాడు.

# హోరాహోరీపోరులో బంగ్లాదేశ్ విక్టరీ

### 3 పరుగుల తేడాతో జింబాబ్వే ఓటమి



**సిడ్నీ:** టి20 ప్రపంచకప్‌లో మరో మ్యాచ్ హోరాహోరీగా సాగింది. చివరికి విజయం బంగ్లాదేశ్‌నే వరించింది. 151 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు నష్టపోయి 147 పరుగులుచేసింది. దీనితో మూడు పరుగుల తేడాతో బంగ్లా విక్టరీకొట్టింది. సీన్ విలియమ్స్ 42 బంతుల్లో 64 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు లాగాడు. రైన్‌బర్ల్ 25 బంతుల్లో 27 పరుగులున్నాయి. బంగ్లా బౌలర్లలో టస్కిన్ అహ్మద్‌మూడు వికెట్లతో సత్తాచాటాడు. చమొస్సాదిక్ హెస్సేన్‌రెండు, ముస్తఫిజుర్ రెహ్మాన్ రెండు వికెట్లతో సత్తాచాటారు. ఈ విజయంతో బంగ్లాదేశ్ నాలుగు పాయింట్లతోగ్రూపక్ష్ పాయింట్ల పట్టికలో రెండోస్థానానికి చేరింది చివరి ఓవర్‌లో బంగ్లా వికెట్ కీపర్ అత్యుత్సాహం వల్ల చివరి బంతిని నోబాల్‌గా ప్రకటించారు. అంపైర్లు ఆ తర్వాత మొస్సాదిక్ మంచి బంతితోమరోసారి ముజర్బానీని బోల్తా కొట్టించడంతో బంగ్లాకి విజయం దక్కింది. 151పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన జింబాబ్వేకు ఆదిలోనే షాకులు తగిలాయి. టస్కిన్ అహ్మద్ జింబాబ్వేను దెబ్బకొట్టాడు. ఫస్ట్ మదవరే నాలుగును పెవిలియన్ పంపించిన టస్కిన్ ఆ తర్వాత జింబాబ్వే కెపన్టెన్‌క్రెగ్ ఎర్విన్ ఎనిమిదిన ఔట్‌చేసాడు. దీనితో 17 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. అయితే ఆ కాసేపటికే ముస్తఫిజుర్ రెహ్మాన్ ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి జింబాబ్వేను మరింత కష్టాల్లోకి నెట్టివేసాడు. జట్టుస్కోరు 35 వద్ద మిల్టన్ షుంబా ఎనిమిది సికిందర్‌రజాను పెవిలియన్ బాటపట్టించాడు. కష్టాల్లో ఉన్న జింబాబ్వేను సీన్ విలియమ్స్ చక్కబరిచే యత్నంచేసాడు. వికెట్‌పడకుండా అడ్డుకున్నారు. అయితే 19 బంతుల్లో 15పరుగులుచేసిన చకబవ టస్కిన్ అహ్మద్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 69 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. అయితే ఆ తర్వాతరైన్ బర్ల్‌తోకలిసి విలియమ్స్ జింబాబ్వే ఇన్నింగ్స్‌ను ముందుండి నడిపించాడు. ఈ ఇద్దరూ వీలుచిక్కినపుడల్లా బౌండరీలు కొట్టి స్కోరు బోర్డును ముందుకు తీసుకువెళ్లారు. ఈ క్రమంలో సీన్ విలియమ్స్ అర్ధసెంచరీపూర్తిచేసాడు. 37 బంతుల్లోనే అర్ధసెంచరీపూర్తిచేసాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ ఫైటింగ్ టోటల్‌సెట్‌చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 150 పరుగులుచేసింది. నజీముల్ హుస్సేన్ షాంటో 55 బంతుల్లో 71 పరుగులు ఏడుఫోర్లు ఒక సిక్సర్ ఆఫిఫ్ హుస్సేన్ 18 బంతుల్లో 29 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. షకీబ్ అల్‌హసన్ 20 బంతుల్లో 23పరుగులుచేసి రాణించారు. రిచర్డ్ ఎంగర్వ, ముజర్బానీ రెండు వికెట్లతో దుమ్మురేపారు. సికిందర్‌రజా,సీన్ విలియమ్స్ చెరో వికెట్ తీసారు.

# మూన్‌లైటింగ్‌తో తప్పేముందంటున్న యువత

**ముంబై, అక్టోబరు 30:** మూన్‌లైటింగ్ వివాదం ప్రస్తుతం రోజుకో మలుపు తిరగడంతో పాటు మరిన్ని కొత్త విషయాలను వెలుగులోకి తెస్తోంది. కొందరు ఇది అనైతికం అంటుంటే,




మరికొందరు మాత్రం దానిని తమ భవిష్యత్తుకు ఉపయోగపడేలా వాడేసుకుంటున్నారు. ఇది పెద్ద ఐటి కంపెనీల్లో అదుపులోకి వస్తున్నప్పటికీ, స్టార్టప్ కంపెనీల్లో విపరీతంగా పెరిగిపోయిందని నివేదికలు చెబుతున్నాయి. రెండో ఉద్యోగం చేయడం మోసం అంటూ చాలా కంపెనీలు మూన్‌లైటింగ్‌ను వ్యతిరేకిస్తున్నాయి. అతి కొద్ది సంఖ్యలో సంస్థలు కొన్ని కండిషన్ల మీద ఒప్పుకుంటున్నాయి. గత కాలంలోకి ఒక్కసారి తొంగి చూస్తే, పైన యువకుడు పాటించిన పద్ధతి మనకు చాలా విషయాలను గుర్తుకు తెస్తుంది. ముఖ్యంగా ప్రస్తుతం విజయవంతమైన వ్యాపారవేత్తలు అదే ఫార్ములాను పాటించారు. వారు తమ తల్లిదండ్రుల కింద ఉన్నప్పుడు తమ కంపెనీల్లో లేదా ఇతర కంపెనీల్లో పనిచేసేవారు. ముఖ్యంగా కిందిస్థాయిలో పని ఎలా జరుగుతుంది. అక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉంటాయి. వాటిని రూట్ లెవెల్లో ఎలా సరిదిద్దాలి వంటి మెళకువలు నేర్చుకునే వారు. అందుకే వారు ఇప్పటికీ విజయవంతంగా ముందుకు సాగుతున్నారు. మూన్ లైటింగ్ అవిశ్వాసాన్ని పెంచుతుందని నిపుణులు అంటున్నారు. మన ముందుతరం వారు ఒకే చోట ఉద్యోగం చేయటాన్ని ఫాలో అయ్యేవారు. అయితే నేటి తరం ఇందుకు పూర్తి భిన్నంగా మారింది. చాలా మంది తమ కెరీర్‌లో 6 నుంచి 7 యేళ్ల కాలంలో 3-4 ఉద్యోగాలను మారుతున్నారు. మరికొందరైతే ఇంకా తక్కువ కాలానికే ఉద్యోగాలను మారుస్తున్నారు. ఎవరైనా ఉద్యోగి ప్రస్తుతం ఒకేలాంటి పనిని రెండు సంస్థలకు చేస్తే తప్పు. అయితే తనకు ఉన్న మరో స్కిల్ ద్వారా ఇతర కంపెనీకి మరో రకమైన పనిచేయడం తప్పుకాదని చాలా మంది అంటున్నారు. అయితే రానున్న కాలంలో ఉద్యోగులు ఆదాయం కోసం ఇలా మల్టీ టాస్కింగ్ చేస్తారని, ఇది ఎంతో దూరంలో లేదని నిపుణులు అంటున్నారు. అందుకే చాలా మంది ఒకేసారి అనేక కంపెనీలకు ఫ్రీలాన్సింగ్ చేస్తున్నారు.

# అధిక వడ్డీనిస్తున్న పోస్టాఫీస్ స్కీమ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** చాలామంది డబ్బులు సంపాదిస్తారు. కానీ దానిని ఎలా పొదుపు చేయాలో తెలియదు. కష్టపడి సంపాదించిన డబ్బును ఆస్తులలో పెట్టుబడి పెట్టడం, తగినంత రాబడిని పొందడం చాలా విలువైంది. అయితే హామీతో కూడిన పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెట్టడం మంచిది. అలాంటి పథకాల్లో పోస్టాఫీస్ పొదుపు పథకాలు ఉంటాయి. ప్రజలు ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఇష్టపడతారు. ఎందుకంటే ఇది సురక్షితమైన, హామీతో కూడిన రాబడిని అందిస్తుంది. పోస్టాఫీస్ పథకాల్లో ప్రచుర్యం పొందిన పథకం నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్ ఇప్పుడు ఎఫ్‌డి కంటే ఎక్కువ వడ్డీరేట్లను అందిస్తుంది. ఎన్ఎస్ఇ మెచ్యూరిటీ వ్యవధి 5 సంవత్సరాలు ఉంటుంది. నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్ పథకాన్ని ఏదైనా పోస్టాఫీస్ బ్రాంచ్ నుంచైనా తీసుకోవచ్చు. ఈ పథకం ప్రస్తుతం వార్షికంగా 6.8శాతం కాంపౌండింగ్ వడ్డీరేటును అందిస్తున్నారు. మీరు పాలసీ వ్యవధిని పూర్తిచేసిన తర్వాత మాత్రమే మెచ్యూరిటీ మొత్తాన్ని పొందుతారు. ఎన్ఎస్ఇ కాలిక్యులేటర్ ప్రకారం మీరు 5 సంవత్సరాల పాటు రూ.10 లక్షలు పెట్టుబడి పెట్టినట్లయితే, మెచ్యూరిటీ వ్యవధి తర్వాత మీకు రూ.14 లక్షలు లభిస్తాయి. మీరు రూ.5లక్షల మొత్తంలో పెట్టుబడి పెట్టినట్లయితే, అది 5 సంవత్సరాలలో రూ.6,94,746 అవుతుంది. 18 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఎవరైనా పథకంలో పెట్టుబడి పెట్టొచ్చు. పిల్లల కోసం వారి తల్లిదండ్రులు లేదా చట్టపరమైన వారసులు ఇందులో పెట్టుబడి పెట్టొచ్చు. ఈ పథకంలో కనిష్ఠంగా 1000 రూపాయలు పెట్టుబడి పెటొచ్చు. ముందుగా నిర్ణయించిన సమయ వ్యవధి కంటే ముందు మీరు డబ్బును విత్‌డ్రా చేయలేరు. కొన్ని మినహాయింపులతో ఉపసంహరించుకోవచ్చు.




# ఎంఅండ్‌ఎంతో చార్జ్‌ప్లస్‌జోన్ టైఆప్

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ఎలక్ట్రిక్ ఎస్‌యువిలను ప్రవేశపెట్టబోతున్న మహీంద్రా అండ్ మహీంద్రా తమ వాహనాలకు చార్జింగ్ నెట్‌వర్క్‌ను కూడా ఏర్పాటు చేసుకోవడంపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాల సంస్థ చార్జ్‌ప్లస్‌జోన్‌తో జట్టుకట్టింది. ఈ ఒప్పందం కింద వివిధ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ ఫోర్ వీలర్ల కోసం వేగవంతమైన డిసి చార్జర్ల ఏర్పాటు, నిర్వహణ అవకాశాలను ఇరు సంస్థలు పరిశీలించనున్నాయి. మహీంద్రా అనుబంధ సంస్థలు, గ్రూప్ సంస్థలకు చెందిన సొంత స్థలాలు, అద్దెస్థలాలు, కార్యాలయాలు, లేక ఇతరత్రా మహీంద్రా ఎంపిక చేసుకున్న స్థలాల్లో వీటిని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఎంఅండ్‌ఎం యూజర్లతో పాటు ఇతరత్రా వాహనదారులు కూడా ఉపయోగించుకునేలా ఉంటాయి. ఎంఅండ్‌ఎం కొత్తగా అయిదు ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాలను ప్రవేశపెట్టడంపై కసరత్తు చేస్తున్న విషయం విదితమే. 2024-2026 మధ్య తొలి నాలుగు మార్కెట్లోకి రానున్నాయి. చార్జ్‌ప్లస్ జోన్ దేశవ్యాప్తంగా 1450 చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేసింది. రోజూ సుమారు 5వేల ఈవీలకు సర్వీసులు అందిస్తోంది. ఈ-ఎస్‌యువిల కోసం దేశవ్యాప్తంగా ఫాస్ట్ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తేవడంతో పాటు దేశీయంగా విద్యుత్ వాహనాల వ్యవస్థ మరింతగా వృద్ధి చెందేందుకు ఈ ఒప్పందం తోడ్పడగలదని చార్జ్‌ప్లస్‌జోన్ వ్యవస్థాపకుడు, సిఇఒ కార్తికేయ్ హరియాణి తెలిపారు.



## వాణిజ్యం

# వడ్డీరేట్లను పెంచిన యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు

**ఫ్రాంక్‌ఫర్ట్, అక్టోబరు 30:** మాంద్యం భయాల కన్నా, ద్రవ్యోల్బణం కట్టడికే యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు ప్రాధాన్యత ఇచ్చింది. వడ్డీరేటును 0.75శాతం పెంచుతూ 25 మంది సభ్యుల గవర్నింగ్ కౌన్సిల్ ఇక్కడ కీలక నిర్ణయం తీసుకుంది. యూరో కరెన్సీ చరిత్రలోనే ఒకేసారి ఈ స్థాయి రేటు పెంపు ఇదే తొలిసారి. ఈ యేడాది మూడవ రేటు పెంపు నిర్ణయమిది. 19 దేశాల యూరో జోన్ ఆర్థిక వ్యవస్థపై పొంచి ఉన్న మాంద్యం ముప్పు నేపథ్యంలో సెంట్రల్‌బ్యాంకు తీసుకున్న నిర్ణయానికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. ద్రవ్యోల్బణం కట్టడే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీబీ ప్రెసిడెంట్ క్రిస్టినా లగార్డ్ పేర్కొన్నారు. అమెరికా సహా పలు దేశాల సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యోల్బణం స్పీడ్ కట్టడికి వడ్డీరేట్లను పెంచుతున్న విషయం విదితమే. యూరోజోన్‌లో రెండుశాతం లక్ష్యానికి మించి, ప్రస్తుతం ద్రవ్యోల్బణం 9.9శాతానికి పెరిగింది.



# షేర్ వాల్యూ పెంచేందుకు ఎల్ఐసి కసరత్తు

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ప్రభుత్వ రంగ అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసి వాటాదారులకు మెరుగైన రాబడి ఇచ్చేలా పాలసీ వ్యూహాల్లో మార్పులు చేయాలని ఇటీవల ప్రభుత్వం సూచించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే ఎల్ఐసి స్టాక్ మార్కెట్లలో షేర్ విలువను పెంచేందుకు తగిన ప్రయత్నాలు మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఎల్ఐసి సంస్థ మార్కెట్లో లిస్ట్ అయినప్పటి నుంచి షేర్ విలువ 35శాతం కంటే ఎక్కువ పతనమైంది. మార్కెట్‌లో లిస్ట్ అయిన సమయంలో రూ.949 వద్ద ఉన్న షేర్ ధర ప్రస్తుతం రూ.592 వద్ద ఉంది. ఈ క్షీణతతో ఇన్వెస్టర్ల సంపదలో దాదాపు రూ.2.23 కోట్లు తుడిచిపెట్టుకుపోయాయి. దీంతో పెట్టుబడిదారుల్లో నమ్మకంతో పాటు సంస్థ షేర్ ధరను పెంచేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా పాలసీదారులకు చెందిన దాదాపు రూ.1.81 లక్షల కోట్ల ఫండ్‌ను డివిడెండ్ లేదా బోనస్ షేర్ ఇవ్వడానికి ఉద్దేశించిన నిధులు దీనికోసం వినియోగించనున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నట్లు రాయిటర్స్ తెలిపింది. ఎల్ఐసి సంస్థ తను విక్రయించే పార్టిసిపేటింగ్, నాన్-పార్టిసిపేటింగ్ పాలసీల్లో షేర్ హోల్డర్లకు లాభాల్లో వాటా ఇస్తుంది. ఇందులో నాన్-పార్టిసిపేటింగ్ పాలసీలకు ఫిక్స్‌డ్ రిటర్న్లు ఉంటాయి. వీటి ప్రీమియంలను వసూలు చేసిన అనంతరం నాన్-పార్టిసిపేటింగ్ ఫండ్‌లో ఉంచుతారు. ఇందులో కొంత మొత్తాన్ని షేర్ హోల్డర్లకు బదలీ చేసి పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచాలని సంస్థ భావిస్తోంది. నాన్-పార్టిసిపేటింగ్ ఫండ్‌లోని మిగులును బదలీ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ నిర్ణయం ద్వారా భవిష్యత్తులో ఎక్కువ డివిడెండ్ చెల్లింపులకు అవకాశం ఉండనుంది. కాగా దీనికి సంబంధించి ఎల్ఐసి లేదా ఆర్థికమంత్రిత్వశాఖ నుంచి స్పందన ఇంకా రాలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.